ఒకే టికెట్ పై 15 సినిమాలు



Stories by

Nagavalli Siva

CBI Officer

National Recognized English Author


ఒకే టికెట్ పై
15
సినిమాలు
Stories by
Nagavalli Siva
CBI Officer
National Recognized English Author

ఈ పేజీ ప్రత్యేకంగా మీకోసం

ఇక్కడ మీ అందమైన ఫోటో అతికించి పైన మీ పేరు వ్రాసి క్రింద మీ ఆటోగ్రాఫ్ చేసి మీ స్టైల్లో డెకరేషన్ చేసి పుస్తకానికి మరింత అందాన్ని చేకూర్చండి.

మీరు ఈ పుస్తకాన్ని ఎవరికైనా బహుమతిగా ఇచ్చేటప్పుడు ఇక్కడ ఆ వ్యక్తి ఫోటో అంటించి పైన అతనిపేరు వ్రాసి, క్రింద మీ సంతకం చేసి ఇవ్వండి. ఆ వ్యక్తి పొందే గిఫ్ట్‌లు అన్నింటికంటే మీరిచ్చిన ఈగిఫ్ట్ బెస్ట్‌గిఫ్ట్‌గా కన్పిస్తుంది.

All the best

విజయదశమి శుభాకాంక్షలతో...



ఒకే టికెట్ పై 15 సినిమాలు

తొలి ముద్రణ : అక్టోబర్ 11, 2016

స్టోరీస్, ఆర్టికల్స్,
కవితలు, బొమ్మలు : **నాగవల్లి శివ**

డి.టి.పి. : లక్ష్మీ నరసింహ ప్రింటర్స్,
రాజమహేంద్రవరం.

కవర్‌పేజీ డిజైనింగ్ : లోకేష్

కవర్‌పేజీ ఆర్ట్ : నాగవల్లి శివ

పబ్లిషర్స్ : **ఆంధ్రాబుక్ సెంటర్**

కొనగళ్ళ

ఆంధ్రాబుక్ సెంటర్

పబ్లిషర్స్, స్టేషనరీ, బుక్ సెల్లర్స్
మెయిన్‌రోడ్, రాజమహేంద్రవరం.

ఫోన్ : 2473983, 2478721

సెల్ : 9247863534

గమనిక : ఈ పుస్తకాన్ని ఎంజాయ్‌చేస్తూ చదవండి. స్టోరీలో ట్విస్ట్‌లు, హీరో హీరోయిన్లు, విలన్ మరియు అన్ని పాత్రలూ తెలిసిన తరువాత మీకు నచ్చిన నటుల్ని ఆయా క్యారెక్టర్‌లలో ఊహించుకుంటూ అదే కథని మళ్ళీ చదవండి. మీకు అద్భుతమైన ఫీలింగ్ కలుగుతుంది.

ఒకే టికెట్‌పై 15 సినిమాలు

స్టోరీస్ : **నాగవల్లి శివ**

పబ్లిషర్స్ :
ఆంధ్రాబుక్ సెంటర్,
పబ్లిషర్స్, స్టేషనరీ, బుక్ సెల్లర్స్
మెయిన్‌రోడ్, రాజమహేంద్రవరం.
ఫోన్ : 2473983, 2478721
సెల్ : 9247863534

వెల : 144 /-

అంకితం

నా స్ఫూర్తి ప్రదాత



CBI Ex.Joint Director
శ్రీ వి. వి. లక్ష్మీనారాయణ IPS
Joint Commissioner of Police **వారికి**

– **శివ** M.A. English
Sub-Inspector of Police in CBI

డియర్ రీడర్స్

'ఒకే టికెట్ పై '15' సినిమాలు' అనే ఈ పుస్తకంలోని ప్రతీ కథ ఒక్కొక్క ప్రత్యేకతను కలిగి ఉండి ఒక్కో సినిమాని తలపిస్తుంది. కథ చదివిన ప్రతీ రీడర్ ఒక సినిమాని చూసినంత అనుభూతిని పొందుతాడు. సాధారణంగా చిన్న పిల్లల నీతి కథలు లాంటివే పుస్తకాలుగా ప్రచురించబడుతున్న ఈ రోజుల్లో రచనాప్రాధాన్యం ఉన్న కథలు, కథా ప్రాధాన్యం ఉన్న కథలు రెండింటినీ కూడా నేను ఈ పుస్తకంలో అందించడం జరిగింది. ఈ కథలన్నీ చక్కని కథనంతో మిమ్మల్ని అలరిస్తాయి.

ఈ పుస్తకంలోని ప్రతీ కథకూ, ప్రతీ కథలోని ప్రతీ సన్నివేశానికీ సంబంధించిన పూర్తి కాపీరైట్ మరియు పేటెంట్ హక్కులను సర్వం ఈ పుస్తక రచయితగా నేను కలిగియున్నాను. కావున ఎట్టి పరిస్థితులలోనూ ఏ ఒక్కరూ ఈ పుస్తకంలోని ఏ భాగాన్నీ వారి సొంతానికి ఉపయోగించుకోలేరు. అట్లు ఉపయోగించిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును. ఎవరైనా ఈ కథలు నచ్చి వీటిని వారి వారి ప్రయోజనాల కోసం ఉపయోగించుకొనదలచినయెడల తప్పనిసరిగా నా సమ్మతముతో తగిన పారితోషికము చెల్లించి ఉపయోగించుకోగలరు.

ఒక ఎడ్యుకేషనల్ ఆథర్‌గా నేను మీ అందరికీ సుపరిచితమే. నేను వ్రాసిన గ్రామర్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలకి మీ నుంచి విశేష స్పందన మరియు ఆదరణలు లభించాయి. ఈ పుస్తకాన్ని కూడా మీరు నా ఇతర పుస్తకాలవలెనే ఆదరిస్తారని ఆకాంక్షిస్తున్నాను. ఈ పుస్తకంలో కథలు మాత్రమే కాకుండా కొన్ని ఆర్టికల్స్ మరియు కవితలు కూడా మీకు చిరుకానుకగా అందించబడ్డాయి. ఈ పుస్తకంలో కథలు మీకు పూర్తిస్థాయి ఎంటర్‌టైన్‌మెంట్‌ని అందిస్తాయని హామీ ఇస్తున్నాను. కావున ఈ కథల్ని చదివి ఎంజాయ్ చేస్తారని ఆశిస్తూ....

- మీ **శివ....**

రచయిత గురించి...

'నాగవల్లి శివ'. సిబిఐ ఆఫీసర్, నేషనల్ రికగ్నైజ్డ్ ఇంగ్లీష్ ఆథర్ మరియు స్టోరీ రైటర్. చిన్న వయస్సులోనే అనేక విజయాల్ని తన ఖాతాలో వేసుకున్న యూత్ ఐకాన్. ఆయన ఎందరో గొప్ప వ్యక్తుల ప్రశంసలు, అభినందనలు అందుకున్నారు. తన విజయాలకు గుర్తింపుగా అనేక సన్మానాలు పొందారు. ఈనాడు, సాక్షి, ఆంధ్ర జ్యోతి వంటి అనేక వార్తాపత్రికలు ఆయన విజయాల్ని ప్రజలందరికీ ఎలుగెత్తి చాటాయి. ఆయన ప్రస్తుతం యువతకు ఆదర్శవ్యక్తిగా మారారు.

కానీ ఆయనకి ఇంతటి పేరుప్రఖ్యాతులూ, విజయాలూ అంత సులువుగా లభించలేదు. ఎన్నో కష్టనష్టాలు అనుభవించిన తర్వాత శివ ఈ స్థాయికి చేరగలిగారు.

శ్రీ నాగవల్లి శివ (వి.వి.యస్.యస్.ఆర్.కృష్ణ) ది. 8-10-1988న పశ్చిమ గోదావరి జిల్లా, గోపాలపురం మండలం, గుడ్డిగూడెం అనే మారుమూల గ్రామంలో జన్మించారు.

శివ తన ఏడవ తరగతి వరకూ తన స్వంత గ్రామమైన గుడ్డిగూడెంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదివారు. ఆ తర్వాత పదవ తరగతి వరకూ కొవ్వూరు పాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివారు. గోపాలపురంలో శ్రీ సూర్య జూనియర్ కళాశాల యందు ఆయన తన ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేశారు. ఇంటర్మీడియట్‌లో ఉన్నప్పుడు ఆయన ఇంగ్లీషు భాషపై పట్టు సాధించారు. ఆయన తన ఇంటర్మీడియట్ వరకూ తన అమ్మమ్మ 'మాణిక్యం బుల్లెమ్మ'గారి సంరక్షణలో గుడ్డిగూడెంలోనే పెరిగారు. కానీ ఆ తర్వాత డిగ్రీ విద్యను ఆయన తండ్రి ఊరైన తూర్పుగోదావరి జిల్లా, గోకవరం మండలం, పెంటపల్లి అనే మారు మూల గ్రామంలో ఉంటూ గోకవరంలోని శ్రీ కెవియస్ డిగ్రీ కళాశాల యందు పూర్తి చేశారు.

శివ బిఎస్సీ చదువుతున్నప్పుడు గోకవరం మండలం, కొత్తపల్లి గ్రామానికి చెందిన తన తోటి విద్యార్థిని అయిన తుల్లి శివపార్వతి అలియాస్ అంజలిని ప్రేమించి డిగ్రీ ద్వితీయ సంవత్సరంలోనే ప్రేమ వివాహం చేసుకున్నారు. వారిది కులాంతర వివాహం కావడంతో వారికి పెద్దల అంగీకారం లభించలేదు. దానివల్ల వారు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. చదువు కూడా అర్థాంతరంగా ఆపివెయ్యాల్సి వచ్చింది.

ఆ తరువాత ఆయన సంకల్పంతో తనకు ఇంగ్లీషు భాషపై ఉన్న పట్టుతో ఇంగ్లీష్ టీచర్‌గా మారారు. చదువులో అత్యంత వెనుకబడిన విద్యార్థులకి కూడా

ఇంగ్లీష్‌ని సులువుగా బోధిస్తూ వారికి అద్భుతమైన నోట్స్‌ని అందించేవారు. ఆ నోట్స్‌కి అందరినుంచీ ప్రశంసలు లభించడంతో ఆయన దానిని పుస్తకంగా పబ్లిష్ చేయించాలని నిర్ణయించుకున్నారు. ఆ క్రమంలోనే ఆయన మరిన్ని పుస్తకాలను వ్రాశారు. ఆయన భార్య 'అంజలి' మాథ్స్ టీచర్‌గా పనిచేస్తూ ఆయనకి అందించిన ఆర్థిక మరియు మానసిక తోడ్పాటుతో ఆయన ఒక పూర్తి సంవత్సర కాలాన్ని పుస్తక రచనకే కేటాయించగలిగారు. కానీ ఆయన వ్రాసిన పుస్తకాలు అంత సులభంగా ప్రచురణకు నోచుకోలేదు. ఆయన ఎన్నోకష్టాలు అనుభవించి 2012 లో మొట్ట మొదటిసారిగా తన మొదటి పుస్తకాన్ని 'విక్టరి' పబ్లికేషన్స్ ద్వారా ప్రచురింప చెయ్య గలిగారు.

ఆయన రచించిన 'వెర్బ్ అండ్ ఇట్స్ కాంజుగేషన్' అనే పుస్తకాన్ని చూసి రాజమండ్రిలో ఒక కోచింగ్ సంస్థవారు ఆయనకి ఫ్యాకల్టీగా అవకాశం అందించారు. కేవలం 23 సంవత్సరాల వయస్సులోనే ఒకరచయితగా, ఒక పేరుపొందిన ఫ్యాకల్టీగా శివ మారగలిగారు. శివ రాజమండ్రిలో ఇంగ్లీష్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్న సమయంలో ఆయన తాను వ్రాసిన గ్రూప్–4 సర్వీసెస్ పరీక్షలో విజయం సాధించి 'కమర్షియల్ టాక్స్' డిపార్ట్‌మెంట్‌నందు ఉద్యోగం సాధించారు. దానితో ఆయన తనకెంతో ఇష్ట మైన టీచింగ్‌ని వదిలిపెట్టి గవర్నమెంట్ ఉద్యోగంలో చేరారు. కానీ ఆయనకి పోలీస్ ఆఫీసర్ కావాలని చిన్నప్పటి నుంచీ బలమైన కోరిక ఉండేది. అందువలన ఆయన 6 నెలలకే ఉద్యోగాన్ని వదిలిపెట్టి మళ్ళీ ఫ్యాకల్టీగా పనిచేస్తూ పోలీస్ ఆఫీసర్ కావడం కోసం చదువు కొనసాగించారు. ఆ తర్వాత ఆయన గ్రూప్–2 సర్వీసెస్ పరీక్ష వ్రాసి 'ట్రాన్స్‌పోర్ట్' డిపార్ట్‌మెంట్ నందు ఉద్యోగం పొందారు. కానీ ఆ ఉద్యో గంలో ఆయన చేరలేదు. ఆయన పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అత్యున్నతమైన సిబిఐ సంస్థలో అధికారి కావాలనే ఆశతో తన ప్రిపరేషన్‌ని కొనసాగించారు.

ఆయన కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తూ ఉన్నప్పుడు ఆయన రచించిన మిగిలిన మూడు పుస్తకాలైన 'ఎఫెక్టివ్ ఇంగ్లీష్ గ్రామర్, స్పోకెన్ ఇంగ్లీష్ విత్ గ్రామర్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్ కోర్స్'లు వరుసగా 'విజియస్, విక్రమ్ మరియు విక్టరీ' పబ్లిషర్స్ నుంచి ప్రచురించబడ్డాయి. ఆయనకు రచయితగా మంచి గుర్తింపు లభించింది.

శివ ఉద్యోగం చేస్తున్నప్పుడు ఖాళీ సమయంలో తనకెంతో ఇష్టమైన స్టోరీ రైటింగ్ చేసేవారు. ఆయన ఆ ఆర్నెల్లలో అనేక ఆసక్తికరమైన కథలను వ్రాశారు. వాటిని కుటుంబసభ్యులకి, సహోద్యోగులకి వినిపించి వారి నుంచి ప్రశంసలు పొందారు.

శివ 2015లో తాను వ్రాసిన 'ఎఫెక్టివ్ ఇంగ్లీష్ గ్రామర్' మరియు 'స్పోకెన్ ఇంగ్లీష్ కోర్స్' పుస్తకాలకు 'కన్నెమర' పబ్లిక్ లైబ్రరీ, చెన్నై నందు స్థానం లభించడంతో ఆయన జాతీయ స్థాయిలో రచయితగా గుర్తింపు పొందగలిగారు. కేవలం 25 సంవత్సరాల వయస్సులోనే ఆయనకు ఈ గుర్తింపు లభించడం విశేషం.

శివ ఆయన ఆశయమైన సిబిఐ పోలీస్ ఆఫీసర్ ఉద్యోగ సాధన కోసం ప్రణాళికా ప్రకారం ఫ్యాకల్టీగా నిరంతరం శ్రమించి కొంత డబ్బుని ఆదాచేసి ఆ డబ్బు సాయంతో కుటుంబ పోషణ చేసుకుంటూ స్టాఫ్ సెలక్షన్ కమీషన్ నిర్వహించిన సిజియల్-2015 పరీక్షకు సంసిద్ధమయ్యి అహర్నిశలూ శ్రమించి రాజమండ్రిలో నిర్వహించబడిన ప్రిలిమ్స్, హైదరాబాద్‌లో నిర్వహించిన మెయిన్స్, చెన్నైలో నిర్వహించబడిన ఇంటర్వ్యూల యందు విజయం సాధించి ఆంధ్రప్రదేశ్ నుంచి సిబిఐకి ఎంపికైన నలుగురు అభ్యర్థులలో ఒకరిగా నిలిచి దేశంలోనే ప్రతిష్టాత్మకమైన దర్యాప్తు సంస్థ 'సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్' (సిబిఐ) లో సబ్-ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగం సాధించగలిగారు.

శివ ఒక సిబిఐ అధికారిగా, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన రచయితగా అనేక ప్రశంసలు, అభినందనలు, సన్మానాలు అందుకున్నారు. అనేక వార్తాపత్రికలు ఆయన ఘనతని ప్రజలందరికీ చాటి చెప్పాయి. ఆయన తాను విజయకేతనం ఎగురవెయ్యడమే కాకుండా తన భార్య 'అంజలి'ని ఆమె కోరిక మేరకు 'లా' చదివించారు. ఆమె తనకెంతో ఇష్టమైన లాయర్ ప్రొఫెషన్‌లో స్థిరపడగలిగారు.

శివ అనేక కష్టాలను ఆత్మ విశ్వాసంతో ఎదుర్కొని తన లక్ష్య సాధనపై అమితమైన మక్కువ కనబరచి ఒక పేద, నిరక్షరాస్య కుటుంబానికి చెందిన ఏ వ్యక్తీ సాధించలేని ఎన్నో ఘన విజయాలు సాధించి యువతకు ఆదర్శంగా నిలిచారు.

ఆయన తనలో ఉన్న రచనా ప్రావీణ్యతతో విరచించిన కథలు, కవిత్వాలు మొదలైన ఈ రచనలను ముద్రిస్తూ...ఆయన తన జీవితంలో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ....

ఆంధ్రాబుక్ సెంటర్
రాజమహేంద్రవరం

విషయసూచిక


ఎవరు?

ఎవరు ?

- Who is the criminal...?

❋ సమయం రాత్రి 11 అయ్యింది. రాధిక టి.వి. చూస్తూ వుంది. ఆమె తల్లి వచ్చి రాధికను నిద్రపొమ్మంది. రాధిక ఆ ప్రోగ్రాం చాలా ఇన్‌ట్రెస్ట్‌గా వుందని, అది అయ్యాక పడుకుంటానంది.

* రాధిక తల్లి తన భర్తతో రాధిక జరిగిన విషాదగతాన్ని పూర్తిగా మర్చిపోయిందనీ, ఆమె ఎప్పటిలాగే సంతోషంగానే ఉందని అంది. రాధిక తనకు రేప్ జరిగిందని క్రుంగిపోకుండా అదొక పీడకలగా భావించి మర్చిపోయిందని అనుకుని వారు చాలా ఆనందపడ్డారు.
* రాధిక ఆ ప్రోగ్రాం పూర్తికాగానే టి.వి ఆఫ్‌చేసి నిద్రపోయింది. ఆమె తల్లిదండ్రులు తమ కూతురివద్దకు వచ్చి ఆమెను ప్రేమతో చూసుకున్నారు. వారు లైట్ ఆఫ్‌చేసి డోరుమూసి తమ గదిలో నిద్రపోయారు.

❋ తెల్లవారింది. రాధిక తల్లి కాఫీ తీసుకొని రాధికను లేపడానికి ఆమె రూంకి వెళ్లింది. ఆమె ఫ్యాన్‌కి వ్రేలాడుతున్న రాధిక శవాన్ని చూసి షాక్ తిన్నది. ఆమె గుండె బ్రద్దలయ్యింది.

* రాధిక చావుని తట్టుకోలేని ఆమె తల్లిదండ్రులు క్రుంగి పోయారు. వారు అక్కడే టేబుల్‌పైఉన్న సుసైడ్ నోట్ చూశారు. రాధిక తాను రేప్‌కు గురైనందుకు ఎంతగానో బాధపడు తున్నట్లు, ఆ బాధను తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నట్లు ఆ నోట్‌లో పేర్కొంది.
* రాధిక తాను ఆ ఘోరాన్ని మర్చిపోయి ఆనందంగా ఉందని భావించిన ఆమె తల్లిదండ్రులు ఆ ఘటనను తట్టుకోలేక పోయారు.

❋ ప్రియ, జ్యోతి, వాణి మరియు రేఖలు కాలేజికి వెళ్తున్నారు. వారి క్లాస్ 5వ ఫ్లోర్‌లో వుంది.

* ప్రియ, జ్యోతి మరియు రేఖలు తిన్నగా లిఫ్ట్ వైపు నడుస్తు న్నారు. కానీ వాణి మాత్రం మెట్ల వైపుకి వెళ్తుంది.
* రేఖ వాణిని మెట్లెక్కి వెళ్తే 5 ఫ్లోర్స్ ఎక్కేసరికి నీరసం వస్తుందనీ కావున లిఫ్ట్‌పై వెళ్దాం రమ్మని పిలిచింది.

* వాణి సమాధానం చెప్పేలోపే ప్రియ కలగజేసుకుని వాణికి లిఫ్ట్ అంటే భయమనీ, ఇప్పుడు మళ్లీ తన చిన్నప్పుడు లిఫ్ట్ ఎక్కినప్పటి కథ విప్పుతుందనీ, అప్పటి చేదు అనుభవాన్ని వర్ణించి మరీ చెబుతుందని అంది.

❋ ప్రియ మరియు తన ఫ్రెండ్స్ తమ లెక్చరర్ రాజేష్‌ను కలిశారు. అతనితో కాసేపు మాట్లాడారు.

❋ రాజేష్ క్లాస్ జరుగుతుంది. ఆయన సరదాగా క్లాస్ చెప్తున్నాడు. అంతలో అతను ప్రియ, వాణి, జ్యోతి మరియు రేఖలు డెస్క్‌లో ఏదో గమనించడం అతను చూశాడు. వారు మొబైల్‌తో ఏదో చేస్తున్నారు.

* రాజేష్ వారి వద్ద నుంచి మొబైల్ లాక్కుని అతని టేబుల్ పై పెట్టాడు. అది వాణిదని తెలుసుకొని క్లాస్ పూర్తయ్యాక దానిని తీసుకోమని అన్నాడు.

❋ వాణి క్లాస్ పూర్తయ్యాక మొబైల్ తీసుకోవడం మర్చిపోయింది. అది చివరి అవర్ కావడంతో అందరూ ఇంటికి బయలుదేరిపోయారు.

* వాణి కూడా ఆ మెట్లన్నీ దిగి క్రిందికి వచ్చింది. ఆమె ఫ్రెండ్స్ లిఫ్ట్‌లో దిగి అక్కడ ఆమెకోసం ఎదురుచూస్తున్నారు.

❋ వారంతా మాట్లాడుకుంటూ చాలా దూరం వెళ్లిపోయారు. వారు ఎవరికి వారే తమ ఇళ్లకు వెళ్లడానికి విడిపోయి నడుస్తున్నారు. వాణికి తన ఫోన్ విషయం గుర్తొచ్చింది.

* వాణి తన ఫ్రెండ్స్ కోసం చూసింది. వారెవరూ కన్పించలేదు. ఆమె తొందరగా సెల్‌ఫోన్ తెచ్చుకోవాలనే ఉద్దేశ్యంతో పరిగెత్తుకుంటూ కాలేజ్‌కు వెళ్లింది.

* వాణి పరిగెత్తుకుంటూ రావడం ప్రిన్సిపాల్ కార్ డ్రైవర్ చూశాడు. అతడు కాలేజ్ బయట కిళ్ళీకొట్టువద్ద ఛాయ్ త్రాగుతున్నాడు. అతడు ఆమెని గమనిస్తూ ఉన్నాడు.

❋ వాణి కాలేజిలోకి వెళ్లింది. అప్పటికే స్టూడెంట్స్ అందరూ వెళ్లి పోయారు. ఆమె పరిగెత్తుకుంటూ మెట్లు ఎక్కుతుంది.

* ఆమె మెట్లు ఎక్కడం ప్రిన్సిపాల్ చూశాడు. ఆమెవైపు చూస్తూ నిలబడ్డాడు.

❋ డ్రైవర్‌కు ఏదో ఫోన్ వచ్చింది. అతడు ఫోన్‌లో మాట్లాడి కాలేజ్ వైపు చూస్తూ నడుస్తున్నాడు.

❋ వాణి తన సెల్‌ఫోన్‌ను తీసుకుంది. వాణి కంగారుగా నడుస్తూ వస్తుంది. ఆమె అప్పటికే చీకటిపడడం గమనించింది. మెట్లు దిగి వెళ్లేసరికి మెయిన్

గేట్ వేసేస్తారని భావించి వాణి లిఫ్ట్ ఎక్కడానికి ధైర్యం చేసింది.

⋆ వాణి భయపడుతూనే లిఫ్ట్ ఎక్కింది. ఆమెకి ఇప్పుడు కూడా లిఫ్ట్ చిన్నప్పటిలాగే చేదు అనుభవాన్ని రుచి చూపించింది.

⋆ వాణి కళ్ళు తిరుగుతున్నట్లు అన్పించడంతో గట్టిగా కళ్ళు మూసు కుంది. లిఫ్ట్ వేగం తగ్గుతుంది. లిఫ్ట్ ఆగబోతుంది. కానీ వాణికి కళ్ళు తెరవడానికి ధైర్యం చాలలేదు.

⋆ లిఫ్ట్ ఆగింది. కానీ అంతలోనే మళ్ళీ స్టార్ట్ అయ్యింది. వాణికి ఏదో గుడ్ స్మెల్ వచ్చింది. ఆమె కళ్ళు తెరవలేదు.

❋ తెల్లవారింది. ప్రియ కాలేజ్‌కి రావడానికి రెడీ అవుతుంది. వాణి తన కళ్ళు తెరిచింది. ఆమె నిర్మానుష్య ప్రదేశంలో దీనావస్థలో ఉంది. ఆమె ఒంటిమీద బట్టలులేవు. ఆమె తల చెరిగి పోయింది.

⋆ వాణి భయపడుతూ,ఏడుస్తూ ప్రక్కన పడి ఉన్న తన డ్రెస్ వేసుకుని ప్రియకు ఫోన్‌చేసి విషయం చెప్పింది.

❋ ప్రియవెంటనే వాణి వద్దకు వెళ్ళి ఆమెని ఓదార్చింది. ప్రియ వాణి పేరెంట్స్‌కు ఫోన్‌చేసి వాణిని హాస్పటల్‌కు తీసుకెళ్లింది.

⋆ అంతలో వాణి తల్లిదండ్రులు కూడా అక్కడికి వచ్చారు. రాత్రి నుంచి ఆమెకోసం వెదుకుతున్న వారు ఆమెని ఆ పరిస్థితిలో చూసి ఎంతగానో బాధపడ్డారు. వారు వాణి రేప్‌కు గురయ్యిందని నిర్ధారణకు వచ్చారు.

❋ వాణి తల్లిదండ్రులు వాణిని పరీక్షించి హింసించవద్దని డాక్టర్‌ని అభ్యర్థించారు. వాణి ఎలాగూ రేప్‌కి గురయ్యిందని అర్థమవుతుందనీ దయచేసి ఆమెకి ఆ నిజంచెప్పి వాణిని బాధపెట్టవద్దనీ కోరారు. కావున వాణితో తాను రేప్‌కు గురికాలేదని, అదంతా కేవలం ఊహ అని చెప్పమని కోరారు. ప్రియ కూడా వాణికి నిజం తెలియనీయవద్దని కోరింది.

⋆ డాక్టర్ అలాగే చేసింది. ఆమె వాణి సైకలాజికల్‌గా భయపడడంతో అలా అన్పించిందని చెప్పి వాణిని భయపడవద్దని వారించింది.

⋆ డాక్టర్ వాణి తల్లిదండ్రులు వద్దన్నాసరే వాణికి టెస్ట్‌లు చేయించి వాణిరేప్‌కు గురయ్యిందో లేదోనని లేదా గ్యాంగ్ రేప్‌కు గురయ్యిందేమోనని పరీక్షించి రిపోర్ట్స్ కోసం పంపింది.

❋ ప్రియ వాణికి జరిగిన అన్యాయం గురించి తన ఫ్రెండ్స్ జ్యోతి, రేఖలకు తెలిపింది. రేఖ ఆ విషయం తమ లెక్చరర్ రాజేష్‌తో ప్రస్తావించి ఏం చెయ్యాలో తెలుసుకుందామని అంది. జ్యోతి, రేఖలు నేరస్తున్ని కనిపెట్టి శిక్షించాలని భావించారు.

❋ వారు ముగ్గురూ కలిసి రాజేష్ వద్దకు వెళ్ళి జరిగిన విషయాన్ని అతనికి తెలియజేశారు. రాజేష్‌వారిని పోలీస్ కంప్లైంటు ఇమ్మని చెప్పి ఎస్సైతో ఫోన్‌లో మాట్లాడాడు. వారు ఆ ఎస్సైని కలిసి కంప్లైంటు ఇచ్చి వచ్చారు.

❋ వాణి ఆ డిప్రెషన్ నుంచి పూర్తిగా కోలుకోకపోవడంతో కాలేజ్‌కి కొన్నాళ్ళు సెలవుతీసుకుంది. ఎంతో చక్కగా చదివే వాణి పరిస్థితిచూసి ఆమె తల్లిదండ్రులు బాధపడ్డారు.

⋆ వాణి తన రూంలో రెస్ట్ తీసుకుంటుంది. సమయం రాత్రి 12 అయ్యింది.

⋆ ఒకనల్లని దుస్తులతో హెల్మెట్ పెట్టుకున్న ఒకవ్యక్తి వాణినిచంపడానికి ప్రయత్నించాడు.

⋆ వాణి తప్పించుకుంది. గట్టిగా అరవడంతో ఆమె తల్లిదండ్రులు వచ్చారు. అంతలో ఆ వ్యక్తి పారిపోయాడు.

⋆ వాణి కంగారుపడుతూ తన పేరెంట్స్‌తో తననెవరో చంపడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పింది. వారు అదంతా ఆమె భ్రమ అని తలుపులన్నీ లాక్‌చేసి ఉండగా ఎవరూ రావడానికి అవకాశం లేదన్నారు.

❋ ఆ మరుసటి రోజు పోలీసులు కాలేజికి వచ్చారు. వారు ప్రిన్సిపాల్‌ని కలిశారు. ప్రిన్సిపాల్‌ని అనేక ప్రశ్నలు అడిగారు. ప్రిన్సిపాల్ వారి ప్రశ్నలతో కంగారుపడ్డాడు. పోలీసులు ఏదైనా అవసరం ఉంటే పిలుస్తామని స్టేషన్‌కు రావాల్సి ఉంటుందని చెప్పి వెళ్ళిపోయారు. అదంతా ప్రియ, ఆమె ఫ్రెండ్స్ చూస్తూ ఉన్నారు.

❋ పోలీసులు వెళ్ళగానే ప్రిన్సిపాల్ కంగారుపడుతూ ఎవరికో ఫోన్ చేశాడు. ఆ వ్యక్తితో ఏదో మాట్లాడాడు.

⋆ ఫోన్ పెట్టేసిన ప్రిన్సిపాల్ కంగారుగా ఎక్కడికో బయలుదేరాడు.

❋ ప్రియ తన స్నేహితురాళ్ళతో కలసి ప్రిన్సిపాల్‌ని ఫాలో చేసింది. అతడు తిన్నగా తన ఇంటికి వెళ్ళి ఒక సూట్‌కేస్‌తో బయటికి వచ్చి అక్కడి నుంచి ఎవరికో ఫోన్‌చేసి తిన్నగా ఎస్సై ఇంటికి వెళ్ళాడు.

* ప్రిన్సిపాల్ ఎస్సైని కలిసి అతనికి సూట్‌కేసులోంచి డబ్బుతీసి ఇచ్చాడు. ఎస్సైతో ఏదో మాట్లాడాడు. ఎస్సై చివరిగా తాను చూసుకుంటానని భరోసా ఇచ్చాడు. అదంతా చూసినప్రియ, ఆమె ఫ్రెండ్స్ ఆరేప్ వెనుక, వాణిహత్యా ప్రయత్నం లోనూ ప్రిన్సిపాల్ హస్తం ఉందని నిర్ధారించుకున్నారు. కానీవారు కంగారు పడకుండా ప్రిన్సిపాల్ ఫోన్‌లో మాట్లాడుతున్న ఆ రెండవ నేరస్తుణ్ణి కనిపెట్టాలని భావించారు. ప్రియ అదంతా తాను చూస్తుందని ముగ్గురూ కలసి ఉంటే అందరికీ అనుమానం వస్తుందని కావున వారిని క్లాస్‌లకు వెళ్లమంది.

❋ మర్నాడు. ప్రిన్సిపాల్ డ్రైవర్‌ని తన రూంలోనికి పిలిపించాడు. ప్రిన్సిపాల్, డ్రైవర్‌లు చాలాసేపు ఏదో మాట్లాడుకున్నారు. డ్రైవర్ కొంతసేపటికి బయటికి వచ్చాడు. అతడు అనుమానంగా చుట్టు ప్రక్కలకు చూస్తూ వచ్చాడు. ప్రియకు ఆ రెండవ వ్యక్తి డ్రైవర్ కావచ్చనే అనుమానం కల్గింది. ప్రియ అదంతా గమనిస్తుండడం లెక్చరర్ రాజేష్ చూశాడు.

* ఆ రాత్రి జ్యోతి ప్రియను కలవడానికి ఆమె ఇంటికి వెళ్లింది. సమయానికి ప్రియ తల్లిదండ్రులు లేరు. వారు షాపింగ్‌కు వెళ్లారు. ప్రియ స్నానం చేస్తూ వుంది. ప్రియ కోసం ఎదురు చూస్తూ జ్యోతి కూర్చుని వుంది. అంతలో ఎవరో వ్యక్తి ఆమెని చంపడానికి ప్రయత్నించాడు. జ్యోతి కంగారుపడుతూ గట్టిగా అరిచింది. అంతలో ప్రియ బయటికి వచ్చింది. ఆమె తల్లి దండ్రులు కూడా వచ్చేశారు. జ్యోతిని కంగారుపడవద్దని చెప్పి ఆమెకి తోడుగా తన హాస్టల్‌కి వెళ్లాడు ప్రియ తండ్రి. జ్యోతి భయపడుతూ తన హాస్టల్‌కి వెళ్లింది.

❋ ప్రియను జ్యోతి వెళ్లగానే తన లెక్చరర్ రాజేష్ కలిశాడు. ఆయన వారిని అనవసరంగా రిస్క్ తీసుకోవద్దనీ, పోలీసులు త్వరలోనే ఆ సమస్య పరిష్కరిస్తారని అన్నాడు. ప్రియ పై మాటకి సరేనంది.

❋ ప్రియ ఆ మర్నాడు డ్రైవర్ ఇంట్లోలేని సమయం చూసి అతని ఇంటికి వెళ్లింది. ప్రియ డ్రైవర్‌భార్యతో తానొక ఇన్సూరెన్స్ ఏజెంట్ అని చెప్పింది. తన భర్త ఆమె పేరుమీద ఇన్సూరెన్స్ చేస్తానన్నాడని, దానికోసం నాలుగు రోజుల క్రితం (వాణి రేప్ సంఘటనరోజు) ఆమె కాలేజ్‌కి వెళ్లినట్లు, అతను అప్పటికే ఇంటికి వచ్చేశాడన్నారనీ అంది.

* దానితో డ్రైవర్ భార్య ఆ రోజు తన భర్త అయిదున్నరకల్లా ఇంటికి వచ్చేసి తనను షాపింగ్‌కు తీసుకెళ్లి చీరకొన్నాడని సంబర పడుతూ చెప్పి ఆ చీర చూపించింది.

❋ ప్రియ ఆ చీరలో ఉన్న బిల్లు చూసి దాన్ని తీసుకొని ఆ షాపుకి వెళ్లి ప్రశ్నించింది. అక్కడి సేల్స్ గర్ల్స్ అది తమ షాపులోనే ఇచ్చిన బిల్లు అని, ఆ రోజు ఇద్దరు భార్యభర్తలు వచ్చి ఒక చీర కొన్నారన్నారు. దానితో ప్రియకు ఆ సంఘటనకు, డ్రైవర్‌కి ఏ మాత్రం సంబంధంలేదని నిర్ధారణ అయ్యింది.

❋ ప్రియకి ప్రిన్సిపాల్ డ్రైవర్‌తో ఏం మాట్లాడాడో తెలుసుకుంటే ఏదైనా వివరాలు తెలుస్తాయని అన్పించింది.

❋ ప్రియ డ్రైవర్ వద్దకు వెళ్లి ప్రశ్నించింది. అతడు ముందు చెప్పకపోయినా ఆ తర్వాత జరిగిన నిజాన్ని తెలిపాడు.

❋ డ్రైవర్ చెప్పినదాని ప్రకారం ఆ ఘటన జరిగినరోజు వాణి కాలేజ్‌కి పరిగెత్తుకుంటూ రావడం తాను చూశాడనీ, ఆమె లోపలికి వెళ్లగానే అతనికి ప్రిన్సిపాల్ నుంచి ఫోన్ వచ్చిందన్నాడు. ప్రిన్సిపాల్ తనకు ఏదో పని ఉందనీ కాబట్టి (డ్రైవర్‌ని) తనని వెళ్లిపొమ్మని చెప్పాడని అన్నాడు. అందువల్ల తాను ఇంటికి వెళ్లి తన భార్యను షాపింగ్‌కు తీసుకెళ్లినట్లు చెప్పాడు.

* కానీ ప్రిన్సిపాల్ అతనితో ఆ మరునాడు చెప్పకుండా ఎందుకు వెళ్లిపోయావని అన్నాడని డ్రైవర్ చెప్పాడు. ప్రిన్సిపాల్ ఆ ముందు రోజు తానే వెళ్లిపొమ్మని చెప్పి ఆ మర్నాడు ఎందుకెళ్లావని అడగడంతో అతనికి ప్రిన్సిపాల్ ప్రవర్తనలో అనుమానం కల్గిందని అన్నాడు.

❋ ప్రిన్సిపాల్ మరల ఆ ముందురోజు డ్రైవర్‌ని పర్సనల్‌గా పిలిచి వాణి రేప్ విషయం అతనితో మాట్లాడినట్లు, అతడు డ్రైవర్‌పై ఆ నేరం నెట్టాలని ప్రయత్నించినట్లు ఆ డ్రైవర్ చెప్పాడు.

* అతడు తనకు ఏ పాపం తెలియదనీ, ఆ రోజు ప్రిన్సిపాల్ ఫోన్ చేసిన ఇన్‌కమింగ్ కాల్‌ని ప్రియకు చూపించాడు.

* అతనికి ప్రిన్సిపాల్‌కి ఆ కుట్రతో ఏదో సంబంధం ఉందని అనుమానంగా ఉందన్నాడు.

❋ డ్రైవర్ మాటలతో ప్రియకు సీన్ మొత్తం అర్థమైంది. ప్రిన్సిపాల్ మరొకరి సాయంతో వాణిని కిడ్నాప్ చేసి రేప్ చేశాడనీ, అది బయటికి తెలియకుండా ఎస్సైకి డబ్బిచ్చి, వాణిని చంపడానికి ప్రయత్నించాడనే నిర్ధారణకు వచ్చింది. అంతేకాక అతన్ని అనుమానిస్తున్న కారణంగా ప్రియ, జ్యోతిలను కూడా చంపడానికి ప్రయత్నించాడని ప్రియ భావించింది. కానీ ఎలాగైనాసరే ఆ రెండవ నేరస్తున్ని కనిపెట్టాలని ప్రియ భావించింది.

❋ ప్రియ వద్దకు జ్యోతి పరిగెత్తుకుంటూ వచ్చింది. తాము వెదుకుతున్న ఆ రెండవ నేరస్తుడెవరో తెలిసిందని అంది.

* తాను ఒక ఆడియో రికార్డింగ్ ఫైల్ తెచ్చి ప్రియను వినమంది.
* ప్రియ ఆ ఫైల్‌ను ప్లే చేసింది. దానిలో ప్రిన్సిపాల్ ఫోన్‌లో మాట్లాడుతున్న విషయం విన్పిస్తుంది.
* తమను ప్రియ వాళ్ళు కనిపెట్టుకున్నారనీ కావున చాలా జాగ్రత్తగా ఉండాలని ఈసారి మిస్ కాకూడదనీ అన్నాడు. 'ఎట్టి పరిస్థితుల్లోనూ మనం చేసిన ఆ రేప్ గురించి బయటికి రాకూడదు రాజేష్' అన్నాడు. అది విన్న ప్రియషాక్ అయ్యింది. తాను మంచివాడని భావించిన రాజేష్‌యే ఆ రెండవ నేరస్తుడని తెలుసుకున్న ప్రియ ఆశ్చర్యపోయింది. ఆమె అదంతా నమ్మలేకపోయింది.

❋ ప్రియ ఆ ఫైల్‌ను రేఖకు పంపించింది. వారిద్దరూ కలిసి తిన్నగా డిఎస్‌పి ఆఫీసుకు వస్తున్నట్లు, ఆమెను కూడా వెంటనే డ్రైవర్‌ని తీసుకొని అక్కడికి రమ్మని చెప్పింది.

❋ ప్రియ,జ్యోతిలు కలసి డిఎస్‌పి ఆఫీస్‌కు బయలుదేరారు. వారు ఆటో దిగి ఆఫీస్‌వైపుకి నడుస్తూ ఉండగా ఒక కారు వచ్చి అడ్డంగా ఆగింది. దానిలోంచి రాజేష్ దిగి వారిని ఆ కారు ఎక్కమన్నాడు. వారు అంగీకరించకపోవడంతో రాజేష్ మరియు మరొక ఇద్దరు వ్యక్తులు కలసి ప్రియ,జ్యోతిల్ని కిడ్నాప్ చేసి తీసుకుపోయారు.

❋ అదంతా అప్పుడే ఆటోదిగిన రేఖ, డ్రైవర్‌లు చూశారు. వారు వెంటనే డిఎస్‌పి వద్దకు వెళ్లి జరిగిన విషయమంతా వివరించారు. డిఎస్‌పి వారి స్టేట్‌మెంట్స్ తీసుకొని వెంటనే ప్రిన్సిపాల్, రాజేష్‌లను అరెస్టుచేసి ప్రియ, జ్యోతిలను కాపాడవలసిందిగా పోలీసుల్ని ఆజ్ఞాపించాడు.

❋ పోలీసులు ప్రిన్సిపాల్‌ని అరెస్ట్‌చేశారు. ఎంత వెదికినా వారికి రాజేష్, ప్రియ మరియు జ్యోతిల ఆచూకీ తెలియలేదు.

* వారు ప్రిన్సిపాల్‌ని తమదైన స్టైల్లో ఇంటరాగేట్ చేసి రాజేష్ వివరాలు అడిగారు.

* ప్రిన్సిపాల్ ఎంత హింసించినాసరే అతనికేమీ తెలియదనే చెప్పాడు.

* విసిగిపోయిన పోలీసులు రాజేష్‌కోసం గాలిస్తున్నారు. మీడియాలో ఈ కథనం సెన్సేషన్‌గా మారింది.

❋ పోలీసులకు రాజేష్ దొరికాడు. కానీ వారికి ప్రియ, జ్యోతిలు దొరకలేదు. వారు అతన్ని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తీసుకెళ్లారు.

* రాజేష్‌ను లాకప్‌లో పెట్టారు. ఎస్సై అతన్ని ఇంటరాగేట్ చెయ్యడానికి సిద్ధపడ్డాడు.

❋ రెండు నిమిషాల తర్వాత రాజేష్ ప్రిన్సిపాల్‌ని తీసుకుని బయటికి వచ్చాడు.

* ఎస్సై మరియు మిగిలిన పోలీసులు అతని వెనుక వినయ పూర్వకంగా నిలబడ్డారు.

* రాజేష్ మీడియాతో తాను వారనుకున్నట్లు నేరస్తుడు కాదని అతనొక సిబిఐ అధికారి అని చెప్పి అతని ఐడెంటిటీ కార్డు చూపించాడు. అందరూ షాక్ అయ్యారు. అంతలో అక్కడికి ప్రియ వచ్చింది.

❋ మీడియా వారు రాజేష్ సిబిఐ ఆఫీసర్ అనీ, మరి నేరస్తుడు ఎవరనేది ఆయనే చెప్పగలరనీ ప్రచారం చేశారు. అందరూ రాజేష్ సమాచారంకోసం ఎదురు చూస్తున్నారు.

❋ రాజేష్ ఆ మిస్టరీని ఛేదించాడు. అందరికీ చిక్కు ప్రశ్నగా మారిన ఆ కేసు ముడిని రాజేష్ విప్పాడు. రాజేష్ కథనం ప్రకారం....

* అందరూ అనుమానిస్తున్నట్లు ఆ రేప్ సంఘటనకు, వాణిపై జరిగిన హత్యా ప్రయత్నానికీ ప్రిన్సిపాల్ కారణం కాదని రాజేష్ చెప్పాడు.

❋ రాజేష్ తాను కూడా మొదట్లో ప్రియ ద్వారా విషయం తెలుసుకొని ప్రిన్సిపాల్‌ని అనుమానించినట్లు చెప్పాడు. కానీ

* ప్రిన్సిపాల్‌ని అబ్జర్వేషన్‌లో పెట్టడంతో అతడు ఆ ఘటనలకు కారణం కాదని అర్థమైందని అన్నాడు.

❋ వాణిపై హత్యా ప్రయత్నం జరిగినపుడు ప్రిన్సిపాల్ తన ఇంట్లోనే ఉన్నాడనీ, కనీసం అతని ఫోన్ నుంచి ఎలాంటి కాల్ వెళ్ల లేదన్నాడు.

* అంతేకాక ఇన్నాళ్ళలో ఏ రోజూ కూడా అతను ఫోన్‌లో ఆ ప్రస్తావన ఎవరితోనూ తేలేదని అన్నాడు.
* ప్రిన్సిపాల్ తరచూ కంగారుపడుతూ మాట్లాడుతున్నది ఆ కాలేజ్ కరస్పాం డెంట్‌తో.
* ప్రిన్సిపాల్ కాలేజ్ పరువు ఎక్కడ పోతుందోనని భయపడి కంగారు పడ్డాడు. అందుకే అతడు కాలేజీ పేరు బయటపెట్టకుండా కేసుని సాల్వ్ చెయ్యమని ఎస్సైకి లంచం ఇచ్చాడు.

❋ ప్రిన్సిపాల్ ఫోన్‌కాల్స్ అన్నీ టాప్ చేయడం ద్వారా రాజేష్ ఇవన్నీ తెలుసుకున్నట్లు చెప్పాడు.

* కావున వాణి రేప్ సంఘటనకు, ప్రిన్సిపాల్‌కి ఏమాత్రం సంబంధం లేదని అన్నాడు.

❋ అంతేకాక వాణి రేప్‌తో మరే వ్యక్తికీ కూడా సంబంధం లేదన్నాడు. ఎందుకంటే వాణి అస్సలు రేప్‌కు గురికానే కాలేదని రాజేష్ చెప్పాడు. అది విన్న వారంతా ఆశ్చర్యపోయారు.

❋ వాణిని ట్రీట్ చేసిన డాక్టర్‌ని తాను కలిశాడని రాజేష్ చెప్పాడు. ఆమె రిపోర్ట్ చూసి వాణికి అస్సలు రేప్ జరగనేలేదని చెప్పింది. ఆ విధంగా వాణికి రేప్ జరగలేదని రాజేష్ నిర్ధారించాడు.

❋ వాణి కిడ్నాప్ చెయ్యబడడం నిజమే. ఆమెపై హత్యాప్రయత్నం జరగడం కూడా నిజమే. కానీ ఆమెపై అత్యాచారం జరగలేదు. దీనిని బట్టి కిడ్నాపర్ రేపిస్ట్ కాదని రాజేష్ తెలిపాడు.

* ఎందుకంటే కిడ్నాపర్ రేపిస్ట్ అయితే వాణిని రేప్ చేస్తాడు. లేదా అతడు డబ్బుకోసం కిడ్నాప్ చేసి వుంటే ఆమె ఒంటిపై నగలు దోచుకుంటాడు. కానీ కిడ్నాపర్ వాణిని రేప్ జరిగి నట్లుగా చిత్రీకరించడం జరిగింది. దీని వెనుక అసలు నిజం వేరే ఉందని రాజేష్ అన్నాడు.

❋ రాజేష్ వాణిని కిడ్నాప్ చేసిందీ, ఆమెని చంపడానికి ప్రయత్నించిందీ కూడా ఒక స్త్రీ అని తెలిపాడు. ఆమె మరెవరో కాదని జ్యోతి అని తెలిపాడు. అదివిన్న వారంతా ఆశ్చర్యపోయారు. వారికేమీ అర్థంకాలేదు.

❋ జ్యోతి చిన్నప్పటి నుంచీ చదువులో మొద్దు. అందువల్ల తన స్కూల్లో ఆమెని టీచర్స్ బాగా చదివే పిల్లలతో పోల్చి అవమానించేవారు.

* అంతేకాక తన ఇంట్లో కూడా తన తల్లిదండ్రులు ఆమెని చదువు విషయంలో తన చెల్లి స్వాతితో పోల్చి అవమానించే వారు.
* దానితో జ్యోతికి చిన్నప్పటి నుంచీ బాగా చదివే విద్యార్థుల పట్ల ద్వేషం ఏర్పడింది.

❋ జ్యోతి చదువులో వీక్ అయినాసరే ఆమె అద్భుతంగా మిమిక్రీ చేసేది. ఒకసారి తన టీచర్ వాయిస్‌తో కాల్‌చేసి తన తండ్రితో మాట్లాడింది. విషయం తెలుసుకున్న ఆమె తండ్రి జ్యోతి కళను గుర్తించకపోగా ఆమెని ఎంతగానో తిట్టాడు.

* జ్యోతి రైటింగ్ కాపీ చేయడంలో కూడా దిట్ట. ఆమె ఎవరిదైనా రైటింగ్ కానీ, సంతకం కానీ ఒక్కసారి చూస్తే ఉన్నది ఉన్నట్లుగా వ్రాయగలదు. కానీ ఆమె తల్లిదండ్రులు ఆ కళను కూడా గుర్తించలేదు.
* దానితో జ్యోతి చిన్నప్పటి నుంచీ సైకలాజికల్ డిప్రెషన్‌కు లోనై ఆ ప్రపంచం లోనే పెరిగి పెద్దయ్యింది. ఆమె ఎల్లప్పుడూ ఏదో ఆలోచిస్తూ మూడీగా ఉండేది.

❋ జ్యోతి ఒకసారి తన ఆర్థిక అవసరాల కోసం తన తండ్రి సంతకాన్ని ఫోర్జరీచేసి ముఖ్యమైన అవసరానికని దాచిన డబ్బుని కాజేసింది. విషయం తెలుసుకున్న ఆమె తల్లిదండ్రులు ఆమెని దూషించారు.

* ఆమెని తన చెల్లెలు స్వాతితో పోల్చి మరీ తిట్టారు.
* తమ కడుపున స్వాతి మాత్రమే పుట్టి వుంటే బాగుండేదనీ లేదంటే జ్యోతి పుట్టుకలోనే చనిపోయి ఉంటే బాగుండేదని వారు అన్నారు.

❋ వారి మాటలతో కోపంతో రెచ్చిపోయిన జ్యోతి తన ఆ దుస్థితికి కారణం తన చెల్లెలేనని భావించి స్వాతిని చంపేసింది.

* జ్యోతి ఆ క్షణంలో చాలా రిలాక్స్‌గా ఫీల్ అయ్యింది. స్వాతి చావుని కళ్ళారా చూసుకొని జ్యోతి ఎంతగానో ఆనందపడింది. ఆమెకి నిజమైన ఆనందం తెలివైన వారిని చంపడంలో దొరికింది.
* అప్పటి నుంచి జ్యోతి ఇల్లు వదలి హాస్టల్‌కి వచ్చేసింది. హాస్టల్‌లో ఉంటూ బాగా చదివే విద్యార్థుల్ని చంపి వారి చావులో తన ఆనందాన్ని వెదుక్కుంది.

❁ జ్యోతి ఎవరికీ అనుమానం రాకుండా ఉండాలనే ఆలోచనతో ఆడవారిని కిడ్నాప్ చేసి వారు రేప్‌కి గురైనట్లు చిత్రీకరించడం మొదలుపెట్టింది.

* దానివల్ల పోలీసులు మగవారినే అనుమానించారు కానీ ఆమెని అనుమానించ లేదు.
* ఆ తర్వాత ఆ స్త్రీలు అవమానంతో ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించి వారిని కసితీరా చంపి ఉరితీసేది. ఎవ్వరికీ అనుమానం రాకుండా తన వ్రాత కళతో సూసైడ్ నోట్‌ను వ్రాసి పెట్టేది.

❁ రాధిక జ్యోతి యొక్క మ్యూజిక్ క్లాస్‌మేట్. ఆమెని ఒకసారి పార్టీకని తీసుకెళ్లి ఆమెకి మత్తుమందు ఇచ్చి ఆమెని రేప్ చేసేశారని ఏడుస్తూ ఆమె తల్లిదండ్రులకి చెప్పి వారిని నమ్మించింది.

* ఆ తరువాత సమయం చూసుకుని ఆమెని చంపి అదొక ఆత్మహత్యగా చిత్రించింది.

❁ జ్యోతి వాణి విషయంలో కూడా అలాగే చేసింది. కానీ వాణిని చంపే సమయంలో ఆమె తల్లిదండ్రులు రావడంతో మిస్ అయ్యింది. జ్యోతి వాణి ఇంట్లోకి వెంటిలేటర్‌ని తొలగించి ప్రవేశించింది.

❁ జ్యోతి తనపై ఎవ్వరికీ అనుమానం రాకుండా తనను ఎవరో చంపడానికి ప్రయత్నించారని ప్రియను నమ్మించింది.

* కానీ ఆ రోజు ప్రియ ఇంటికి రాజేష్ వచ్చాడు. తాను జ్యోతి నటన అంతా కళ్ళారా చూశాడు. కానీ ఆమె అతన్ని గమనించకుండా తన నటనలో మునిగిపోయింది.

❁ రాజేష్ రాధిక కేసులోనూ, వాణి కేసులోనూ జ్యోతికి సంబంధం ఉండడం గమనించాడు. అతడు డాక్టర్ ద్వారా వాణికి రేప్ జరగలేదని తెలుసుకొని

అది ఒక స్త్రీ పనే అని నిర్ధారించుకుని జ్యోతిని అనుమానించసాగాడు. అందుకే ఆమె గతాన్ని తన తల్లిదండ్రుల ద్వారా తెలుసుకున్నాడు రాజేష్.

* రాజేష్ తనను అనుమానిస్తున్నాడని గ్రహించిన జ్యోతి వాణి కేసులో అతన్ని ఇరికిస్తే తనకి ఏ సమస్యా ఉండదని భావించింది.
* దాని కోసం జ్యోతి ప్రిన్సిపాల్, రాజేష్‌ల వాయిస్‌లు మిమిక్రీ చేసి ఆ ఆడియోని ప్రియకు అందించింది.
* రాజేష్ ఆ విషయం గ్రహించి ప్రియ, జ్యోతిలను కిడ్నాప్ చేసి ప్రియకు జరిగినదంతా చెప్పాడు.
* జ్యోతిని అరెస్ట్‌చేసి సిబిఐ లాకప్‌లో ఉంచాడు.

❁ రాజేష్ ఈ విధంగా తాను కనుగొన్న విషయాలన్నీ మీడియాకు తెలిపాడు. దానితో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

* కానీ అంతలో రాజేష్‌కు ఏదో ఇన్ఫర్‌మేషన్ వచ్చింది. దాన్ని తెలుసుకున్న రాజేష్ ఖంగుతిన్నాడు.

❁ జ్యోతి కస్టడీ నుంచి పోలీసుల్ని చంపి తప్పించుకుందని రాజేష్ మీడియాకు తెలిపాడు.

* అందర్నీ ఆమెపట్ల జాగ్రత్తగా ఉండమని ప్రజల్ని హెచ్చరించాడు. ముఖ్యంగా తెలివైనవారు ఆ సైకో పట్ల అప్రమత్తంగా ఉండమని చెప్పాడు.
* రాజేష్ జ్యోతి ఫోటోని మీడియాకు అందించాడు. అందరికీ ఆమె తెలిసేలా మీడియావారు ఆ ఫోటోని టెలికాస్ట్ చేసారు.

❁ రాజేష్ ప్రియతో జ్యోతి రాధికను చంపి చాలా రోజులైందనీ ఆమె మళ్ళీ ఎవరో ఒకర్ని చంపకపోతే ఆమెకి నిద్రపట్టదనీ కావున జ్యోతి తప్పకుండా వాణిని చంపడానికి వస్తుందని అన్నాడు.

* రాజేష్ వాణి ఇంట్లో పోలీసుల్ని కాపలాపెట్టి తాను కూడా అప్రమత్తంగా ఉన్నాడు.

❁ కస్టడీ నుంచి తప్పించుకున్న జ్యోతి ఒక పార్టీలోకి వెళ్ళింది. అది సిఎ స్టేట్ ర్యాంకర్ అజయ్ తన స్నేహితులకు ఇస్తున్నపార్టీ.

* అజయ్ తాను స్టేట్ ఫస్ట్ వచ్చిన సందర్భంగా ఆ పార్టీని ఇస్తున్నాడు.

⋆ జ్యోతి అజయ్‌ని చంపి ఆనందించాలని భావించింది. పార్టీలో అతనితో క్లోజ్‌గా మెలిగింది.

❋ పార్టీ తర్వాత జ్యోతి మరియు అజయ్‌లు కలసి లాడ్జ్‌కు వెళ్లారు.

⋆ జ్యోతి స్నానం చెయ్యడానికి బాత్‌రూంలోకి వెళ్లింది. అంతలో ఆజయ్ టి.వి. ఆన్ చేశాడు.

⋆ అజయ్ టి.వి.లో సైకో విహారం గురించి చూస్తున్నాడు. అంతలో జ్యోతి స్నానం చేసి బయటికి వచ్చింది. అదే సమయంలో టి.విలో ఆమె ఫోటో చూసి అజయ్ వణికిపోయాడు.

⋆ జ్యోతి అతన్ని క్రూరంగా చంపి అతని చావుతో ఆనందాన్ని పొందింది.

❋ అజయ్ చావును గురించి తెలుసుకున్న రాజేష్ జ్యోతి సమాజంలో తిరిగితే చాలా ప్రమాదమని భావించాడు.

⋆ ఆమెని పట్టుకోవాలంటే వాణిని సమాజంలో స్వేచ్ఛగా తిరగ నివ్వడమే మార్గమని భావించాడు.

⋆ వాణి ఏమాత్రం సెక్యూరిటీ లేకుండా తిరగడం ప్రారంభించింది. అప్పటికే వాణిని కాపుకాసి కూర్చున్న జ్యోతి అదే సమయమని భావించి వాణిపై ఎటాక్ చేసింది.


⋆ దాని కోసమే ఎదురుచూస్తున్న రాజేష్ పోలీసులతో వచ్చి జ్యోతిని అరెస్ట్ చేశాడు.

❋ జ్యోతి తప్పించుకోవడానికి ప్రయత్నించి చాలామంది పోలీసుల్ని చంపేసింది.

⋆ రాజేష్, జ్యోతిల మధ్య జరిగిన పెనుగులాటలో జ్యోతికి కత్తి గుచ్చుకుని ఆమె మరణించింది.

- THE END -

ది లాస్ట్ బర్త్ డే



ది లాస్ట్ బర్త్ డే

-The day should not come.

"హ్యాపీబర్త్‌డే టూ యూ ! హ్యాపీ బర్త్‌డే టూ డియర్ వన్ ! హ్యాపీ బర్త్‌డే టూ యూ ! మెనీ మెనీ హ్యాపీ రిటర్న్స్ ఆఫ్ ది డే రవీ! లెగు స్నానం చేద్దువు గానీ !" నిద్రలోకి అమ్మ మాటలు వినిపిస్తున్నాయి. కానీ నిద్రమత్తులో కళ్ళు తెరుచుకోవడం లేదు. "ఊ.. కాసేపు పడుకోనివ్వమ్మా...! తర్వాత లేస్తానులే అన్నాను. "ఇలా అయితే మనం వెళ్లేది ఉదయానికి కాదు, సాయంత్రానికి. లేవరా లేటవుతుంది." అన్న అమ్మ మాటలకి నా నుంచి సమాధానం లేదు.

పది నిమిషాల పాటు ప్రశాంతత. "అన్నయ్యా! అమ్మ నిన్ను లెమ్మంటుందిరా" అనే అరుపుతో ముందు మెలకువ వచ్చింది. వెంటనే చిరాకొచ్చింది. "నోర్ముయ్ ఎందుకు అరుస్తావ్ ! లేస్తానులే! పో" విసుగుతో నాకే తెలియకుండా నా నోటి నుండి వచ్చిన మాటలు. స్వాతి మారు మాట్లాడకుండా వెళ్లిపోయింది. తర్వాత కళ్ళు మూసుకున్నా నిద్రపట్టలేదు. ముందురోజు నాన్నతో "రేపు నా బర్త్‌డేకి లాంచి మీద పాపికొండలు తీసుకెళ్ళు నాన్నా ప్లీజ్ !" అని బ్రతిమాలుతూ చెప్పిన మాటలు, అతికష్టం మీద పొందిన నాన్న అంగీకారం గుర్తుకువచ్చాయి. వెంటనే ఉలిక్కిపడి పైకి లేచాను. బద్ధకిస్తే మళ్ళీ నాన్న తీసుకెళ్లనంటాడేమోనని భయం. వెంటనే లేచి బెడ్‌రూంలో నుంచి బయటికి వచ్చాను. అమ్మ, నాన్న, చెల్లి రెడీ అయ్యి ఒక్కసారిగా 'హ్యాపీబర్త్‌డే టూ యూ' అన్నారు. లేవడం లేటయ్యినందుకు, చెల్లిని విసుక్కున్నందుకు వారికి నాపై కోపం లేదని అర్థమైంది. మనసు కుదుటపడింది. సమయం రాత్రి ఒంటిగంట అయ్యింది. అద్దంలో బ్లాక్ టీ షర్ట్, బ్లూ ఫ్యాంట్, న్యూ షూష్‌తో నాకు నేనే క్రొత్తగా కన్పిస్తున్నాను.

అమ్మ, నాన్నల ఆశీర్వాదం కోసం వారి వద్దకు వెళ్లాను. అమ్మ నాన్నతో "మనం లవర్స్‌గా ఉన్నప్పుడు ఇద్దరం కలసి పాపికొండలకి వెళ్లాము. మళ్లీ ఇప్పుడు. ఆ టూర్ గుర్తు చేసుకో ప్రకాష్ ! భలే ఎంజాయ్ చేశాంకదా ! మన స్వీట్ మెమరిస్‌ని మళ్ళీ గుర్తు తెచ్చుకుందాం". నాన్న తదేకంగా మౌనంగా అమ్మ వైపే చూస్తున్నాడు. "ఏంటి మాట్లాడవు? నేను ఒక ప్రక్క నుంచి మాట్లాడుతుంటే!" నాన్న చేతిని తన చేతిలోకి తీసుకుంటూ అంది అమ్మ. 'ఏంలేదు శాంతీ! మన పెళ్లయి పదకొండేళ్లయినా

నువ్వు ఇప్పటికీ అప్పటిలాగే ఉన్నావు. నేను చేసే ఈ జాబ్‌కి ఇన్ని టెన్షన్‌ల మధ్య కూడా ఇంట్లో ఇంత హ్యాపీగా గడపగలుగుతున్నానంటే... దిస్ క్రెడిట్ గోస్ టూ యూ!' అన్న నాన్న మాటలకి అమ్మ కళ్ళలో కన్నీళ్ళు. "ఐ లవ్ యు ప్రకాష్" అనేది అమ్మ జవాబు. 'నాన్న తిట్టలేదు కదా ! అమ్మ ఎందుకు ఏడ్చింది? బహుశా ముందు అమ్మ మాటలకు కాస్సేపు నాన్న సమాధానం చెప్పలేదు కదా ! అందుకేమో అనుకున్నాను. అమ్మ నాన్నలది లవ్ మ్యారేజ్ కావడంవల్లనేమో అచ్చం సినిమాల్లో లాగ వాళ్ళు అప్పుడప్పుడూ ఇలా ఏవేవో మాట్లాడుకుంటూంటారు. కానీ ఒకటి మాత్రం తెలుసు. అమ్మానాన్నలకు ఒకరంటే ఒకరికి ప్రాణం. నేనన్నా, చెల్లన్నా వారికి చెప్పలేనంత ఇష్టం. అందుకే ఐలవ్ మై ఫ్యామిలీ. ఇది అప్పటి నా ఆలోచన.

లోపలికి వెళ్లి అమ్మ,నాన్నల ఆశీర్వాదం తీసుకున్నాను. చెల్లి బర్త్‌డే గిఫ్ట్‌గా మంచి పెన్ను ఇచ్చింది. నలుగురం కలసి మా ముందు రోజు ప్లాన్ ప్రకారం రాత్రి ఒకటిన్నర అయ్యేసరికి గోదావరిపై ప్రత్యేక లాంచిలో ప్రయాణానికి సిద్ధం అయ్యాము. లైఫ్‌లో మొదటిసారిగా నీటిమీద ప్రయాణం. చాలా ఆహ్లాదకరంగా ఉంది. లాంచిని మేము ప్రత్యేకించి అద్దెకు తీసుకోవడంవల్ల మా ఫ్యామిలీ సభ్యులు నలుగురం, నడిపే వ్యక్తి తప్ప లాంచీలో బయటివారెవ్వరూ లేరు. రాత్రి ప్రయాణం కావడం చేత కనుచూపు మేరలో ఏమీ కన్పించడం లేదు. లాంచీలో ఒక టేబుల్ ఉంది. దానిపై ఒక తెల్లని క్లాత్ పరిచి ఉండడంవల్ల టేబుల్‌పైన ఏముందో తెలియడం లేదు. లాంచీ రకరకాల జెండాలు మరియు బెలూన్‌లతో ఆగస్టు15కి అలంకరించిన మా క్లాస్‌రూంలా కలర్‌ఫుల్‌గా వుంది. లాంచీలో అరేంజ్ చేసిన ల్యాంప్ వెలుగులో దాదాపు ఉదయంవేళలా మేమందరమూ ఒకరికొకరం స్పష్టంగా కన్పిస్తున్నాము. లాంచీకి ఇరువైపులా మరియు ముందు, వెనుక కూడా మొత్తం నీరే. స్వల్ప అలలతో కూడిన నీలిరంగు గోదావరి నాకు బర్త్‌డే విషెష్ చెప్తున్న నా బెస్ట్ ఫ్రెండ్‌లా కన్పిస్తుంది. నేను చుట్టూ ఉన్న నీటిని చూస్తూ పాపికొండల్లో మేము ప్లాన్ చేసుకున్న ప్లేస్‌ను మా ఫ్రెండ్స్ కొందరు చెప్పిన దానిని బట్టి ఊహించుకుంటూ లాంచీ బెర్త్‌మీద కూర్చున్నాను. 'రవీ' అంటూ ఆప్యాయంగా వెనుక నుంచి ఒక చెయ్యి పిలిచింది. అమ్మ నన్ను నా చెయ్యి పట్టుకుని లాంచీలోని టేబుల్ వద్దకు, తీసుకెళ్లింది. దానిపై ఉన్న వైట్ క్లాత్‌ని తీసెయ్యగానే అక్కడ ఒక పెద్ద అట్టపెట్టె. దానిని తొలగించగానే

నేను అక్కడ ఉన్నవాటిని చూసి ఆనందంతో కూడిన ఆశ్చర్యంలో మునిగిపోయాను. ఒక కలర్‌ఫుల్ కేక్ విత్ క్యాండిల్స్ మరియు రకరకాల చాక్లెట్స్, స్వీట్స్ విత్ కలర్‌ఫుల్ రోజస్. నేను అలా అక్కడ ఊహించకపోవడంతో చాలా ఆనందం కలిగింది. అలాంటి పీస్‌ఫుల్ ప్లేస్‌లో కేక్ కటింగ్. ఊహించుకుంటుంటే ఇప్పటికీ చాలా ఆనందంగా ఉంది. కేక్ మీద '10వ పుట్టినరోజు శుభాకాంక్షలు' అని మాతృభాషలో. మాతృ ప్రేమ కళ్లారా చూస్తున్నట్లనిపించింది. అమ్మ నా చేతికి ఒక చాక్ ఇచ్చి కేక్ కట్ చేయించింది. మొదట పీస్‌ను అమ్మ నా నోట్లో పెట్టి మిగిలిన ముక్కను నాన్నకు పెట్టమంది. సంతోషంగా కేక్‌కటింగ్ అయ్యింది.

నా జీవితంలో మరిచిపోలేని స్వీట్ మెమెరీగా మిగిలిపోతుందని ఆ రోజును నేను వెంటనే నా డైరీలో నోట్ చేసుకున్నాను. ఆ తరువాత మేమంతా రకరకాల ప్రోగ్రామ్స్‌తో సంతోషంగా గడుపుతున్నాము. నా డైరీలో నేను నా జీవితములో మరుపురాని మధురానుభూతిగా మిగులుతుందని ఆనందంగా వ్రాసుకున్న ఆ పేజీ నా డైరీలో చివరిపేజీ అవుతందనీ, నా జీవితంలో మరువలేని చేదు అనుభవాన్ని మిగులుస్తుందని నాకు ఆ క్షణం తెలియదు.

తుఫాను ముందువచ్చే ప్రశాంతతలా గోదావరి నదీ జలమంతా ప్రశాంతంగా తన ఒడిలో తన బిడ్డని లాలిస్తున్న కన్నతల్లిలా కన్పిస్తుంది. ఆనంద సాగరంలో మునిగి తేలుతున్న మేము ప్రక్కనే వున్న మృత్యుసాగర అంచులలోనికి చేరుకున్నా మనే విషయం కాస్త ఆలస్యంగా తెలిసింది. భవిష్యత్‌పై ఎన్నో ఆశలతో, ఎన్నో కలలు కన్న మా కుటుంబ పరిస్థితి నడి సాగరంలో దిక్కులేని నావగా మారిన ఆ క్షణం నన్ను ఇప్పటికీ కలచివేస్తుంది. భార్య పిల్లలతో నిండు జీవితమంతా సంతో షంగా గడపాలని మనసారా కోరుకున్న మా నాన్న మరుక్షణంలో ఏమౌతుందోననే భయంతో, బాధతో నిండిన కళ్ళతో విలపించిన ఆ దృశ్యం ఇప్పటికీ నా కళ్ళకు కన్పిస్తూనే ఉంది. నిస్సహాయ స్థితిలో దిక్కుతోచని దశలో నా ప్రాణం పోయినా నా వాళ్ళను బ్రతికించుకోవాలని పడిన నా తండ్రి ఆరాటం, ఏ క్షణంలో గుండె పగిలి పోయే ఏ ధారుణాన్ని చూడాలోనని తన హృదయాన్ని అరచేతిలో పెట్టుకొని విల విలలాడిన నా తల్లి వదనం ఇప్పటికీ నా మనసులో కదులుతూనే ఉన్నాయి. మా అంతులేని ఆనంద క్షణాలు అరగంటలోనే ఆవిరైన ఆ వైనం నన్ను ఇప్పటికీ దహిస్తూనే వుంది.

సమయం రాత్రి 2 గంటలయ్యింది. చెల్లి అమ్మ ఒడిలో నిద్రపోయింది. నాన్న, అమ్మ చెస్ పూర్తి చేశారు. "చిన్నా! కాస్సేపు నిద్రపోరా...ఎర్లీ మార్నింగ్ ఎంజాయ్ చేద్దువుగానిలే! ఆప్యాయంగా తలనిమురుతూ చెప్పారు నాన్న. 'చిన్నా' ఈ ప్రపంచంలో ఈ పేరుతో నన్ను పిలిచే ఏకైక వ్యక్తి "నాన్న" మాత్రమే. "సరే నాన్న, నాక్కూడా నిద్ర వస్తుంది. కొంచెంసేపు పడుకుంటాను. 3 గంటలకి నన్ను, చెల్లిని లేపండి." నాన్న ఒడిలో పడుకుంటూ చెప్పాను. కళ్ళు మూసుకుని నిద్రపోవడానికి ప్రయత్నిస్తు న్నాను. అమ్మ,నాన్నలు నా గురించి, చెల్లి గురించి, మా చదువుల గురించి, భవిష్యత్ గురించి మాట్లాడుకుంటున్నారు. కొంచెం కొంచెంగా మత్తుగా అన్పిస్తుంది. మనసు నెమ్మదిగా నిద్రలోకి జారుకుంటూ ఉంది. అకస్మాత్తుగా "సార్ ! మనం వెంటనే తీరానికి వెళ్లిపోవాలి. గాలి విపరీతంగా వీస్తుంది" అన్న సైలర్ మాటలు నన్ను నిద్రనుంచి లేపాయి. నాన్న కాస్త కంగారుతో కూడిన స్వరంతో "ఏదైనా ప్రమాదమా?" అన్నారు. "అవునుసార్. గాలి ఎక్కువైతే లాంచీ ఒరిగిపోతుంది. మరీ ఎక్కువైతే తిరగబడిపోయే ప్రమాదం కూడా వుంది." అమ్మ చాలా భయపడుతూ 'ఇప్పుడెలా? మనం తీరానికి చాలాదూరంలో ఉన్నాం కదా' అంది. సైలర్ ఏమీ చెయ్యలేమన్నట్లు నాన్నవైపు చూశాడు. గాలి తీవ్రత క్రమక్రమంగా ఎక్కువవుతూ వుంది. గాలి తాకిడికి లాంచీ నదిపై విపరీతంగా ఊగిపోతుంది. చెల్లి గాలిహోరుకి, మా ఆర్తనాదాలకి నిద్రలేచి ఏడవడం ప్రారంభించింది. అమ్మ చెల్లిని తన ఒడిలో పట్టుకుని ఓదారుస్తోంది.

జరుగుతున్న విపత్తు చాలదన్నట్లు వడగండ్లతో కూడిన విపరీత వర్షం. గాలి వానలో లాంచీ. అలలపోటు ఎక్కువైంది. లాంచీ సైలర్ యొక్క ప్రమేయం లేకుండానే తన దిశను మార్చుకుంది. ఏ క్షణంలో ఎంతటి విపత్తు సంభవిస్తుందోనని మా హృదయాలు వణికిపోతున్నాయి. ఇకపై లాభం లేదనుకున్నాడు కాబోలు. మమ్మల్ని ఆ పెను ప్రమాదంలో నిరాశ్రయుల్ని చేసి సైలర్ దూకి ఈదుకుంటూ వెళ్లిపోయాడు. మాలో నాన్నకి తప్ప మరెవరికీ ఈత రాదు. అమ్మ చెల్లిని, నన్ను గట్టిగా పట్టుకుంది. నాన్న అమ్మను, మమ్మల్ని ఎటువైపు నుంచి ఏ ఆపద వస్తుందోనని వెయ్యికళ్ళతో కాపాడుతూ ఉన్నాడు.


కనురెప్పపాటు. ఒక్కసారిగా భయంకర మృత్యుపవన తాకిడికి లాంచీ దాదాపు పూర్తిగా ఒరిగిపోయింది. ఇంచుమించు లాంచీలో సగానికి నీరు చేరింది. అమ్మ

కళ్ళలో బ్రతుకుతామనే ఆశ చెదిరిపోయింది. వెంటనే నాన్నతో "పిల్లల్ని తీసుకొని ఎలాగైనా నువ్వు వెళ్ళిపో" ఈ జీవితంలో కళ్లెదురుగానే తన ప్రాణం తన నుంచి వెళ్లిపోతుందన్నట్లు నాన్నవైపు చూస్తూ అమ్మ పలికిన మాటలు. తను చావబోతుందనే బాధకంటే నాన్నను, మమ్మల్ని వదిలిపోతుందనే బాధే అమ్మ కళ్ళల్లో నాకు కన్పించింది. కానీ నాన్న మాత్రం అమ్మను ఆ పరిస్థితుల్లో వదిలి వెళ్లడానికి ఒప్పుకోలేదు. బ్రతికితే అందరం కలిసే బ్రతుకుదామన్నట్లు అమ్మ చేతిని పట్టుకొని అమ్మ కళ్ళల్లోకి చూస్తూ ఉండిపోయిన నాన్న చూపులు నన్ను ఇప్పటికీ వెంటాడుతూనే ఉన్నాయి. అమ్మ మనసు పున్నమి వెన్నెలకంటే చల్లనిదనే భావన చాలా తక్కువనిపించిన తరుణం ఇది. 'నేను లేకపోతేనేం? నా ప్రతిరూపం స్వాతి లేదా? కనీసం మీరయినా సంతోషంగా ఉన్నారంటే నా ఆత్మకు శాంతి కలుగుతుంది. వెళ్లు ప్రకాష్. నా మీద నీకున్న ప్రేమ నిజమే అయితే నాకోసం, మన పిల్లలకోసం వారిని రక్షించి నీతో తీసుకెళ్లిపో'. ఉన్న ప్రతీక్షణం అత్యంత విలువైనదన్నట్లు తన కుటుంబాన్ని కాపాడుకోవాలనే బాధతో నిండిన ఆత్రుతతో వ్యక్తపరచిన అమ్మ ఆవేదన వర్ణనాతీతం. నిజంగా ఆ దైవం వుంటే ఇలా చేసినందుకు తప్పక బాధపడితీరతాడనిపించింది. నిస్సహాయ స్థితిలో మనస్సు రాయిచేసుకొని నాన్న వేసిన మొదటి అడుగు మృత్యుసాగరంలా కన్పించే నదిలోకి. ప్రాణం పోయిన జీవశ్చవంలా ఆ క్షణం నాన్న నాకు కన్పించాడు. తన జీవితాన్ని, తన ప్రాణాన్ని తనకు తానుగా వదిలిపెట్టి వెళ్తున్నందుకు నాన్నపడిన బాధ ఏ ఒక్కరికీ ఎదురుకాకూడనిది. ఇదేనా విధి ప్రళయతాండవం? ఇదేనా జాలిలేని ఆ దేవుని కర్కశ లీల? నన్ను ఒకభుజంపై, చెల్లిని మరొక భుజంపై ఎక్కించుకుని దయనీయ పరిస్థితిలో అమ్మని వదలిపెట్టి ఆ రాత్రివేళ నాన్న నదిలో ఈదుకుంటూ వెళ్తున్నాడు. వెనక్కితిరిగి చూస్తూ నాన్న వదిలిన కన్నీళ్ళు మనస్సులేని ఆ నదీగర్భంలో కలిసిపోయాయి. రెండు నిమిషాల ప్రయాణం. దాదాపు 50 సార్లు వెనక్కి తిరిగి అమ్మను చూసిన నాన్న. కనీసం ఆ రెండు నిమిషాలైనా నాన్న అమ్మని తనివితీరా చూడలేకపోయాడు. పెద్దగాలిలో కూడిన అల. లాంచీ ఒక్కసారిగా తల క్రిందులైంది. తల్లిని అలాంటి పరిస్థితుల్లో చూడాల్సిన దుస్థితి ఏ ఒక్కరికీ రాకూడదు. లాంచీ తిరగబడిన ఆ తరుణం, నాన్న పట్టలేని ఆవేదనతో రోధించిన దృశ్యం, నాకీ జన్మనిచ్చిన దేవుణ్ణి ద్వేషించాను. ఈ ప్రయాణానికి మూల కారణమైన నన్ను నేను అసహ్యించుకున్నాను.

కలతనిండిన కళ్ళతో, శోక సముద్రం వంటి హృదయంతో, బరువెక్కిన భరించలేని భుజాలతో నాన్న దిక్కుతెలియని దిక్కులో తన ప్రయాణం కొనసాగిస్తున్నాడు. ఆ క్షణంలో ఎడారిలో ఎండమావిలా అటుగా వెళ్తున్న ఒక లాంచి. మమ్మల్ని మ్రింగివేయడానికే అన్నట్లు వచ్చిన గాలివాన మటుమాయం అయ్యింది. నాన్న అతికష్టం మీద ఆ లాంచీని చేరాడు. వారు మాకు సహాయం అందించి మమ్మల్ని లాంచీపైకి చేర్చారు.నాన్న తన భుజాలనుంచి మమ్మల్ని క్రిందికి దించి కన్నీటిసాగరంలో మునిగిపోయాడు. జరిగిన దారుణం మమ్మల్ని హింసిస్తున్న ఆ సమయంలో మా గుండెలు పగిలిపోయిన సంఘటన. ఆ భయంకర ప్రయాణంలో అలల తాకిడికి చెల్లి చనిపోయింది. ఇకపై ఏడవడానికి కన్నీళ్ళు కూడా రాని పరిస్థితి. నాన్న చెల్లిని చూసిన తర్వాత ఏడవలేదు. రెండు నిమిషాలపాటు మౌనంగా ఉండిపోయాడు. 'స్వాతీ!' అంటూ గట్టిగా అరిచి చెల్లి శవాన్ని ఎత్తుకొని 'శాంతీ! ఏది నీ ప్రతిరూపం?' అని బాధతో అరిచి వెంటనే ఆ నదిలోకి దూకేశాడు. నా గుండె పగిలిపోయింది. ఆ లాంచీలోని అనేకమంది నాన్నని కాపాడడానికి ప్రయత్నించినప్పటికీ కనీసం వాళ్ళకి శవాలు కూడా దొరకలేదు. నేను నాన్న, చెల్లిలకోసం ఆ నదిలో దూకబోతుంటే ఆ లాంచీలోని జనం నన్ను ఆ పని చెయ్యనివ్వలేదు. తర్వాత వారం రోజుల పాటు రావుగారు నన్ను ఒక్క క్షణం కూడా ఒంటరిగా వదిలిపెట్టలేదు. నేను ఎందుకు బ్రతికానో నాకే అర్థం కాలేదు. నా జీవితంలోని నా ఆనందాలన్నింటినీ మ్రింగేసిన నాపుట్టిన రోజంటే అసహ్యం వేసింది. 14 సంవత్సరాల నుంచి నేను నా పుట్టినరోజు ఎప్పుడో కూడా మర్చిపోయి బ్రతుకుతున్నాను.

రావుగారు, నన్ను కన్నతండ్రిలా పెంచిన తండ్రి. ఒక అనాథను ఆదరించి ఐపిఎస్ ఆఫీసర్‌గా మార్చిన నా తండ్రి. నాన్న నాకు ఎప్పుడూ చెప్తుంటారు. నేను నా జీవితంలో ఆ రోజే చనిపోయి ఉంటే ఇప్పుడు ఇంత గొప్పవాడిని అయి ఉండేవాడిని కాదని. నా జీవితంలో నాకు ఏ లోటూ లేదు. కానీ అమ్మ, నాన్న మరియు చెల్లిలను కోల్పోవడం లోటు అనే చిన్న మాటతో నేను సరిపెట్టలేను.

- THE END -


సౌఖ్య కిరణం

స్వాతికిరణం

- A story of sincere Love...

❁ వైజాగ్ రైల్వే స్టేషన్. కిరణ్ స్వాతిని ట్రైన్ ఎక్కించాడు.

* కిరణ్ ఎందుకో కంగారు పడుతున్నాడు.
* అతని కళ్ళలో స్వాతి మీద ప్రేమ స్పష్టంగా కన్పిస్తుంది.
* కిరణ్‌కి స్వాతి వైజాగ్ నుంచి హైదరాబాద్ వెళ్లడం ఎందుకో ఇష్టం లేదు.
* కిరణ్ మొహంలో ఏదో తెలియని కలవరపాటు, భయం కన్పిస్తున్నాయి.
* స్వాతి కిరణ్‌ని కంగారుపడవద్దని, తమ ప్రేమ విషయం తన తల్లిదండ్రులకు చెప్పి వారిని ఒప్పించి వెంటనే వచ్చేస్తానని, అస్సలు లేట్ చెయ్యనని చెప్పి అతని నుదుటి మీద ముద్దుపెట్టి ట్రైన్ ఎక్కింది.
* కిరణ్ అయిష్టంగానే స్వాతి కోరికను కాదనలేక ఆమెను పంపిస్తున్నాడు.
* స్వాతి ట్రైన్‌లో కిటికీ వద్ద కూర్చుని ఫ్లాట్ ఫాంపై నిలబడి ఉన్న కిరణ్ వైపు చూస్తుంది.
* కిరణ్ మనసులో ట్రైన్ ఎక్కడ వెళ్లిపోతుందోనని భయం ఎక్కువవ సాగింది.
* ట్రైన్ నెమ్మదిగా కదులుతుంది, కిరణ్ మనసులో ఎడబాటు మరింత ఎక్కువవుతుంది.
* ట్రైన్ ఫ్లాట్ ఫాం నుంచి దూరంగా వెళ్లి పోయింది.
* స్వాతి, కిరణ్‌లు ఒకరి నొకరు కన్పించినంత దూరం చూసుకుంటూ ఉన్నారు.
* కిరణ్ ఫ్లాట్ ఫాంపై నిలబడి ట్రైన్ వెళ్లిన వైపు చూస్తూ వుండి పోయాడు.

❁ స్వాతి కిటికీ దగ్గర కూర్చుంది, చిరు గాలికి ఆమె ముంగుర్లు కదులుతున్నాయి.

* సూర్యకిరణాలు పడి స్వాతి ఎర్రని పెదవులు మెరుస్తున్నాయి.
* స్వాతి పెదవులు నెమ్మదిగా విచ్చుకున్నాయి. ఆమెకి ఒక సంఘటన జ్ఞాపకం వచ్చింది.

❁ కొంతమంది ఆకతాయి కుర్రాళ్ళు ఒక అమ్మాయిని ఏడిపిస్తున్నారు.

* ఆమె వారి చేష్టలకు అత్యంత ఇబ్బందికి గురవుతుంది. ఆ సమయంలో స్వాతి కిరణ్ కోసం బస్టాప్‌లో ఎదురు చూస్తుంది.
* అది గమనించిన స్వాతి వారిని వారంచడానికి ప్రయత్నించింది.

* వారు వినకపోగా స్వాతిని కూడా ఇబ్బంది పెట్టారు.
* అంతలో కిరణ్ అక్కడికి వచ్చాడు.
* వారు అలా చెయ్యడం తప్పని అన్నాడు.
* వారు కిరణ్‌ని ఎదుర్కొని అతన్ని కొట్టబోయారు.
* కిరణ్ వారందరికీ బుద్ధి చెప్పి ఆ అమ్మాయిని బస్ ఎక్కించి తన కాలేజ్‌కి పంపాడు.
* స్వాతి, కిరణ్‌లు అక్కడి నుంచి కిరణ్ బైక్‌మీద వెళ్ళిపోయారు.

❁ స్వాతి సెల్‌ఫోన్ మ్రోగింది. ఆమె తన జ్ఞాపకం నుంచి బయటికి వచ్చింది. కిరణ్ ఆమెకి ఫోన్ చేశాడు.

* స్వాతి ఫోన్ ఎత్తింది. కిరణ్ ఆమె ఎంత దూరం వెళ్లిందోనని అడిగాడు.
* కిరణ్ ఆమెను జాగ్రత్తగా వెళ్లమని చెప్పాడు.
* కిరణ్ ఆమెతో 'ఐ మిస్‌యురా' అన్నాడు.
* స్వాతి 'మిస్ యూ టూ' అంది.
* కిరణ్ 'ఐ లవ్ యు' అన్నాడు.
* స్వాతి 'లవ్ యు టూ' అంది.
* ఫోన్‌కట్ చేసిన స్వాతి సెల్‌ఫోన్‌లోని కిరణ్ ఫోటో ప్రేమతోచూస్తూ వుంది.

❁ స్వాతి, కిరణ్‌ల మధ్య ఒక లవ్ సాంగ్.

❁ 'యువర్ అటెన్షన్ ప్లీజ్' అంటూ రైల్వే అనౌన్స్ మెంట్ విన్పిస్తుంది.

* ట్రైన్ తుని రైల్వేస్టేషన్‌లో ఆగింది.
* ఒక కుటుంబం ట్రైన్ ఎక్కుతుంది. వారు మొదటిసారిగా ట్రైన్ ఎక్కుతుండడం వలన వారికి అంతా క్రొత్తగా ఉంది.
* వారిలో ఇంటి యజమానికి చెవుడు ఉంది. వారు మొత్తం మీద కాసేపు వారి అమాయకత్వంతో కొంచెం హడావిడి చేసి ట్రైన్ ఎక్కారు.
* ఆ కుటుంబం తిన్నగా వచ్చి స్వాతి ఎదుటి సీట్‌లో కూర్చున్నారు.
* స్వాతి వారి హడావిడి చూసి నవ్వుకుంది.
* ఆమె నెమ్మదిగా ట్రైన్ కిటికీపై వాలి కూర్చుంది. ఆమె వేగంగా వెనక్కి వెళ్తున్న పచ్చని వరిపైరుల అందాన్ని చూస్తుంది.

* స్వాతికి ఆ పచ్చని పైరులలో నుంచి కిరణ్‌తో ఏర్పడిన తొలిపరిచయం గుర్తొచ్చింది.

❋ ఆ రోజు స్వాతి పుట్టినరోజు. ఆమె పుట్టినరోజు వేడుకలు తన బాబాయి గారింట్లో ఎంతో సంతోషంగా జరుగుతున్నాయి.

* స్వాతి తన స్నేహితులతో చాలా సంతోషంగా గడుపుతుంది.
* ఆమె కలర్‌ఫుల్‌గా తన బర్త్‌డే పార్టీని ఎంజాయ్ చేసింది.
* స్వాతికి తాను ఎంతో ఎంజాయ్ చేసినాసరే తన మనసులో ఒక మూల తెలియని అసంతృప్తి మిగిలిపోయింది.
* ఆమె ఆ సాయంత్రం స్వీట్స్ తీసుకొని మదర్స్ అనాథ ఆశ్రమానికి బయలుదేరింది.

❋ స్వాతి ఆ ఆశ్రమానికి రాగానే పిల్లలంతా ఎంతో ఆనందంగా ఆమెని హత్తుకున్నారు.

* ఆమె వారికి ఆహార పదార్థాలు పంచి వారితో కొంతసేపు సరదాగా గడిపింది.
* స్వాతి సమయం 5 కావడంతో అక్కడి నుంచి బయలు దేరింది.

❋ స్వాతి ఆశ్రమం నుంచి ఆ ప్రక్కనే ఉన్న వరి పైరులలోనికి వెళ్లింది.

* ఆమె అక్కడ కూర్చుని అస్తమిస్తున్న సూర్యుని అందాన్ని చూస్తూ వుంది.
* ఆ అందమైన దృశ్యాన్ని చూస్తూ, పక్షుల శబ్దాల్ని, వింటున్న స్వాతి మనసు ఎంతో ఆహ్లాదంగా వుంది.
* అనాథలను కలవడం, ప్రకృతి సౌందర్యాన్ని ఎంజాయ్ చేయడంతో స్వాతి మనసులోని అసంతృప్తి తొలగిపోయింది.
* అనుకోకుండా ఆమెకి ఆశ్రమంలో తాను మర్చిపోయిన తన హ్యాండ్‌బ్యాగ్ గుర్తొచ్చింది.
* ఆమె తిరిగి మళ్ళీ ఆ అనాథాశ్రమానికి బయలుదేరి వెళ్లింది.

❋ ఆశ్రమానికి చేరుకున్న స్వాతి అక్కడ పిల్లలతో సంతోషంగా గడుపుతున్న కిరణ్‌ను చూసింది.

* అక్కడ వాలంటీర్ల ద్వారా అతని వివరాలు తెలుసుకుంది.

* వారు అతనిపేరు కిరణ్ అనీ, ఆ శరణాలయ నిర్వహణలో తనదైనసహకారం అందిస్తూ ఉంటాడనీ స్వాతికి తెలిపారు.
* స్వాతికి అతని ఔదార్యం నచ్చి అతని వద్దకు వెళ్లి పరిచయం చేసుకుంది. ఆ విధంగా స్వాతి, కిరణ్‌ల తొలిపరిచయం ఏర్పడింది.

❋ స్వాతి తన ఫ్రెండ్స్‌తో షాపింగ్‌కు వెళ్లింది.

* అక్కడికి ఎప్పటినుంచో స్వాతిని ప్రేమిస్తున్న వాసు వచ్చాడు.
* అతడు ఆమెని ఇంప్రెస్ చెయ్యడానికి ఎన్నో ప్రయత్నాలు చేసి విఫలమయ్యాడు.
* స్వాతి తన షాపింగ్ పూర్తి చేసుకొని తన ఫ్రెండ్స్‌తో బయటికి వచ్చింది.

❋ ఒక పెద్దావిడ ఒక బ్యాగ్ నిండుగా డబ్బుకట్టలు పెట్టుకొని రిజిస్ట్రార్ ఆఫీసు నుంచి వస్తుంది.

* అదును చూసి ఒక దొంగ ఆ బ్యాగ్ తీసుకొని పారిపోతున్నాడు.
* అదంతా అటుగా వస్తున్న స్వాతి, ఆమె ఫ్రెండ్స్ చూశారు.
* వారు అతన్ని ఆపడానికి ప్రయత్నించారు. కానీ విఫలమయ్యారు.
* స్వాతి ఆ దొంగను పట్టుకోవాలని అతని వెంట పరిగెత్తింది.
* అంతలో కిరణ్ ఆ దొంగకు అడ్డంగా నిలబడి అతన్ని పట్టుకొని ఆ బ్యాగ్ లాక్కొన్నాడు.
* అతన్ని కాలర్ పట్టుకొని లాక్కొచ్చి ఆ డబ్బును ఆ పెద్దావిడకి అందచేశాడు కిరణ్.
* ఆవిడ కిరణ్ తమ జీవితాల్ని కాపాడడానీ, తాను ఆ డబ్బు తన కొడుకు ఆపరేషన్‌కోసం తన ఏకైక ఆస్తి అయిన ఇల్లు అమ్మి తెస్తున్నట్లు చెప్పింది.
* కిరణ్ ఆ కుటుంబం మొత్తాన్ని అనాథలు కాకుండా కాపాడాడని అతనికి చేతులెత్తి నమస్కరించింది.
* కిరణ్ ఆమెని వారించి అక్కడినుంచి పంపించాడు.
* అక్కడ ఉన్న వారంతా ఆ దొంగని చావబాదగా కిరణ్ వారిని ఆపి తన మాటల ద్వారా ఆ దొంగకు అతని తప్పు తెలియజేశాడు.
* ఆ దొంగ తప్పనిసరి పరిస్థితుల్లో, ఉద్యోగం దొరకక ఆ పనికి పాల్పడినట్లు చెప్పి జీవితంలో మరెప్పుడూ అలా చెయ్యనని కిరణ్‌కు మాటిచ్చాడు.

* అదంతా చూస్తున్న స్వాతి కిరణ్‌కు అభిమానిగా మారింది.
* ఆమెకిరణ్‌వద్దకు వెళ్లి తాను ఆ రోజు ఆశ్రమంలో కలిసినట్లు గుర్తుచేసింది.
* ఆరోజు నుంచి వారిద్దరూ మంచి స్నేహితులుగా మారారు.
* స్వాతి తన ఫ్రెండ్స్ వద్ద పదే పదే కిరణ్ ప్రస్తావన తెచ్చేది. వారు అది ప్రేమేమోనని ఆమెని ఆటపట్టించేవారు.

❁ స్వాతి, కిరణ్‌లు అనేకచోట్లకు కలిసి వెళ్లారు. స్వాతి ప్రతి పని లోనూ కిరణ్, అతని ప్రతి పనిలోను స్వాతి సహాయం అందించుకున్నారు. స్వాతికి కిరణ్‌తో గడుపుతున్న ప్రతి నిమిషం చాలా సంతోషంగా అన్పిస్తూ ఉంది.

❁ స్వాతి, కిరణ్‌లు బైక్‌పై వెళ్తున్నారు.

* కొంతమంది రౌడీలు పెళ్ళి చేసుకోవడానికి వెళ్తున్న ఒక ప్రేమ జంటను వెంబడించి అమ్మాయిని లాక్కొని కారులో కూర్చో పెట్టి, అబ్బాయిని తీవ్రంగా కొడుతున్నారు.
* ఆ అమ్మాయి అతన్ని విడిచిపెట్టమని తమ ప్రేమకు అడ్డురావద్దని వారిని ప్రాధేయపడింది.
* ఆమె తండ్రి తనను తీసుకురమ్మని డబ్బు ఇచ్చాడని వారు ఆమెని బలవంతంగా లాక్కొని పోడానికి ప్రయత్నిస్తున్నారు.
* అది చూసిన స్వాతి కిరణ్‌ను బైక్ ఆపమనిచెప్పి వెంటనే పరిగెత్తుకుంటూ వెళ్లిఆమెని వదలిపెట్టమని, ప్రేమజంటను విడదీయకూడదనిబ్రతిమాలింది.
* వారు స్వాతిని ప్రక్కకు నెట్టేశారు.
* కిరణ్ క్రింద పడిపోతున్న స్వాతిని పట్టుకుని వారందర్నీ కొట్టి పడేశాడు. దానితో వారు స్వాతి వైపు చూడడానికి కూడా భయపడ్డారు.
* ఆ క్షణంలో కిరణ్ కళ్ళలో కోపం గమనించింది స్వాతి.
* కిరణ్ ఆ ప్రేమ జంటకు దగ్గరుండి పెళ్లి జరిపించాడు. వారు జీవితాంతం అన్యోన్యంగా ఉండి అందరికీ ఆదర్శంగా నిలవాలని చెప్పాడు.
* కిరణ్ వారికి ప్రేమకు సరైన అర్థం ఒకరినొకరు ప్రేమించడం మాత్రమే కాదనీ, ఒకరినొకరు అర్థం చేసుకొని ఒకరికోసం ఒకరు సర్దుకుపోవాలని చెప్పాడు.

* కిరణ్ మాటలు విన్న స్వాతికి అతనిపై తనకున్నది ప్రేమేనని నిర్ధారించు కుంది. తనకు కిరణ్‌యే సరైన భర్త అని నిర్ణయించుకుంది.

❋ స్వాతి తన ప్రేమ విషయం ఆమె స్నేహితులకు తెలిపింది.

* కిరణ్‌కు ఆ విషయం ఎలా చెప్పాలని వారిని సలహా అడిగింది.
* వారు ఒక్కొక్కరూ ఒక్కొక్క సలహా ఇచ్చారు.
* స్వాతి వారు ఇచ్చిన పిచ్చి సలహాలకు వారిని తిట్టి నవ్వుకుంది.
* స్వాతి కిరణ్ మంచి మూడ్‌లో ఉన్నపుడు తన ప్రేమ విషయం చెప్తానని తన స్నేహితులకు చెప్పింది.

❋ స్వాతి, కిరణ్‌లు ఆర్.కె.బీచ్‌కు వెళ్లారు.

* స్వాతి కిరణ్‌కు తన ప్రేమ విషయం చెప్పాలని భావించి ఆ రోజు తనకెంతో ఇష్టమైన వైట్ డ్రస్ వేసుకొని వచ్చింది.
* స్వాతి ఎన్నో సందర్భాల్లో కిరణ్‌కు తన ప్రేమ విషయం చెప్పడానికి ప్రయత్నించింది.
* స్వాతి ఆ రోజంతా క్రొత్తగా, వింతగా ప్రవర్తించడంతో కిరణ్‌కు స్వాతి ఏదో చెప్పడానికి ప్రయత్నిస్తుందని అతనికి అర్థమైంది.
* స్వాతి ఎంత ప్రయత్నించినాసరే తన ప్రేమ విషయం అతనికి చెప్పలేక పోయింది.
* వారిద్దరూ బీచ్ నుంచి ఇంటికి వెళ్లడానికి రోడ్డుపై నడుస్తున్నారు. స్వాతి ఎలాగైనాసరే తాను చెప్పాలనుకున్న విషయం చెప్పేయ్యాలని నోరు తెరిచి 'కిరణ్' అంది. అంతలో
* స్వాతి అక్కడ రోడ్ దాటుతున్న ఒక పాపను చూసింది. అదే సమయంలో వేగంగా దూసుకువస్తున్న లారీని స్వాతి గమనించింది. డ్రైవర్ త్రాగి నడుపుతున్నాడు.
* స్వాతి ఆ పాపను కాపాడాలని వెంటనే పరిగెత్తుకొని వెళ్లి ఆ పాపను ప్రక్కకు నెట్టేసింది.
* స్వాతికి ఆ సమయంలో హృదయ స్పందన వేగం పెరిగిపోయి ఒక పదిహేను నిమిషాలపాటు ఆమెకి ఏమీ అర్థం కాలేదు.
* స్వాతి కళ్ళు తెరచి చూసేసరికి ఆమెకి కిరణ్ కన్పించలేదు.

* అతనుఎక్కడికి వెళ్లాడోనని ఆలోచించిన స్వాతి వెంటనే కిరణ్‌కు ఫోన్ చేసింది.
* స్వాతి కిరణ్‌ను వెంటనే కైలాసగిరికి రమ్మని అతనికి ఒక ముఖ్యమైన విషయం చెప్పాలని చెప్పి ఫోన్ పెట్టేసింది.

❁ స్వాతి వెంటనే కిరణ్‌కు తన ప్రేమ విషయం చెప్పాలని భావించి కైలాసగిరికి వెళ్లే బస్ ఎక్కేసింది.

* స్వాతి కిరణ్‌కు తన ప్రేమను ఎలా చెప్పాలో అని ఆలోచిస్తుండగానే బస్ కైలాసగిరికి చేరుకుంది.
* స్వాతికి కిరణ్‌కు తన ప్రేమ గురించి చెప్పాలనే ఆలోచన తప్ప మరే ఆలోచనా ఆమెకి లేదు. ఆమె కనీసం టికెట్ కూడా తీసుకోలేదు. స్వాతి బస్ దిగింది.

❁ స్వాతికి ఎదురుగా కిరణ్ కన్పించాడు. కిరణ్ అప్పటికే అక్కడికి చేరుకున్నాడు.

* స్వాతి కిరణ్‌కు తన ప్రేమ తెలుపాలని వేగంగా అతనివైపు నడుస్తూ వుంది.
* అంతలో ఒక అబ్బాయి విసిరిన క్రికెట్ బాల్ స్వాతివైపుకు దూసుకొచ్చింది.
* స్వాతి భయంతో తన రెండుచేతులూ అడ్డుపెట్టుకుని తన మొహం ప్రక్కకు తిప్పింది.
* ఆ బాల్ ఆమెకి తగలకపోవడంతో స్వాతి రిలాక్స్ అయ్యింది.
* అదంతా చూస్తున్న కిరణ్ మొహంలో కంగారు, ఆందోళన కన్పించాయి.
* స్వాతి అతని వద్దకు వెళ్లి 'ఐయామ్ ఒకే. నువ్వు కంగారు పడకు' అంది.
* కిరణ్ 'ఏంటో చెప్పాలన్నావు ?' అన్నాడు.
* స్వాతి కిరణ్‌ను తీసుకొని కైలాసగిరి అంచులో ఉన్న ఎత్తయిన ప్రదేశానికి చేరుకుంది.

❁ కిరణ్, స్వాతిలు ఆ ఎత్తయిన ప్రదేశంలో ఎదురెదురుగా నిలబడ్డారు.

* స్వాతి కిరణ్‌కు ఎలాగైనా తన ప్రేమ విషయం చెప్పెయ్యాలని నిశ్చయించుకుంది.
* కిరణ్ కళ్ళలో ఏదో కంగారు కన్పిస్తుంది.
* కిరణ్ స్వాతివైపు చూస్తూ 'చెప్పుస్వాతి' అన్నాడు. అతని స్వరంలో ఏదో బెడద విన్పిస్తుంది.
* స్వాతి ఎలాగైతేనేం ధైర్యంచేసి తన మనసులోని మాట చెప్పడానికి సిద్ధపడింది.

❋ స్వాతి సెల్‌ఫోన్ రింగ్ అవ్వడంతో ఆమె తన ఊహల్లోంచి బయటికి వచ్చింది.

* ట్రైన్ వేగంగా దూసుకెళ్తుంది. కిరణ్ మరల ఫోన్ చేశాడు.
* కిరణ్ స్వాతితో మాట్లాడి మళ్ళీ ఫోన్ చేస్తానని అన్నాడు.
* ట్రైన్ రాజమండ్రి రైల్వే స్టేషన్‌లో ఆగింది.
* స్వాతి ఎదురుగా ఉన్న కుటుంబ సభ్యులు అందరూ క్రిందికి దిగారు. ఆ కుటుంబంలోని చెవిటి వ్యక్తి మాత్రం స్వాతి ఎదురుగా కూర్చున్నాడు. అతన్ని అతని భార్య పిలుస్తుంది. అతడు పలకడం లేదు.
* స్వాతి అతన్ని పిలిచింది. అతడు పలకలేదు. స్వాతి అతన్ని మరల పిలిచింది. అతడు ఎన్నిసార్లు పిలిచినా పలకలేదు.
* అంతలో అతని భార్య వచ్చి 'ఈ చెవిటి మిషన్ పెట్టుకోవచ్చుగా, ఎన్నిసార్లు పిలిచినా పలకవేం? టిఫిన్ చేద్దువుగాని రా!' అంటూ తీసుకెళ్లింది. స్వాతి నవ్వుకుంది.

❋ ఆ కుటుంబ సభ్యులు టిఫిన్ చేస్తున్నారు.

* వారిలో ఒక లావుగా ఉన్న బాలుడు ఉన్నాడు. అతని తిండికి, అతని తండ్రి అయిన ఆ చెవిటివ్యక్తి చేష్టలకు అందరికీ నవ్వొచ్చింది.

❋ ట్రైన్ బయలుదేరింది. స్వాతి తన ఊహల్లోకి జారుకుంది.

❋ స్వాతి ధైర్యం తెచ్చుకొని కిరణ్‌కు 'ఐ లవ్‌యూకిరణ్' అని చెప్పింది. తాను ఆ విషయం చెప్పడానికి అనేకసార్లు ప్రయత్నించిందని చెప్పింది. స్వాతి కిరణ్‌లేని జీవితం లేదని అంది.

* కిరణ్ ఆ మాటలకు సమాధానం చెప్పలేదు. అతని మొహంలో ఎటువంటి మార్పూ లేదు.
* కిరణ్ తన ప్రేమను అంగీకరిస్తాడో లేదోనని స్వాతి ఎంతగానో భయపడుతుంది.
* కిరణ్ స్వాతివైపు నెమ్మదిగా నడుస్తూ వచ్చి ఒక్కసారిగా ఆ ఎత్తయిన ప్రదేశం నుంచి క్రిందికి దూకేశాడు.
* స్వాతికి ఏం జరుగుతుందో ఏమాత్రం అర్థంకాలేదు. ఆమె కంగారుగా క్రిందికి చూసింది. ఆమెకి అక్కడగుంపుగా జనంకన్పించారు. స్వాతికి కళ్ళు తిరిగాయి.

* అంతలో స్వాతిని ఆమె తండ్రి రాఘవరావు పట్టుకున్నారు. స్వాతి ఆయన్ని చూడగానే ఏడుస్తూ కిరణ్ క్రిందికి దూకేశాడని కంగారుపడుతూ చెప్పింది.
* ఆయన స్వాతిని కంగారు పడవద్దని, కిరణ్‌కు ఏమీ కాదని క్రిందికి వెళ్లి చూద్దామని అన్నాడు.

❋ తండ్రిమాట ప్రకారం స్వాతి పరిగెత్తుకుంటూ క్రిందికి వెళ్తుంది. తన తండ్రి ఆమె వెంటే వస్తున్నారు.

* స్వాతి క్రిందకు వస్తూ ఒక్కసారిగా వెనక్కి తిరిగి 'రా నాన్నా ! తొందరగా రా!' అంది. అక్కడ ఆమెకు తన తండ్రి కన్పించలేదు.
* ఆమె కంగారుపడుతూ 'నాన్నా నాన్నా...' అంటూ ఏడుస్తుంది. అంతలో ఆమె భుజం మీద చెయ్యిపడింది.
* స్వాతి వెనక్కి తిరిగి చూసింది. ఆమె కళ్ళలో కన్నీరు పోయి ఆనందం కలిగింది.
* ఎదురుగా కిరణ్ ఉండడంతో స్వాతి పోయిన ప్రాణం వెనక్కి వచ్చినట్లు భావించింది.
* స్వాతి కిరణ్‌పై అలిగి 'ఎందుకిలా చేవావ్? నేనెంత భయ పడ్డానో తెలుసా?' అంటూ అతన్ని ఛాతిమీద కొట్టింది. ఆమె కళ్ళలో కన్నీళ్లు ఉబికి ప్రవహిస్తున్నాయి.
* కిరణ్ 'ఐ లవ్‌యూ స్వాతి' అన్నాడు. ఆ మాటతో ఆమె కోపం, భయం, బాధ అన్నీ పోయాయి.
* స్వాతి కిరణ్‌ను ప్రేమతో కౌగిలించుకుంది. కిరణ్ కూడా ఆమెను కౌగిలించుకున్నాడు.

❋ స్వాతి, కిరణ్‌ల మధ్య ప్రేమ సాంగ్

❋ స్వాతి, కిరణ్ వడిలో పడుకుంది. వారిద్దరూ కిరణ్ రూంలో ఉన్నారు.

* స్వాతికి వెంటనే తన నాన్న వచ్చిన విషయం గుర్తొచ్చింది.
* స్వాతి తన తండ్రి తన బాబాయి ఇంటికి వెళ్లుంటారని, కావున వెంటనే ఇంటికి వెళ్లి తన తండ్రితో తమ ప్రేమ విషయం చెప్దామని అంది.
* కిరణ్ రాఘవరావుగారు అతన్ని కలిశారనీ ఒక ముఖ్యమైన పని ఉండి వైజాగ్ వచ్చారనీ, స్వాతిని కలవడానికి కైలాసగిరి వచ్చినట్లు, మళ్ళీ ఆ

పనిపై హైదరాబాద్‌వెళ్లి పోయారనీ కిరణ్ చెప్పాడు. ఆ విషయం స్వాతికి చెప్పమన్నారని కిరణ్ అన్నాడు.

* స్వాతి కిరణ్‌కోసం కంగారుపడడం తన తండ్రి ప్రత్యక్షంగా చూడడంతో ఆయనకి విషయం మొత్తం అర్థమై ఉంటుందని స్వాతి కిరణ్‌తో అంది.
* తాను వెంటనే హైదరాబాద్ వెళ్లి తన కుటుంబ సభ్యులకు తమ ప్రేమ విషయం చెప్పి ఒప్పించి వెంటనే వచ్చేస్తానని అంది.
* కిరణ్ ఆమెని వదిలి ఒక్కక్షణం కూడా ఉండలేనని అన్నాడు. కావున ఆమెని వెళ్లవద్దని కిరణ్ చెప్పాడు.
* కానీ స్వాతి తన పేరెంట్స్ తమని అపార్థం చేసుకోకముందే వారి మధ్య జరిగిన విషయాలన్నీ చెప్పాలనీ, వారికి కిరణ్ వ్యక్తిత్వం అర్థమయ్యేలా చెయ్యాలనీ, అతన్ని బలవంతంగా ఒప్పించి వైజాగ్ నుండి హైదరాబాద్ బయలుదేరింది.

❁ విజయవాడ రైల్వే స్టేషన్‌లో ట్రైన్ ఆగింది.

* స్వాతి ఎక్కుతున్న, దిగుతున్న ప్రయాణీకులను చూస్తూ కూర్చుంది.
* అంతలో ఆమెకి కిరణ్ నుంచి ఫోన్ వచ్చింది.
* కిరణ్ ఆమెను తనకు బోర్‌కొడుతుందేమోనని అడిగాడు.
* స్వాతి తనకు ఏమాత్రం బోర్‌గా లేదని, తమ ప్రేమకథను గుర్తు చేసుకుంటూ ఆ మధురక్షణాల్ని అనుభవిస్తూ తాను ప్రయాణం చేస్తుందని చెప్పింది.
* కిరణ్ ఆమెని ఒకసారి కళ్ళుమూసుకోమన్నాడు. ఆమె ఎందుకని అడిగింది. కిరణ్ ముందు తాను చెప్పినట్లు చెయ్యమన్నాడు. స్వాతి సరేనని కళ్ళు మూసుకుంది.
* కిరణ్ ఆమెని కళ్ళు తెరవమన్నాడు. స్వాతి కళ్ళు తెరిచింది. ఆమె ఎదురుగా కిరణ్ ఉన్నాడు.
* స్వాతి ఆశ్చర్యంతో 'నువ్వెలావచ్చావ్ ?' అంది.
* కిరణ్ ఆమెని వదిలి ఉండలేక తనతోపాటే వచ్చేసినట్లు చెప్పాడు.
* కిరణ్‌కు తన మీద ఉన్న ప్రేమకు స్వాతి ఎంతగానో ఆనంద పడింది.
* సమయం రాత్రి 11 అయ్యింది. స్వాతి తనకు నిద్ర వస్తుందని పడుకుంది.

* కిరణ్ ఆమెకి ఎదురుగా ఉన్న బెర్త్ మీద పడుకుని ఆమె మొహం చూస్తున్నాడు. అతనికళ్ళలో స్వాతిమీద ప్రేమ ప్రస్ఫుటంగా కన్పిస్తుంది.కిరణ్‌కు నిద్రపట్టడం లేదు.
* కిరణ్ తన పర్సనల్ డైరీ తెరిచాడు.

❁ కిరణ్ కాలేజి రోజులు. కిరణ్ తన స్నేహితులతో ఆకతాయిగా బాధ్యత లేకుండా తిరుగుతూ ఉన్నాడు. బాధ్యతలేని కాలేజ్ కుర్రాడు కిరణ్. ఆకతాయిలతో ఒక సాంగ్.

* కిరణ్ అతని పనికిమాలిన స్నేహితులతో బస్టాప్‌లో కూర్చున్నాడు.
* వారు వచ్చిపోయే అమ్మాయిలవైపు చూసి వారి అందాల గురించి కామెంట్ చేసుకుంటున్నారు.
* కిరణ్ అటుగా వస్తున్న కొంతమంది అమ్మాయిలను చూశాడు.
* కిరణ్ చూపు సిరిపై ఆగిపోయింది. ఆమె అందాన్ని చూసి కిరణ్ ముగ్ధ డైనాడు.
* కిరణ్ తొలిచూపులోనే సిరితో ప్రేమలో పడ్డాడు.
* కిరణ్ ఆ విషయం తన స్నేహితులకు చెప్పాడు. వారు అతన్ని ఎంకరేజ్ చేశారు.
* కిరణ్ ఒక గులాబి తీసుకుని, నీట్‌గా డ్రస్ వేసుకొని సిరికి అతని ప్రేమ విషయం చెప్పడానికి బయలుదేరాడు.
* కిరణ్ టెన్షన్ పడుతుండడంతో అతని ఫ్రెండ్స్ అతనికి ధైర్యం చెప్పి వెనకనుంచి నెట్టుతున్నారు.
* కిరణ్ ధైర్యంచేసి వెళ్దామనే లోపు సిరికి ఒకడు ప్రేమలేఖ ఇచ్చాడు.
* సిరి అది చదివి నవ్వుకుంది. ఆ లవ్ లెటర్ అంతా కామెడీగా వుంది.
* సిరి ఆ లెటర్ చింపేసి తనకు లవ్ ఎట్ ఫస్ట్ సైట్ మీదనమ్మకంలేదని, తాను అలా వెంటబడే మగాళ్ళను ఎన్నటికీ ఇష్టపడదని, తనకు ఒక వ్యక్తి మంచితనం చూసి ప్రేమలోపడే సిన్సియర్ లవ్‌మీదే నమ్మకం ఉందని చెప్పింది.
* అది విన్న కిరణ్ వెంటనే తన ఆలోచనను మార్చుకుని ఎలాగైనా సరే సిరి దృష్టిలో మంచివాడిగా కన్పించాలని అనుకున్నాడు.

❋ కిరణ్ అతని ప్లాన్ ప్రకారం అతని స్నేహితులతో కలిసి కొంత మంది పిల్లలకు కొత్త దుస్తులు పంచుతూ సిరికి కన్పించాడు.

* ఆమె అతన్ని చూసి ఆ ప్రక్కన నిలబడి వున్న కిరణ్ ఫ్రెండ్‌ని అతనెవరని అడిగింది.
* కిరణ్ చాలా మంచివాడని, ఆ రోజు అతని పుట్టిన రోజని, ఆ సందర్భంగా అనాధపిల్లలకు బట్టలు పంచుతున్నాడని చెప్పాడు.
* సిరి అతని వద్దకు వెళ్లి బర్త్‌డే గ్రీటింగ్స్ చెప్పింది. షేక్‌హాండ్ ఇచ్చింది. దానితో కిరణ్ చాలా ఆనందపడ్డాడు. సిరి వెళ్లగానే ఆ బట్టలు లాక్కొని తీసుకెళ్లిపోయాడు.

❋ కిరణ్ సిరి కాలేజ్‌కు వెళ్తున్న దారిలో ఒక రక్తదాన శిబిరం నిర్వహించి అతనే ముందుగా రక్తం ఇస్తూ కన్పించాడు.

* సిరి మరల అతన్ని చూసి వెళ్లి ప్రశంసించింది. తనకు అలాంటి వారంటే ఎంతో గౌరవమని చెప్పింది.
* సిరి వెళ్లగానే ప్లాస్టర్ తీసి కిరణ్, తన ఫ్రెండ్స్ కలిసి నవ్వుకున్నారు.

❋ కిరణ్ వరద బాధితులకు విరాళంగా డబ్బు వసూలు చేస్తున్నానని చెప్పి తన విరాళంగా వెయ్యి రూపాయిలు ఇచ్చాడు.

* సిరి, ఆమె స్నేహితులు కూడా తమవంతు విరాళాలు ఇచ్చారు.
* కిరణ్ ఆ డబ్బు ఏం చేద్దామని తన ఫ్రెండ్స్‌ని అడగగా వారు మందు కొడదామని సలహా ఇచ్చారు.
* కిరణ్ వద్దన్నాసరే వారు వినలేదు. బలవంతంగా మందు తెచ్చి త్రాగారు.
* కిరణ్ తన స్నేహితులతో త్రాగుతూ తాను సిరిని ట్రాప్‌చేసిన విషయాలన్నీ చెప్పి నవ్వుతున్నాడు.
* ఆ మరుసటిరోజు తన ప్లాన్‌లో చివరి భాగంలో సిరి లైన్‌లో పడిపోతుందని తన ఫ్రెండ్స్‌తో అన్నాడు కిరణ్.
* (అదంతా సిరి వినేసింది. ఆమె కిరణ్ మంచివాడని నమ్మి అతనితో స్నేహం చేద్దామని భావించి అతని రూంకి వచ్చింది. అది గమనించని కిరణ్ త్రాగిన మైకంలో జరిగినదంతా ఆమెకి తెలిసేలా వాగాడు.)

- సిరి ఆ సమయంలో ఏమీ మాట్లాడకుండా మౌనంగా అక్కడి నుంచి వెళ్లిపోయింది.
- కిరణ్ సిరి తన లవ్‌లోపడిపోతుందనే ఆనందంతో ఒక సాంగ్ వేసుకున్నాడు.

❀ కిరణ్ తన ఉపాయం ప్రకారం మరుసటిరోజు సిరి కాలేజ్‌కి వస్తుండడం గమనించి ఆమె ఎదురుగా తన ప్లాన్ ప్రారంభించాడు.

- ఒక అమ్మాయి ఫ్లవర్ తీసుకొని వచ్చి కిరణ్‌కు 'ఐ లవ్ యూ కిరణ్' అని చెప్పింది. ఆమె అతన్ని చూడగానే ప్రేమించిందని అతనితో అంది.
- కిరణ్ సిరి వినేలా అతనికి లవ్ ఎట్ ఫస్ట్ సైట్ పై నమ్మకం లేదనీ, ప్రేమ ఒక వ్యక్తి మంచితనం నచ్చి పుట్టాలి కానీ అందం నచ్చి కాదని అన్నాడు.
- అతడు సిరిని చూపించి అమ్మాయంటే ఆమెలా ఉండాలని, మనసంటే ఆమెదని అన్నాడు. అలాంటి అమ్మాయినైతే ప్రేమిస్తాననీ అంతేకాని తనను ప్రేమించనని అన్నాడు.
- సిరి అదంతా వింటూ నిలబడింది.
- సిరి అతని వద్దకు వెళ్లింది. కిరణ్ తన ప్లాన్ వర్క్ అవుట్ అవుతుందని అనుకున్నాడు. కాని ఆమె అతని చెంప చెల్లుమనిపించింది. ఆ ముందురోజు తనకు నిజం తెలిసిన సంగతి చెప్పింది.
- మోసం చేసి ఎదుటి మనిషి మనసులో ప్రేమను కలిగించాలనుకుంటే అది అతని మూర్ఖత్వం అవుతుందని అంది.
- కనీసం ఆ రోజునుంచైనా సరే మనిషిలా మారమని అంది.
- కిరణ్‌కి ఆ సంఘటనతో కనువిప్పు కలిగింది.
- సిరి మాటలకు కిరణ్ పూర్తిగా మారిపోయి ఆ రోజు నుంచి బాధ్యత గల వ్యక్తిగా ప్రవర్తించ సాగాడు.

❀ కిరణ్ ఫ్రెండ్స్ సిరి వద్దకు వెళ్లి కిరణ్ పూర్తిగా మారిపోయాడని చెప్పారు.

- ఆమె ఇకపై అతన్ని ప్రేమించకపోయినా ఫరవాలేదని, కానీ అపార్థం చేసుకోకుండా ఉంటే చాలని ఆమెని బ్రతిమాలారు.
- దానితో సిరి మనసులో కిరణ్‌పై కోసం పోయింది. అతన్ని తన ఫ్రెండ్‌గా అంగీకరించాలని భావించింది.

❋ కొంతమంది కుర్రాళ్ళు సిరి కాలేజ్ నుంచి వెళ్తుండగా ఆమెని కిడ్నాప్ చేసి ఎత్తుకెళ్లారు.

- ⋆ వారు ఆమెని బలవంతంగా అనుభవించాలని ప్రయత్నిస్తుండగా కిరణ్ వచ్చి వారిని చిత్తుగా కొట్టాడు.
- ⋆ కిరణ్ సిరికి అది మాత్రం అంతకుముందులా నాటకం కాదని చెప్పాడు. సిరికి కూడా ఆ నీచులు కిరణ్ ప్లాన్ చేసినవారు కాదని తెలుసు. మరియు అతడు పూర్తిగా మారిపోయాడని కూడా ఆమెకి అర్థమైంది.
- ⋆ సిరి కిరణ్‌తో తనకు అతను మారిపోయాడనే విషయం తెలుసని తాను అతన్ని అపార్థం చేసుకోవడంలేదని చెప్తుండగా కిరణ్‌ను వెనుకనుంచి ఒకడు పొడిచేశాడు. కిరణ్ తిరిగి అతన్ని పొడిచేశాడు.

❋ సిరి కిరణ్‌ను తీసుకొని హాస్పటల్‌కు బయలుదేరింది.

- ⋆ అంతలో కిరణ్ ఫ్రెండ్స్ వచ్చి అతన్ని తీసుకెళ్లారు. కిరణ్ కోలుకున్నాడు.
- ⋆ సిరి కిరణ్‌పై ప్రేమ పెంచుకుంది. అతనికి ఫోన్‌చేసి ఒక ముఖ్యమైన విషయం చెప్పాలని బయలుదేరింది. కిరణ్ ఆమె తనని ప్రేమిస్తుందనే విషయం చెప్పబోతుందని తెలిసి చాలా ఆనందపడ్డాడు.
- ⋆ సిరి కిరణ్‌ని కలవడానికి వస్తుండగా యాక్సిడెంట్ జరిగింది.
- ⋆ సిరిని హాస్పటల్‌లో చేర్చారు.
- ⋆ కిరణ్ హాస్పిటల్‌కు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని వెళ్లాడు.

❋ కిరణ్‌కు డాక్టర్ ఏం చెప్తారోనని భయంగా వుంది.

- ⋆ డాక్టర్ సిరి తల్లిదండ్రులతో సిరికి తలపై దెబ్బ తగలడంతో తన గతం మర్చిపోయిందని, ఆమెకు చిన్ననాటి విషయాలు తప్ప ఆ మధ్య జరిగిన విషయాలేవీ గుర్తులేవని చెప్పాడు.
- ⋆ అంతేకాక ఆ యాక్సిడెంట్‌లో ఆమె మొహం పూర్తిగా పాడవడంతో ఆమె రూపం కూడా మారిపోయిందని ఆమెకి ప్లాస్టిక్ సర్జరీ చేసినట్లు తెలిపాడు.
- ⋆ సిరి మెంటల్‌గా దెబ్బతినడం వల్ల ఆమెకు ఒక వ్యాధి సంభవించిందని డాక్టర్ అన్నాడు. ఆమె ఎప్పుడైనా ప్రమాదంలో ఉన్నప్పుడు ఆమెని తనకు కావల్సినవారు వచ్చి కాపాడినట్లు భ్రమపడుతుందని డాక్టర్ తెలిపాడు. నిజానికి అది వ్యాధే అయినా అది ఆమెకు ఒక వరమని చెప్పాడు.

* చేతిలోకి అందినట్లే అంది చేజారిపోయిన తన ప్రేమను చూసి కిరణ్‌కు బాధ కల్గింది.
* ఆ రోజు నుంచి సిరి తన అసలు పేరుతో స్వాతిగా మారి క్రొత్త జీవితాన్ని ప్రారంభించింది.

❁ స్వాతి ఆ పరిస్థితులలో ఉండలేక తన జీవితాన్ని ప్రశాంతంగా తనెవరికీ తెలియని ప్రాంతంలో గడపాలని తన బాబాయి వారింటికి వైజాగ్ వచ్చేసింది.

* స్వాతిని ప్రాణంగా ప్రేమించిన కిరణ్ ఆమెకోసం తాను కూడా వైజాగ్‌కి వచ్చేశాడు.
* కిరణ్ స్వాతి బర్త్‌డే నాడు మదర్స్ అనాథాశ్రమంలో పిల్లలకు స్వీట్స్ పంచి, వారికి ఆర్థిక సహాయంచేసి వారితో కాసేపు గడుపుతుండగా స్వాతి అతన్నిచూసి అతనికి పరిచయం అయ్యింది. ఆ తర్వాత వారి పరిచయం స్నేహంగా మారింది.

❁ స్వాతి బీచ్ వద్ద కిరణ్‌కు తన ప్రేమను వ్యక్తపరచాలని ఎంతో ప్రయత్నించింది. ఆమె అతన్ని ప్రేమిస్తుందని తెలిసిన కిరణ్ తన ప్రేమ మళ్లీ తనకి దక్కించినందుకు ఆ దేవుడికి థాంక్స్ చెప్పుకున్నాడు.

* స్వాతి నోటితో 'ఐ లవ్ యు' అనే పదం వినాలని ఎంతగానో ఆరాటపడ్డాడు.
* కానీ స్వాతి బీచ్‌వద్ద తన ప్రేమను కిరణ్‌కు చెబుతున్న సందర్భంలో ఆమె రోడ్డు దాటుతున్న పాపను కాపాడడానికి పరిగెత్తింది.
* పాపం పాపను కాపాడిన స్వాతి ఆ లారీ క్రింద పడిపోయింది. లారీఆమెపై నుండి ఎక్కేసింది.
* కిరణ్ తన ప్రాణమైన స్వాతిని వెంటనే కంగారుపడుతూ హాస్పటల్‌కి తీసుకెళ్లాడు.

❁ డాక్టర్ ఆమెని చెక్‌చేసి ఆమె అప్పటికే చనిపోయిందని చెప్పాడు. అది విన్న కిరణ్ ప్రాణం పోయినంత పనయింది.


* కిరణ్ స్వాతి పాదాలు పట్టుకుని ఏడుస్తున్నాడు.
* అంతలో అతనికి ఫోన్ వచ్చింది. రింగ్‌టోన్ విన్న కిరణ్‌కి షాక్ ఎదురైంది.
* స్వాతి ఫోన్‌కి మాత్రమే ఆ రింగ్‌టోన్ వస్తుంది.
* కిరణ్ ఫోన్ ఎత్తగా ఫోన్‌లో స్వాతి అతనిని కైలాసగిరికి రమ్మని, అతనికి ఒక ముఖ్యమైన విషయం చెప్పాలని అంది.

* అది విన్న కిరణ్ వెంటనే పరిగెత్తుకుంటూ కైలాసగిరికి చేరుకున్నాడు.

❁ కిరణ్‌కి స్వాతి రావడం కన్పించింది. క్రికెట్ బంతి ఆమె శరీరంలో నుంచి దూసుకుపోవడం కిరణ్ చూశాడు. కిరణ్‌కి అప్పుడు జరిగింది స్పష్టంగా అర్థమైంది. ఆ వస్తున్నది స్వాతి కాదు, స్వాతి ఆత్మ అని తెలుసుకున్న కిరణ్‌కి ఒక్కక్షణం కంగారు పుట్టింది.

* కానీ స్వాతి తాను చనిపోయాననే సంగతి కూడా మర్చిపోయి అతనికి తన ప్రేమను వ్యక్తం చేయాలని వస్తుందని కిరణ్‌కు అర్థమయ్యింది.
* కిరణ్ ఈసారి తనకు ద్రోహం చేసిన ఆ దైవాన్ని కూడా ఎదిరించి స్వాతితో కలకాలం కలసి జీవించాలని నిర్ణయించుకున్నాడు.
* స్వాతి అతనికి తన ప్రేమ విషయం చెప్పగానే తనతో కలిసుండాలని భావించిన కిరణ్ అతని ప్రాణాన్ని వదులుకున్నాడు.
* స్వాతి తనకున్న వ్యాధి వలన తనను ఓదార్చడానికి తన తండ్రి వచ్చారనే భ్రమలో వుండి క్రిందికి కిరణ్ కోసం పరిగెట్టుకుంటూ వచ్చింది.
* చనిపోయిన కిరణ్ ఆత్మగా మారి తన స్వాతికోసం వచ్చి ఆమెను ఓదార్చి ధైర్యం చెప్పాడు.
* అందుకే కిరణ్ స్వాతి తన ఊరైన హైదరాబాద్ వెళ్తే తాను చనిపోయానన్న నిజం తనకు తెలిసిపోతుందని, అలా తెలిస్తే స్వాతి బాధపడుతుందని భావించి ఆమెను ఆపడానికి ప్రయత్నించాడు.
* కానీ ఆమె ఒప్పుకోకపోవడంతో తానే మళ్ళీ ఆమె వద్దకు వచ్చేశాడు.
* తమ ప్రేమకు తీరనిఅన్యాయం చేసిన దేవుడు కనీసం స్వాతి సంతోషాన్న యినా శాశ్వతం చెయ్యాలని కిరణ్ కోరుకున్నాడు. ప్రేమ పేరు చెప్పి శారీరక వాంఛలు తీర్చుకునే ప్రేమికులుగా పిలవరాని ప్రేమికులున్నారు ఈరోజుల్లో. కానీ తాను చనిపోయి కూడా కిరణ్ ప్రేమకోసం అల్లాడిపోయిన అమాయక ప్రేమికురాలు స్వాతి. తన ప్రేమను గెలిపించుకోవాలని ప్రాణాన్ని కూడా త్యాగం చేసిన సిసలైన ప్రేమికుడు కిరణ్. ఆ దేవుడంటూ ఉంటే ఈ ప్రేమ జంటను కలకాలం కలిసి వుండేలా, కిరణ్ కోరిక ప్రకారం స్వాతికి నిజం తెలియకుండా ఉండేలా చెయ్యాలని కోరుకుందాం.

- THE END -


డేంజర్

డేంజర్

- Trace the mystery....

సుమన్ స్కూల్ నుంచి తిరిగి ఇంటికి వస్తున్నాడు. ఆ రోజు ఎక్స్‌ట్రాక్లాస్ ఉండడం వలన మరియు శీతాకాలం కావడం వలన అప్పటికే బాగా చీకటిపడింది. సుమన్ తన సైకిల్ వద్దకు వెళ్ళి తన బ్యాగ్ సైకిల్ వెనుక కారియర్‌కు పెట్టి సైకిల్ ఎక్కి తొక్కుకుంటూ నెమ్మదిగా వస్తున్నాడు. బాగా చీకటిగా ఉండడం వలన సుమన్‌కి పరిసరాలు స్పష్టంగా కన్పించడంలేదు. సైకిల్‌కు లైటు కూడా లేకపోవడంతో జాగ్రత్తగా నెమ్మదిగా సుమన్ సైకిల్‌పై వస్తున్నాడు. సుమన్ ఏడవతరగతి తన సొంత ఊరిలో లేకపోవడంతో ప్రక్కఊరైన రామాపురంలో చదువుతున్నాడు. కాబట్టి సుమన్ సైకిల్ మీద మూడు కిలోమీటర్లు ప్రయాణిస్తే తన ఇంటికి వెళ్తాడు. పాపం ఆరోజు సుమన్ స్నేహితులు రవి, రాజు కూడా స్కూల్‌కి రాలేదు. అందువల్ల ఒక్కడే ఇంటికి బయలుదేరాడు.

అమావాస్య చీకట్లు చంద్రకిరణాలను కమ్మివేసాయి. ప్రక్కన నిలబడ్డవ్యక్తి ఎవరో కూడా గుర్తించలేనంత చీకటిగా వుంది. సుమన్ రామాపురం పొలిమేర దాటాడు. సుమన్‌కు చీకటిలో దూరంగా ఒక భయంకరమైన ఆకారం కన్పిస్తుంది. సుమన్ అసలే పిరికివాడు. ఆ ఆకారాన్ని చూసి భయపడుతూ వెనక్కి వెళ్ళిపోదామనుకున్నాడు. తిరిగి వెనక్కి వెళ్ళిపోయినా మరలా ఇంటికి వెళ్ళాలంటే అటే రావాలని ఆలోచించి ఎవరైనా అటుగా రాకపోతారా అని అక్కడే ఎదరుచూస్తున్నాడు. సుమన్‌కి చుట్టూ చీకటిగా ఉండడంతో మనసులో భయం మరింత ఎక్కువవుతుంది. కాసేపు అక్కడ బిక్కుబిక్కుమంటూ ఎదురుచూశాడు. కానీ ఏ ఒక్కరూ అటుగా రాలేదు. వెనక్కి వెళ్ళిపోయి ఎవరైనా కలిస్తే వాళ్ళతో కలిసివద్దామని అనుకొని, భయంతో సైకిల్ వేగంగా తొక్కుతూ వెనక్కి రామాపురం వెళ్ళిపోయాడు. ఆ దారి కంకర రాళ్ళతో నిండి ఉండడంతో సైకిల్ పైనున్న పుస్తకాల బ్యాగ్ సగం క్రిందికి వాలిపోయింది. ఎలాగైతే సుమన్ రామాపురం వెళ్ళాడు. అక్కడ ఒకదుకాణంవద్ద గంటసేపు ఎవరైనా తన ఊరైన కృష్ణాపురంవైపు రాకపోతారా అని వేచిచూశాడు. చివరికి అతని అదృష్టం కొలదీ ఒక వ్యక్తి సైకిల్‌పై అటుగా వెళ్తున్నాడు.

సుమన్ వేగంగా తన సైకిల్ తొక్కుతూ సైకిల్‌పై వెళ్తున్న ఆ వ్యక్తి వద్దకు వెళ్ళాడు. సుమన్ అతనిని చూశాడు. చీకటిలో అతని ముఖం సరిగా కన్పించలేదు.

ఆ వ్యక్తి లావుగా పొట్టిగా ఉన్నాడు. అతనికి తన సైకిల్‌కూడా సరిగ్గా అందటం లేదు. సుమన్‌కి అతనివల్ల ధైర్యం వచ్చింది. అతడు కృష్ణాపురం వరకూ తనకు తోడగా వస్తాడని అనుకుని నెమ్మదిగా అతని వెనుకనే వెళ్ళసాగాడు. వారిద్దరూ ఆ దారి గుండా వెళ్తున్నారు. ఆ వ్యక్తి సుమన్ తన వెనుకరావడం గమనించనేలేదు. సుమన్‌కి ఆ వ్యక్తివెంట వెళ్తున్నా ముందుసారి ఒక భయంకర ఆకారాన్ని చూసిన ప్రదేశానికి దగ్గరిగా వెళ్తూంటే భయంగానే వుంది. సుమన్ ఆ వ్యక్తి ఉన్నాడనే ధైర్యంతో ఆ ఆకారం వైపు సైకిల్‌మీద వెళ్తున్నాడు. సుమన్‌కి ఆ ఆకారానికి దగ్గరగా వెళ్తున్నకొద్దీ మనసులో భయం మరింత ఎక్కువవుతుంది.

హఠాత్తుగా సుమన్‌కి తనముందు వెళ్తున్న వ్యక్తి కన్పించలేదు. చూట్టూచూశాడు. ఎవరూలేరు. సుమన్ ఆ ఆకారానికి అతి దగ్గరలో ఉన్నాడు. సుమన్‌కి గుండె అతి వేగంగా కొట్టుకుంటుంది. కాళ్ళు,చేతులు అదురుతున్నాయి. భయంతో సుమన్ వణుకుతున్నాడు. వేరే మార్గంలేక, వెనక్కి వెళ్ళే ధైర్యం కూడా లేక తన నరాల్లో బిగువ పెంచుకుని వేగంగా సైకిల్‌ను తొక్కుతూ ఆ ఆకారం వైపుగా వడిగా వెళ్లాడు. ఆ ఆకారం సుమన్‌కి దగ్గరవుతూ వుంది. సుమన్ దారివైపు చూడకూడదనుకుంటూనే చూస్తున్నాడు.

ఆ ఆకారం దగ్గరయ్యే కొలదీ సుమన్‌కి అది స్పష్టంగా కన్పిస్తుంది. అది పెద్ద తల. ఎర్రని నిప్పులవంటి కళ్ళు కలిగివుండి సగం మనిషిలా సగం పులిలా వుంది. దాన్ని చూడగానే సుమన్‌కి తన నాయనమ్మ కథలో చెప్పిన మర్లపులి గుర్తువచ్చింది. సుమన్ మర్లపులి గురించి అత్యంత భయంకరమైన విషయాల్ని తన నాయనమ్మ ద్వారా విన్నాడు. అది మాయా, మంత్రాలు తెలిసిన మనిషిఅనీ పగలు మనిషిలా, రాత్రి మర్లపులిలా మారుతుందనీ, అది మనుషుల్ని చంపి కళ్ళు పీక్కుని తింటుందని సుమన్ విన్నాడు. అతనికి భయంతో కాళ్ళు వణికిపోతున్నాయి. హఠాత్తుగా ఆ ఆకారం వద్దకు రాగానే అతని పుస్తకాల బ్యాగ్ క్రిందపడిపోయింది. మరియు అతని సైకిల్ వెనుక చక్రం పంచర్ అయ్యింది. సైకిల్ ఆగిపోయింది. పంచర్ వలన వచ్చిన శబ్దం మరియు పుస్తకాల బ్యాగ్ పడడం వలన వచ్చిన శబ్దాలతో ఆ వింత ఆకారం సుమన్ వైపు తిరిగి చూసింది. సుమన్ దాని ముఖాన్ని అంత దగ్గరగా చూడడంతో, అది తీక్షణంగా మరియు క్రూరంగా సుమన్‌వైపు చూడడం వలన సుమన్‌కు గుండె ఆగిపోయినట్లయింది.

ఆ వింత భయంకర ఆకారం సుమన్‌వైపుకి వస్తూ వుంది. సుమన్‌కి జీవితం మీద ఆశ పూర్తిగా చచ్చిపోయింది. భయంతో ఏమీ చెయ్యలేక గట్టిగా అరిచి కళ్ళు మూసుకున్నాడు. అతనికి తన చేతిమీద చెయ్యివేసి "సుమన్...సుమన్" అని ఎవరో పిలిచినట్లు అన్పించింది. సుమన్ కళ్ళు తెరిచి చూశాడు. ఎదురుగా తన అమ్మ కంగారుగా అతని వైపు చూస్తూ "ఏమైందిరా అలా అరిచావు? అయినా ఎన్నిసార్లు చెప్పినా ఏడయ్యేవరకూ నిద్రలేవవు. బాగా చదివే పిల్లలు ఇలా పడుకోవచ్చా? ఏమైంది నాన్నా? ఎందుకు అరిచావు?" అని అడిగింది. సుమన్ ప్రశాంతంగా ప్రక్కకు, క్రిందకు చూశాడు. తాను తన బెడ్‌రూంలో తన బెడ్ మీద పడుకుని ఉన్నాడు. సుమన్‌కి అదంతా కలో లేక నిజమో కాసేపు అర్థంకాలేదు. ఏమైతేనేం సుమన్‌కి చావు తప్పి స్పృహ వచ్చినంత పని అయ్యింది. తనకు యమలోకం అంచుల వరకూ వెళ్లి వచ్చినట్లు అన్పించింది.

సుమన్ ఈ లోకానికి వచ్చి తన అమ్మవైపు చూస్తూ "ఏం లేదమ్మా ఏం లేదు. చిన్న కలవచ్చింది. కలలో నేను పదిమంది పిల్లల్ని ఒక దయ్యం బారి నుంచి కాపాడాను. వారు నాకు థాంక్స్ చెప్తే వద్దని అలా అరిచాను." అని అన్నాడు. సుమన్ ఎప్పుడూ పీడకలలు కని భయపడి అలా ఏవో అబద్ధాలు చెపుతుంటాడని సుమన్ అమ్మకు తెలుసు. ఈసారి కూడా అలాంటిదేనని అనుకొని "సరే... మళ్ళీ వాడినడిగితే ఏడుస్తాడు. ఇది నాకు క్రొత్తకాదు కదా!" అనుకుంటూ వంటగదిలోనికి వెళ్లిపోయింది. సుమన్‌కి తన అమ్మ సావిత్రి అంటే చాలా ఇష్టం మరియు ఆమెకు సుమన్ ఏకైక గారాల కొడుకు. కానీ సుమన్ నాన్నగారు రాజేంద్రప్రసాద్ గారు మాత్రం సుమన్‌ని బాగా చదవమని, వేకువ జామునే నిద్రలెమ్మనీ, చిన్న చిన్న విషయాలకి భయపడ వద్దనీ తిడుతూవుంటారు. అందువలన సుమన్‌కి నాన్నంటే భయం మరియు అమ్మంటే అలుసు. సుమన్ పీడకలలు ఎక్కువ కంటున్నాడనీ మరియు ప్రతి దానికీ భయపడు తున్నాడనీ సావిత్రి సుమన్ నాయనమ్మ జానకమ్మకు సుమన్‌కి భయం పుట్టించే పిచ్చి కథల్ని చెప్పవద్దని అనేకసార్లు చెప్పింది.కానీ ఆమె సుమన్‌కి అలాంటి కథల్ని కాలక్షేపం కోసం చెప్తూనే ఉంది.

సుమన్ బ్రష్‌చేసి, స్నానంచేసి వాళ్ళఅమ్మ తనకు బాగా ఇష్టమైన పూరీ చెయ్యడంతో బాగాతిని లంచ్‌బాక్స్ తీసుకుని స్కూల్‌కి వెళ్లడానికి సిద్ధమాయ్యడు. అన్ని

ఏర్పాట్లు చేసుకొని సుమన్ తన సైకిల్ తీసుకొని తన స్నేహితుడైన రాజు ఇంటికి ఎప్పటిలాగే ఎనిమిదింటికే చేరుకున్నాడు. కాని అప్పటికి రాజు స్కూల్‌కి రావడానికి సిద్ధంగాలేడు. ఆ ముందురాత్రి నుంచీ రాజుకి విపరీతమైన జ్వరం ఉందనీ, కావున ఆరోజు రాజు స్కూల్‌కి రాదనీ రాజు వాళ్ళమ్మ చెప్పింది. సుమన్ రవి కూడా ఇంకా అక్కడికి రాలేదని అతనికోసం కొంతసేపు ఎదురుచూశాడు. కానీ అప్పటికీ కూడా రవి అక్కడికి రాలేదు. "సరే రవి ఇంటికి వెళ్లి చూద్దాం" అని సుమన్ తన మనసులో అనుకున్నాడు. కానీ వెంటనే రవి అమ్మ గయ్యాళిగంప అనీ,ఆమె సుమన్ అక్కడికి వెళ్తే రవితోపాటు తనను కూడా తిడుతుందనీ గుర్తొచ్చి భయపడ్డాడు. పోనీ తాను ఒక్కడే స్కూల్‌కి వెళ్దామంటే దారి అంతా నిర్మానుష్యంగా ఉంటుంది. మరియు దారికి ఇరువైపులా పెద్దపెద్ద చెట్లు ఉంటాయి. కాబట్టి పగలే అయినా ఆ దారి గుండా తానొక్కడే వెళ్లడానికి భయపడి అయిష్టంగానే రవి ఇంటికి వెళ్లాడు.

సుమన్ ఇంటికి చేరుకోగానే రవి అమ్మ సూరేకాంతమ్మ వాకిట్లోనే వుంది. ఆమె సుమన్‌ని చూడగానే మొహం విరుచుకుని కళ్ళెర్రచేసి అతనితో ఈ విధంగా అంది.

"ఆ... వచ్చేశావా ? ఇంకా రాలేదేంటా అనుకుంటున్నాను. రా ! వచ్చి నువ్వు, ఈ యదవ కలసి ఊరుమీదకి వెళ్లండి. యదవ, యదవ జతలూనూ, యదవ జత గాళ్ళూనూ". సుమన్ ఆమె మాటలు విని కంగారు పడిపోయాడు. ఆమెవైపు అమాయ కునిలా చూస్తూ మనసులో ఈ విధంగా అనుకుంటున్నాడు.

"పందిలా బలిసింది కానీ ఇది గుడ్డిదిలా వుంది. దీనికి పుస్తకాల బ్యాగ్ కనపడడం లేదా ? ఊరు మీదకి వెళ్ళమంటదేంటి? అయినా వారానికి రెండు సార్లయినా బడి మానేసి సరదాగా తిరగొద్దా?"

ఈవిధంగా అనుకొని సుమన్ ఆమెతో ఏదో చెప్దామని నోరు తెరిచాడు. కానీ అంతలోనే ఆమె సుమన్ మీద విరుచుకుపడుతూ ఇలా అంది.

"ఏరా తింగరోడిలా సూత్తనావు? నీ గురించి నాకు తెల్దనుకుంటన్నావా? అలా సూత్తనావు... నన్ను తిట్టుకుంటున్నావని నాకు తెలుసు. కుర్ర యదవా! నిన్న మా యదవా, నువ్వూ ఆ రాజు సచ్చినోడూ ఏం చేశారురా?"

సుమన్‌వాళ్ళు ఆ ముందురోజు స్కూల్ మానేసి రాజారావు గారింట్లో ఉసిరి కాయలు దొంగిలించిన విషయం, అక్కడ రాజు గోడపై నుంచి పడిపోయిన విషయం

ఆమెకు తెలిసిపోయిందేమోననుకొని ఏదో ఒక అబద్ధం చెపుదామని 'లేదండీ! ఏం చెయ్యలేదే!' అని అంటూఉండగానే ఆమె సుమన్‌తో ఇలా అంది.

"ఒరేయ్! మర్యాదగా నిజం సెప్పు. లేపోతే మావోడికి పెట్టినట్టు నీక్కూడా వాతలెట్టేత్తాను."

ఆ మాటలు వినగానే సుమన్‌కి భయంవేసి జరిగిందంతా చెప్పేశాడు. దాంతో ఆమె లోపలికివెళ్లి రవిని చొక్కాపట్టుకుని బయటికి ఈడ్చుకొచ్చి చింతబరికెతో మరింత తీవ్రంగా బాదడం మొదలెట్టింది. ఆ దెబ్బలకు రవి బిగ్గరగా ఏడుస్తూ సుమన్ వైపు కోపంగా చూసి ఇలా అన్నాడు.

"ఒరేయ్ ! పొట్టివెధవా! ఇందాకన్నుంచి ఎంతకొట్టినా నేను నోరు విప్పలేదు. నువ్వొచ్చి మొత్తం చెప్పేస్తావా? పో...ఇక్కన్నుంచి పోరా" అని మళ్ళీ ఏడవడం మొదలుపెట్టాడు.

అప్పుడు అర్థమయ్యింది సుమన్‌కి సూరేకాంతమ్మకి తాను చెప్పకముందు ఏమీ తెలియదనీ, ఆమె చీకట్లో రాయివేసిందనీ. చేసేది ఏమీలేక తన స్నేహితులు కూడా లేకపోవడంతో ఆ ముందురోజులాగే ఆ రోజు కూడా స్కూల్ మానేద్దామని సుమన్ తన సైకిల్‌పై వాళ్ళు ఎప్పుడూ క్రికెట్ ఆడే గ్రౌండ్‌కి బయలుదేరి వెళ్తున్నాడు. అంతలో అతనికి వాళ్ళనాన్న రాజేంద్రప్రసాద్‌గారు బ్యాంక్‌కి వెళ్తూ ఎదురయ్యారు. సుమన్‌ని చూసి ఎక్కడికి వెళ్తున్నావని అడిగారు. సుమన్ చటుక్కున రాజు, రవి లను కలసి స్కూల్‌కి వెళ్లడానికి వెళ్తున్నట్లు తెలిపాడు. ఆయన సుమన్‌ని ఆ మొద్దు లతో స్నేహం చెయ్యవద్దని తిట్టి తానే స్వయంగా అతనికి తోడుగా స్కూల్ వరకూ వచ్చి ఆ తర్వాత తాను పనిచేస్తున్న బ్యాంక్‌కి వెళ్లాడు. మొత్తానికి సుమన్ స్కూల్‌కి వెళ్లాల్సివచ్చింది. సుమన్‌కి సాయంత్రం వరకూ టీచర్స్ చెప్పిన పాఠాల్ని వినక తప్పలేదు. ఆరోజు ఎక్స్‌ట్రా క్లాస్‌కి ఉండకుండా ఇంటికి వచ్చేద్దామని అనుకొని సుమన్ తన క్లాస్‌టీచర్‌ని పర్మిషన్ అడుగుదామని అనుకున్నాడు. కానీ అసలే సుమన్ వారానికి సగం రోజులే స్కూల్‌కి వస్తాడని తన క్లాస్ టీచర్ ప్రకాష్‌గారికి తెలుసు. కాబట్టి ఆయన సుమన్‌కి వెళ్లడానికి అనుమతివ్వరు. కావున పర్మిషన్ లేకుండానే రహస్యంగా స్కూల్ నుంచి ఎలాగైనా పారిపోవాలని అనుకొని సుమన్ తన పుస్తకాలు స్కూల్ ప్రహరీగోడమీద పెట్టి సైకిల్ తీసుకొని వెళ్లబోయాడు. ఆ

సంఘటనను స్కూల్ హెడ్‌మాస్టర్ గారు చూసి అతన్ని ఆపి ఆ రోజు అందరికంటే ఎక్కువసమయం సుమన్ స్కూల్‌లో ఉండవలసిందిగా శిక్షవిధించారు. పాపం సుమన్‌కి ఆపై శిక్ష అనుభవించక తప్పలేదు.

సమయం సాయంత్రం ఆరయ్యింది. అప్పటికే చీకటిపడింది. సుమన్‌ని స్కూల్ నుంచి విడిచిపెట్టారు. సుమన్‌కి భయంతో ఇంటికి ఎలావెళ్లాలో తెలియడంలేదు. ధైర్యంచేసి ఊరు చివరికి చేరుకోగానే అతనికి తన నాయనమ్మ చెప్పిన కథలు మరియు తనకి వచ్చిన అనేకమైన భయంకర కలలు, ఆఖరికి ఆ రోజు ఉదయం వచ్చినకలతో సహా అన్నీ గుర్తొస్తున్నాయి. అతనికి ఆ దారిలో ఆ సమయంలో ఒంటరిగా వెళ్ళే ధైర్యంలేదు. తన నాన్న రాకపోతారా అని సుమన్ అక్కడే ఒక షాప్ వద్ద కూర్చుని ఉండిపోయాడు. ఆ రోజు బ్యాంక్‌లో ఓవర్ వర్క్ ఉండడంతో రాజేంద్రప్రసాద్ రాత్రి ఎనిమిదయ్యినా ఇంటికి చేరుకోలేదు. సావిత్రి తన కొడుకు ఇంటికి ఎనిమిదయ్యినా రాకపోయేసరికి కంగారుపడుతూ ఉంది. కనీసం తన భర్త కూడా ఇంటికి రాలేదు. ఆయన వస్తే సుమన్‌కోసం ఆయన్ని పంపించుదామని ఆమె ఎదురు చూస్తుంది. ఇక్కడ సుమన్ బిక్కుబిక్కుమంటూ కూర్చున్నాడు. సమయం తొమ్మిది కావస్తుంది. ఆ షాప్ వ్యక్తి షాప్‌మూసి ఇంటికి వెళ్లిపోవడానికి సిద్ధంగా ఉన్నాడు. కావున సుమన్‌కి అప్పుడు బయలుదేరక తప్పదు. సమయం తొమ్మిది దాటుతుంది. రాజేంద్రప్రసాద్ పని ముగించుకొని ఇంటికి వెళ్లారు. సావిత్రి చెప్పింది విని సుమన్‌కోసం ఇంటివద్ద బయలుదేరారు. సుమన్ కూర్చున్న షాప్ మూయ బడింది. ఆ వ్యక్తి తన ఇంటికి వెళ్ళిపోయాడు. సుమన్ మనసులో హనుమాన్‌ని తలుచుకొని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బయలుదేరాడు. తాను కలలో మర్లపులిని చూసిన ప్రదేశాన్ని చేరుకోబోతున్నాడు. అతనికి ఆ వింత ఆకారం కళ్ళలో కన్పిస్తుంది. మరోవైపు తనను ఎక్కువసేపు స్కూల్‌లో ఉంచిన హెడ్‌మాస్టర్ ముఖం గుర్తుకొస్తుంది. సుమన్‌కి అతనిపై చాలాకోపం కలిగింది. సుమన్ తప్పక, వేరే మార్గం లేక ఆ దారిలోనే భయపడుతూ వెళ్తున్నాడు. అది పున్నమిరాత్రి కావడంచేత పరిసరాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. అతనికి కలలో మర్లపులి కన్పించిన ప్రదేశంలో ఇప్పుడు అతనికి ఏమీ కన్పించలేదు. సుమన్ తన సైకిల్ వేగాన్ని పెంచి తన ఊరివైపు వెళ్తున్నాడు. అంతలో ఒక వ్యక్తి రోడ్డుపై అడ్డంగా పడిఉన్నట్లు సుమన్‌కి కన్పించింది.

సుమన్ ఆ వ్యక్తి ముఖం చూశాడు. ఆ వ్యక్తి మరెవరో కాదు. తన స్కూల్ హెడ్‌మాస్టర్. తనకు పనిష్మెంట్ ఇచ్చిన అదే హెడమాస్టర్. సుమన్ ఆయన్ని చూడగానే కంగారు పడ్డాడు. సైకిల్ దిగి దారిలో అడ్డంగా పడిఉన్న ఆయన వద్దకు వెళ్లాడు. స్పష్టంగా పరిశీలించి చూడగా ఆయన వీపుపైన పెద్ద కత్తిపోటు ఉంది. సుమన్ ఆయన్ని కదిపి సార్..సార్ అంటూ పిలిచాడు. కానీ అప్పటికే ఆయన చనిపోయిఉండడం సుమన్ గమనించాడు. అంతలో ఆ వెన్నెలలో సుమన్‌పై ఒక వ్యక్తినీడ పడింది. సుమన్ వెనక్కితిరిగి చూసే సరికి ఎవరో సరిగ్గా ఆ హెడ్‌మాస్టర్ వేసుకున్నటువంటి బట్టలే వేసుకొని అటుగా పరిగెత్తినట్లు సుమన్‌కి అన్పించింది. సుమన్ ఆ వ్యక్తిని వెంబడించగా కొంచెం దూరం వెళ్లేసరికి ఆ వ్యక్తి సుమన్‌కి కన్పించలేదు. సుమన్ వెనక్కి తిరిగి సార్ సార్ అంటూ తను హెడ్‌మాస్టర్ శవం చూసిన ప్రదేశానికి పరిగెత్తుకొని వచ్చాడు. కానీ ఆశ్చర్యం! అక్కడ శవంలేదు. నెత్తుటి మరకలు కూడా కన్పించలేదు. సుమన్‌కి ఏమీ అర్థం కాలేదు. కానీ తాను ఖచ్చితంగా అక్కడ శవాన్ని చూసినట్లు నమ్మాడు. ఆ విషయాన్ని తన తండ్రికి చెప్పాలని కంగారుగా సైకిల్‌పై ఇంటివైపు వెళ్తున్నాడు. అంతలో అతనికి తన తండ్రే ఎదురువచ్చాడు. ఆయన సుమన్‌ని ఎందుకు ఆలస్యం అయ్యిందని అడగబోతూ సుమన్ కంగారుగా ఒళ్ళంతా చెమటతో ఉండడం గమనించాడు. అంత చలిగా ఉన్నా సుమన్‌కి అంత చెమట ఎలా పట్టిందో ఆయనకి అర్థం కాలేదు. ఈలోపే సుమన్ తాను చూసిన విషయాన్ని తన తండ్రికి కంగారు పడుతూ చెప్పాడు. ఆయన నమ్మలేదు. కానీ ఎందుకైనా మంచిదని సుమన్‌ని తీసుకొని ఆ ప్రదేశానికి వెళ్లి అక్కడ చుట్టూ చూశాడు. అక్కడ ఏమీకన్పించలేదు. సుమన్‌కి మాత్రం అక్కడ ఉన్నంతసేపూ ఎవరో వారిని చాటు నుంచి చూస్తూ ఉన్నట్లు అనిపించింది. రాజేంద్రప్రసాద్ సుమన్ భయంతో ఏదో ఊహించుకొని భయపడ్డాడని అనుకొని అప్పటికి సుమన్ చెప్పిన విషయాన్ని నమ్మినట్లు నటించి సుమన్‌ని ఇంటికి తీసుకొనివెళ్లారు. సుమన్ రాత్రంతా ఆ విషయాన్ని గురించే పదే పదే తన కుటుంబ సభ్యులందరికీ చెప్తూ ఉన్నాడు. అతని కంగారు, భయం మరియు ఆందోళన చూసి వారు బాధపడ్డారేకానీ ఏ ఒక్కరూ నమ్మలేదు. సుమన్ ఉదయం లేచేసరికి మామూలుగా మారతాడని భావించారు. సుమన్‌కి రాత్రంతా నిద్రపట్టలేదు. అదే సంఘటన అతని కళ్ళముందు కన్పిస్తుంది. అత్యంత ఎక్కువగా భయపడుతున్నాడు.

తెల్లవారింది. సుమన్ ప్రవర్తనలో ఏమాత్రం మార్పు కనిపించలేదు. తాను అదే విషయాన్ని గురించి ఆలోచిస్తున్నాడు. అతని ప్రవర్తనకు విసుగుచెంది తన నాన్న "నోర్ముయ్. రాత్రంటే ఏదో భయపడ్డావని అనుకున్నాను. నీకిలాంటివి అల వాటయిపోయాయి. స్కూల్‌కి బయలుదేరు. అక్కడ మీ H.M. గారు ఉంటారు. అప్పుడు నీ పిచ్చి నయమవుతుంది." అని కోపంగా అన్నారు. సుమన్ తన తండ్రి మాటలకు బాధపడి తన సైకిల్‌ను షెడ్‌లోనుంచి బయటికి తెచ్చాడు. దాని వెనుక టైర్‌కు రక్తం మరక వుంది. అదిచూసి సుమన్ వెంటనే తన నాన్నను పిలిచి దాన్ని చూపించి అది తన మాస్టరుగారి రక్తంతో ఏర్పడిందని ఆ హత్య జరిగిన ప్రదేశంలో తన సైకిల్‌కు అది అంటుకుందని కంగారుగా చెప్పాడు. అప్పుడు ఆయన సుమన్‌ని పై నుంచి క్రిందకి ఒక్కసారి చూసి అతని కాలికి దెబ్బతగిలి రక్తంకారినట్లు గమనించి సుమన్‌తో అదేంటని అడిగారు. అప్పుడు సుమన్ అది బహుశా ఆ రాత్రి అతడు ఆ అపరిచితవ్యక్తి వెంట పరిగెత్తినపుడు తగిలిందేమోనని చెప్పాడు.ఆయన ఆ దెబ్బ నుంచి కారిన రక్తమే అతని సైకిల్ టైరుకి అంటుకుందని చెప్పారు. రాజేంద్రప్రసాద్ సుమన్‌తో తానే స్వయంగా అతన్ని H.M. గారి ఇంటికి తీసుకొని వెళ్లి ఆయనని తనకు చూపిస్తానని చెప్పారు. ఇద్దరూ కలసి ఆయన బైక్‌మీద H.M. గారి ఇంటికి వెళ్లారు. అక్కడ రాత్రి శవంగా పడి ఉన్నపుడు ఏ బట్టలైతే వేసుకొని ఉన్నారో అదే బట్టలలో H.M. గారు ఆయన ఇంట్లో సుమన్‌కి కన్పించారు. సుమన్ తన కళ్ళను తానే నమ్మలేకపోయాడు. సుమన్ మనసు అప్పుడు కాస్త కుదుటపడింది. కానీ అతని మనసులో ఏదో మూలన కొంచెం అనుమానం మిగిలేవుంది. సుమన్ H.M. గారిని పలకరించడానికి కొంచెం భయపడ్డాడు. ఎందుకంటే ఆ ముందురోజు అతను చేసిన తప్పుకు ఆయన సుమన్‌ని తీవ్రంగా తిట్టి శిక్షించారు.కాని సుమన్ ఎలాగైతేనేం ధైర్యం తెచ్చుకొని పలకరించాడు. ఆయన సుమన్‌వైపు క్రొత్తవ్యక్తిని చూస్తున్నట్లు మరియు మనసులో ఏదో తీవ్రంగా ఆలోచిస్తూ, కొంచెం కంగారు పడుతూ అతన్ని చూస్తూ ఉండిపోయాడు. తరువాత సుమన్ మరల సార్ అని అనడంతో పరధ్యానం విడిచిపెట్టి ఏం బాబూ అని అన్నారు. సుమన్‌ని H.M. గారు ఎప్పుడూ అంత ప్రేమగా పిలువలేదు. పైగా పేరుతోనే పిలుస్తారు. మరియు ఆ ముందురోజు కోపం ఆయన కొంచెం కూడా కనబరచలేదు. సుమన్‌కి ఆయన వైఖరి క్రొత్తగా మరియు వింతగా అన్పించింది. ఏమైతేనేం H.M.గారు బ్రతికే ఉన్నారని

సంతోషించి సుమన్ బయట వేచిఉన్న తన నాన్నగారి వద్దకు వెళ్లాడు. ఆయన సుమన్‌ని 'ఇప్పుడు నమ్ముతున్నావా?' అంటూ ఆప్యాయంగా బైక్‌పై ఎక్కించుకొని ఇంటికి తీసుకెళ్లారు.

సుమన్ తన స్నేహితులైన రవి,రాజులతో కలసి స్కూల్‌కి వస్తూ ఆ క్రితం రాత్రి సంఘటనా స్థలంలో సైకిల్ ఆపి అక్కడ ఇసుక అంతా ఒక కర్రతో కదిపిచూసి పరీక్షించాడు. అతనికి మళ్ళీ అక్కడ రక్తంతో తడిసిన ఇసుక కన్పించింది. అది ముద్దలా పొడి ఇసుకకు అడుగున వుంది. బహుశా అది తన దెబ్బ నుంచికారిన రక్తంవలన ఇసుక తడిసి ఏర్పడిందేమోనని అనుకొని బయలుదేరి తన స్నేహితులతో స్కూల్‌కి వెళ్లాడు. అతను స్కూల్‌లో టీచర్ పాఠం చెప్తూ ఉన్నా ఆ ముందు రాత్రి జరిగిన సంఘటన గురించే ఆలోచిస్తున్నాడు. హఠాత్తుగా అతనికి ఒక ఆలోచన వచ్చింది. ఇసుక ముద్దగా మారాలంటే చాలారక్తం కావాలి. కానీ అతనికి తగిలిన దెబ్బ చిన్నది. మరియు ఆ రక్తపు ఇసుక ముద్ద అక్కడ ఉన్నఇసుకకు చాలా అడుగున ఉంది. ఈ ఆలోచనలు రాగానే అతనికి మరల సందేహం మొదలయ్యింది. కానీ H.M.గారు బ్రతికే ఉన్నారు. సుమన్‌కి ఏమీ అర్థం కాలేదు. ఎంత ఆలోచించినా సరే ఏమీ తెలియలేదు.

సుమన్ లంచ్ సమయంలో తొందరగా భోజనం చేసేసి H.M.గారి రూమ్ యొక్క కిటికీ వద్దకు వెళ్లి నిలబడి ఆయనవైపు చూస్తున్నాడు. H.M.గారి ప్రవర్తనలో చిన్న చిన్న మార్పులు కన్పించడం సుమన్ గమనించాడు. సాధారణంగా ప్రతిరోజూ లంచ్‌బెల్ మ్రోగగానే H.M.గారు తొందరగా భోజనంచేసేసి పిల్లలను కంట్రోల్ చెయ్యడానికి గ్రౌండ్‌కి వస్తారు లేదా మిగిలిన క్లాసెస్‌కు తిరుగుతుంటారు. కానీ ఆ రోజు H.M.గారు తీరిగ్గా తనకేమీ పట్టనట్లు ప్రశాంతంగా లంచ్ చేస్తున్నారు. H.M. గారి రూంలోకి ఎవరైనా వెళ్లాలంటే అత్యంత భయపడుతూ వెళ్లడం సహజం. ఎందుకంటే పిల్లలెవరైనా ఆ రూం ఛాయల్లో కన్పిస్తే తెగ తిడుతుంటారు. కానీ ఆ రోజు మాత్రం H.M.గారు ఎవర్నీ ఏమీ అనకపోవడం గమనార్హం. పైగా పిల్లలందర్నీ ఆప్యాయంగా పలకరించడం విశేషం. ఆలోచనలో పడ్డాడు సుమన్. ఒక రాతిలాంటి చెయ్యి తన భుజంపై పడడంతో సుమన్‌కి అర్థమయ్యింది తను పరధ్యానంలో ఉన్నాడని. ఎదురుగా H.M.గారు. "ఏం బాబూ ఏం చేస్తున్నావిక్కడ?" అనే మాటలతో

సుమన్ ఖంగుతిన్నాడు. "ఆయనకేమీ అనుమానం రాలేదుకదా"? అనుకుని "ఏం లేదుసార్ చాక్‌పీసెస్ కోసం వచ్చాను." అని సమాధానం చెప్పి కంగారుగా లోపలికి వెళ్ళి రెండు చాక్‌పీసెస్ తీసుకొని అక్కన్నుంచి బయటకి వచ్చేశాడు సుమన్. పర్మిషన్ లేకుండా లోపలికి వెళ్లినా, చాక్‌పీసెస్‌ను తీసుకున్నాసరే H.M.గారు సుమన్‌ని ఏమీ అనలేదు. ఈ ఆలోచన సుమన్‌ని మరింత అనుమానానికి గురిచేసింది.

సుమన్ క్లాస్‌రూంలో ఆయా టీచర్స్ చెప్పే పాఠాలు వింటున్నట్లే కన్పిస్తున్నప్పటికీ అతని ఆలోచన మాత్రం ఆ అనుమానాస్పద సంఘటన చుట్టూనే తిరుగుతూ వుంది. తన అనుమానం బలపడే విధంగా మరో సంఘటన. అది H.M.గారి క్లాస్. ఆయన పాఠం చెప్పేతీరు మారిపోయింది. ఇంతకుముందు H.M.గారంటే అందరికీ భయం అయినా ఆయన చెప్పే పాఠాలంటే ఎంతో ఆసక్తి. కానీ ఇప్పుడు ఆయన వివరణ అంత ఆసక్తికరంగా లేదు."H.M. గారికి ఏమైంది? అనే ప్రశ్న అందరి మనసుల్లో మొదలవదేం?" అనే ప్రశ్న సుమన్ మనసులో మొదలైంది. తన యొక్క రకరకాల అనుమానాలతో,రకరకాల సందేహాలతో ఆ రోజు సుమన్‌కి పిచ్చెక్కినట్లనిపించింది. సుమన్‌కి ఆ రోజంతా తనని ఎవరో పదేపదే గమనిస్తున్నట్లు ప్రతీసందర్భంలోనూ అనిపిస్తూనే ఉంది.సుమన్ తన భావాలను తన స్నేహితులతో పంచుకున్నాడు. కానీ వారి సమాధానం ఒక్కటే. "నీకు భయం ఎక్కువకదరా! అందుకే అలా ఊహించు కుంటున్నావు. మాకు H.M.గారి విషయంలో ఏమీ అనుమానంలేదు. పైగా ఆయనే చెప్పారు. తాను ఈ రోజునుంచి మారిపోతానని." ఈ సమాధానంతో నిజంగా తనే అలా ఊహించుకుంటున్నాడేమోననే అనుమానం కూడా సుమన్ మనసులో మొదలైంది. అయినాసరే పట్టువదలని విక్రమార్కుడిలా సుమన్ తన పేరెంట్స్‌కి ఈ విషయం గురించి చెప్పాడు. వాళ్ళు పూర్తిగా వినలేదు సరికదా నవ్వుకున్నారు. "నువ్వు పిచ్చికథలు వినడం, ఆ హర్రర్ మూవీస్ చూడడం మానెయ్. అంతా బాగుంటుంది" అనే వార్నింగ్‌తో సుమన్ భయపడి తన వివరణ ఆపక తప్పలేదు. ఆ నైట్ సుమన్ సరిగ్గా భోజనం చెయ్యలేదు. మరియు అతనికి సరిగ్గా నిద్రకూడా పట్టలేదు. రాత్రంతా రకరకాల మాటలతో కలవరపడిన సుమన్‌ని వాళ్ళమ్మ పరిశీలి స్తునే ఉంది.

తెల్లవారింది. సుమన్ మళ్ళీ తన ఫ్రెండ్స్‌తో స్కూల్‌కి బయలుదేరాడు. ఆ సంఘటనా స్థలాన్ని మళ్ళీ పరీక్షించాడు. అతనికి ఏ చిన్న ఆచూకీ కూడా కన్పించలేదు.

ఇదే పని ఆ ముందురోజు సాయంత్రం చేసినపుడు కూడా అతనికి ఏ ఆచూకీ దొరక లేదు. సుమన్ ఇంటిదగ్గర బయలుదేరింది మొదలుకొని స్కూల్‌కి వెళ్లేంతవరకూ మరియు స్కూల్లోనూ కూడా తనని రెండు కళ్ళు కనిపెడుతున్నాయనే భావం సుమన్‌కి కలుగుతూనే వుంది. ఇంటర్వెల్ టైం. ఎవరో అపరిచిత వ్యక్తిని వెంటబెట్టుకుని వచ్చారు H.M.గారు. "సుమన్, ఈయన నీతో ఏదో మాట్లాడతారంట" అన్నారు. ఆ వ్యక్తి చూడడానికి పొడవుగా, నీట్‌గా డ్రస్ చేసుకుని ఒకపెద్ద హోదాలోని వ్యక్తిలా ఉన్నాడు. ఆయన సుమన్‌ని ప్రక్కకు పిలిచాడు. సుమన్ అతని వైపే చూస్తూ అతని వేషధారణ, మాట్లాడే విధానాలను పరిశీలిస్తూ అతని వెంట నడుస్తున్నాడు. ఆ వ్యక్తి 'నీ పేరేంటిబాబూ!' అంటూ తన చేతుల్ని రకరకాలుగా కదుపుతూ మాట్లాడుతున్నాడు. సుమన్ అని చెప్పి ఇతనేంటి సరిగ్గా నిలబడడే అనుకున్నాడు సుమన్. ఆ వ్యక్తి సుమన్‌తో దాదాపు అరగంటపాటు మాట్లాడుతూనే ఉన్నాడు. సుమన్‌కి 5 నిమిషాల పాటు అతను మాట్లాడిన విషయాలన్నీ స్పష్టంగా అర్థమయ్యాయి. కానీ ఆ తరువాత మిగిలిన సమయంలో అతను సుమన్‌తో మాట్లాడిన విషయాలలో సుమన్‌కి ఒక్క ముక్క కూడా గుర్తులేదు. ఎంత ఆలోచించినా గుర్తురాలేదు. సుమన్‌తో మాట్లాడిన తర్వాత ఆ వ్యక్తి H.M.గారి రూంలోకి వెళ్లాడు. అతను ఎప్పుడు స్కూల్ నుంచి వెళ్లిపోయాడో సుమన్‌కి తెలియలేదు.

సుమన్ తిన్నగా తన క్లాస్‌రూంలోకి వెళ్లిపోయాడు. తన టీచర్స్ రకరకాల పాఠాలు బోధించారు. సుమన్ అన్నీ జాగ్రత్తగా నేర్చుకున్నాడు. ఈ సమయంలో అతనికి ఆ సంఘటనను గురించి ఆలోచనలేమీ రాలేదు. అతను ఇంటికి వెళ్లేటపుడు ఆ సంఘటనా స్థలాన్ని మళ్ళీ పరీక్షించాడు. చివరికి అక్కడ ఏమీ జరగలేదనే నిర్ధారణకు వచ్చాడు. అదంతా అతని ఊహేనని అనుకుని సుమన్ సంతోషంగా తన ఇంటికి వెళ్ళిపోయాడు. ఆ రాత్రి సుమన్ కడుపునిండా భోజనం చేసి చక్కగా నిద్రపోయాడు. అలా దాదాపు వారం రోజులు గడిచాయి. సుమన్ ఆ సంఘటన గురించి దాదాపుగా మర్చిపోయాడు.

శనివారం, సాయంత్రం గేమ్స్ పీరియడ్. సుమన్ తన ఫ్రెండ్స్‌తో కలిసి దాగుడుమూతలు ఆడుతున్నాడు. సుమన్ తాను దాక్కోవడానికి ఆ స్కూల్‌లో ఉన్న స్టోర్‌రూం ప్రక్కఉన్న మెట్ల దగ్గరికి వెళ్లాడు. ఆ మెట్ల క్రింద దాక్కొని ఎవరికీ

కన్పించకూడదని నిశ్శబ్దంగా కూర్చున్నాడు. అకస్మాత్తుగా అతన్నిఎవరో వెనుకనుంచి గట్టిగా పట్టుకొని, తన నోరు గట్టిగా మూసేసి ప్రక్కన ఉన్న స్టోర్‌రూంలోకి తీసుకెళ్ళ డానికి ప్రయత్నించారు. కానీ సుమన్ ఆ వ్యక్తిని గట్టిగా కొరికి, పెద్దగా అరవడంతో ఆ వ్యక్తి సుమన్‌ని వదిలేసి స్టోర్‌రూంలోకి పారిపోయాడు. సుమన్ వెంటనే ఆ రూంకి గడియవేసి తాళం వేసేశాడు. అక్కడి నుంచి తన గేమ్స్ టీచర్ వద్దకి వెళ్లి విషయం చెప్పి అతన్ని తీసుకొని వచ్చాడు. ఆయనతోపాటు మరికొందరు టీచర్స్ మరియు స్టూడెంట్స్ కూడా అక్కడికి వచ్చారు. అందరూ కలిసి ఆ రూం తాళం తీసి రూంలో అన్ని వైపులా, అన్నిమూలలా వెదికారు. ఎవరూ కన్పించలేదు. సుమన్‌కి ఏమీ అర్థం కాలేదు. సుమన్‌ని చూసి టీచర్స్ రకరకాలుగా తిట్టారు. స్టూడెంట్స్ అందరూ నవ్వుకున్నారు. ఆ సంఘటన అయినా నిజమేనా లేక అదీ భ్రమేనా అనే ఆలోచనలోపడ్డాడు సుమన్. అతనికి ఆ వ్యక్తి గట్టిగా పట్టుకోవడం వలన కల్గిన నొప్పి తెలుస్తూనే ఉంది. కాబట్టి అది భ్రమ ఎలా అవుతుందని సుమన్ అనుకున్నాడు. అది నిజమేనని నిర్ధారించుకుని ఇంటికి వెళ్లి వాళ్ళ నాన్నతో చెప్పాడు. ఆయన ముందు కంగారుపడినా ఆ రూంలోకి వెళ్లిన వ్యక్తి కన్పించలేదనేసరికి అదంతా సుమన్‌కి కలిగిన భ్రమేనని నిర్ధారణకు వచ్చారు. సుమన్ ఎంత చెప్పినా అతని గోడు ఏ ఒక్కరూ పట్టించుకోలేదు.

రాజేంద్రప్రసాద్ గారు తన భార్య సావిత్రితో కలసి తీవ్రంగా ఆలోచించారు. చివరికి సుమన్‌ని ఒక మంచి సైకియాట్రిస్ట్ వద్దకు తీసుకెళ్లాలనేది వారి నిర్ణయం. దాని ప్రకారం ఆ మరుసటిరోజే తమ ప్రయాణానికి కావాల్సిన సన్నాహాలు చేసు కున్నారు. ఆయన తన జాబ్‌కి లీవ్‌పెట్టి సుమన్ యొక్క H.M.గారికి ఫోన్‌చేసి సుమన్ లీవ్ గురించి పర్మిషన్ తీసుకున్నారు. ఆ రాత్రి సుమన్ అయోమయంలో గడపాల్సివచ్చింది. తెల్లవారుజాము 4 అయ్యింది. సుమన్ బ్రష్‌చేయడం కోసం రెడీ అవుతున్నాడు. వాళ్ళమ్మ కిచెన్‌లో టిఫిన్ రెడీ చేస్తుంది. రాజేంద్రప్రసాద్ గారు అప్పటికే రెడీ అయ్యి తీరిగ్గా టి.వి.చూస్తున్నారు. సుమన్ బ్రష్ చేస్తూ ఉండగా అతని వెనుకగా ఏదో ఆకారం నెమ్మదిగా వస్తున్నట్లు సుమన్‌కి అన్పించింది. ఒక్క సారిగా భయంతో వెనక్కి తిరిగాడు. అతనికి ఏమీ కన్పించలేదు. మళ్ళీ తనపని తాను చేసుకుంటున్నాడు. అకస్మాత్తుగా అతని గొంతుపై చెయ్యివేసి ఎవరో నులమ

డానికి ప్రయత్నిస్తున్నారు. సుమన్ వెంటనే గట్టిగా అరవడంతో ఆ వ్యక్తి సుమన్‌ని గట్టిగా నెట్టేసి అక్కడినుంచి పారిపోయినట్లు సుమన్‌కి అన్పించింది. సుమన్ అరుపుకి అక్కడికి వచ్చిన రాజేంద్రప్రసాద్ గారికి ఆ రూంలో క్రిందపడి నెమ్మదిగా లేస్తున్న సుమన్ కన్పించాడు. సుమన్ వెంటనే వాళ్ళ నాన్నగారితో విషయం మొత్తం చెప్పాడు. దానికి సమాధానంగా "సరే! నువ్వు చెప్పేవి నిజాలో కాదో ఈరోజే తెలుస్తుంది కదా! కంగారుపడకు. అప్పుడు చూద్దాంలే. ముందు రెడీ అవ్వు. నీకు భయం లేకుండా నేనిక్కడే ఉంటాను." అంటూ ఆయన అక్కడే ఉన్నారు. రెడీ అయ్యి సుమన్ తల్లిదండ్రులతో కలసి ఉదయం ఆరయ్యేసరికి ఆ సైకియాట్రిస్టు వద్దకు వెళ్లారు. ఆయన అప్పటికే తన చాంబర్‌లో రెడీగా ఉన్నాడని వారు తెలుసుకున్నారు. డాక్టర్‌గారి టైమింగ్స్ ఉదయం 5-30 నుంచి రాత్రి 9-30 వరకూ అని తెలుసుకున్న సుమన్‌కి ఆశ్చర్యం అన్పించింది. అంత గొప్ప జాబ్ చేస్తూ కూడా అంత ఎక్కువ కష్టం ఎందుకనిపించింది. ఏమైతేనేం ఆ సైకియాట్రిస్ట్‌పై సుమన్‌కి ఒక మంచి భావన కల్గింది.

సుమన్ ఒక్కడే లోపలికి పంపబడ్డాడు. ఆయన అతన్ని కొన్ని సైకలాజికల్ క్వశ్చన్స్ అడిగి అతన్ని దాదాపు ఒక గంటసేపు పరీక్షించి చివరికి అతని పేరెంట్స్‌తో కొన్ని నమ్మలేని నిజాలను చెప్పాడు. ఆయన చెప్పినవాస్తవాల ప్రకారం సుమన్ చెప్పిన అన్ని విషయాలూ ఆఖరికి ఆ రాత్రి జరిగిన H.M.గారి హత్య ఉదంతంతో సహా అన్నీ నిజాలేనని సుమన్, అతని తల్లిదండ్రులు తెలుసుకున్నారు. అంతేకాదు. సుమన్ అప్పటికి దాదాపు వారం రోజుల క్రింద ఒకసారి హిప్నటైజ్ చెయ్యబడ్డాడని తెలుసుకున్న అతని తల్లిదండ్రులు మరియు సుమన్ ఆశ్చర్యపోయారు. అదెలా జరిగిందో వారికి అర్థంకాలేదు. సుమన్‌ని జాగ్రత్తగా కాపాడుకోమనీ, మరల అతన్ని ఒకవారం తర్వాత తిరిగి తీసుకురమ్మని డాక్టరు గారు చెప్పారు. దీనితో సుమన్ తల్లితండ్రులు ఆందోళనకు గురయ్యారు. రకరకాల సందేహాల మధ్య భయం భయంగా వారు మధ్యాహ్నానికల్లా ఇంటికిచేరారు. వాళ్ళు రకరకాలుగా ఆలోచించారు. కానీ ఏం జరుగుతుందో వారికి అర్థంకాలేదు. చివరికి పోలీస్ కంప్లైంటు ఇవ్వాలని వారు నిర్ణయించుకున్నారు.

మరునాడు ఉదయం రాజేంద్రప్రసాద్ సుమన్‌ను తీసుకొని కృష్ణాపురం పోలీస్‌స్టేషన్‌లో కంప్లైంటు చేశారు. కేసు నమోదుచేసుకున్న పోలీసులు దర్యాప్తు

మొదలుపెట్టారు. దర్యాప్తులో భాగంగా సుమన్‌ని అనేక ప్రశ్నలు అడిగారు. వాటికి సుమన్ జరిగిన ఉదంతం ఆధారంగా సమాధానాలు ఇచ్చాడు. ఆ తరువాత పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించగా ఆధారలేమీ దొరకలేదు. పోలీసులు H.M.గారిని ప్రశ్నించారు. ఆయన సమాధానాల్లో ఎక్కడా కూడా ఆయన వాస్తవమైన H.M.గారు కాదనడానికి తావులేదు. కానీ స్కూల్లో పిల్లల్ని విచారించగా ఆ మధ్య H.M.గారి ప్రవర్తనలో మార్పు కనిపించిందన్నారు. సుమన్ చెప్పిన ప్రకారం తనను స్టోర్‌రూంలో పెట్టి చంపడానికి ప్రయత్నించారనీ, అతికష్టంమీద తాను తప్పించుకున్నాడనీ ఆ చంపడానికి వచ్చిన వ్యక్తిని సుమన్ స్టోర్‌రూంలో ఉంచి తాళంవేయగా తీరా చూసే సరికి అతడు అదృశ్యమయ్యాడనీ తెలుసుకున్న పోలీసులు ఆ స్టోర్‌రూం నుంచి బయటికి వెళ్లడానికి వేరే ద్వారాలేమైనా ఉన్నాయేమోనని తనిఖీ చేశారు. కానీ వారికి ఎలాంటి మార్గం కన్పించలేదు. దీనిని బట్టి సుమన్ చెప్పింది కల్పిత కథేమో అని వారికి సందేహం కల్గింది.

తుది నిర్ణయం తీసుకోవడానికి పోలీసులు H.M.గారికి బ్లడ్ అండ్ డిఎన్ఏ పరీక్ష చేయించారు. దాని ప్రకారం వైద్యశాస్త్ర పరంగా ఆయనే H.M.గారనీ అక్కడ సుమన్ చెప్పినదంతా కల్పితకథేనని నిర్ధారణ అయ్యింది. దీనితో పోలీసులు చట్ట పరంగా కేసును కొట్టివేశారు. దానితో రాజేంద్రప్రసాద్ గారు సైక్రియాటిస్ట్ చెప్పినది ఎందుకు నిజంకాదని పోలీసుల్ని ప్రశ్నించారు. అతను కేవలం డబ్బుకోసం అలా చెప్పి ఉంటాడనీ డిఎన్ఏ మరియు బ్లడ్ రిపోర్టును మించిన ఆధారమేమిటని పోలీసులు ప్రశ్నించగా ఆయన కూడా ఆలోచనలో పడ్డాడు. ఆలోచించగా చివరికి పోలీసులు చెప్పిందే వాస్తవమనీ, సుమన్ భ్రమపడడానికే ఎక్కువ అవకాశాలున్నాయనీ నిర్ధారించుకున్నారు. ఆ తరువాత సుమన్‌కి అర్థమయ్యేలా చెప్పి అతను కేవలం ఊహించుకోవడం వలనే అదంతా జరిగిందనీ, అక్కడ H.M.గారికి ఏమీ కాలేదని సుమన్‌కి చెప్పి అతన్ని వారించారు. అతికష్టంమీద రెండురోజులకి సుమన్ కూడా తనే పొరబాటుపడిఉంటాడనీ అదంతా అతని ఊహే కావచ్చుని తన మనసుకి సర్దిచెప్పుకున్నాడు.

ఆ రోజు సుమన్ తన ఆలోచనలన్నీ ఊహలే అని నిర్ధారణకు వచ్చిన మరుసటి రోజు. ఆ రోజు సాయంత్రం సుమన్ మనసులో అకస్మాత్తుగా ఒక విషయం వెలిగింది.

అతనికి ఒక సంఘటన జ్ఞాపకం వచ్చింది. వెంటనే అతను ఆ విషయాన్ని తన యొక్క నాన్నగారైన రాజేంద్రప్రసాద్‌తో చెప్పాడు. సుమన్ తాను H.M.గారి హత్యను ఊహించుకున్న ఆరోజే ఆ ఊహాత్మక ఘటనకు ముందు తాను స్కూల్లో H.M.గారు ఎవరో ఇద్దరువ్యక్తుల నుంచి రెండుకోట్ల రూపాయలు తీసుకోవడం చూశాననీ తాను గోడమీద బుక్స్‌పెట్టి స్కూల్ నుంచి పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా ఆసంఘటనను చూశాననీ చెప్పాడు. రాజేంద్రప్రసాద్ గారికి మళ్ళీ తలనొప్పి మొదలైనట్లనిపించింది. సుమన్ వైఖరిపట్ల విసుగుచెందిన ఆయన అతన్ని తీవ్రంగా తిట్టి ఒక గదిలోపెట్టి తాళం వేసేశారు.

సమయం రాత్రి 9 అయ్యింది. అప్పటికే సుమన్‌గది తాళం తీసి, అతనికి భోజనం పెట్టి అతన్ని పడుకోబెట్టింది వాళ్ళమ్మ సావిత్రి. ఆ తరువాత సుమన్ నిద్ర పోవడం గమనించిన ఆమె తన భర్తతో సుమన్ ప్రవర్తనను గురించి ఒకసారి మాట్లాడదామని భావించి కొంతసేపు ఆ విషయమై సంభాషణ కొనసాగించింది. ఆ సంభాషణలో భాగంగా సుమన్ సైకలాజికల్ పరిస్థితిపట్ల వారు ఎంతగానో బాధ పడ్డారు. పోనీ సైకియాట్రిస్ట్‌కు చూపించుదామంటే వారు కూడా డబ్బు గుంజే ప్రయత్నంతప్ప అతన్ని బాగుచేసే ప్రయత్నం చేయరని గత సంఘటనపట్ల బాధ వ్యక్తం చేశారు రాజేంద్రప్రసాద్. తాను సుమన్‌కి విధించిన పనిష్మెంట్ పట్ల పశ్చాత్తాపపడి అతనికి సారీ చెప్పాలని భావించి అతని గదివైపుగా నడుస్తున్నారు.

రాజేంద్రప్రసాద్ సుమన్ గదిలో అడుగుపెడుతూ ఒక భయానకదృశ్యం చూసి కంగారుపడ్డారు. ఒక నల్లని దుస్తులలోఉన్న వ్యక్తి సుమన్ గొంతునులిమి అతన్ని చంపడానికి ప్రయత్నించడం ఆయన చూశారు. ఆయన రాకని గమనించిన ఆ వ్యక్తి వెంటనే ఆయనకు చిక్కకుండా అక్కడనుండి పారిపోయాడు. అప్పుడు ఆయనకు జరిగిన, జరుగుతున్న విషయాలన్నీ వాస్తవాలేనని అర్థమైంది. కానీ పోలీసుల దర్యాప్తు ప్రకారం H.M.గారు చనిపోలేదు. కానీ సుమన్ చెప్పింది నిజమే. అందుకనే ఆ వ్యక్తి సుమన్‌ని చంపడానికి ప్రయత్నిస్తున్నాడని ఆయనకు తెలిసింది. వాస్తవం ఏదో ఆయనకు ఏమాత్రం కూడా అర్థంకాలేదు. ఏమైతేనేం సుమన్ ఎంతటి ప్రమాదంలో ఉన్నాడో ఆయన ప్రత్యక్షంగా చూశారు. కాబట్టి ఆ క్షణం నుంచీ సుమన్‌ని కంటికి రెప్పలా కాపాడుకోవాలని ఆయన నిశ్చయించుకున్నారు.

సుమన్ ప్రశాంతంగా తన మంచంమీద పడుకుని నిద్రపోతున్నాడు. జరిగిన సంఘటనలవల్ల సుమన్ పూర్తిగా అలసిపోయాడు. ఇకపై వాటి గురించి ఆలోచించే శక్తికూడా లేక సుమన్ నిద్రపోతున్నాడు. ఇక ఆ వంతు బాధ్యతని రాజేంద్రప్రసాద్ తీసుకున్నారు. ఆయన సుమన్ ఆ రోజు చెప్పిన H.M.గారి హత్యా ఉదంతం నుంచి ఇప్పుడు సుమన్‌పై జరిగిన హత్యాప్రయత్నం వరకూ అన్నీ గుర్తు తెచ్చుకొని రకరకాల కోణాలలో ఆలోచిస్తున్నారు. అకస్మాత్తుగా ఆయనకి ఆ రోజు సాయంత్రం సుమన్ చెప్పిన ఆ రెండుకోట్లరూపాయల విషయం గుర్తొచ్చింది. జరుగుతున్న పరిణామాలను బట్టి ఆవిషయం కూడా నిజం కావచ్చేమోనని ఆయనకు అనిపించింది. ఈ కేసుపై పోలీసులు సరిగా పట్టించుకోకపోవడంతో ఆయనే ఒక ప్రయివేట్ డిటెక్టివ్‌ను నియమించి ఇన్వెస్టిగేట్ చేయించాలని నిర్ణయించుకున్నారు.

తెల్లవారింది. ఆ రాత్రంతా తన తల్లిదండ్రుల సంరక్షణలో సుమన్ ప్రశాంతంగా నిద్రపోయాడు. ఉదయం 10 గంటల ప్రాంతంలో ఏ ఒక్కరికీ తెలియకుండా సుమన్‌ని తీసుకొని రాజేంద్రప్రసాద్ ఒక గొప్ప పేర్గాంచిన అనుభవజ్ఞుడైన ప్రయివేట్ డిటెక్టివ్ వద్దకు వెళ్లారు. సుమన్‌ద్వారా ఆయన మొత్తం సమాచారాన్ని తెలుసుకున్నాడు. ఆ డిటెక్టివ్ సుమన్‌ని లై-డిటెక్టర్ ఉపయోగించి పరీక్షించి అతను చెబుతున్న అన్ని విషయాలూ నిజాలేనని వెల్లడించాడు. అంటే ఆ రోజు సైకియాట్రిస్ట్ చెప్పినదంతా వాస్తవమేనని రాజేంద్రప్రసాద్ తెలుసుకున్నారు. కేసును స్పష్టంగా తెలుసుకున్న ఆ డిటెక్టివ్ ఇదంతా బాగా తెలివైన నేరస్తులు పథకం ప్రకారం పన్నిన వల అని తేల్చి చెప్పాడు. ఇన్వెస్టిగేట్‌చేసి H.M.గారు నిజంగా చనిపోయారా లేదా అనే విషయాన్ని, చనిపోతే ఎప్పుడు, ఎక్కడ, ఎలా చనిపోయారనే విషయాన్ని, రెండు కోట్ల రూపాయలు అపరిచిత వ్యక్తుల నుండి తీసుకున్న వ్యక్తి నిజంగా H.M.గారేనా అనే విషయాన్ని ఒక వేళ కాకపోయినా అక్కడ ఏం జరిగిందో అనే విషయాల్ని ఇలా కేసుకు సంబంధించి కూలంకషంగా అన్ని కోణాల్లోనూ దర్యాప్తుచేసి తాను ఆ కేసుని పరిష్కరిస్తానని ఆ డిటెక్టివ్ రాజేంద్రప్రసాద్‌కి భరోసా ఇచ్చాడు. కేసు అనేక మలుపులు తిరుగుతుండడంతో సుమన్ మరియు అతని తల్లిదండ్రులు అయోమయస్థితిలో పడ్డారు.

రోజులు గడుస్తున్నాయి. సుమన్‌కి ఏ హానీ జరగకుండా అతని వెన్నంటి కాపాడుకుంటున్నారు అతని తల్లిదండ్రులు. ఆ ప్రైవేట్ డిటెక్టివ్ సీక్రెట్‌గా అతని

దర్యాప్తు కొనసాగిస్తున్నాడు. అబద్ధానికి ఆయువు తక్కువ, నిజం నిలకడపై తెలుస్తుం దన్నట్లు పోలీసులు సాధించలేని సమస్యను ఆ ప్రైవేట్ డిటెక్టివ్ సాధించాడు. కేసులో జరిగిన అన్ని విషయాలూ మరియు కేసు తిరిగిన అన్ని మలుపులూ ఆయన క్షుణ్ణంగా తెలుసుకున్నాడు. రాజేంద్రప్రసాద్ గారిని పిలిచి ఆయనకు జరిగిన వాస్తవాన్ని, తాను ఛేదించిన మిస్టరీని వివరించసాగాడు.

జనవరి 15,2012 సుమన్ తన స్నేహితులెవరూ ఆరోజు స్కూల్‌కి రాకపోవ డంతో తాను స్కూల్ టైం ముగియకముందే తొందరగా ఇంటికి చేరుకోవాలను కున్నాడు. ఆత్రుతతో తన క్లాస్ టీచర్ అయిన ప్రకాష్‌ని పర్మిషన్ అడిగితే ఆయన ఒప్పుకోడనే ఆలోచనతో ఎలాగైనాసరే చీకటిపడకుండా ఇంటికి చేరకోవాలని ఎవరికీ తెలియకుండా తన పుస్తకాల బ్యాగ్‌ను H.M.గారి రూమ్ ప్రక్కగా ఉన్న గోడమీద పెట్టడానికి సుమన్ అక్కడికి వెళ్లాడు. ఆ క్షణంలో కిటికీలోంచి H.M.గారి రూంలో జరుగుతున్న రహస్యదృశ్యం సుమన్ కంటపడింది. అక్కడ H.M.గారు ఇద్దరు వ్యక్తుల వద్దనుండి రెండుకోట్ల రూపాయలు తీసుకోవడం, వారికి బ్రౌన్ షుగర్‌తో నింపబడిన ఒక సూట్‌కేస్‌ను ఇవ్వడం జరిగాయి. అక్కడ రెండుకోట్ల రూపాయలు H.M.గారు తీసుకోవడం వరకే సుమన్ చూశాడు. ఈలోపు ఆయన సుమన్‌ని చూస్తే పనిష్‌చేస్తా డనే భయంతో సుమన్ అతని సైకిల్ వద్దకు వచ్చేశాడు. సుమన్ వారిని చూడడం గమనించిన H.M.గారు సుమన్‌ని పనిష్‌మెంట్ పేరుతో చీకటిపడేదాకా స్కూల్‌లోనే ఉండిపోవాల్సిందిగా ఆర్డర్‌వేశారు.

నిజానికి హెడ్‌మాస్టర్ సుమన్‌కి పనిష్‌మెంట్ ఇచ్చింది అతను స్కూల్ నుంచి పారిపోతున్నందుకు కాదు. తాను చూసిన విషయం సుమన్ ఎవరికీ చెప్పకుండా ఉండాలంటే అతను ఆ విషయాన్ని పూర్తిగా మర్చిపోవాలి. అలా మర్చిపోవాలంటే అతనిని దానికంటే బలమైన విషయం ప్రభావితం చెయ్యాలి. సుమన్ పిరికితనం గురించి, అతని ఊహల గురించి రాజేంద్రప్రసాద్ ద్వారా ఆ H.M.గారు ఎన్నో సార్లు విన్నారు. అంటే సుమన్‌కి భయం కలిగించే సంఘటన ఏదైనా కల్పిస్తే అతడు ఆ ఆలోచనలో మునిగిపోయి వాస్తవాల్ని మర్చిపోతాడని H.M.కు అద్భుతమైన ఆలోచన వచ్చింది. అనుకున్నదే తడవుగా ఒక పథకం ప్రకారం ఆ ఇద్దరు వ్యక్తుల సహాయంతో H.M.గారు అతను చనిపోయినట్లు, అతన్ని ఎవరో చంపివేసి అతని

స్థానంలో రాబోతున్నట్లు భ్రమకలిగే విధంగా సుమన్‌ని పూర్తిగా ఏమార్చారు. సుమన్ H.M.గారి శవాన్ని చూసినపుడు అప్పటికే అతను తనకు పనిష్మెంట్ ఇచ్చినందుకు H.M. గారికి సంబంధించిన ఊహల్లోనూ, చీకటిపడి తాను ఒంటరిగా ఉన్నందుకు పూర్తి భయంలోనూ కూరుకుపోయి ఉన్నాడు. దానివల్ల చీకట్లో చూసినా సుమన్ H.M.గారి గురించే ఆలోచిస్తూ ఉండడం వల్ల అతని ముఖాన్ని గుర్తుపట్టగలిగాడు. తరువాత అక్కడ జరిగిందంతా నిజమేనని భావించాడు. ఆ విధంగా H.M.గారు ఆ ఇద్దరువ్యక్తుల సాయంతో ఆ రెండుకోట్ల రూపాయల నిజాన్ని బయటికి తెలియనీయ కుండా సుమన్‌ని తప్పుత్రోవపట్టించారని ఆ డిటెక్టివ్ చెప్పాడు. ఆయన ఇంకా ఏదోచెప్తూ ఉండగా సుమన్ తనకు కలిగిన ఒక సందేహాన్ని తెలియజేశాడు.

ఆ రోజు H.M.గారు శవంలా నటించినపుడు, H.M. గారిలాగా సుమన్‌కి కన్పించి అక్కడ నుంచి పారిపోయిన వ్యక్తి ఎవరని సుమన్ డిటెక్టివ్‌ని ప్రశ్నించాడు. అంతేకాక ఆ రోజు ఆ H.M.గారి లాంటి వ్యక్తి సుమన్‌కి అక్కడ కన్పించడంలో ఆంతర్యం ఏమిటని సుమన్ అడిగాడు. దానికి సమాధానంగా ఆ డిటెక్టివ్ కొన్ని ఆసక్తికరమైన అంశాలు వెల్లడించాడు. ఆయన కథనం ప్రకారం ఆ రోజు సుమన్‌కి కన్పించిన H.M. గారిలాంటి ఆ వ్యక్తి మరెవరోకాదు. ఆరెండుకోట్లు H.M. గారికిచ్చిన వ్యక్తుల్లో ఒకడు. తాను సుమన్‌కి అలా కన్పించడంవల్ల H.M.గారిని హత్యచేసి ఆ స్థానంలో ఆ వ్యక్తి రాబోతున్నాడనే అపోహ సుమన్‌కి కలిగేలా చేయడం ఆ పనియొక్క ఒక ఉద్దేశ్యం. మరొక కారణం ఏమనగా ఆ రోజు రామాపురం శివార్లలో పోలీసు రైడింగ్ జరుగుతుంది. కావున అలాంటి సమయంలో ఆ వ్యక్తులు ఆ సూట్‌కేస్‌లోని బ్రౌన్ షుగర్‌తో అక్కడినుంచి తప్పించుకోవడం కష్టం. అందుచేత వారు తెలివిగా బ్యాగులు మార్చి సుమన్ ద్వారా ఆ పదార్థాన్ని పోలీసులకి చిక్కకుండా ఊరుదాటిం చారు. ఆ బ్రౌన్ షుగర్ బ్యాగ్‌ను తిరిగి తీసుకోవడం కోసం ఆ వ్యక్తి H.M.రూపంలో సుమన్‌కి కన్పించాడు. సుమన్ అతన్ని వెంటాడినపుడు ఆ రెండవ వ్యక్తి మరల బ్యాగ్‌లను మార్చి సుమన్ బ్యాగ్‌ను సుమన్ సైకిల్‌పై పెట్టెయ్యడం జరిగిందని డిటెక్టివ్ చెప్పాడు. అలాగే ఆ హత్యా ఉదంతం జరిగినట్లు భావించిన ప్రదేశంలో రాజేంద్రప్రసాద్ చూసినపుడు కన్పించని, సుమన్ తన స్నేహితులతో కలిసి కర్రతో కదిపి చూసినపుడు కన్పించిన ఆ రక్తపు ఇసుక ముద్ద కూడా H.M.యొక్క ప్లాన్‌లోని

భాగమేనని ఆయన తెలిపాడు. సైకియాట్రిస్ట్ చెప్పినదాని ప్రకారం సుమన్ ఒకసారి హిప్నటైజ్ చెయ్యబడినట్లు తనకు తెలిసిందనీ అదెలా సాధ్యమైందని రాజేంద్రప్రసాద్ ఆ డిటెక్టివ్‌ను ప్రశ్నించారు. దానికి సమాధానంగా ఆయన సుమన్ తానుచూసిన ఆ హత్యా ఉదంతం గురించి పదేపదే ఆలోచించడంవల్ల దానితో పాటుగా ఆ రెండుకోట్ల విషయం కూడా అతనికి గుర్తొచ్చే అవకాశం ఉందనీ అందుచేత ఎలాగైనా ఆ రెండు సంఘటనలూ కూడా సుమన్ మర్చిపోయేలా చెయ్యాలనే ఉద్దేశ్యంతో H.M.గారే సుమన్‌ని ఒక హిప్నాటిస్ట్‌తో ఆ రోజు స్కూల్‌లో హిప్నటైజ్ చేయించారని చెప్పాడు. అప్పుడు సుమన్‌కి ఆరోజు ఒకవ్యక్తి తనని ప్రక్కకు తీసుకొనివెళ్ళి రెండు చేతులూ కదుపుతూ తనతో ఏదో మాట్లాడిన విషయం, దానికి సంబంధించి అతనికి ఆ తరువాత ఏమీ గుర్తులేకపోవడం తదితర విషయాలు గుర్తొచ్చాయి.


హిప్నటైజ్ చేసిన ఆ వ్యక్తి ఆ తరువాత H.M. రూంలోనికి వెళ్లాడు. తనకు రావల్సిన డబ్బుతీసుకొని సుమన్‌కి ఆ హిప్నటైజ్ చేయబడిన ప్రభావం అతని మీద కొంతకాలం మాత్రమే ఉంటుందనీ ఆ తరువాత అతనికి మరల పాత విషయాలు గుర్తుకొచ్చే అవకాశం లేకపోలేదనీ H.M.గారితో చెప్పాడు. అది తెలుసుకున్న H.M. ఎప్పటికైనా సుమన్‌వల్ల తనకు ప్రమాదం పొంచిఉందని గ్రహించి ఎలాగైనా సుమన్‌ని అంతం చేయాలని నిర్ణయించుకున్నాడు. ఆ ఉపాయంలో భాగంగా సుమన్‌పై మూడుసార్లు హత్యాయత్నం చెయ్యబడింది. మొదటిది ఆ రోజు స్టోర్ రూమ్ వద్ద, రెండవది సుమన్ ఇంట్లో తన బాత్‌రూంలో, మూడవది రాజేంద్రప్రసాద్ చూస్తుండగా సుమన్‌యొక్క బెడ్‌రూంలో. జరిగిన సంఘటనలు ఒక్కొక్కటీ వింటున్న వాళ్లంతా ఎంతగానో భయభ్రాంతులకు గురయ్యారు. వారి ఆలోచనలు గతంలో జరిగిన ఆ రకరకాల సంఘటనల చుట్టూ వాస్తవాన్వేషణలో పరిభ్రమిస్తున్నాయి. అకస్మాత్తుగా సుమన్‌కి ఒక అనుమానం కలిగింది. ఆ రోజు స్టోర్‌రూం వద్ద అతన్ని చంపడానికి ప్రయత్నించిన ఆవ్యక్తిని సుమన్ ఆ స్టోర్‌రూంలో పెట్టి తాళంవేశాడు. కానీ అతనెలా బయటికి వెళ్లగలిగాడని సుమన్ డిటెక్టివ్‌ను ప్రశ్నించాడు. ఇక్కడే అసలు కథ అందరికీ అర్థమయ్యింది.

ఆ స్కూల్ H.M.ఆ స్కూల్లో దాదాపు 5 సం॥ల నుంచి పనిచేస్తున్నాడు. వ్యక్తి గతంగా అతనికి దురాశ ఎక్కువ. తక్కువ కష్టంతో ఎక్కువ డబ్బు సంపాదించాలని

అక్రమ మార్గంలో అడుగుపెట్టిన ఆ H.M.స్కూల్‌ని తనకు ఆవాసంగా మార్చుకొని స్మగ్లింగ్ చేస్తున్నాడు. ఆ స్కూల్ తాళాలు అతని వద్దే ఉండడంతో ప్రతీ ఆదివారం ఎవ్వరికీ తెలియకుండా స్మగుల్ గూడ్స్‌ను తెప్పించి వాటిని మొదట్లో స్టోర్‌రూంలో పాతసామాన్లుకు అడుగున భద్రపరచి ఆ గది తలుపు ఎవరూ తెరవకుండా జాగ్రత్త పడేవాడు. తరువాత అతని దొంగ వ్యాపారం మరింత వృద్ధి కావడంతో ఆ స్మగ్లర్స్ సహాయంతో ఆ స్టోర్‌రూంలో ఒక మూల సొరంగంలాంటి నిర్మాణాన్ని త్రవ్వించి ఆ లోపల స్మగుల్ గూడ్స్‌ను దాచిపెట్టి వాటిని స్మగ్లర్స్‌కు అమ్మడం ద్వారా డబ్బు సంపాదిస్తున్నాడు. ఆ రోజు సుమన్‌ని చంపడానికి ప్రయత్నించిన వ్యక్తి ద్వారా సుమన్‌ని ఆ గదిలోనికి తీసుకెళ్లి రహస్యంగా చంపించి ఆ సొరంగంలో శవాన్ని దాచి ఎవ్వరికీ అనుమానం లేకుండా సుమన్ తన వింత ఆలోచనలతో పిచ్చిపట్టి ఎక్కడికో పారిపోయాడనే అభూత కల్పన సృష్టించాలనేది H.M.గారి మాస్టర్ ప్లాన్. కానీ ఆరోజు సుమన్ ఆ వ్యక్తి చేతినికొరికి గట్టిగా అరవడంతో ఆ వ్యక్తి ఆ గదిలోకి పారిపోయాడు. సుమన్ గదికి తాళం వేయడంతో అతను ఆ సొరంగంలోకి ప్రవేశించి అక్కడి ప్రజలను మోసగించాడు. ఈవిధంగా చేయడం వలన సుమన్ మాటల్ని అక్కడివారు నమ్మలేదు. H.M.గారు ఆ తర్వాత ఎవరూలేనపుడు ఆ గదితాళం తీసి అతన్ని బయటికి పంపిచడం జరిగింది. H.M.చాలా పగడ్బందీగా సుమన్‌ని మోస గించాడు. తాను ఆ హత్యా ఉదంతం జరిగిన తర్వాత కావాలనే తన ప్రవర్తనలో మార్పు ప్రదర్శించాడు. దానివల్ల సుమన్ ఆలోచనలు ఎల్లప్పుడూ H.M.గారిని హత్య చేసి అతని స్థానంలో ఈ వ్యక్తి వచ్చాడనే తప్ప ఆ రెండుకోట్లవైపు మరలలేదు. దాని వల్ల మొదట్లో H.M.తాను చేయాలనుకున్నది విజయవంతంగా చేశాడు. కానీ ఆ తరువాత సుమన్‌ను రాజేంద్రప్రసాద్ సైకియాట్రిస్ట్ వద్దకు తీసుకెళ్తున్నారని తెలుసుకొని ఎలాగైనా సుమన్‌ని హతమార్చాలని ఆ వ్యక్తిని పంపించాడు. ఆ తరువాత రాజేంద్రప్రసాద్ గారికి సుమన్ జరిగిన విషయం ఏదో ఒకరోజు చెప్పకమానడని భయపడి, ఏదేమైనా సుమన్ మరణించితీరాలని మరల అతనిని చంపడానికి ఆ వ్యక్తిని పంపించాడు. ఈవిధంగా జరిగిన నమ్మలేని ఆ నిజాల్ని తెలుసుకొన్న రాజేంద్రప్రసాద్ ఆ డిటెక్టివ్ అందించిన సమాచారంతో పోలీసులను ఆశ్రయిం చారు. డిటెక్టివ్ సలహామేరకు వెంటనే H.M.మీద యాక్షన్ తీసుకోకుండా అతన్ని

రెడ్‌హేండెడ్‌గా పట్టుకోవడంకోసం వారంతా కలసి అతని ప్రతి కదలికనూ రహస్యంగా పరిశీలించసాగారు. ఇది తెలియని H.M.మరొకసారి సుమన్‌ని చంపడానికి ఆ వ్యక్తిని పంపించడంతో పోలీసులకు దొరికిపోయాడు. సుమన్‌ని చంపడానికి ప్రయత్నించిన ఆ వ్యక్తి వాంగ్మూలం, స్టోర్‌రూంలో దొరికిన స్మగుల్ గూడ్స్ మరియు అక్కడి సొరంగం ఆ కేసుకు మరింత బలాన్ని చేకూర్చాయి. విద్యార్థుల్ని తప్పుడు త్రోవలోనుంచి మంచిమార్గంలో నడిపిస్తూ వారి ఉజ్వల భవిష్యత్‌కు పునాది వెయ్యవలసిన బాధ్యతగల ఉపాధ్యాయపాత్రలోఉండి అంతటి అక్రమాలకు పాల్పడిన H.M.కి ఉద్యోగం పోయి యావజ్జీవ కారాగార శిక్షపడింది. ఇదంతా ప్రత్యక్షంగా చూసిన సుమన్ జరిగిన వాస్తవాల్ని పూర్తిగా గ్రహించి అప్పటినుంచి ఆ విషయాన్ని గురించి ఆలోచించడం మానేశాడు. మరియు రాజేంద్రప్రసాద్ చొరవతో, ఆ సైకియాట్రిస్ట్ యొక్క సహాయంతో ఆ రోజు నుంచి సుమన్ ఇంకెప్పుడూ భయానక ఊహలను ఊహించుకోలేదు. ఆ తరువాత సుమన్‌కి తన నాయనమ్మ ఇంకెప్పుడూ అలాంటి దయ్యాలకథలు చెప్పలేదు. భయంకర గాథలు, నెగెటివ్ తాట్స్‌ని కలుగ జేసే దృశ్యాలు తదితర అంశాలు పరిణితి చెందుతున్న పసిహృదయాల్లో చెరపలేని మచ్చలుగా మిగిలిపోతాయి. అవి వారి భవిష్యత్‌పై ఎంతో ప్రభావం చూపుతాయి.

- THE END -


ఓ విధీ! నేరం
ఎవరిది?
Diary

ఓ విధీ ! నేరం ఎవరిది ?

- Nobody can change fate.

" ఈ సంక్రాంతిలోగా మిగిలిన కట్నం డబ్బులు తేకపో... నీ అంతు తేలుస్తా" అని బిగ్గరగా అరుస్తూ వెళ్లిన ఆయన మాటలకు నా మనసులోని బాధ కట్టలు తెంచుకున్న గోదావరినదీ ప్రవాహంలా ఉప్పొంగుతుంది. వరకట్న పిశాచి పట్టిన నా అత్తమామలు, నా భర్త వేధింపులకు సహించలేక శల్యమైన నా దేహం నాకు సహకరించడంలేదు. మానసికంగా మరియు శారీరకంగా ఒక స్త్రీ గురికాకూడని అనేక చిత్రహింసలకు గురయ్యాను. ఆ బాధలను భరించలేక భయంతో నిండిన నయనాలతో బాధతో నిండిన హృదయంతో తమ బ్రతుకు బండిని ఈడ్చలేక అనేక సమస్యల వలయంలో చిక్కుకొని కొట్టాడుతున్న నా తల్లిదండ్రుల వద్దకు రావడానికి సిగ్గనిపించినా వేరే దారిలేక వచ్చి నా తల్లిదండ్రుల్ని ఇబ్బందిపెడుతూ బ్రతుకుతున్న దౌర్భాగ్య పరిస్థితి నాది. "అమ్మా సీతా ! మీ ఆయన వచ్చాడమ్మా" అని గుమ్మంలో నిలబడిఉన్న ఆయనను చూసి ఆనందంతో నిండిన అదరాలతో నాన్న చెప్తే సంతోష సాగరంలో మునిగితేలియాడిన అభాగ్యురాలిని నేను. కానీ ఆయన వచ్చింది నన్ను తీసుకెళ్లడానికి కాదనీ, నా తల్లిదండ్రులతో గొడవపడి వారిని కట్నం పేరుతో హింసించడానికని తెలిసిన మరుక్షణం నా తండ్రి కళ్ళలోని ఆనందం అదృశ్యమైంది. అప్పటివరకూ నన్ను ఒక సిరిసంపదలనిచ్చే లక్ష్మీదేవిగా చూసిన నా తల్లికళ్ళు ఎప్పటిలాగే మళ్ళీ తన గుండెలమీద కుంపటిగా ఉన్న శని రూపంగా చూడడం మొదలుపెట్టాయి. పద్దెనిమిదేళ్ళు అనేక కష్టనష్టాలకు ఓర్చి నా సంతోషమే తమ ఐశ్వర్యానందాలుగా భావించి నాకు పెళ్లి చేసి మరల నాలుగేళ్ళుగా నా అత్తింటి కుటుంబం రూపంలో ఉన్న కష్టాల సాగరంలో ఈదుతున్న నా తల్లి చూపులు ఆ విధంగా ఉండడం పెద్ద విషయమేమీ కాదు. నా పరిస్థితిని చూసి మనసులేని వాళ్ళు నవ్వు కునేలా, మనసున్న వాళ్ళు జాలిపడేలా ఉన్నాయి మా ఇంట్లో చెల్లా చెదురుగా, చిందరవందరగా విసరబడిన వస్తువులు.

నాలుగు సంవత్సరాలుగా ఎన్నిరకాల కష్టాలను అనుభవించగలమో అన్ని రకాలూ అనుభవించి విసిగిపోయిన నా మనసు ఏడ్చి బాధను తగ్గించుకొందామని నేను చేసే ప్రయత్నానికి సహకరించడంలేదు. భరించలేనంత బాధ మనసులో ఉన్నా కళ్ళు నుంచి ఒక కన్నీటి బిందువు కూడా రాలడంలేదు. ఇంతగా బాధిస్తున్నా

తరగని నా తండ్రి మనసులోని ప్రేమే నాకు బ్రతుకు మీద ఇప్పటికీ ఆశనుకల్పిస్తున్న ఏకైక కారణం. నిరాశా నిస్పృహలతో కృంగిపోయి జీవచ్ఛవంలా కూర్చున్న నా వద్దకు నాన్నవచ్చాడు. అప్పటికీ వాటన్నింటికీ కారణం విధేనని ఆ దైవమే మాకు ఒక రూపంలో దారి చూపిస్తాడని చెప్తూ నన్ను ఓదార్చడానికి ప్రయత్నిస్తున్నాడు. కానీ ఇది జీవితం కదా ! ఒకటి కాదు రెండు కాదు మొత్తం 5 లక్షలు. ఇప్పటికే ఉన్న ఒక్కఇల్లూ అమ్మి 10 లక్షలు కట్నంగా ఇచ్చారు. కానీ ఇవ్వవలసిన ఆ పది లక్షలూ మూడేళ్ళు ఆలస్యంగా ఇవ్వడం వలన పెరిగిన వడ్డీ ఈ 5 లక్షలు. నాన్న వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకొని తెచ్చిన డబ్బు 2 లక్షలూ తమతో చేరబోయే ఆ 3 లక్షల గురించి ఎదురుచూస్తూ బీరువాలో నుంచి నా వైపు జాలిగా చూస్తున్నాయి. నిజంగా ఆ దైవమే ఉంటే ఈ పాటికే ఏదో ఒక దారి చూపించి ఉండేవాడనిపించింది.

సమయం సాయంత్రం 6 కావస్తుంది. కనీసం ఈ 2 లక్షలూ అయినా తీసుకొని అమ్మాయిని కాపురానికి తీసుకెళ్ళమనండి. అని అమ్మ చెప్పిన మాటలు విన్న నాన్న "ఆ మాట ఎప్పుడోచెప్పాను లక్ష్మీ... కానీ వాళ్ళు ఒప్పుకోలేదు" అనేసమాధానంతో ముగించాడు. తరువాత ఆ రాత్రంతా నిశ్శబ్దంతో నిండిపోయింది. రాత్రంతా నాకు నిద్రపట్టలేదు కానీ ఆలోచనలతో నిండిన మనసుతో ఆ రాత్రి ఎలా తెల్లవారిందో కూడా తెలియలేదు. అమ్మా నాన్నలదీ ఇదే పరిస్థితి.

ఉదయం సమయం 5.30 అయ్యింది. అకస్మాత్తుగా "ఏవండీ...ఏవండీ" అంటూ అరుస్తున్న అమ్మ అరుపులతో పరధ్యానం విడిచి ఈ లోకానికి వచ్చాను. "డబ్బు కనిపించడంలేదండీ! బీరువా పగలగొట్టేశారు.డబ్బు ఎత్తుకు పోయారండీ" అంటూ అమ్మ ఏడవడం మొదలుపెట్టింది. బీరువాతలుపులు పగలగొట్టబడి ఉన్నాయి. తెలివిగా శబ్దం రాకుండా బీరువాని తెరవడం వలన మాకెవరికీ తెలియలేదు. విధి మమ్మల్ని ఈ విధంగా ఎగతాళి చేస్తుందని నేననుకోలేదు. ఈ సమాజంపైనా, ఆ దేవుడిపైనా అసహ్యం కలిగింది. ఆ దేవుడు కనిపిస్తే చంపెయ్యాలన్నంత కోపం వచ్చింది. ఒక ప్రక్క అమ్మఏడుపులు వినిపిస్తున్నాయి. మరొక ప్రక్క నాన్నమౌనం కన్పిస్తుంది. ఇంకొక ప్రక్క చుట్టుప్రక్కల వారి సలహాలూ, కపట పరామర్శలూ మనసుని మరింత విసిగిస్తున్నాయి. మౌనంగా చేసేది లేక బ్రతుకు మీద అసహ్యంతో దీర్ఘాలోచనలోనికి వెళ్లాను. చనిపోయిన అన్నయ్య గుర్తుకొచ్చాడు. ఇప్పుడు అన్నయ్యే

ఉండి ఉంటే తాను ఏదో ఒక ఉద్యోగం చేసి నాన్నకు ధైర్యంగా వెన్నంటి నిలిచేవాడని పించింది. కానీ తన 15 ఏళ్ళ వయసులోనే గోదావరి రూపంలో అన్నయ్యను మ్రింగేసిన ఆ మృత్యువు నన్ను మాత్రం నా తల్లిదండ్రులకు భారంగా వదలిపెట్టింది. ఆ రోజు పడవ మునిగిపోయినపుడు అన్నయ్యకు బదులు నేనైనా కొట్టుకొనిపోయి ఉండాల్సిందనిపించింది. లక్షలాది ఆలోచనల పరంపరలో మనసు కొట్టుమిట్టాడు తుంది. ఈ ప్రపంచంలో ఏ స్త్రీకూడా ఇటువంటి బాధలు అనుభవించకూడదని మనసారా కోరుకుంటున్నాను.

అనేక సమస్యల సుడిగుండాలలో మునిగితేలుతూ ఉన్న మా కుటుంబానికి కొంత ఊరట లభించిందనిపించింది. పదిరోజుల తర్వాత రాత్రి 11 గంటల ప్రాంతంలో మా తలుపు చప్పుడయ్యింది. తెరిచిచూస్తే ఒక అపరిచిత వ్యక్తి. సుమారు 25-28 ఏళ్ళ వయస్సుతో ఆరడుగుల ఎత్తు. ఛామనఛాయలో ప్రత్యక్షమయ్యాడు. తాను ఒక పెద్ద వ్యాపారస్తుడనీ అతనిది వేరే జిల్లా అని ఆ రాత్రి తాను రైలు ప్రయాణంలో ఉండగా మధ్య మార్గంలో రైలుదిగి కూల్‌డ్రింక్ త్రాగుతుండగా రైలు మిస్ అయ్యిందనీ ఆ రాత్రికి మాతోపాటు ఉండనివ్వాలనీ అభ్యర్థించాడు. మాకు ముందుగా భయంవేసినా ఆ తరువాత అతనికి ఆశ్రయమిస్తే ఎంతో కొంత డబ్బు ఇస్తాడని ఆశపడి అతనిని ఆ రాత్రి మా ఇంట్లో ఉండడానికి అంగీకరించాము. కానీ ఆ రాత్రి నాన్న ఇంట్లో లేకపోవడంవల్ల మనసులో ఏదో ఒకమూల భయంగానే వుంది. అందువల్ల అతను తనకిచ్చిన గదిలోకి వెళ్లగానే బయటినుంచి గడియ పెట్టాము. ఆ వ్యక్తి ఎలాంటివాడో,ఏం చేస్తున్నాడో చూద్దామని అమ్మ,నేను కిటికీ లోనుంచి చాటుగా చూస్తున్నాము. ఆ వ్యక్తి అతని చేతిలో ఉన్న బ్రీఫ్‌కేసును తెరిచాడు. మా కళ్ళను మేమే నమ్మలేకపోయాము. దాని నిండా నోట్ల కట్టలు ఉన్నాయి. అంత డబ్బు మా జీవితాల్లో ఎప్పుడూ చూడలేదు. ఆ డబ్బుతో పాటుగా ఆ బ్రీఫ్‌కేస్‌లో ఒక డైరీ కూడా ఉంది. ఆ వ్యక్తి ఆ డైరీ తీసి అందులో ఏదో వ్రాసుకొని మరల దానిని అదే బ్రీఫ్‌కేస్‌లో పెట్టి మంచం మీద పడుకున్నాడు.

అమ్మ నన్ను ప్రక్కకి పిలిచింది. తన కళ్ళలో ఏదో తెలియని ఆనందం కనిపించింది. అదే సమయంలో తన స్వరంలో భయం విన్పించింది. మనం ఏదోరకంగా అతని దగ్గర ఉన్న డబ్బులోంచి 5 లక్షలు తీసుకుందామని అమ్మ నాతో చెప్పింది.

అంత డబ్బు అతను మనకెందుకిస్తాడని నేను అమ్మతో అన్నాను. ఇవ్వడు కాబట్టి దొంగతనంగా తీసుకుందామని, మన డబ్బు ఎవడో దొంగ దొంగిలించినపుడు అంత డబ్బున్న అతని దగ్గర ఒక 5 లక్షలు తీసుకోవడం పెద్దతప్పేమీ కాదని అమ్మ అంది. అలాచేస్తే నా కాపురం చక్కబడుతుందనీ దానితో నాన్న బాధలన్నీ తీరిపోతా యనీ మళ్ళీ నాన్న మొహంలో ఆనందం చూడవచ్చనీ అంది. ముందు నాకు అలా చేయడం తప్పనిపించినా నాన్నకు భారంగా మిగలకూడదనే ఆలోచనతో, ఈ సమాజం పట్ల నాకున్న ద్వేషంతో ఆ పనికి అంగీకరించాను. చేసే పని తప్పని తెలిసినా తప్పక వేరొక మార్గం లేక తప్పనిసరి పరిస్థితుల్లో ఆ పనికి మేము పూను కున్నాము.

రెండు గంటల తర్వాత అమ్మ,నేనూ కలిసి నెమ్మదిగా అతని గది కిటికీలో నుంచి తొంగిచూశాము. కానీ అతను అప్పటికీ నిద్రపోలేదు. బెడ్‌బల్బ్ కాంతిలో అతని ముఖం స్పష్టంగా కన్పిస్తుంది. అతను ఆ రాత్రంతా ఎంతో ఆనందంతో ప్రవర్తించడం మేము గమనించాము. సమయం తెల్లవారుజాము 3 అయ్యింది. అప్పటికి అతను ప్రశాంతంగా నిద్రపోతున్నాడు. మేమిద్దరం నెమ్మదిగా అతని గది తలుపులు తెరిచి లోపలికి వెళ్లాము. ఆ బ్రీఫ్‌కేస్ తీసుకొని దానిని తెరిచాము. ఆ చిన్న శబ్దానికి కూడా అతనికి మెలకువ వచ్చేసింది. వెంటనే ఆ వ్యక్తి పైకి లేచి మా వైపు చూస్తూ ఏదో అనబోతున్నాడు. ఆ వ్యక్తి మమ్మల్ని చూడడంతో మాకు చాలా కంగారుగా అనిపించింది. అతను గొడవచేస్తాడేమోనని భయం వేసింది. అందరి లోనూ దొంగలుగా నిలబడాల్సి వస్తుందేమోనని భయం వేసింది. పరువు పోతుందే మోనని, నాన్నకు తెలిస్తే అవమానం భరించలేరనీ ఇలా అనేక నెగెటివ్ తాట్స్‌తో మా మనసులు నిండిపోయాయి. ఇన్ని ఆలోచనలు మా మనసుల్లో పరుగులు తీయడానికి పట్టిన కాలం కేవలం ఒక్కక్షణం మాత్రమే.

ఆ బలహీనక్షణంలో ఏం చెయ్యాలో తోచలేదు. ఒక్కసారిగా ఆ ప్రక్కనే ఉన్న రోకలి మా కళ్ళకు కన్పించింది. ఆ క్షణంలో మా మనసుల్లో కలిగిన స్వార్థం, భయం వంటి విషపు ఆలోచనలు మా మనసుల్లో మనవత్వాన్ని దహించివేసి ఆ క్షణంలో మేమూ మనుషులమేననే ఆలోచనను మర్చిపోయేలా చేశాయి. ఒక్కసారిగా ఆ రోకలి తీసుకొని అతని నోటిలోనుంచి వచ్చే ఆ మాటలు పైకి రాకముందే

దానితో అతని తలమీద బలంగా కొట్టాను. వెంటనే అమ్మ స్పృహతప్పి మంచం మీద పడిపోయిన అతని నోరూ ముక్కూ నొక్కి శ్వాస ఆడకుండా చేసింది. ఆ వ్యక్తి స్పృహలోకి వచ్చి మా ఇద్దరివైపు చూస్తూ కాళ్ళుకొట్టుకుంటూ విడిపించుకోవడానికి ప్రయత్నిస్తుండగా నేను అతని రెండు కాళ్ళూ గట్టిగా నొక్కిపట్టుకున్నాను. ఆ వ్యక్తి మృత్యు సంకెళ్ళు వంటి మా చేతులలోనుంచి బయటికి రాలేక మా ఇద్దరినీ చూస్తూ కన్నీరు కారుస్తూ తన ప్రాణాలు వదలిపెట్టాడు.

వెంటనే కంగారుతోకూడిన భయంతో ఏం చేస్తున్నామో తెలియని స్థితిలో మేమిద్దరం కలిసి ఆ శవాన్ని మా ఇంటి వెనుక ప్రదేశంలో ఎవ్వరికీ తెలియకుండా పూడ్చేశాము. ఆ ప్రదేశంలో అప్పటివరకూ కొంచెం ప్రక్కగా ఉన్న పుల్లలను తెచ్చి పేర్చేశాము. ఆ తరువాత ఇంట్లోకి వచ్చి ఇద్దరం స్నానం చేసి అతని బ్రీఫ్‌కేస్ తీసి ఆ డబ్బంతా బీరువాలో సీక్రెట్ లాకర్‌లో భద్రపరిచాము. ఇక మిగిలింది ఆ ఖాళీ బ్రీఫ్‌కేస్ మరియు అతని డైరీ. ఎలాగైనా ఆ పరిస్థితులలో నుంచి బయటపడాలనే స్వార్థం తప్ప చేసిన పాపం ఆ క్షణాల్లో మాకు గుర్తురాలేదు. తరువాత రాబోయే సమస్యల నుంచి బయట పడాలంటే ఆ వ్యక్తికి సంబంధించిన వివరాలు తెలుసు కొంటే మంచిదనిపించి ఆ డైరీ చదవడానికి పూనుకున్నాము.

డైరీ తెరిచాను. అమ్మ నావైపు ఆదుర్దాగా చూస్తూ వుంది. నేను డైరీ చదవడం మొదలుపెట్టాను. మొదటి పేజీలో వివరాల ప్రకారం ఆ వ్యక్తిపేరు రాజేష్. వయస్సు 25 సం॥లు పట్నంలో ఒక పెద్ద బట్టల షాపుకి ఓనర్. అతని నెలసరి సంపాదన సుమారు 2 లక్షలు. జనవరి 1 వ తేది చదవగా డైరీలో మొదటి లైనులో తనకొక చెల్లి, తల్లిదండ్రులు ఉన్నారని నాకు అర్థమయ్యింది. నూతన సంవత్సర సందర్భంగా తన కుటుంబ సభ్యులకు బట్టలు, చెల్లి మరియు తల్లులకు నగలూ ఇద్దామని కొని జాగ్రత్త పెట్టాడని తెలిసింది. కొంత భాగం డైరీ పూర్తయిన తరువాత తన కుటుంబ సభ్యులు అతనితో లేరనీ వారిని కలిసి చాలా రోజులయిందనీ అర్థమయ్యింది. ఆ డైరీ చదువుతుండగా ఆ వ్యక్తి చాలా మంచివాడనీ అతనికి తన కుటుంబం మీద ఎనలేని ప్రేమానురాగాలు ఉన్నట్లు తెలిసింది. డైరీ అంతా దాదాపు తన తల్లి, తండ్రి మరియు చెల్లిల ప్రస్తావనలతోనే ఉంది. వారిని చూడాలనీ, మాట్లాడాలనీ మరియు కలసి జీవించాలనీ పదే పదే తపిస్తున్నాడని తెలిసింది. ఈ విషయాలు


ఒక్కొక్కటి చదువుతుంటే అవి చదువుతున్న నా మనసుకి వింటున్న అమ్మ మనసుకి శూలాల వలే గుచ్చుకున్నాయి. మేము ఎంత మంచి హృదయం గల వ్యక్తిని అమాను షంగా హత్య చేశామో తెలిసింది. డైరీలో రోజులు గడుస్తున్న కొద్దీ అతని మనసు పూర్తిగా మాకు అర్ధమవుతూ వచ్చింది. అలాంటి వ్యక్తికి మా సమస్యల్ని వివరించి డబ్బు అడిగిఉంటే తప్పక ఇచ్చేవాడని అనిపించింది. మా మనసులు పశ్చాత్తాపంతో రోధిస్తున్నాయి. చేసింది నేరం మాత్రమే కాదనీ క్షమించ రాని పాపమని తెలిసింది. ఎవరికైనా ఈ హత్య విషయం తెలిస్తే ప్రమాదమని అప్పటి వరకూ మనసుని భయపెట్టిన భయాన్ని, మేము చేసిన పాపాన్ని గుర్తుచేస్తూ ఉన్న బాధ మా మనసు ల్లోంచి నెట్టివేసింది. ఆ క్షణంలో భవిష్యత్‌లో ఏం జరుగుతోందోననే భయం మా మనసుల్లో ఏ మూలా లేదు. చేసిన పాపానికి పరిహారం లేదనే బాధే మనసుల్లో నిండిపోయింది.

సెప్టెంబర్ 2-2012 : 'ఈనెల 23వ తేదిన నా కుటుంబ సభ్యులను కలవబోతున్నాను' అనే వాక్యం చదవగానే మాకు సిగ్గు అనిపించింది. ఈ రోజు అతనికి ట్రైన్ మిస్‌కాకుండా ఉంటే ఈ రోజే అతని కుటుంబాన్ని కలసి వారితో ఆనందంగా గడపిఉండేవాడని, అలాజరగకుండా అతన్ని హత్యచేసి అతని కోర్కెల్ని చంపివేసి నందుకు మాపై మాకే అసహ్యం కల్గింది. మా జీవితాల్లో ఎంతపెద్ద క్షమించరాని పాపం చేశామో అర్ధమయ్యింది. అతని కుటుంబ సభ్యులకు ఈ విషయం తెలిస్తే ఎంత బాధపడతారో కదా అనిపించింది. నా జీవితంలో అనేక కష్టాలు అనుభవించినా ఏ క్షణంలోనూ కలగనిబాధ నాకు ఈ సందర్భంలో కలిగింది.

డైరీలో రోజులు గడుస్తున్నాయి. సెప్టెంబర్ 23, తాను పదేళ్ళ క్రితం గోదావరి నదిలో చనిపోయాడనుకొంటున్న తన కుటుంబం తాను పెరిగి పెద్దయి ఇంతటి ప్రయోజకుడైనందుకు ఎంతో సంతోషపడతారని, ఆ ఆనందాన్ని అందరితో కలసి పంచుకోవాలని తాను కోరుకుంటున్నట్లు, దానికోసం తాను ముందుగా అపరిచిత వ్యక్తిగా తన కుటుంబ సభ్యులకు పరిచయమై ఆ తర్వాత తానెవరో వారికి ఆశ్చర్యాన్ని కల్గిస్తూ తెలియజేసి వారి కళ్ళలో ఆనందాన్ని చూడాలని కోరుకుంటున్నట్లు ఆ డైరీలో ఉంది. మా గుండెలు జారిపోయాయి. కొంతసేపు మా హృదయ స్పందనలు ఆగిపోయాయి. అక్కడ ఆ సమయంలో ఏం జరుగుతుందో అర్ధంకాని అయోమయ

పరిస్థితిలో పడ్డాము. కాసేపటికి తేరుకొని ఆ అపరిచిత వ్యక్తి రాజేష్ నా అన్న రాజేష్ అనే విషయం గ్రహించిన ఆ క్షణం నా జీవితం చేజారిపోయినట్లనిపించింది. అనేక కష్టాలు అనుభ వించి కూడా నేను ప్రాణాలతో ఉన్నది ఇందుకా అనిపించింది. ఇది 'పాపం' మాత్రమే కాదు 'ద్రోహం' అని తెలిసింది. ఇంతటి వికృత పరిస్థితిని అనుభవించాల్సిన సందర్భం ఈ సృష్టిలో ఏ మనిషికీ రాకూడదనిపించింది. వెంటనే అన్నయ్య మా చేతుల్లో కన్నుమూస్తూ, మమ్మల్ని ఆఖరి చూపు చూసుకుంటూ, కన్నీరు కారుస్తూ ప్రాణాలు విడిచిపెట్టిన ఆ దృశ్యం హృదయ విదారకం. మా కోసం, మా సంతోషం కోసం, మా ఆర్తిని తీర్చడానికి ఎన్నో బాధలు అనుభవించి ఎన్నో కష్టాలు భరించి, ఎంతో ఆశతో మాతో కలిసి జీవించాలని ఎన్నో ఏళ్ళ తర్వాత వచ్చిన నా అన్నయ్యను మేమే కర్కశంగా గొంతునులిమి చంపేశామని ఆలోచన కలిగిన క్షణం నేను చచ్చిపోయినదానితో సమానం. కానీ తల్లి ప్రేమ మరింత గొప్పది కాబోలు. అందుకే ఆ సత్యం తెలిసిన మరుక్షణం అమ్మ గుండె పోటుతో చనిపోయింది. ఈ బ్రతుకు మీద అసహ్యం వేసి ఇదిగో ఈ విషం తీసుకొని నేనూ చనిపోతున్నాను. చేసిన పాపానికి, ద్రోహానికి ఇది పరిహారం కాదు మరియు తగిన శిక్షా కాదు. కాబట్టి దైవమే మా పాపానికి శిక్షని నిర్ణయించాలి. కానీ అదే క్షణంలో ఇంతటి భయంకర తలరాతను వ్రాసిన ఆ దైవం కూడా తప్పక శిక్షించ బడాలి.

- THE END -



హరివిల్లు



హరివిల్లు

- The Colours of Life......

❋ శంకర్రావు గారి ఇల్లంతా ఉగాదిపండుగ హడావుడితో కలకలలాడుతోంది.

⋆ ఉగాది పచ్చడి రెడీ అంటూ శంకర్రావు గారి ఏకైక కోడలు జానకి ఒక పాత్ర నిండా పచ్చడి తెచ్చింది.

⋆ నాకు ఫస్ట్, నాకు ఫస్ట్ అంటూ ఆమె కొడుకు శంకర్, మేనల్లుడు రవి, మేనకోడలు స్వప్న వచ్చారు.

⋆ జానకికి శంకర్ తప్ప ఆడపిల్లలు లేకపోవడంతో ఆమెకి స్వప్నంటే ఎంతో ప్రేమ. జానకికే కాకుండా ఆమె భర్త రాజారాంకు, అతని ఏకైక చెల్లెలు ఉమకు, ఆమె భర్త రాజీవ్‌కు మరియు శంకర్రావుగారికి, ఆయన భార్య సావిత్రమ్మలకు కూడా స్వప్నను శంకర్‌కిచ్చి పెళ్లి చెయ్యాలని కోరిక.

⋆ శంకర్రావుగారి కుటుంబమంతా ఎంతో అభిమానంతో ఎదురుచూస్తున్న మాధవరావుగారి కుటుంబం ఉగాదికి వచ్చేసింది. శంకర్రావు అతని చెల్లెలు సరస్వతమ్మ, బావ మాధవరావులకు స్వాగతం పలికాడు. మాధవరావు ఏకైక కుమారుడైన ప్రకాష్, అతని భార్య కమల, వారి కుమారులు సురేష్, హరిలు, శంకర్రావు కుటుంబమంతా సంతోషంగా పండగ జరుపుకున్నారు.

⋆ జానకి, కమలలు ప్రాణ స్నేహితులు. జానకి తనకెంతో ఇష్టమైన ఆడపడుచు ఉమ, స్నేహితురాలు కమలలతో సంతోషంగా గడుపుతుంది.

⋆ శంకర్రావుగారు క్రొత్త సంవత్సరంలో క్రొత్త నిర్ణయంగా తన కొడుకు రాజారాంను ఆవేశం తగ్గించుకోమని చెప్పాడు. రాజారాం వద్ద మాట కూడా తీసుకున్నాడు.

❋ ఇరు కుటుంబాలూ కలసి ఆ సాయంత్రం గుడికి వెళ్లారు.

⋆ మెట్లు ఎక్కుతుండగా ఒక వ్యక్తి అనుకోకుండా ఉమకు డాష్ ఇచ్చాడు.

⋆ దూరం నుంచి ఆ సంఘటన చూసిన రాజారాం ఆవేశంతో అతన్ని కొట్టాడు. అంతలో అతని స్నేహితులు వచ్చి రాజారాంపై తిరగబడ్డారు.

⋆ రాజారాం కుటుంబమంతా వారిని విడదీయడానికి ప్రయత్నించారు. కానీ రాజారాం వారందర్నీ చితక్కొట్టాడు. అడ్డువచ్చిన వారిని నెట్టేశాడు.

⋆ రాజారాం ఆవేశంతో ప్రకాష్‌ని నెట్టడంతో అతని తలకు గాయమైంది.

* రాజారాం పారిపోతున్న వారిలో ఒకడిని తరిమి ఒక బరువైన కర్ర విసిరాడు. ఆ కర్ర పొరపాటున అతను తప్పుకోవడంతో ప్రకాష్ కొడుకు హరికి తగిలింది. దానితో ఆ బాలుడు అక్కడికక్కడే మరణించాడు.

❋ రాజారాంని శంకర్రావు తిట్టి కోపంతో ఇంట్లోంచి బయటికి పొమ్మన్నాడు.

* శంకర్రావు తన కుటుంబంతో తన బావమరిది మాధవరావు ఇంటికి వెళ్లాడు. వారు అతన్ని నిందించి జీవితంలో మళ్లీ ఆకుటుంబం తమ మొహాల్ని చూపించ వద్దనిచెప్పి ఆ రోజునుంచి ఇరు కుటుంబాలూ శత్రువులుగా మారారు.
* రాజారాం తన భార్యాబిడ్డలను తీసుకుని ఇల్లు వదలి ఎక్కడికో వెళ్లిపోయాడు.
* శంకర్రావు కోపం తగ్గిన తర్వాత రాజారాం కుటుంబం కోసం ఎంతగానో వెదికించాడు. కానీ వారి జాడ తెలియలేదు.
* శంకర్రావు తన బావమరిది కుటుంబంతో కలవాలని ప్రయత్నిస్తున్నాడు. కానీ వారు వీరిని ద్వేషిస్తూ ఉన్నారు.

(15 సం॥లు గడిచాయి)

❋ కాలం గడుస్తున్న కొద్దీ రాజారాం మేనల్లుడు రవి మరియు ప్రకాష్ కొడుకు సురేష్‌లు శత్రువులుగా ఎదిగారు.

* శంకర్రావు మాత్రం ఆ కుటుంబం కలవాలని కోరుకుంటూనే ఉన్నాడు.
* ఆయన తన కొడుకు కుటుంబం గురించి వెదుకుతూనే ఉన్నాడు.

❋ శంకర్రావుకు వైజాగ్‌నుంచి ఫోన్ వచ్చింది.

* అవతలి వ్యక్తి రాజారాం కుటుంబం దొరికిందని చెప్పాడు. శంకర్రావు ఆనందానికి అవధుల్లేవు.

❋ ఫోన్ చేసిన వ్యక్తి జానకి శంకర్‌తో కేక్ కట్ చేయించడం చూశాడు. వెంటనే ఫోటో తీసి ఆ ఫొటోని, ఆ ఇంటి అడ్రస్‌ని శంకర్రావుకు పంపించాడు.

* శంకర్రావు ఆ అడ్రస్ వెదుక్కుంటూ వైజాగ్ వెళ్లాడు. కానీ ఆ ఇంట్లో ఎవరూ లేరు. తాళంవేసి వుంది.
* ప్రక్కింటి వారిని అడగగా ఆ ముందురోజే ఆ కుటుంబం (తల్లీ కొడుకులు) ఇల్లు వదలి వెళ్ళి పోయారన్నారు.

* వారి ద్వారా రాజారాం చనిపోయాడని తెలుసుకున్న శంకర్రావు కృంగి పోయాడు.

❋ శంకర్రావు తన కుటుంబంతో రాజారాం చనిపోయాడనీ, కనీసం తన కోడలిని, మనవడినైనా వీలైనంత తొందరగా వెదికి కొడుకు లేనిలోటు మనవడిలో తీర్చుకుంటానన్నాడు.

* శంకర్రావు శంకర్ దొరకగానే అతనికి స్వప్నను ఇచ్చి పెళ్లి చేద్దామన్నాడు. కుటుంబ సభ్యులంతా సరేనన్నారు. స్వప్న పరీక్షలు పూర్తికాగానే వైజాగ్ నుంచి రప్పించి ఆ విషయం చెప్దామని నిర్ణయించుకున్నారు.

❋ శాంతి స్వప్నకు ఫోన్‌చేసి ఎక్కడున్నావంది. స్వప్న రెండు నిమిషాల్లో అక్కడుంటా నంది.

* స్వప్న ఆటో దిగింది. శాంతి, ఆమె భర్త ప్రవీణ్‌లు ఆమెని రిసీవ్ చేసు కున్నారు.
* శాంతి తన తండ్రి వర్ధంతి సందర్భంగా అనాథ పిల్లలకు అన్నదానం చేస్తుంది. ఆ సందర్భంగా తన స్నేహితురాలు స్వప్నను అనాథాశ్రమానికి రమ్మని చెప్పింది.
* శాంతి స్వప్నకు అనాథ పిల్లలతో ఆడుకుంటున్న తన అన్న రాజేష్‌ని చూపించింది.
* శాంతి తన అన్న చాలా మంచివాడని, చాలా తెలివైనవాడనీ చెప్పింది. కానీ అతనికి గొడవలంటే చాలా భయమని చెప్పింది. ఆ సందర్భంగా ఒకసారి కొంతమంది కుర్రాళ్ళు ఒకమ్మాయిని ఆటపట్టిస్తుంటే వారిని ఎదిరించడం మాని పోలీసులకు ఫోన్ చేశాడని చెప్పింది.
* శాంతి స్వప్నకు రాజేష్‌ను పరిచయం చేసింది. అతనికి స్వప్నను పరిచయం చేసింది.
* రాజేష్ స్వప్నను చూడగానే మైమరిచిపోయాడు. తొలి చూపు లోనే ఆమెని ప్రేమించాడు.

❋ శాంతి, ప్రవీణ్, రాజేష్, స్వప్నలు కలసి ప్రక్క ఊరిలోని వండర్ వరల్డ్‌కు వెళ్లారు.

* శాంతి, ప్రవీణ్‌లు; రాజేష్, స్వప్నలు మాట్లాడుకుంటూ నడుస్తున్నారు.

* స్వప్న కాలుజారి పడిపోగా రాజేష్ ఆమెని పట్టుకున్నాడు.
* స్వప్న ఐటమ్స్ పై రింగ్స్ విసిరే గేమ్‌లో ప్రయత్నించి విఫలమవగా రాజేష్ ఆమెతో వేయించి ఆమెని గెలిపించాడు. స్వప్నను గేలిచేసిన ఆ షాప్‌వాడు ముక్కుమీద వేలేసుకొనేలా స్వప్నను గెలిపించాడు రాజేష్. స్వప్నకు రాజేష్‌పై అభిమానం కలిగింది.

❁ మరుసటిరోజు. రాజేష్, స్వప్నలు కలిసి నడుస్తున్నారు. వారు షాపింగ్‌కు వచ్చారు. స్వప్న రాజేష్‌కు కాల్‌చేసి రమ్మనడంతో వారు షాపింగ్‌కు వచ్చారు.

* రాజేష్ ఐస్‌క్రీం తీసుకొని స్వప్నను తినమన్నాడు. ఆమె వర్షం పడుతుండగా వర్షంలో నిలబడి ఐస్‌క్రీం తినడం తనకు ఇష్టమని చెప్పింది.
* వారు నడుస్తుండగా వర్షం పడింది. రాజేష్ ఆమెకి ఐస్‌క్రీం ఇచ్చితిన మన్నాడు. ఆమె తింటుండగా చినుకులు పడకుండా రాజేష్ చేతులు అడ్డుపెట్టాడు.
* ఆమె తిన్న తర్వాత అతనే రైన్ ఎఫెక్ట్ పెట్టించాడని చెప్పాడు.
* ఆమె రాజేష్‌తో ప్రేమలోపడింది. కానీ చెప్పలేదు.

❁ వేరొక రోజు. స్వప్న రాజేష్ కోసం బస్టాప్‌లో ఎదురుచూస్తుంది. అతడు ఎంతసేపటికీ రాకపోయేసరికి ఫోన్ చేసింది.

* రాజేష్ ఆమెని ఒకసారి కళ్ళు మూసుకోమన్నాడు, ఆమె మూసుకుంది.
* రాజేష్ వచ్చి ఆమెని బైక్ ఎక్కమన్నాడు, కానీ కళ్ళు తెరవద్దన్నాడు.
* రాజేష్ స్వప్నను ఒక గదిలోకి తీసుకెళ్లి కళ్ళు తెరవమన్నాడు. తెరిచింది.
* స్వప్నకు కాండిల్స్, బెలూన్స్‌తో ఆల్ ద బెస్ట్ టు యువర్ ఎగ్జామ్స్ అనే గ్రీటింగ్స్ కన్పించాయి.
* రాజేష్ ఆమెకి ఒక పెన్ను ఇచ్చి ఆల్ ద బెస్ట్ చెప్పాడు.
* ఆమె ఆ మధురానుభూతికి మైమరచిపోయింది. ఆ క్షణంలో రాజేష్‌కు ఆమె ప్రేమ విషయం చెప్పేసింది. అతడు కూడా ఒకే చెప్పాడు.
* రాజేష్ స్వప్నను ఎగ్జామినేషన్ హాల్‌లో దించాడు. పరీక్ష పూర్తిచేసుకొని తిరిగి వస్తుండగా దారిలో ఒక గొడవ జరుగుతుండగా రాజేష్ తనకు గొడవలంటే అసహ్యమని వేరే దారిలో వెళ్లాడు. స్వప్న నెమ్మదిగా 'భయమని చెప్పవచ్చుగా' అని నవ్వుకుంది.

- ❋ స్వప్నకు శంకర్రావుగారు ఫోన్ చేసి పరీక్షలు పూర్తికాగానే వచ్చెయ్యమని ఆమెతో ఒక ముఖ్యమైన విషయం చెప్పాలన్నారు.
- ❋ స్వప్న రాజేష్‌తో తాను ఇంటికి వెళ్తున్నాననీ తన కుటుంబ సభ్యులకు తన ప్రేమ విషయం చెప్పి, ఒప్పించి అతనికి ఫోన్ చేస్తానని చెప్పి గోపాలపురం బయలుదేరింది.
- ❋ స్వప్న ప్రేమ విషయం తెలుసుకున్న శంకర్రావుగారు మౌనంగా ఉండి పోయారు.
  - ⋆ ఆమె తండ్రి రాజీవ్ తను ప్రేమించిన రాజేష్‌ని మర్చిపొమ్మన్నాడు.
  - ⋆ స్వప్న అతన్ని ప్రాణంగా ప్రేమించిందనీ, అతడు చాలా మంచి వాడనీ అందరికీ నచ్చుతాడని అంది.
  - ⋆ శంకర్రావు అల్లుడు రాజీవ్ (స్వప్నతండ్రి) ఒకవేళ నచ్చకపోతే అతన్ని పెళ్లిచేసుకోవడం మానేస్తావా అని అడిగాడు.
  - ⋆ ఆమె రాజేష్‌ను ఒక నెలరోజులు గమనించి అతడు నచ్చకపోతే చెప్పమని అంది.
  - ⋆ రాజీవ్ వద్దంటుండగా శంకర్రావు సరేనన్నాడు.
  - ⋆ ఆయన రాజీవ్‌తో నెల తర్వాత నచ్చలేదని చెప్పి అతన్ని పంపించేద్దామని అన్నాడు. రాజీవ్ పరువు కోసం ఆలోచించాడు.రాజేష్ ఎవరని ఎవరైనా అడిగితే ఏం చెప్పాలని శంకర్రావుని అడిగాడు.
  - ⋆ అతన్ని స్వప్న స్నేహితుడిగా అందరికీ తెలుపమని రాజీవ్‌కు చెప్పాడు శంకర్రావు.
- ❋ స్వప్న రాజేష్‌ను కలిసి తన కుటుంబం పెట్టిన కండిషన్స్ చెప్పి అతను తన కుటుంబ సభ్యులను పడగొట్టాలని అంది.
  - ⋆ రాజేష్ సరేనన్నాడు. స్వప్న ఆ మార్గంలో తన తాత మనసు మారిస్తే దాదాపు అందరూ మారిపోయినట్లే అంది. కావున అతని మనసు మారా లంటే విడిపోయిన రెండు కుటుంబాల్ని కలపడం కానీ లేదా తన మావయ్య కుటుంబాన్ని వెదికి తీసుకురావడం కానీ చెయ్యాలంది.
  - ⋆ రాజేష్ రెండవది బాగుందన్నాడు. కానీ స్వప్న రెండవది చేస్తే తన బావ శంకర్‌తో తనకు పెళ్లయిపోతుందని అంది.

- ★ రాజేష్ తప్పక మొదటిదానికే ఒకే చెప్పాడు. కానీ స్వప్నను కొట్లాటలేమీ జరగవు కదా అని అడిగాడు.
- ★ స్వప్న నిజం తెలిస్తే గొడవలకు భయపడి రాజేష్ నో అంటాడని భావించి అక్కడ గొడవలేమీ జరగవని అబద్ధం చెప్పింది.

❋ స్వప్న రాజేష్‌ను తీసుకొని గోపాలపురం వచ్చింది.

- ★ అతన్ని తన స్నేహితునిగా తన కుటుంబ సభ్యులకు పరిచయం చేసింది.
- ★ నిజం తెలియనివారు అతనితో బాగా మాట్లాడారు.
- ★ రాజీవ్, శంకర్రావులు తప్ప రవితో సహా అందరూ అతన్ని బాగా రిసీవ్ చేసుకున్నారు.
- ★ రాజేష్ పెద్దవాళ్ళ కాళ్ళమీదపడి ఆశీర్వాదం తీసుకుని మంచి మార్కులు కొట్టేశాడు.

❋ స్వప్న తల్లి ఉమ తన అన్న రాజారాం ఫోటో పట్టుకుని ఏడుస్తుంది.

- ★ రాజేష్ ఆమె వద్దకు వెళ్లి స్వప్న తనకు జరిగిన సంగతంతా చెప్పిందని వారిని వెదికి తాను అప్పగిస్తానని మాటిచ్చి ఆమెను ఓదార్చాడు.
- ★ రాజేష్ ఆమెతో బాగా కావాల్సిన వ్యక్తిగా మాట్లాడాడు.

❋ ఉమ తన కూతురు స్వప్నతో అబ్బాయి చాలా మంచివాడని అంది. తనకు బాగా కావాల్సిన వాడిలా ఉన్నాడని అంది.

❋ రాజేష్ స్వప్నలు తమ ప్లాన్ సక్సెస్ అవుతున్నందుకు సంబరపడ్డారు.

- ★ స్వప్న తన తల్లి రాజేష్ తమకు ఆప్తుడిలా అనిపిస్తున్నాడని చెప్పిన విషయం అతనికి చెప్పి నవ్వింది.

❋ రవి రాజేష్‌కు తమ ఊరు చూపిస్తానని బయటికి తీసుకెళ్లాడు.

- ★ రవి, రాజేష్‌తో ఒక కారులో, వారి వెనుక కొంతమంది నాలుగు కార్లలో వెళ్లారు.

❋ రవి కారుని కొంతమంది ముట్టడించారు. అతన్ని పట్టుకున్నారు.

- ★ సురేష్ తన కారు దిగి పెద్ద కర్రతో రవిని కొట్టబోయాడు.
- ★ రాజేష్ అదంతా చూసి కంగారుపడ్డాడు. తమను ఏమీ చెయ్యవద్దని వారిని బ్రతిమాలాడు.
- ★ రాజేష్ బ్రతిమాలడం చూసి రవి అతనిపై కోపం వ్యక్తంచేశాడు.

❋ అంతలో అకస్మాత్తుగా రవి మనుషులు వచ్చారు.

* దానితో సురేష్ మనుషులు తక్కువమంది కావడంతో అక్కడి నుంచి పారిపోయారు.

❋ రవి రాజేష్‌ను శత్రువుని బ్రతిమాలినందుకు నిందించాడు. అతనిపై విరుచుకు పడ్డాడు. రాజేష్‌కి పౌరుషం లేదన్నాడు.

* ఆ గొడవలు వారికి సాధారణమని పౌరుషం లేకుండా శత్రువుని బ్రతిమాలడం మగతనంకాదని అన్నాడు. రాజేష్ మౌనంగా ఉండిపోయాడు.

❋ రాజేష్ ఇంటికి రాగానే స్వప్నను తాను ఆ గొడవల గురించి అతనికి ఎందుకు చెప్పలేదని అడిగాడు.

* చెప్తే అతడు భయపడి అక్కడికి రాడని చెప్పలేదంది.
* ప్రేమకోసం ఆ మాత్రం కష్టాలు అనుభవించాలని అంది.
* రాజేష్ ప్రేమించాక తప్పదు కదా ! అంటూ అక్కడి నుంచి బయటికి వెళ్లాడు.

❋ రాజేష్ స్వప్న అమ్మమ్మ సావిత్రమ్మ దగ్గరకు వెళ్లాడు.

* ఆమెతో ఆ రెండు కుటుంబాల మధ్య జరుగుతున్న గొడవలు గురించి ప్రస్తావించాడు.
* ఆమె చాలా బాధపడింది. ఆ కుటుంబం కలవాలని తమ కుటుంబం ఎంతగానో కోరుకుంటుందనీ, రవి, సురేష్‌ల వల్ల ముఖ్యంగా అది సాధ్యం కావడం లేదని అంది.
* రాజేష్ ఎలాగైనాసరే ఆరెండుకుటుంబాల్ని కలుపుతానని ఆమెకు మాటిచ్చాడు.
* ఆ మాటలకు ఆమె ఎంతగానో సంతోషించింది.
* రాజేష్ ఆమె ఆశీర్వాదం తీసుకున్నాడు.

❋ అదంతా చూస్తున్న స్వప్న ఆ దెబ్బతో ఆ ఇంట్లో ఉన్న లేడీస్ అతనికి ఫ్యాన్స్ అయిపోయారని, ఇక మిగిలిన మగవారిని ఆకట్టుకుని తమ పెళ్లికి వారు అంగీకరించేట్లు చెయ్యాలని అంది.

❋ శంకర్రావు వద్దకు కొంతమంది వచ్చి తమ ఊరువస్తున్న జలాలను ప్రక్క ఊరి ధనికుడు ప్రభాకరరావు అడ్డగించాడని చెప్పారు. అదేమిటని ప్రశ్నించిన వారిని కొట్టాడని చెప్పారు.

* శంకర్రావు రవిని పోలీస్ కంప్లైంట్ ఇవ్వమని చెప్పాడు.

❁ రవి పోలీసుల వద్దకు వెళ్లకుండా ఆ జలాలను అడ్డగించిన ప్రభాకరరావు కొడుకుని, అతని మనుషుల్ని తన మనుషులతో కొట్టి గట్టుతెంచాడు. ఆ సమయంలో ప్రభాకరరావు ఫ్యాక్టరీ పనిమీద చెన్నై వెళ్లాడు.

* ప్రభాకరరావు మనుషులు పోలీసు రిపోర్టు ఇచ్చారు.

❁ ఎసై్స శంకర్రావును పిలిపించాడు. అదేవిధంగా గోపాలపురంకు చెందిన రెండవ పెద్దమనిషి అయిన శంకర్రావు బావమరిది మాధవరావును కూడా పిలిపించాడు.

* శంకర్రావు రవి చేసిన పనికి తలెత్తుకోలేకపోయాడు.
* ప్రభాకరరావు ప్రతి ఏటా చదరంగం పోటీల్లో గెలిచి ఆ జలాలను సొంతం చేసుకుంటున్నాడు. కావున అతనికి వాటిపై పూర్తి అధికారం ఉంది.
* ప్రకాష్ ఆ మరుసటిరోజు జరిగే ఆ చదరంగం పోటీల్లో తన కూతురు రాగిని గెలిచి ఆ ఊరికి జలాలను తెస్తుందని, రవిలాగా చేత గాక తప్పుడు పనులు చెయ్యడం సరికాదన్నాడు.
* శంకర్రావు పోలీస్ స్టేషన్‌లో క్షమాపణ చెప్పి వచ్చాడు.

❁ స్వప్న ఆ ప్రక్క గ్రామంలో జరుగుతున్న చదరంగం పోటీలకు వెళ్దామని రాజేష్‌కు చెప్పింది.

* తన గ్రామం పరువుకు సంబంధించిన పోటీలు కావడంతో ఊరి పెద్దగా రాజీవ్, శంకర్రావులు కూడా ఆ పోటీల్లో పాల్గొన్నారు.
* మాధవరావు, ప్రకాష్‌లు తమ ఊరి పరువు నిలబెట్టడానికి ప్రకాష్ కూతురు రాగినిని సిద్ధం చేశారు.
* పోటీలో రాగినికి వ్యతిరేకంగా పాల్గొంటున్న ప్రభాకరరావు తరుపు అభ్యర్థి వరుసగా నాలుగుసార్లు ఆ పోటీల్లో గెలిచిన విజేత.
* పోటీ నియమ నిబంధనల ప్రకారం అభ్యర్థికి సహాయంగా కోచ్‌కూడా పోటీలో పాల్గొంటారు.
* ప్రభాకరరావు తిన్నగా చెన్నై నుంచి పోటీలకు వచ్చాడు.

❁ ప్రభాకరరావుకు రాగిని ఆటచూసి భయం కల్గింది. ఫైనల్స్ కూడా ఆమె గెలిస్తే జలాలు లేక తమ ఫ్యాక్టరీ మూత పడుతుందని గ్రహించిన ప్రభాకరరావు

ఒక ఉపాయం ఆలోచించాడు.

* ప్రభాకరరావు రాగిని కోచ్‌ను కొని రాగినికి కోచ్‌లేకుండా చేశాడు.
* ఆమె వేరే దారిలేక ఒంటరిగా ఫైనల్స్‌లో పాల్గొంది.

❋ మాధవరావు, ప్రకాష్‌లు గుండె చేత్తో పట్టుకుని ఆట చూస్తున్నారు.

* శంకర్రావు, రాజీవ్‌లు కూడా రాగిని గెలిస్తే తమ గ్రామానికి నీటి కొరత తీరుతుందని భావించారు.
* ఆట చాలా రసవత్తరంగా సాగుతుంది.
* అందరికీ రాగినియే గెలుస్తుందని నమ్మకం కల్గింది.
* కానీ ఒక్క స్టెప్‌లో ఆట తల్లక్రిందులైంది.
* రాగినికి ఆట ఓడిపోతుందని అర్థమైంది.
* ఆమె కళ్ళలో నీళ్ళుకారుతున్నాయి. అందరూ టెన్షన్‌తో చూస్తున్నారు.
* అంతలో రాజేష్ వచ్చి ఎవ్వరూ ఊహించని స్టెప్ వేశాడు. అతడు రాగిని కోచ్‌గా వచ్చానని చెప్పాడు.
* రాగిని ఆస్టెప్‌తో మిగిలిన స్టెప్‌లు సునాయాసంగా వేసి ఆట గెలిచింది.
* రాజేష్‌కు అందరూ కృతజ్ఞతలు తెలిపారు.
* ప్రకాష్ అతనెవరని రాజేష్‌ని అడగగా స్వప్న నాకు కాబోయే భర్త బాబాయ్ అంది. వెంటనే వారంతా వెనక్కి తగ్గారు.

❋ ప్రకాష్ రాగిని గెలుపులో రాజేష్‌పాత్ర ఉండడంతో గోపాలపురంలో ఆమె గెలుపుని వెలుగెత్తి చాటలేదు. ప్రశాంతంగానే ఉన్నారు.

* రాజేష్ తనకు తానుగా ఒక పెద్ద ప్రోగ్రాం పెట్టి దానిలో రాగిని చెస్‌గెలిచి ఆ ఊరికి నీరు తెచ్చినట్లు వెల్లడించాడు.
* పెద్ద మనుషుల ద్వారా కబురందుకున్న మాధవరావు, ప్రకాష్‌లు కూడా రాగినిని వెంటపెట్టుకుని ఆ ప్రోగ్రాంకు వచ్చారు.
* శంకర్రావు, రాజీవ్‌లు కూడా అక్కడికి వచ్చికూర్చున్నారు.
* రాజేష్ రాగినిని పొగిడి ఆమె విజయానికి తన తండ్రి, తాతయ్యలే కారణమని వారిని ప్రశంసించాడు.

* రాగిని అందరితోపాటు శంకర్రావు ఆశీర్వాదం కూడా తీసుకుంది.
* శంకర్రావు చాలా సంతోషించాడు. అతని చెల్లెలు సరస్వతమ్మ అన్నవైపు ప్రేమగా చూసింది. శంకర్రావు రాజేష్‌ని మనసారా అభినందించాడు.

❋ ఓటమి చవిచూసిన ప్రభాకరరావు కోపంతో రగిలిపోతున్నాడు. అంతలో అతనికి తన కొడుకు వారందర్నీ రవి కొట్టాడనే విషయం చెప్పాడు.

* ప్రభాకరరావు ఆవేశంతో కొంతమంది గూండాలను శంకర్రావు కుటుంబంను, ముఖ్యంగా రవిని కొట్టడానికి పంపించాడు.
* ఆ గూండాలు శంకర్రావు ఇంటిలోకి చొరబడి రవి మనుషుల్ని చిత్తుగా కొట్టి అతన్ని కూడా కొట్టబోయారు. వారు రవిని కొడుతుండగా అడ్డువచ్చిన అతని కుటుంబ సభ్యులందరినీ నెట్టేశారు.
* రాజేష్, స్వప్నలు ఊరులోకి వెళ్లి అప్పుడే వస్తున్నారు.
* రౌడీలు అడ్డువచ్చిన శంకర్రావుని కూడా నెట్టేశారు. క్రిందపడ బోతున్న ఆయన్ని రాజేష్ పట్టుకున్నాడు.
* ఆ గూండాలు రవిని చావబాదుతుండగా రాజేష్ అడ్డువెళ్ళి వారిని చావగొట్టాడు.
* అది చూసిన రవి,స్వప్నలు షాక్‌కు గురయ్యారు.
* రాజేష్ మగతనం అనేది అవసరం వచ్చినపుడు, అదైనా శత్రువుల వద్ద చూపించాలి కానీ బంధువుల వద్ద కాదని రవికి చెప్పాడు.
* రాజేష్ మాటలు విన్న రవి మనసులో పరివర్తన మొదలైంది.

❋ స్వప్న రాజేష్ వద్దకు వెళ్లి తాను ఇన్నాళ్లూ ఆమె వద్ద పిరికివానిలా ఎందుకు నటించాడని అడిగింది. అతడు గొడవలంటే భయమని అబద్ధం చెప్పి ఆమెని ఎందుకు మోసం చేశాడని అడిగింది.

* రాజేష్ ఆమె ప్రశ్నకు సమాధానం చెప్పసాగాడు.

❋ ప్రవీణ్, శాంతిలు ప్రేమించుకుంటున్నారు. వారు బైక్‌పై వెళ్తుండగా శాంతి తండ్రి వారిని చూశాడు.

* అతడు ప్రవీణ్ చిన్న ప్రయివేట్ జాబ్ చేస్తున్నాడని తెలుసుకుని అతన్ని శాంతి పెళ్లి చేసుకోవడం నచ్చక ఆమెని దండించాడు.

- ❀ శాంతి అతని మాటలు వినకపోయేసరికి ప్రవీణ్‌ని పిలిపించి అతనికి డబ్బు ఎరగా వేశాడు. కానీ ప్రవీణ్ లొంగకపోగా తన ప్రేమ నిజమైనదని, తాను శాంతినే పెళ్లిచేసుకుంటానని చెప్పి వెళ్లిపోయాడు.
- ❀ కోపంతో పరువుపోతుందని భావించిన శాంతి తండ్రి ప్రవీణ్‌ను కొట్టి అతడు శాంతిని మర్చిపోయేలా చెయ్యమని రౌడీలను పంపించాడు.
  - ⋆ రౌడీలు ప్రవీణ్‌ను కొడుతుండగా రాజేష్ వచ్చి వారిని కొట్టాడు.
  - ⋆ రాజేష్ ఆ ఆవేశంలో శాంతి ఇంటికి వెళ్లాడు.
- ❀ రాజేష్ శాంతితో తన తండ్రి ప్రవీణ్‌ను చంపడానికి మనుషుల్ని పంపాడని చెప్పి అతడు ఎన్నిరకాలుగా ప్రయత్నించినాసరే శాంతిని ప్రవీణ్‌కిచ్చి తాను పెళ్లి చేస్తానని అన్నాడు. ఆమెని తనతో వచ్చెయ్యమన్నాడు.
  - ⋆ శాంతి రాజేష్ మాటలకు ఆమె తండ్రిని నిందించి ప్రవీణ్‌ను పెళ్లిచేసుకోడానికి రాజేష్‌తో వెళ్లిపోయింది.
- ❀ రాజేష్ ప్రవీణ్, శాంతిలకు పెళ్ళిచేసేశాడు.
- ❀ ఆ అవమానంతో శాంతి తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడు.
- ❀ రాజేష్ తన ఆవేశంవల్ల శాంతి అనాధగా మారిందని భావించి ఆమెను క్షమించమని కోరి ఆ రోజు నుంచి తాను ఆమెకి దేవుడిచ్చిన అన్న అని చెప్పి ఆమె సంరక్షణ బాధ్యత స్వీకరించాడు.
- ❀ ఇది తెలుసుకున్న రాజేష్ తల్లి అతని ఆవేశంవల్ల పెద్ద అనర్థం జరిగిందని రాజేష్‌ని నిందించిందని, అపుడు రాజేష్ జీవితంలో ఇంకెప్పుడూ అనవసరంగా ఆవేశపడనని మాటిచ్చినట్లు, అతని తల్లికిచ్చిన మాటప్రకారం ఆ రోజు నుంచి తాను మారిపోయినట్లు చెప్పాడు.
- ❀ రాజేష్ చెప్పిన కథంతా విన్న స్వప్న అతన్ని అభినందించింది. అదేవిధంగా అదంతా బయటినుంచి వింటున్న శంకర్రావు మరియు అతని కుటుంబ సభ్యులంతా రాజేష్ గొప్పతనాన్ని అభినందించారు.
  - ⋆ శంకర్రావు రాజేష్‌లాగే తన కొడుకు రాజారాం కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటే ఆ రోజు ఆ రెండు కుటుంబాలూ విడిపోయేవి కావని, తన కొడుకు, కోడలు, మనవడు తనకు దూరమయ్యేవారు కాదని బాధ పడ్డాడు.

❁ నదీజలాలు కోల్పోవడంతో ప్రభాకరరావుకు తీరని నష్టం కల్గింది. అతని ఫ్యాక్టరీకి నీటి సరఫరా లేక కోట్లునష్టం వాటిల్లింది.

- ⋆ ప్రభాకరరావు తీవ్రంగా ఆలోచించి ఒక పథకం ప్రకారం ఆ జలాలను తిరిగి సంపాదించుకోవాలని భావించాడు.

❁ ప్రభాకరరావు గోపాలపురంలో బహిరంగంగా ఒక పోటీ నిర్వహించాడు.

- ⋆ ఆ పోటీని పర్యవేక్షించడానికి ఆ ఊరి పెద్దలయిన శంకర్రావు, మాధవరావు, ప్రకాష్, రాజీవ్‌లను కూడా పిలిచాడు.
- ⋆ అతను పెట్టిన పోటీ ప్రకారం ఆ ఊరిలో ఎవరైనా అతని మనిషిని గెలిస్తే గెలిచిన వ్యక్తికి యాభైలక్షలు బహుమతి ఇస్తానన్నాడు.
- ⋆ ఎంతోమంది ప్రయత్నించి అతని చేతిలో చావుదెబ్బలు తిన్నారు.
- ⋆ ప్రభాకరరావు అతని వస్తాదును ఓడించే మగాడే ఆ ఊరిలో లేడని ప్రగల్భాలు పలికాడు.
- ⋆ ఊరి పరువుకోసం ప్రకాష్ తన కొడుకు సురేష్‌ని పంపించాడు.
- ⋆ ప్రభాకరరావు తెలివిగా పోటీలో తన వస్తాదును ఓడించిన వాడికి కోటి రూపాయలిస్తానని, ఓడిపోతే ఊరి తరుపున ప్రకాష్ ఏమిస్తాడని అన్నాడు.
- ⋆ ప్రకాష్, మాధవరావు, శంకర్రావు మరియు ఊరి పెద్దలంతా ప్రభాకరరావు అడిగింది ఇస్తామని ఛాలెంజ్ చేశారు.
- ⋆ ప్రభాకరరావు గోపాలపురం ఆ పోటీలో ఓడిపోతే ఆ ఊరు గెలుచుకున్న జలాల్ని తిరిగి వదులుకోవాలని కండిషన్ పెట్టాడు.
- ⋆ సురేష్ తనవంతు ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. సురేష్ చావు దెబ్బలు తిన్నాడు.
- ⋆ ప్రభాకరరావు గర్వంతో 'నా వస్తాదును ఓడించే మగాడే లేడన్నమాట' అని అన్నాడు. 'అంటే నదీజలాలు నావే' అని బిగ్గరగా అరిచాడు.
- ⋆ అంతలో రాజేష్ కోర్టులో దూకాడు. ప్రభాకరరావు మనిషిని తీవ్రంగా కొట్టి అతనిపై గెలిచాడు రాజేష్. సురేష్ అదంతా చూసి ఆశ్చర్యపోయాడు. ఆరోజు భయపడి తన కాళ్ళు పట్టుకుంది ఇతనేనా అనుకున్నాడు.
- ⋆ దానితో ఊరిపరువు నిలిపిన రాజేష్‌కు ప్రకాష్, మాధవరావులు కూడా అభినందనలు తెలిపారు.

- ⋆ ప్రకాష్‌తో రాజేష్ ఆ గొప్పతనం తనది కాదనీ, శంకర్రావుగారు వెళ్లమన డంతో తాను రంగప్రవేశం చేశానని చెప్పాడు. 'మీరు కాదనుకున్నా ఆయనకు మీరు కావాలిసార్' అని రాజేష్ చెప్పాడు.
- ⋆ తాము ఎంతకాదన్నా తమనే కోరుకుంటున్నందుకు శంకర్రావుపై వారికి సద్భావం కలిగింది.
- ⋆ వారంతా అతనివైపు ఆప్యాయంగాచూశారు. వారికళ్ళల్లో ప్రేమ కన్పించింది.
- ⋆ రాజేష్ తాను గెలిచిన కోటిరూపాయలు తీసుకున్నాడు.
- ⋆ శంకర్రావు తన ఇంట్లో వారందర్నీ పిలిచాడు. ఆ రోజు ఆయనకు చాలా ఆనందంగా ఉందనీ, దానికి కారణం రాజేష్ అని చెప్పాడు.
- ⋆ రాజేష్ స్వప్న స్నేహితుడుకాదని, అతడు ఆమె ప్రేమించిన వ్యక్తని చెప్పి వారి మధ్య జరిగిన ఒప్పందం వివరించాడు.
- ⋆ ఆ రోజు తాను కాదన్నాసరే రాజేష్ అతని ప్రవర్తనతో అందరి మనసుల్ని గెలుచుకున్నాడని కావున అతడు తనకు నచ్చాడని అన్నాడు.
- ⋆ ఇంట్లో అందరూ కూడా అతనితో ఏకీభవించారు.
- ⋆ స్వప్న, రాజేష్‌లు ఎంతగానో సంతోషించారు.

❁ నదీజలాలతోపాటు, కోటిరూపాయలు కూడా కోల్పోయిన ప్రభాకరరావు రాజేష్ మరియు ఆ రెండు కుటుంబాలపై పగతీర్చుకోవాలని రగిలిపోతున్నాడు.

- ⋆ దానికోసం ఒకప్రక్క ప్రకాష్ కుటుంబాన్ని రాత్రికి రాత్రి ఇంటి మీద పెట్రోలు పోసి నిప్పంటించారు.
- ⋆ రాజేష్‌ను తన చేతుల్తో అడ్డు తొలగించాలని భావించి శంకర్రావు కుటుం బంపై దాడిచేసి రాజేష్‌ను తీసుకురమ్మని రౌడీలను పంపాడు.

❁ శంకర్రావు కుటుంబంపై దాడిచేసిన రౌడీలందర్నీ రాజేష్, రాజీవ్ మరియు రవిలు కలసి మట్టికరిపించారు.

- ⋆ వారు ప్రకాష్ కుటుంబం అగ్నిలో చిక్కుకున్నారని తెలుసుకుని కుటుంబ మంతా కలసి వారిని కాపాడడానికి పరుగు పరుగున అక్కడికి వెళ్లారు.

❁ మంటల్లో చిక్కుకున్న మాధవరావు, ప్రకాష్, సురేష్ మరియు రాగిని, సరస్వతమ్మ కమల మొదలైన వారందర్ని రాజేష్, రాజీవ్, రవిలు ప్రాణాలకు తెగించి కాపాడారు.

* వారందరూ కలిసి ఆ మంటలను ఆర్పారు. ఆ సందర్భంగా ఆ రెండు కుటుంబాలు కలిసి ఒకటయ్యాయి.

❋ మర్నాడు మాధవరావు కుటుంబం స్వయంగా శంకర్రావు ఇంటికి చేరుకుంది.

* వారంతా ఒకరినొకరు ఆప్యాయంగా కౌగిలించుకుని ఒకటయ్యారు.
* రాజేష్ వారందర్ని ఒక ముఖ్యమైన ప్రదేశానికి తీసుకెళ్తానని చెప్పి కార్లు ఎక్కించాడు.

❋ రాజేష్ వారిని ఒక పెద్ద హాస్పటల్ ఎదుట నిలబెట్టాడు.

* హాస్పటల్ పై 'హరి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్' అని వ్రాసి ప్రక్కన ప్రకాష్ చనిపోయిన కొడుకు హరి ఫోటో ఉంది.
* ప్రకాష్ ఆశ్చర్యపోయి అదంతా ఏంటని అడిగాడు.
* రాజేష్ తనకు వచ్చిన కోటిరూపాయలకు ఒక స్త్రీ మూర్తి సహాయం అందించడంతో ఆ హాస్పటల్ కట్టించగలిగినట్లు తెలిపాడు.
* వారికి ఆమెని త్వరలోనే పరిచయం చేస్తానన్నాడు. వారంతా ఎంతో సంతోషించారు.

❋ ఇరు కుటుంబాలూ కలసి ఉగాది పండుగని జరుపుకోవడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రెండురోజుల్లో ఉగాది.

* వారంతా ఆ సందర్భంగా జానకి, శంకర్‌లు కూడా దొరికితే అందరూ కలసి ఆనందంగా ఉండవచ్చని కోరుకున్నారు.
* అంతలో రాజేష్ ఎక్కడినుంచో వచ్చి అందర్నీ ఒక్కసారి గుమ్మం వైపు చూడమన్నాడు.
* అక్కడ జానకి ఉంది. వారంతా ఆమెని చూసి చాలా సంతోషించారు. రాజేష్ తాను హాస్పటల్ కట్టడంలో సహాయం చేసిన స్త్రీ మూర్తి ఆమే అన్నాడు.
* ప్రకాష్, మాధవరావులు కూడా ఆమెను పశ్చాత్తాపంతో క్షమించమని కోరారు. వారంతా ఆమెతో సంతోషంగా మాట్లాడారు.
* శంకర్రావు తన మనవడు శంకర్ ఎక్కడని అడిగాడు.

❋ ఆమె చిరునవ్వు నవ్వి 'శంకర్ !' అని పిలిచింది. రాజేష్ వచ్చాడు. ఆమె ఆ రాజేష్ మరెవరో కాదు శంకరే అని చెప్పింది. తాను కొడుకుని మామగారి

పేరుతో పిలవడం కష్టమనిపించి అతనిని రాజేష్ అని పిలుస్తుందని చెప్పింది.

* శంకర్రావు ఆశ్చర్యపడి తనవద్దనున్న ఫోటో చూపించి ఆ ఫోటోలో ఉందెవరని అడిగాడు.

❋ జానకి అతనిపేరు గౌతమ్ అని, అతడు తాము ఆదరిస్తున్న అనాథ ఆశ్రమంలో అనాథ అని, రాజేష్ పుట్టినరోజు, అతని పుట్టిన రోజు ఒక్కటే కావడంతో అతడికి పుట్టినరోజు జరిపే వారు లేరని బాధపడ్డాడని రాజేష్ అతన్ని తీసుకొచ్చి అతనికి తన తల్లితో పుట్టినరోజు జరిపించాడని అంది.

* అది తెలుసుకున్న వారంతా రాజేష్‌ను చూసి చాలా ఆనందించారు.
* స్వప్న అలాగైతే అన్ని రోజుల నుంచీ ఆ నిజం ఎందుకు దాచారని అడిగింది.
* శంకర్రావు తాను ముందే అక్కడికి ఎందుకు రాలేదని అడిగాడు.
* జానకి వారికి జరిగిన సంగతి వివరించింది.

❋ తండ్రిని కోల్పోయిన శాంతిని రాజేష్ తన తల్లి వద్దకు తీసుకొనివెళ్లాడు.

* జానకి నిజం తెలుసుకుని అతనిని తీవ్రంగా దూషించింది.
* తన తండ్రి ఆవేశం వల్ల రెండు అన్యోన్యమైన కుటుంబాలు విడిపోయాయని, తాము కూడా అందరూ ఉండి అనాథలుగా బ్రతుకుతున్నామని అంది. అతనికి జరిగిన సంగతి చెప్పింది.
* అది తెలుసుకున్న రాజేష్ ఇంకెప్పుడూ ఆవేశం ప్రదర్శించనని తల్లికి మాట ఇచ్చాడు.
* రాజేష్ తాము తమ కుటుంబాన్ని కలవడానికి వెళ్దాం రమ్మని తన తల్లిని అడిగాడు.
* జానకి విడిపోయిన రెండుకుటుంబాలూ కలిసేవరకూ తన మొహం వారికి చూపించలేనంది. రాజేష్ తాను ఆ రెండు కుటుంబాల్ని కలిపి తరువాతే ఆమెను తీసుకెళ్తానని మాటిచ్చాడు.
* జానకి రాజేష్‌ను తన మేనకోడలైన స్వప్నను పెళ్లి చేసుకోమని, అది తమ కుటుంబం యొక్క కోరికని చెప్పింది. అతనికి స్వప్న ఫోటో చూపించి ఆమె వైజాగ్‌లోనే చదువుతుందంట అని చెప్పింది.
* స్వప్న ఫోటో చూసిన శాంతి ఆమె తన క్లాస్‌మేట్ అని చెప్పింది.

* రాజేష్ తన లక్ష్యం నెరవేర్చుకోడానికి స్వప్నను ఉపయోగించుకుంటానని చెప్పి అతని తల్లిని శాంతివద్దకు పంపించి రాజేష్ స్వప్నను ప్రేమించి ఆమెతో గోపాలపురం వచ్చాడు.

❋ జానకి ద్వారా నిజాన్ని తెలుసుకున్న వారంతా ఎంతో సంతోషించారు.

* శంకర్రావు తమ కోరిక ప్రకారం తన మనవడికే తన మనవరాలిని ఇచ్చి పెళ్లిచేస్తున్నందుకు సంతోషించాడు.
* స్వప్న కూడా రాజేష్ తన బావేనని తెలిసి సంతోషించింది.

❋ కుటుంబ సభ్యులతో కలకలలాడుతున్న ఆ ఇంటిని ఒక్కసారిగా వందమంది గూండాలు ముట్టడించారు.

* ప్రభాకరరావు పగతో వారిని బీహార్ నుంచి తెప్పించాడు.
* కానీ రాజేష్, ప్రకాష్, రవి,రాజీవ్, సురేష్‌లు అందరూ కలసి వారిని చిత్తుగా కొట్టారు.
* అంతలో పోలీసులు వచ్చి ప్రభాకరరావును అరెస్ట్‌చేసి తీసుకుపోయారు.

❋ ఉగాదిరోజు. కుటుంబమంతా ఎంతో సంతోషంగా గడుపుతున్నారు.

* వారంతా ఒక్కసారిగా షాక్ తిన్నారు. ఎదురుగా వారికి రాజారాం కన్పించాడు.
* వారు ఆశ్చర్యపోయారు. రాజారాం బ్రతికి ఉన్నందుకు వారు సంతోషించారు.
* జానకి ఆయన్ని తీసుకుని వచ్చింది.
* జానకి వారికి పదిహేనేళ్ళ క్రితం జరిగిన నిజాన్ని వెల్లడించింది.

❋ కుటుంబం నుంచి బయటికి వచ్చిన రాజారాం తనవల్ల ఆ రెండుకుటుంబాలూ విడిపోయాయనే పశ్చాత్తాపంతో తనకు కూడా తన కుటుంబంతో కలిసి వుండే అర్హతలేదని తన భార్యతో అన్నాడు.

* హరి చావుతోనే తాను కూడా మానసికంగా చనిపోయానని ఇకపై అతన్ని మర్చిపొమ్మని, అతను చచ్చినవాడితో సమానం కనుక ఆమెని బొట్టు, తాళిబొట్టు తీసేసి విధవగా బ్రతకమన్నాడు.
* ఆ రెండు కుటుంబాలూ కలిసి సంతోషంగా ఉన్న శుభ సందర్భంవస్తే అప్పుడు అతనికి తెలియజేయమని అంతవరకూ అతనిని కలవడానికికానీ,

మాట్లాడడానికి కానీ, ప్రయత్నించ వద్దని చెప్పి ఆమెతో అతనిపై ప్రమాణం చేయించుకుని ఆమెకి ఒక ఫోన్ నెంబర్ ఇచ్చి అజ్ఞాతంలో కలిసిపోయాడు. ఆరోజు నుంచి ఇప్పటివరకూ ఆ కుటుంబాలు రెండూ కలవాలనీ, జానకి మళ్ళీ తనకి ఫోన్‌చేసి రమ్మని పిలవాలనీ రాజారాం సంవత్సరాలపాటు ఆశగా నిరీక్షించాడు.

* జానకి చెప్పిన నిజాన్ని తెలుసుకున్న శంకర్రావు తన కొడుకు పశ్చాత్తాపానికి ముగ్ధుడైనాడు. తన తండ్రి బ్రతికిఉన్నందుకు రాజేష్ ఎంతో సంతోషించాడు.
* ప్రకాష్, మాధవరావులు అతడు తనకు వేసుకున్న శిక్షకు ఆశ్చర్యపోయారు. వారికి అతనిపై ఉన్న కోపం, ద్వేషం పూర్తిగా పోయాయి.
* ఆ కుటుంబం అంతా ఎంతో సంతోషంగా ఉగాది జరుపుకున్నారు.

- THE END -


ఇది సరైన శిక్షా?

ఇది సరైనా శిక్షా ?

- Who can judge ?

సమయం సాయంత్రం 5 కావస్తుంది. సుధ తొందరగా ఇంటికి చేరుకోవాలనే ఆలోచన నిండిన మనసుతో తన స్కూటీ యాక్సెలరేటర్‌ను తన సున్నితమైన పూరేకుల వంటి వ్రేళ్ళతో గట్టిగా నొక్కిపెట్టి మరింత త్రిప్పింది. తన స్కూటీ వేగాన్ని పుంజుకుని వడిగా దట్టంగా మూసుకొని ఉన్నచెట్లను చీల్చుకుంటూ నిర్మానుష్య ప్రాంతం నుండి రాజమండ్రి శివారువైపునకు దూసుకుంటూ వెళ్తుంది. యాక్సెలరేటర్ కాఠిన్యం వలన సుతిమెత్తని సుధ చేతి వ్రేళ్ళు ఎర్రగా కందిపోయాయి. స్కూటీ వేగం వలన ఎదురుగా దూసుకువస్తున్న గాలితాకిడికి సుధచెక్కిళ్ళు మరియు ఆమెయొక్క అదరాలు అదురుతున్నాయి. తన కారుమబ్బుల వంటి కురులలోంచి ప్రవహిస్తున్న వాయు ప్రవాహం వలన జలపాత కెరటాల వంటి ఆమె ముంగుర్లు ఆమె వదన సౌందర్యాన్ని మరింత పెంచుతున్నాయన్నట్లు కన్పిస్తున్నాయి. తన కిరణాల ప్రభావం వలన హిమాలయలోయల్లో పురివిప్పిన నెమలిఫించం వలే కన్పిస్తున్న సుధ కళ్ళు ఎర్రబడి పోతాయేమోననే భయంతో, ఆమె సొగసు తరిగిపోతుందేమోననే బాధతో తన కిరణాలు ఆమెపై ప్రసరించకుండా ఆ మబ్బుల చాటునుంచి ఆమె అందాన్ని చూస్తూ ఆ రవి అస్తమిస్తున్నాడు. సుధ మంచి మనసుకు, ఆమె నిత్యం చేసే మంచి పనులకూ ప్రత్యక్షసాక్షులైన ఆ పంచభూతాలూ ఆమె కలకాలం సంతోషంగా ఉండాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాయి.

రాజమండ్రికి సుమారు 3 కి.మీ. దూరం. సుధ స్కూటీ రాజమండ్రి వైపు ఒక నిర్మలమనసుతోనిండిన దేవకన్య యొక్క వాహనంలా కదిలివస్తూవుంది. సమయం సరిగ్గా 4 గంల 50 నిమిషాలు అయ్యింది. సుధ సెల్‌ఫోన్ మ్రోగింది. “మౌనంగానే ఎదగమని మొక్కనీకు చెబుతుంది, ఎదిగిన కొద్దీ ఒదగమని అర్థమం దులో వుంది.” అంటూ సుధ సెల్‌ఫోన్ మ్రోగడం సుధకు విన్పించింది. సుధ తన స్కూటీ వేగం తగ్గించి దానిని రోడ్డుకు ఎడమవైపున పార్క్‌చేసి తన ఫోన్‌ను లిఫ్ట్‌చేసింది. హలో అనే సుధ పలుకులోని మాధుర్యం ఎంతటి కఠిన హృదయుడినైనా కదిలించ గల సంస్కారంతో నిండివున్నది. హలో అనే సుధ మాటకి సమాధానంగా ఒక కఠినమైన భయంకర స్వరంతో “సుధా! మన ప్రేమ గురించి ఏం ఆలోచించావు? ..ఆ..” అనే మాటలు విన్పించాయి. సుధ ఒక్కసారిగా భయంతో వణికిపోతూ

సమాధానం కూడా చెప్పలేక నిశ్శబ్దంతో నిండిన గొంతుతో నిలబడిపోయింది. వెంటనే ఫోన్‌లో చెప్పు..సుధా ! చెప్పు...అనే మాటలు.

సుధ నుంచి సమాధానం లేదు. కానీ ఆమె కళ్ళల్లో భయం, ఆందోళన మరియు బాధ. మరల ఫోన్‌లో ఒక్కసారిగా బిగ్గర స్వరంతో "నువ్వు చెప్పవే...నాకు తెలుసు ఆర్నెళ్ళుగా నీ వెంట పిచ్చికుక్కలా తిరుగుతున్నా. ఇక తిరగను. నీ అందాన్ని చూసుకునే కదా నీకీ పొగరు! ఆ అందాన్ని నాశనం చేస్తా. నాకు దక్కని నిన్ను వేరెవరికీ దక్కనివ్వను." అనే మాటలు సుధకు విన్పించాయి.

సుధ భయంతో ఫోన్ కట్‌చేసింది. కంగారు పండుతూ స్కూటీ స్టార్ట్‌చేసి ఇంటికి వెళ్లాలనే తపనతో ఉంది. కానీ స్కూటీ స్టార్ట్ కాలేదు. మళ్ళీ ప్రయత్నించింది. కానీ ఫలితంలేదు. ఆమె కంగారుపడుతూ అనేకసార్లు నిదానంగా పరిశీలించగా స్కూటీకి తాళంలేదు. కీ ఎక్కడో పడిపోయి ఉండవచ్చని ఆమె అనుకున్నది. కానీ ఆమెకి ఆ చుట్టుప్రక్కల కీ ఎక్కడపడిందో వెదికేటంత ధైర్యం ఆ క్షణంలో ఆమెకి లేదు. అలాగని ఆమెకి వేరే దారిలేదు. అది హైవే కావడం వలన చుట్టుప్రక్కల మనుషులు ఎవరూ ఆమెకి కన్పించలేదు. పైగా ఆ రోజు బందు కావడంవలన రోడ్డుపై వాహనాలు కూడా రావడంలేదు. సుధకి ఆ కీ వెదుక్కోవడం తప్ప వేరొక దారిలేదు. సుధ ధైర్యం తెచ్చుకొని ఆ స్కూటీ పార్క్ చేసిన పరిసరాలలో కీ కోసం వెదుకుతోంది. ఆమెకు కీ ఎక్కడా కన్పించలేదు. ఆమె కీ కోసం వెదుకుతున్న సందర్భంలో ఆమెని ఎవరో పరిశీలిస్తున్నట్లు ఆమె మనసుకి అన్పించింది. సుధకు మరింత భయం వేసింది. సుధ ఎలాగైనా ఆ కీని పొందాలని మరల ఆ స్కూటీ వద్దకు పరిగెత్తుకుంటూ వచ్చింది. ఆమె స్కూటీ క్రింది భాగంలో వెదుకుతుంది.

ఇంతలో కీ తన స్కూటీకే వ్రేలాడుతూ ఉండడం ఆమె గమనించింది. వెంటనే ఆమె గాబరాగా అయోమయ స్థితిలో అక్కడి నుంచి సాధ్యమైనంత తొందరగా వెళ్లి పోవాలని వేగంగా పైకి లేచింది. అకస్మాత్తుగా తన వెనుక ఒక వ్యక్తి ఉండడం ఆమె గమనించింది. సుధ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. వెంటనే భయంతో ఆ వ్యక్తి ముఖం చూసింది. ఆ వ్యక్తి మరెవరో కాదు.

తనను ఫోన్‌లో బెదిరించిన వ్యక్తి. తనను ఆర్నెళ్లుగా ప్రేమ పేరుతో హింసిస్తున్న వ్యక్తి. సుధకు అతన్ని చూడగానే ప్రాణం పోయినంతపనయ్యింది. ఆమెకి ఏం

చెయ్యాలో తోచడం లేదు. ఒక్కసారిగా అతడు ఆమెని అప్పటి వరకూ ఎన్నిరకాలుగా హింసించాడో ఆమెకి ఒక దానివెంట ఒకటి ఆ సంఘటనలు మెరుపువేగంతో గుర్తొస్తున్నాయి. ఆ భయంకర సంఘటనలు ఆమెని వెంటాడుతున్నాయి.

ఆ వ్యక్తి ముఖం విచక్షణారహితంగా క్రోధంతో నిండి వుంది. అతని కళ్ళు ఎర్రగా భయంకరంగా ఉన్నాయి. అతని ముఖంపై బ్లేడుతో పెట్టుకున్న గాట్లు కన్పిస్తున్నాయి. అతని చేతిలో ఒక కత్తి వుంది. అతని చేతిపై సిగరెట్లతో కాల్చుకున్న మచ్చలు అనేకం ఉన్నాయి. సుధకి అతన్ని అంత దగ్గరగా చూడడం అదే మొదటి సారి. అతడి ముఖం అత్యంత భయంకరంగా మానవత్వరహితంగా దయావిహీనంగా ఉంది. అతడు కత్తిని గట్టిగా పట్టుకొని సుధవైపు క్రోధం నిండిన కాలసర్పాల వంటి కళ్ళతో చూస్తున్నాడు. ఆ క్షణంలో సుధకు భయంతో కాళ్ళు వణుకుతున్నాయి. ఆమెశరీరం అంతా చెమటతో నిండిపోయింది. ఆ తర్వాతక్షణం ఏమవుతుందో తెలియని పరిస్థితిలో సుధ మనసు కలవరపడుతుంది. కనీసం ఇకపై ఒకసారైనా తన తల్లిదండ్రులను చూడగలదో లేదోననే భయంతో నిండిన బాధ సుధ మనసును కలచి వేస్తుంది. ఇంకొన్ని క్షణాలు మాత్రమే తాను ఈ ప్రకృతిని చూడగలదనే ఆలోచన ఆమె మనసును వేధిస్తుంది. తనయొక్క ఆప్తులు అందరూ సుధకు తన కళ్ళముందు కదులుతున్నారు. సుధకు జీవితంలో మొదటిసారిగా బ్రతుకుమీద ఆశ కల్గింది. అప్పటి వరకూ ఎప్పుడు చనిపోయినా ఫరవాలేదు. కానీ బ్రతికిన కొద్దికాలం అందరికీ సహాయపడుతూ మంచితనంతో అందరికీ ఆదర్శంగా బ్రతకా లనే ఆదర్శభావాలు తప్ప బ్రతుకు మీదతీపి సుధకు లేదు. కానీ ఒక్కసారిగా హఠాత్తుగా మృత్యువు ఒక ఉన్మాది రూపంలో తన కళ్ళముందు కన్పించే సరికి సుధకు ఆత్మీయత మరియు ప్రేమలు బ్రతుకుమీద ఆశను పెంచుతున్నాయి. అనేక భావాలతో నిండిన హృదయంతో ఒక క్షణంలో కొన్నివేల ఆలోచనలు సంచరిస్తున్న మనసుతో నిస్సహాయ స్థితిలో ప్రాణభయంతో దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటున్న సుధను చూసి ప్రకృతి విలపించింది. పక్షులు గద్గద స్వరంతో ఆర్తనాదాలు చేయసాగాయి. పంచభూతాలూ విధికి తలవంచి మౌనంగా ఉండిపోయాయి. ఆ విధాత తాను వ్రాసిన రాతకు తానే సిగ్గుపడుతున్నాడు.

ఆ క్షణంలో సంధ్యముఖాన్ని, ఆమె పరిస్థితిని చూస్తే ఎంతటి కిరాతకుడైనా సరే మనోపరివర్తన చెందవలసిందేనన్నట్లుంది తన రూపం. కానీ విధిరాతను ఎవరూ

మార్చలేరు కదా ! ఎవరైనా ఆమెను చూస్తే జాలిపడతారు. కానీ ఆ ఉన్మాదికి మాత్రం సుధను చూస్తే కరుణించాలనే ఆలోచన రాలేదు. అతని శిలలాంటి హృదయంలో ఏ మూలలోనూ కూడా రవ్వంత దయ కలగలేదు. అతని ఆలోచన ఒక్కటే. తన ప్రేమని అంగీకరించని సుధను హతమార్చాలి, అతనికి అందని ఆ అందాన్ని నాశనంచెయ్యాలి. తాను కూడా మనిషేననే విషయాన్ని సైతం మర్చిపోయి నిస్సహాయ స్థితిలో ఉన్న సుధను చంపడానికి ఆ ఉన్మాది కత్తిదూసాడు.

"ఈ నోటితోనే కదా నన్ను, నా ప్రేమనీ వద్దన్నావు ! ఈ నోటిని ఏం చేస్తానో చూడు" అంటూ ఆమె పెదవులపై కత్తితో కోశాడు. చిగురాకులవంటి ఆమె అదరాలు రక్తపు మడుగులా మారాయి. ఆ భయంకర బాధను భరించలేని సుధ గట్టిగా అరిచింది. 'నన్ను చంపవద్దు, నన్ను చంపవద్దు,' అని మనసులో అనాలని ఉన్నా ఆ నొప్పిని భరించలేని ఆమె పెదవులు ఆమెకి సహకరించడం లేదు.

ఈ బుగ్గమీద ముద్దు పెట్టుకోవాలనుకున్నందుకే కదా నీ బాబు నన్నుకొట్టింది! చూడు చూడవే అంటూ ఆ కసాయి ఉన్మాది అతని చేతిలో ఉన్న రగులుతున్న సిగరెట్టుతో ఆమె బుగ్గపై అంటించాడు. పాపం ! అత్తారుబెత్తంగా అరచేతిలో అరటిపండులా కనీసం కాలు కూడా కందకుండా పూలపాన్పుపై పెరిగిన సుధ నరకం కంటే భయంకరమైన హింసను ఎదుర్కోవాల్సివస్తుంది.

ఈ కళ్ళతోనే కదా ! ఈ కళ్ళతోనే కదా నన్ను అసహ్యంతో చూసింది. అంటూ ఆ నరరూప రాక్షసుడు సుధ జుట్టుపట్టుకుని ఈడ్చుకుంటూ వెళ్లి ఆమె కళ్లపై పెట్రోలు పోశాడు. అంతటి బాధనూ భరిస్తూ ఉన్నా ఆ నీచుని మనసులో ఏదో ఒకచోట జాలి కలుగుతుందేమోననే చిన్న ఆశతో సుధ తనని విడిచిపెట్టమని ప్రాధేయపడింది. అతడి రెండు కాళ్ళు పట్టుకుని అర్థించింది. ఆ క్షణంలో ఆ హింసను చూసి హింసకు కూడా జాలి కలిగింది. కానీ ఆ కసాయి వాడికి మాత్రం జాలికలగలేదు. వెంటనే అతని చేతిలోని సిగరెట్ ఆమె కళ్ళపై వేశాడు. పెట్రోలు వెంటనే అంటుకోవడంతో ఆమె కళ్ళు మండిపోసాగాయి. ఇప్పుడు కనీసం ఏం జరుగు తుందో, తాను ఏమైపోతుందో కూడా తెలియని పరిస్థితి సుధకు ఏర్పడింది.


ఆ వర్ణనాతీత బాధను భరించలేని సుధ దారితోచని స్థితిలో దారి తెలియని దారిలో పరుగులు తీసింది. కానీ ఆమె పరిస్థితికి ఆ ఉన్మాదంతో నిండిన అతడి

మనసు మాత్రం కరగలేదు. కర్కశంగా ఆమెను వెంటాడి ఆమె శరీరంపై పెట్రోలు పోసి నిప్పు అంటించేశాడు. ఆ దౌర్భాగ్య పరిస్థితిని చూడాల్సి వచ్చినందుకు అష్ట దిక్కులూ సిగ్గుతో తలవంచుకున్నాయి. ప్రకృతి కన్నీటితో విలపించింది. అంతటి బాధాకరమైన, భయంకరమైన తలరాతను వ్రాసిన ఆ బ్రహ్మ తనను తానే నిందించు కున్నాడు. ఎందరినో మ్రింగివేసిన ఆ మృత్యువుసైతం సుధను చూసి కన్నీటి పర్యంత మైంది. దిక్కులేని స్థితిలో తాను ఏమౌతుందో తెలియని పరిస్థితిలో, ఎక్కడికి వెళ్తుందో అర్థంకాని విషమస్థితిలో సుధ ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయింది. ఇంతటి భయంకర హత్యను చేసిన ఆ ఉన్మాది అక్కడి నుంచి వెళ్లిపోయాడు. విశాల హృదయంతో తాను దానమిచ్చిన సుధ అవయవాలు ఉపయోగపడని పరిస్థితిలోనికి మారాయి.

తెల్లవారింది. ఘటనాస్థలం. సుధ శవం చుట్టూ ఒక్క ప్రక్క పోలీసులు, మరొక ప్రక్క మీడియావారు, ఇంకొక ప్రక్క ప్రజలు. శవం వద్ద విషయం తెలుసుకొని వచ్చిన ఒక్కగానొక్క కూతుర్ని పోగొట్టుకున్న విషాదస్థితిలోని ఆ తల్లిదండ్రులు. వారిని ఓదారుస్తున్న బంధువులు. కొంతకాలం గడిచింది. పోలీసు ఎంక్వైరీ జరిగింది. నిజం తెలిసింది. దోషికి యావజ్జీవ కారాగార శిక్ష పడింది. పద్నాలుగేళ్ళు గడిచాయి. దోషి జైలు నుంచి బయటికి వచ్చాడు. దర్జాగా ఇదే సంఘంలో తిరుగుతున్నాడు. కానీ ఏపాపం యెరుగని సుధమాత్రం అనంత వాయువుల్లో కలసిపోయింది. పోనీ ఆ నీచుడు ఇకపై వేరెవరికీ ఈ దుస్థితి కల్పించడా అంటే ఏమో ఆ దైవమే ఈ ప్రశ్నకు సమాధానమివ్వాలి.

కానీ ఉన్మాదంతో మతిచలించిన ఆ నీచుడి ప్రవర్తన ఒక అభ్యుదయ భావాలు గల నిండు జీవితాన్ని బలిచేసింది. తల్లిదండ్రుల ఆశలను కాల్చివేసింది. ఎంతోమంది నమ్మకాలను కాలరాసింది. ఇటువంటి సంఘటనలు సమాజంలో అనేకం జరుగు తున్నాయి. చట్టానికి దొరికినవారు కొందరు, ఆ చట్టాన్నే ఏమార్చిన వారు మరికొం దరు. ఏది ఏమైనా ప్రేమ ప్రేమించడాన్ని నేర్చుకున్నప్పుడు ఇటువంటి సంఘటనలు జరగవు. చట్టం దృష్టిలో ప్రాణానికి ప్రాణమే పరిహారమైనప్పుడు ఈ సంఘటనల అంతం సాధ్యం.

- THE END -


నిరీక్షణ

నిరీక్షణ

- My heart is waiting for you.

గడియారంలో నిమిషాల ముల్లు 12 మీదికి, గంటలముల్లు 6 మీదికి చేరాయి. సరిగ్గా ఆరు గంటలు మ్రోగించిన గడియారపు బెల్ ఎంతో శ్రమించి అలసిపోయిన ప్రసాద్ శరీరంలా విశ్రాంతి తీసుకుంటుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకూ పనిచేసి అలసిపోయి ఇంటికి వచ్చిన ప్రసాద్‌కి ఆ గడియారపు గంటల శబ్దం తప్ప తనింట్లో ఏ అలికిడీ వినిపించలేదు. అలసిపోయిన అతని మనసు వేడి వేడి టీకోసం ఎంతో ఆత్రుతతో ఎదురుచూస్తుంది. ప్రతిరోజూ అతని రాకకోసం గుమ్మంలో ఎదురుచూసే అతని భార్య తులసి ఆరోజు అతనికి కన్పించలేదు. ఎంతో శ్రమించినా అతని అలసటను క్షణాల్లో దూరంచేసే అతని భార్య చేతి టీ అతని చేజిక్కలేదు. విసుగుచెందిన అతని మనసులో కోపం మొదలై క్షణక్షణానికి పెరగసాగింది.

“తులసీ ...తులసీ” అనే అతని అరుపులకు కనీసం సమాధానం కూడా రాలేదు. “తులసీ..ఎక్కడున్నావ్? తొందరగా టీ తీసుకురా..!” అనే అతని ఆజ్ఞకు బదులు దొరకలేదు. బహుశా తులసి లోపల నిద్రపోతూ ఉండవచ్చునీ లేదా ఆరోజు ఉదయం జరిగిన సంఘటన ఫలితంగా ఆమె అతని మీద అలిగి కావాలనే అతని పిలుపుకి సమాధానమివ్వడంలేదని ప్రసాద్ భావించాడు. అతనికి విసుగుతో కూడిన కోపం ఎక్కువవడంతో అలసిపోయిన అతని మనసులో అశాంతి నెలకొంది. అతనికి తలనొప్పి రావడం మొదలైంది. కోపంతో తన బెడ్‌రూంలోకి తుపాకీ నుంచి బయటికి వచ్చిన తూటాలా దూసుకుని వెళ్లాడు ప్రసాద్. అతనికి బెడ్‌రూంలో తులసి కన్పించ లేదు. ఇల్లంతా వెదికాడు. కానీ ప్రయోజనంలేదు. తన అయిదేళ్ల కూతురు హనీ తీపి పలుకులు ఆ ఇంట్లో అతనికి విన్పించడంలేదు. అతనికి చెప్పకుండా తులసి పాపని తీసుకొని ఎక్కడికి వెళ్లి ఉంటుందోనని అతడు ఆలోచించాడు. కానీ తులసి ఎప్పుడూ కూడా అతని పర్మిషన్ లేకుండా ఎక్కడికీ వెళ్లదు. అతనికి ఏం చెయ్యాలో తోచలేదు. తలనొప్పి బాగా ఎక్కువవడంతో వారి రాకకోసం ఎదురుచూస్తూ మంచం మీద పడుకున్నాడు. తులసి తొందరగా వస్తే తనకు టీ ఇస్తుందనీ అది త్రాగి ఆ తరువాత హనీతో ఆడుకుంటే కాస్త రిలాక్స్‌గా ఉంటుందనీ అప్పుడు అతని తలనొప్పి ఇట్టే మాయమైపోతుందనీ భావించిన ప్రసాద్ తులసి రాకకోసం ఎదురుచూడ సాగాడు. 30 నిమిషాలు గడిచాయి. కానీ తులసి రాలేదు. అతనికి మనసులో

కోపం తీవ్రస్థాయికి చేరింది. వంటగదిలోకెళ్లి టీ కలుపుకొని త్రాగాడు. అతనికి తలనొప్పి తగ్గిపోయింది. కానీ తులసి మీదకోపం మరింత ఎక్కువైంది. బహుశా ఆ రోజు ఉదయం జరిగిన సంఘటనవల్ల అలిగిన తులసి తన అమ్మగారింటికి వెళ్లిపోయిందేమో అనుకున్నాడు. కానీ తమ ఏడేళ్ళ వైవాహిక జీవితంలో ఏరోజూ తులసి అలా చెయ్యలేదు. మరి తులసి ఎక్కడికి వెళ్లి ఉండవచ్చని అతను పదే పదే ఆలోచించినా అతనికి అంతుచిక్కలేదు. ప్రసాద్ కోపం తారాస్థాయికి చేరుకుంది. తులసి ఆ సమయంలో తిరిగివస్తే ఆమె చెంప చెల్లుమనిపించాలన్నంత కోపం అతని మనసులో కలిగింది. తనకు చెప్పకుండా వెళ్లినందుకు తులసిపై అతనికి పట్టరాని కోపం కలిగింది. అతని అంగీకారం లేకుండా తులసి ఇంట్లోంచి బయటికి వెళ్లినందుకు అతని అహం దెబ్బతింది. ఆ క్షణంలో అహంకారంతో కూడిన కోపంతో నిండిన ప్రసాద్ హృదయంలో తులసిపై ప్రేమ ఏ మాత్రం కన్పించటం లేదు. కేవలం ఆమెవస్తే ఆమెను శిక్షించి అతని కోపం చల్లార్చుకోవాలనే ఆలోచన తప్ప మరే ఇతర ఆలోచనా అతని మనసులో లేదు.

సమయం రాత్రి 7 అయ్యింది. తన ఇంటిముందు ఒక ఆటో వచ్చి ఆగింది. తులసి వచ్చిందేమోనని ప్రేమకు బదులుగా కోపంతో నిండిన మనసుతో ప్రసాద్ బయటికి పరుగుతీశాడు. ఆటోలోనుంచి బయటికి దిగుతున్న తులసిని చూశాడు. ఆమెని చూడగానే అతని కోపం మరింత ఎక్కువైంది. చుట్టూ ఉన్న వారు చూస్తున్నారనే విచక్షన కూడా లేకుండా తులసి చెంప చెల్లుమనిపించాడు. దానితో అతని కోపం సగంపోయింది. అతని అహం సంతృప్తి చెందింది. కానీ తులసి మనసు ఎంతగా బాధపడిందో ఆ క్షణంలో ప్రసాద్‌కి ఏ మాత్రం తెలియలేదు. తాను ఆటోలోనుంచి దిగుతుండగానే ఆమెకోసం పరిగెత్తుకొని వస్తున్న ప్రసాద్‌ని చూసిన తులసి బహుశా తనపై ప్రేమతో కంగారుపడుతూ వస్తున్నాడేమోననుకుంది. కానీ ఒక్కసారిగా అతను చేజేసుకోవడంతో ఆమె తట్టుకోలేనంత మానసిక దిగ్భ్రాంతికి గురయ్యింది. ఏం చెప్పాలో, ఏం చెయ్యాలో తోచని స్థితిలో తులసి హనీని తీసుకొని తలదించుకొని మౌనంగా ఇంట్లోకి వెళ్లిపోయింది. అప్పటికీ ప్రసాద్ మనసులోని కోపం పూర్తిగా చల్లారలేదు. ఆమె అతని అంగీకారం లేకుండా బయటికి ఎందు కెళ్లిందోనని నిలదీయడానికి ఆమె వెంటే లోపలికి వెళ్లసాగాడు. ఇంతలో అతని ఫోను మ్రోగింది. అతనికి తన ఫ్రెండ్ అయిన డాక్టర్ ప్రణతి నుంచి ఫోన్ వచ్చింది.

ఆమె అతనితో తాను ఉదయం నుంచీ అతని సెల్‌కి ఫోన్ ట్రై చేస్తున్నట్లు, అతని ఫోన్ స్విచాఫ్ వస్తున్నట్లు చెప్పింది. ప్రసాద్ ఆమె తనకి అన్నిసార్లు ఫోన్ చెయ్యడానికి గల కారణం అడిగాడు. ప్రణతి చెప్పిన సమాధానం విన్న ప్రసాద్‌కి తలకొట్టేసినట్లయ్యింది. అవమానంతో తలదించుకున్నాడు. అతను చేసిన పనికి సిగ్గుపడ్డాడు. ప్రసాద్ ఆ ఉదయం జరిగిన సంఘటనను గుర్తు తెచ్చుకుంటున్నాడు.

ప్రసాద్ ఆరోజు ఉదయం నిద్రలేవడంతోనే ఎదురుగా తలస్నానం చేసి మంచి చీర కట్టుకొని లక్ష్మీదేవిలా తన ముందు నిలబడ్డ అతని భార్య తులసిని చూశాడు. ఆమె అతనికి కాఫీ ఇచ్చి 'నాకు బర్త్‌డే గ్రీటింగ్స్ చెప్పండి' అంది. అదివిన్న ప్రసాద్‌కి ఆరోజు తులసి పుట్టినరోజనే విషయం ఆలస్యంగా గుర్తొచ్చింది. కనీసం ఆమె బర్త్‌డేకి ఒకచీర కూడా కొనలేదు. కానీ ఆమె ఏ మాత్రం బాధపడలేదు. పైగా అనేక పనులలో సతమతమవుతున్న ప్రసాద్ తన పుట్టినరోజుని మర్చిపోవడం సమంజసమేనని సరిపెట్టుకుంది. అందుకే తానే స్వయంగా ఆ విషయం గుర్తుచేసి అతన్ని అభినందించమని చెప్పింది. ప్రసాద్ 'మెనీ మోర్ హ్యాపీ రిటర్న్స్ ఆఫ్ దిడే' అంటూ కాఫీ త్రాగుతున్నాడు. కాఫీ పూర్తిచేసిన ప్రసాద్ ఆమెకి బర్త్‌డే గిఫ్ట్‌గా ఏం కావాలో కోరుకోమని అడిగాడు. ఏమడిగినాసరే తప్పక ఇస్తానని మాట ఇచ్చాడు. ఆ మాట తీసుకున్న తులసి అతన్ని బ్రష్‌చేసి, స్నానంచేసి రమ్మని అప్పుడు తన కోరిక చెప్తానని అంది. ప్రసాద్ ఆమె చెప్పినట్లుగానే చేశాడు. తులసి అతని వెనుక నుంచి వచ్చి అతని రెండుకళ్ళూ మూసింది. అతన్ని కళ్లు తెరవద్దని చెప్పి నెమ్మదిగా వేరే గదిలోనికి తీసుకెళ్లింది. అప్పుడు కళ్ళు తెరవమంది. అతని ఎదురుగా కీస్ ఉన్నాయి. ఆమె వాటిని అతని చేతిలోపెట్టి తన బర్త్‌డేకి ప్రసాద్ గిఫ్ట్ ఇవ్వడం కామన్ అనీ తానే అతనికి గిఫ్ట్ ఇవ్వడం స్పెషల్ అనీ చెప్పింది.

ఆ కీస్ పట్టుకున్న ప్రసాద్‌కి అవి దేనివో అర్థంకాలేదు. ఆమె అతని ఆశ్చర్యాన్ని గమనించి ఆ గది కిటికీలోంచి బయటికి చూడమంది. అతనికి ఎదురుగా పన్నెండు లక్షల విలువచేసే స్కార్పియో కారు వుంది. అది చూసిన ప్రసాద్ ఆశ్చర్యపోయాడు. ఆమె ఆ కారు ఎలా కొనగలిగిందో అతనికి అర్థంకాలేదు. ఎందుకంటే అతనెప్పుడూ ఆమెకి ఖర్చులకి డబ్బు కూడా ఇవ్వడు. ఏ అవసరమైనా అతనే తెచ్చిపెడుతుంటాడు. తన సందేహాన్ని ప్రశ్నించేలోపే ఆమే స్వయంగా దానికి సమాధానం చెప్పడం ప్రారంభించింది. తులసికి తన తల్లిదండ్రులు కట్నం సంబంధిత సొమ్మును ఆమె

పేరుమీద డిపాజిట్ చేశారు. ఆ మొత్తం పదిలక్షలు. మరియు తన నగల్ని అమ్మగా ఆమెకి రెండులక్షలు వచ్చాయి. ఆ మొత్తం డబ్బుతో తాను ఆ కారు కొన్నట్లు అతనికి చెప్పింది. ప్రసాద్ ఆ కారుని చూసి చాలా ఆనందపడ్డాడు. వెంటనే అతను మనం అనుకుంటున్నట్లు బెంజ్‌కారు కూడా కొనేస్తే మనకి రెండు కార్లవుతాయి. ఒకటి రెగ్యులర్ యూజ్‌కీ మరొకటి స్పెషల్ అకేషన్స్‌లో వాడొచ్చు. అంటూ ఆనం దంతో చెప్పసాగాడు. అది విన్న ఆమె మొహంలో ఆనందం లేదు. ఆమె ఇప్పుడు తన కోరిక చెప్తానంది. ప్రసాద్ ఆనందంతో సరే చెప్పమన్నాడు.

తులసి మాటలు విన్న ప్రసాద్‌కి విసుగొచ్చింది. కోరిందే కోరినందుకు కాస్త కోపం వచ్చింది. ఎన్నోసార్లు అది మాత్రం చెయ్యలేనన్న ప్రసాద్ మాటలకు సంతృప్తి చెందకుండా మరల మరల అదే చెయ్యమంటున్న తులసి మాటలకు అతనికి అసహ నం కలిగింది. వాస్తవానికి ఆమె తనకోసం ఏ కోరికా కోరలేదు. ప్రసాద్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావడంతో అతని జీతం నెలకు 50వేలు పైగా వస్తుంది. అతను తన చుట్టూ ఉన్న వాళ్ళందరిలోనూ, తన బంధువులందరిలోనూ ప్రత్యేకంగా జీవించాలని కోరుకుంటున్నాడు. అందువల్ల తన స్టేటస్‌కు మించి ఒక బెంజ్‌కారు కొనాలనీ ఒక్కసారిగా డబ్బు లేకపోవడంతో ఇన్‌స్టాల్‌మెంట్ పద్ధతిలో కొందామని భావించాడు. ప్రసాద్ ఎప్పుడూ ఏ విషయంలోనూ తులసి సలహా కోరలేదు మరియు ఆమె చెప్పినా పాటించలేదు. అతని దృష్టిలో ఆడవారికి వంట విషయాలు తప్ప బయటి విషయాలేమీ తెలియవు.కానీ తులసి చదువులేని స్త్రీ కాదు. ఆమె ఎమ్మెస్సీ పూర్తి చేసింది. ఎప్పుడూ చదువులో టాపర్‌గా ఉండేది. కానీ పెళ్లయిన తరువాత తన భర్తయే తన సర్వస్వంగా భావించి తన కోరికలన్నీ చంపుకుంది. తులసి అంతటి విద్యావంతురాలైనా సరే కేవలం స్త్రీ అనే కారణంతో ఆమె మాట ప్రసాద్ ఏనాడూ లెక్కచెయ్యలేదు. ఈ బెంజ్‌కారు కొనే విషయంలో కూడా ఆమె అలా చెయ్యవద్దనీ ఏ ఒక్క ఇన్‌స్టాల్‌మెంట్ కట్టలేకపోయినా చాలా కష్టాలు పడాల్సివస్తుందనీ ఆమె అతనికి ఎన్నోసార్లు హితవు చెప్పింది. ప్రతీసారీ కూడా ఆమెని అతని విషయాల్లో తలదూర్చవద్దనేది ప్రసాద్ సమాధానం. కానీ తమ భవిష్యత్ కోసం తులసి ఎన్నోసార్లు అతనికి నచ్చచెప్పాలని చూసింది, కానీ అతను వినలేదు. ఆమె బర్త్‌డే గిఫ్ట్‌గా ఆ కోరికను మరల కోరింది. ప్రసాద్ ఈ సారి అంగీకరిస్తాడనే ఆశతో ఎదురు చూస్తుంది. అతనికి అవసరమైన కారుని కూడా అతనికి బహుమతిగా అందించింది. కావున

అతను ఇకపై ఆ నలభైలక్షల విలువచేసే బెంజ్‌కారు కొనడనే నమ్మకంలో వుంది. కాబట్టి ప్రసాద్ మళ్ళీ బెంజ్‌కార్ కొంటానని అనడంతో తులసి బాధపడింది.

తులసి కోరిక నెరవేరలేదు. ఎన్నోసార్లు కుదరదని చెప్పినాసరే మళ్ళీ అదే అడిగినందుకు ప్రసాద్‌కి విసుగు ఎక్కువవసాగింది. అది తప్ప మరే కోరికైనాసరే నెరవేరుస్తానని తెగించి చెప్పేశాడు. తులసి ఆశ అడియాశగా మారినందుకు ఆమె ఎంతగానో బాధపడింది. ఎలాగైనా సరే ప్రసాద్ చేసే ఆ తప్పును ఆపాలని భావించింది. అతనితో వాగ్వివాదంలో మునిగింది. మాటా మాటా పెరగసాగాయి. ఎన్నోసార్లు అతను ఎంతగా బాధపెట్టినా ఎదురుచెప్పని తులసి ఎదురు తిరగడంతో అతనికి పట్టలేనంత కోపం వచ్చింది. అతని అహంకారం, మగాడనే అధికారం ఎక్కువ య్యాయి. తులసి ఎంతసేపటికీ తన మాటతో ఏకీభవించకపోయేసరికి అతడు పురుషాధిక్యతను ప్రదర్శించాడు. ఆమెపై చేజేసుకున్నాడు. వారి పెళ్లయిన ఏడేళ్ళలో ప్రసాద్ తులసిని కొట్టడం అదే మొదటిసారి. అన్నిరోజుల్లో ఆమెని ఒక్కదెబ్బ కూడా కొట్టకపోవడానికి కారణం అతని ఔన్నత్యం కాదు. తులసి అణకువ. కానీ జీవితానికి సంబంధించిన విషయం కావడంతో ఈసారి మాత్రం తులసి అతనికి నచ్చజెప్పే ప్రయత్నం మానుకోకపోవడంతో ఈ సంఘటన చోటుచేసుకుంది.

ప్రసాద్ చేసిన పనికి తులసికి చాలా బాధకల్గింది. ఆ రోజంతా అతనికి ఆమె ఏ విషయానికీ సమాధానం కూడా చెప్పలేదు. ఆమెకి కలిగిన బాధతో కూడిన కోపంతో కొంతసేపు అతనితో మాట్లాడాలని కూడా అనిపించలేదు. అందుకే ప్రసాద్ ఆఫీస్‌కి వెళ్లేంతవరకూ అతనితో మాట్లాడలేదు. కానీ ఆ విషయం పట్ల ప్రసాద్ బాధపడలేదు సరికదా అతనికి దాని ఫలితం వేరేలా అర్థమయింది. తులసిని కొడితే ఆమె అతని మాట వింటుందనుకున్నాడు. ఆ విషయం ప్రసాద్‌కి తన ఫ్రెండ్ రమేష్ ఎన్నోసార్లు చెప్పాడు. అతడు తన భార్యని ఎంతో హింసిస్తూ ఉంటాడు. రమేష్ దృష్టిలో భార్య అంటే ఒక విలువలేని వస్తువువంటిది. రమేష్ ప్రసాద్‌కి స్నేహితుడు కావడంతో అతని ప్రభావం ప్రసాద్‌మీద ఎంతగానో వుంది. ఆరోజు జరిగిన సంఘటనతో రమేష్ చెప్పింది నిజమేనని ఇకపై తులసిని దండిస్తే ఆమె అతని పనుల్లో అడ్డునిలవకుండా ఉంటుందని భావించాడు ప్రసాద్. అందుకే ఆ సాయంత్రం ఆటోదిగగానే ఆమెని అందరిలోనూ కొట్టి అవమానించాడు. ప్రసాద్ చదువుకున్న మూర్ఖుడని చెప్పడానికి ఇంతకంటే మంచి ఉదాహరణ అవసరంలేదు.

ఆరోజు ప్రసాద్ ఆఫీస్‌కి వెళ్లిన తరువాత ప్రసాద్, తులసిల మధ్య జరిగిన సంఘర్షణ ఫలితంగా ఎంతగానో భయపడిన హనీకి జ్వరం వచ్చింది. ఆ విషయం ప్రసాద్‌కి తెలియజెయ్యాలని తులసి అతని ఫోన్‌కి ఎన్నిసార్లు ప్రయత్నించినాసరే లైన్ కలవలేదు. పైగా ఆఫీస్‌లో ఏ ఒక్కఫోన్ పనిచెయ్యలేదు. ఆ ముందురోజు వరకూ వచ్చిన పెనుతుఫాను కారణంగా ప్రసాద్ ఆఫీస్ ఏరియాలో ల్యాండ్ మరియు మొబైల్ కనక్షన్లు పనిచెయ్యడం మానేశాయి. ఎన్నోసార్లు ప్రయత్నించి విసిగిపోయిన తులసి హనీని తనే హాస్పిటల్‌కి తీసుకెళ్లాలని అనుకుంది. ఆ ఏరియాలో ఆమెకి తెలిసిన హాస్పిటల్ ఒక్కటే. అదే ప్రసాద్ స్నేహితురాలైన డాక్టర్ ప్రణతి క్లినిక్. వెంటనే ఆటో తీసుకొని తులసి పాపని హాస్పటల్‌కి తీసుకెళ్లింది. పాపకి కొంచెం సివియర్ ఫీవర్ రావడంతో ఆ రోజు సాయంత్రం వరకూ హాస్పటల్‌లోనే ఉండాల్సిం దిగా సూచించింది ప్రణతి. అందువల్ల సాయంత్రం వరకూ ఎంతోభయంతో కూడిన బాధతో పాపని కంటికి రెప్పలా చూసుకుంటూ హాస్పిటల్‌లో గడిపింది తులసి. విషయం ప్రసాద్‌కి తెలియజెయ్యాలని ఎన్నోసార్లు ప్రణతి ప్రయత్నించింది. కానీ ఫోన్ లైన్ పనిచెయ్యలేదు. సాయంత్రం అయ్యాక పాపకి నార్మల్ అయిన తర్వాత ఒక ఆటోలో తులసిని, పాపని ప్రణతి జాగ్రత్తగా పంపించింది. ఆ తరువాత ప్రసాద్‌కి విషయం చెప్పివారు సేఫ్‌గా రీచ్ అయ్యారో లేదో తెసుకోవాలనే ఉద్దేశ్యంతో ఫోన్ చేసిన ప్రణతి విషయమంతా వివరించడంతో ప్రసాద్‌కి తనెంత తప్పు చేశాడో తెలిసివచ్చింది.

వెంటనే తులసిని క్షమించమని కోరదామని వేగంగా ఇంట్లోకి వెళ్లాడు. ఇల్లంతా వెదికినా అతనికి తులసి, హనీలు కన్పించలేదు. తన ఎదురుగానే లోపలికి వచ్చిన వారు మళ్ళీ ఎక్కడికి వెళ్లారో అతనికి అర్థం కాలేదు.జరిగిన సంఘటనతో అతనికి తులసిమీద కోపం మొత్తం పోయింది. కానీ తులసి కన్పించకపోవడంతో ఈసారి అతనికి చాలా భయం వేసింది. క్షణక్షణానికీ ఆమెపై అతనిప్రేమ ఎక్కువవసాగింది. తులసి తాను ప్రణతితో ఫోన్‌లో మాట్లాడుతున్నప్పుడు హనీని తీసుకొని ఇల్లు వదిలి వెళ్లిపోయిందనే విషయం ప్రసాద్ గ్రహించాడు. తన భార్యా పిల్లలకోసం ఎంతగానో వెదికాడు. కానీ వారెక్కడా కన్పించలేదు. ప్రసాద్‌కి తాను వ్యవహరించిన తీరుపట్ల సిగ్గనిపించింది. తనను తానే ద్వేషించుకున్నాడు. ప్రసాద్ పశ్చాత్తాపంతో కుమిలిపోయాడు. తులసి కోసం గంటలు కాదు,రోజులు కాదు, నెలలు వెదికాడు.

కానీ ఆమెజాడ తెలియలేదు. భార్యాబిడ్డల ఎడబాటు భరించలేక ప్రసాద్ ఎంతగానో బాధపడ్డాడు. తులసి కనిపిస్తే ఆమెని కంటికి రెప్పలా కాపాడుకుందామనే స్థాయిలో మారిపోయాడు. ఒకప్పుడు ఒక వస్తువు కంటే హీనంగా భావించిన భార్యను ఒక దైవం కంటేమిన్నగా ప్రేమించే స్థాయికి మారాడు ప్రసాద్. కానీ కాలం కరుణించలేదు. వారి ఆచూకీ తెలియలేదు.

ప్రసాద్‌కి ఇంట్లో ఏ వస్తువుని చూసినా అతని భార్య జ్ఞాపకాలే గుర్తొస్తున్నాయి. ఆమె అతనితో కలిసున్న రోజుల్లో అతనికోసం ఆమె చేసిన త్యాగాలన్నీ ఆమె ఎడబాటు తర్వాత అతనికి అర్థమయ్యాయి. తులసి అతన్ని ఎంతగా ప్రేమించిందో ప్రసాద్‌కి అప్పుడుకానీ తెలిసిరాలేదు. కానీ అతని చేతిలో ఏమీలేదు బాధపడడం తప్ప.

తులసి తన ఎమ్మెస్సీ పూర్తి చేసుకొని లెక్చరర్ కావాలనే ఆలోచనతో ప్రిపేర్ అవుతున్న సమయంలో తన తల్లిదండ్రులు ఆమెని ప్రసాద్‌కిచ్చి పెళ్ళిచేశారు. పెళ్ళయిన తరువాత తన కోరికను నెరవేర్చుకోవచ్చనీ, ప్రసాద్ ఎంతో విద్యావంతుడు కావడంతో తన చదువుకూ, ఆశయానికీ అడ్డురాడని ఆమె తల్లిదండ్రులు చెప్పారు. కానీ వారి పెళ్లయిన మొదటిరోజు నుంచే ఆమెకి అతని ప్రవర్తన తెలియవచ్చింది. ప్రసాద్‌కి తులసి అంటే ప్రేమలేకపోలేదు. కానీ అతని దృష్టిలో ఆడవారికి ఎంత చదువుకున్నా బయటి ప్రపంచం గురించి ఏ మాత్రం తెలియదనీ వారికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఇవ్వడమనేది మంచిపద్ధతి కాదనీ భావించేవాడు. అందువల్ల ఎల్లపుడూ ఆమెకి కావాల్సిన అవసరాలన్నీ తీర్చడం చూసుకున్నాడే కానీ ఆమె కోరికల్నీ, ఆశ యాల్నీ నెరవేర్చలేకపోయాడు. ప్రసాద్ మనసుని అర్థంచేసుకున్న తులసి తనజీవితాన్ని అతని కోసం త్యాగంచేసింది. అతనికి నచ్చినట్లు ప్రవర్తించడానికి తనఆశల్ని చంపుకుంది. ఒక లెక్చరర్‌గా మారి ఎంతోమంది పిల్లల జీవితాల్ని అభ్యుదయ మార్గంలో నడిపించాలని కోరుకున్న తులసి కనీసం తన కూతురికి కూడా ఏ విషయంలోనూ మార్గదర్శి కాలేకపోయింది. అనుక్షణం తన భర్త ఆనందమే తన ఆనందంగా భావించింది. పెళ్లికాక ముందు బాహ్య ప్రపంచంలో తిరుగులేని వనితగా ఉన్న తులసి పెళ్లితో వంటింటి కుందేలుగా మారింది. ఉదయం లేవడం మొదలుకొని సాయంత్రం పడుకోవడం వరకూ ఏదో పని చేసుకుంటూనే ఉండేది. తులసి ఉన్న అన్నిరోజులూ కనీసం వంటగదిలోకైనా అడుగుపెట్టని ప్రసాద్ ఆమె జ్ఞాపకాల్ని తలచుకుంటూ వంటింట్లోనే గడపసాగాడు. ప్రసాద్‌ని వదలి తులసి వెళ్లిపోయిన

రోజునుంచీ అతని మంచిచెడులు చూసుకోవడానికి అతని తల్లి వచ్చింది. ఆమె చేసే ప్రతిపనిలోనూ అతనికి తులసి లేని లోటు తెలుస్తూనే ఉంది. ఇంట్లోని ప్రతి వస్తువూ అతనికి తులసి జ్ఞాపకాల్ని గుర్తుచేస్తూనే ఉన్నాయి. ఆటవస్తువులన్నీ హనీ లేక వెలవెలబోతున్నాయి. అప్పటి వరకూ తనే ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఎంతో కష్టపడిపోతున్నట్లు భావించిన ప్రసాద్ ఇంటిపని మొత్తంచూసి తులసి ఎంతగా కష్టపడేదో తెలుసుకున్నాడు. ప్రతీ పనిలోనూ అతని తల్లి విసుగు ప్రదర్శించడం చూసిన ప్రసాద్‌కి ఎంతవిసుగనిపించినా, కష్టమనిపించినా భర్తమీద గౌరవం మరియు ప్రేమలతో ఆ భావాలను ఏనాడూ కొంచెం కూడా ప్రదర్శించని తులసి ఔన్నత్యానికి ప్రసాద్ మనసు దాసోహంగా మారింది. అనుక్షణం భార్యాబిడ్డల ఎడబాటు వేదనతో నలిగిపోతున్న ప్రసాద్ తులసి తల్లిదండ్రుల మాటలు ఎదుర్కొవాల్సి వచ్చింది. ఏనాడూ అతన్ని ఒక్కమాట కూడా అననివారు అలా విమర్శించడంతో అప్పటివరకూ తులసి వారిలో అతనికి ఏర్పరచిన గౌరవమర్యాదలు తెలిసాయి. ఆమె లేకపోతే అతనికి విలువే లేదని తెలిసింది. క్షణక్షణం నరకప్రాయంగా ఉద్యోగం సైతం వదిలివేసి తులసి, హనీల గురించి బాధపడుతూనే ఉన్నాడు ప్రసాద్.

సంవత్సరం గడిచింది. ప్రసాద్‌కి రెండవ పెళ్ళి చెయ్యాలని అతని తల్లిదండ్రులు నిశ్చయించుకున్నారు. ఆ విషయం అతనికి చెప్పగా చాలా కోపం తెచ్చుకున్నాడు. ఎన్నిసార్లు బ్రతిమాలినా అంగీకరించలేదు. తులసి, హనీలు ఏదో ఒక రోజు తప్పక తిరిగి వస్తారని చెప్పాడు. ఎంత ప్రయత్నించినా ప్రసాద్ పెళ్లికి అంగీకరించకపోవ డంతో అతని తండ్రి ప్రసాద్‌కి ఒక భరించలేని నిజం చెప్పాడు. తులసి ఇంట్లోంచి వెళ్ళిపోయిన రోజే ఆమె హనీతో సహా ఆత్మహత్య చేసుకుందనే విషయం విన్న ప్రసాద్‌కి ప్రాణం పోయినంతపనయ్యింది. ఆ విషయం అప్పుడే చెప్తే తాను భరించ లేడనీ అందుకే ఇంతకాలం ఆ విషయం దాచడం జరిగిందని తన తండ్రి చెప్పాడు. పైగా ఇప్పుడు అతడు ఏ అఘాయిత్యానికి పాల్పడ్డా తన తల్లిదండ్రులిద్దరూ చనిపోతా మని బెదిరించారు. దానితో ప్రసాద్ పెళ్లికి అంగీకరించక తప్పలేదు. ప్రసాద్ తండ్రి ప్రసాద్‌కి సంబంధం మాట్లాడిన అమ్మాయి పేరు స్నేహ అనీ ఆమె ఒక వితంతు ఆశ్రమం నడుపుతుందనీ చాలా గొప్ప మనసుకలదనీ ప్రతీ ఒక్కరితోనూ మర్యాదగా నడుచుకుంటుందనీ చెప్పాడు. ఆమె ఆ ఆశ్రమం ద్వారా ఎంతోమంది స్త్రీలకు ఆశ్రయం కల్పించింది. అంతేకాక తానే స్వయంగా ఒక కంపెనీ నడుపుతూ వారంద

రికీ ఉపాధి కూడా కల్పించింది. ఈ విషయాలన్నీ విన్నట్లే ఉన్నా ప్రసాద్ మనసంతా తులసి ఊహల్లోనే ఉంది. తల్లిదండ్రుల బలవంతంమేరకు వారిని సంతృప్తిపెట్టాలనే ఆలోచనతో సరే అన్నాడే కానీ ప్రసాద్‌కి ఆమెని పెళ్లిచేసుకోవడం ఏ మాత్రం ఇష్టం లేదు. కాబట్టి ఎలాగైనా ఆ పెళ్లి ఆపాలని స్నేహకు ఒక ఉత్తరం వ్రాశాడు. అతనికి ఆ పెళ్లి ఇష్టంలేదనీ ఒక వేళ పెళ్లి జరిగినా అతడు స్నేహని భార్యగా అంగీకరించలేననీ తులసి తప్ప అతనికి భార్యగా వేరెవరినీ ఊహించుకోలేననీ తెలియజేశాడు. కానీ ఆమె మాత్రం అదంతా తెలుసుకొని కూడా అతన్నే పెళ్లి చేసుకుంటాననీ, సంసార జీవితంవల్ల తన ఆశయాలు దెబ్బతినకూడదనీ ప్రసాద్ అయితేనే దానికి సరైన వ్యక్తని ఆమెకూడా తన తల్లిదండ్రుల వత్తిడి మేరకే పెళ్లి చేసుకుంటున్నట్లు చెప్పింది. అందుకే ప్రసాద్‌ని చేసుకుంటే ఎవరి జీవితానికీ ఎవరూ అడ్డురారని అతనికి ఉత్తరం ద్వారా తెలిపింది. అది తెలుసుకున్న ప్రసాద్ తులసి ఊహల్లోనే తన జీవితం గడప డానికి ఈ పెళ్లి అడ్డుకాదని భావించి పెళ్లికి అంగీకరించాడు.

కొన్ని రోజులు గడిచాయి. పెళ్లి ఏర్పాట్లు పూర్తవసాగాయి. ప్రసాద్‌లో మాత్రం మార్పు కన్పించడంలేదు. ఆ మరుసటిరోజే ప్రసాద్, స్నేహల పెళ్లి. ప్రసాద్ తన ఇంట్లో తులసి, హనీల ఫోటోలు చూస్తూ బాధపడుతూ ఉన్నాడు. అంతలో అతని తలుపు చప్పుడయ్యింది. ఎవరో తలుపుకొడుతుండడంతో ప్రసాద్ వెళ్లి తలుపు తీశాడు. ఒక ఆమె వచ్చి స్నేహ అతన్ని కలవడానికి వచ్చినట్లు, స్నేహ తనతోపాటు ఎంతో మంది జీవితాలను నిలబెట్టిన దేవతగా వర్ణిస్తూ ఆ వచ్చిన ఆమె ప్రసాద్‌కి చెప్పింది. ఆ తరువాత రెండు నిమిషాల్లో స్నేహ ప్రసాద్ గదిలోనికి అడుగుపెట్టింది. అప్పటి వరకూ ఆమెని ప్రసాద్ ఫోటోలో కూడా చూడలేదు. అతనికి కనీసం అప్పు డయినాసరే ఆమెని చూడాలనే కోరికలేదు. స్నేహ అతని ముందు నిలబడ్డా అతను మాత్రం తులసి ఫోటో చూస్తూనే ఉన్నాడు. అంతలో అకస్మాత్తుగా స్నేహ ప్రసాద్ కాళ్లమీద పడింది. నన్ను క్షమించండి. మిమ్మల్ని ఎంతో బాధపెట్టాను. అంటూ ఏడ్చింది. ఆ సర్వం విన్న ప్రసాద్ మనసులో తెలియని ఆనందం కల్గింది. స్నేహ స్వరం అచ్చం తన భార్య తులసి స్వరంలాగానే వుంది. వెంటనే అతను తలెత్తి ఆమె ముఖం చూశాడు. అతడు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాడు. సంవత్సరం క్రితం కరువైన ఆనందం అతని మనసులో ఒక్కసారిగా వెల్లువెత్తుకొని వచ్చింది. అతని ఎదురుగా నిలబడ్డది మరెవరో కాదు. తన భార్య తులసియే. స్నేహయే తులసి అని

తెలుసుకున్న ప్రసాద్ ఎంతో ఆనందపడ్డాడు. అతనికి తన జీవితం తిరిగి తనను వెదుక్కుంటూ వచ్చినట్లు అనిపించింది. ప్రసాద్ ఆనందానికి అవధులు లేవు. అంతకాలం పడిన ఆవేదన అంతా తులసిని హత్తుకున్న ఆ క్షణంలో పూర్తిగా మర్చిపోయాడు. వెంటనే హనీ ఏదని ప్రశ్నించాడు. అప్పుడే గదిలోకి నడుచుకుంటూ వస్తున్న ఆరేళ్ళ హనీని చూసి ఎంతో సంతోషపడ్డాడు. అసలు జరిగిన విషయం ఏంటనీ తాను అన్నిరోజులూ ఏమైందనీ తులసిని అడిగాడు. తులసి ఆ సంవత్సర మంతా జరిగిన విషయాలన్నీ అతనికి వివరించింది.

తులసి పుట్టినరోజని కూడా చూడకుండా ఆమెని కొట్టిన ప్రసాద్ ప్రవర్తనకు బాధపడిన తులసి కాసేపు అతనితో మాట్లాడలేదు. కానీ ఆ తర్వాత అతన్ని కోపంతో ఆఫీసుకి పంపినందుకు బాధపడింది. అంతలో హనీకి ఫీవర్ రావడంతో హాస్పటల్‌కి వెళ్లడం, అక్కడ అనుభవించిన వ్యధతో ఆమె కోపం అంతా కరిగిపోయింది. కానీ ఆ సాయంత్రం మరల ఆమెని అందరిముందూకొట్టి అవమానించినందుకు బాధపడిన తులసి హనీని తన తల్లిదండ్రులకు అప్పగించి చనిపోదామని నిశ్చయించు కుంది.కానీ ఆ తరువాత పునరాలోచన చేసి చావు తన సమస్యకి పరిష్కారం కాదని భావించి తనలాంటి అభాగ్య స్త్రీలకు కొత్త జీవితం ప్రసాదించాలని ఎన్నోకష్టాలను ఎదుర్కొని వితంతు ఆశ్రమం స్థాపించింది. దానిలో వితంతువులకే కాకుండా భర్త వదలిపెట్టిన, భర్తను వదలిపెట్టిన స్త్రీలకు కూడా ఆశ్రయమిచ్చింది. వారికి ఉపాధి కల్పించి వారి జీవితాల్లో వెలుగును నింపింది. అలా ఎంతో శ్రమించి ఆ ఆశ్రమాన్ని, తన కంపెనీని అత్యున్నత స్థాయికి చేర్చింది. తన బిడ్డని కూడా కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చింది. కొద్దిరోజులకే భర్తను కలవాలనిపించినా ఆశయసాధనలో తన వైవాహిక బంధం అడ్డుకాకూడదని తననే నమ్ముకున్న వారందరికీ ఒక మంచి జీవితం ప్రసాదించేవరకూ వేచి వుంది. తులసి ముందుగా చనిపోవాలని నిర్ణయించు కున్నప్పుడు వ్రాసి పోస్టు చేసిన ఉత్తరం అందుకున్న ప్రసాద్ తల్లిదండ్రులు ఆమె నిజంగానే చనిపోయిందనుకున్నారు. తులసి కనీసం తన తల్లిదండ్రులకి కూడా జరిగిన విషయం తెలియనివ్వకపోవడంతో ఆమె చనిపోయిందనే అందరూ నమ్మారు. చివరికి తన బాధ్యతలను ఒకకొలిక్కితెచ్చి మరల తన భర్తను కలవాలని ప్రయత్నించిన తులసికి ప్రసాద్ ఆమెకోసం పరితపిస్తున్న విషయం తెలిసింది. అది తెలుసుకున్న తులసి ఎంతో సంతోషించింది. అది ఏ స్థాయిలోని మార్పో తెలుసుకోవాలని తన

పేరు స్నేహగా మార్చుకొని తిరిగి ప్రసాద్ జీవితంలోకి ప్రవేశించింది. కానీ తాను ఊహించిన దానికంటే ఎక్కువగా ప్రసాద్ తనను ప్రేమిస్తున్న విషయం తెలుసుకున్న తులసి అతనిని కలవాలనే ఆశతో అక్కడికి వచ్చింది. ఇదంతా తులసి ద్వారా తెలుసుకున్న ప్రసాద్ ఆనందం కట్టలు తెంచుకున్న నదీ ప్రవాహంలా ఉంది. తులసి విలువ తెసుకున్న ప్రసాద్ ఆమెని, ఆమె ఆలోచనల్ని గౌరవించసాగాడు. వారిద్దరూ కలిసి ఎందరో స్త్రీల జీవితాలలో వెలుగు రేఖలు నింపారు.

సమాజంలో స్త్రీ పురుషులిద్దరూ సమానమేననే ఆలోచన ప్రతిపురుషుని మనసులోనూ కల్గినపుడు తులసిలా ఏ స్త్రీ కూడా ఇల్లు వదలి వెళ్లవలసిన పరిస్థితి రాదు. ప్రసాద్‌లా ఏ పురుషుడూ బాధపడే దుస్థితీ ఉండదు.

- THE END -


మనలో ఒక్కడు

మనలో ఒక్కడు

- The terror of evil....

❋ బైక్‌పై ఒక జంట సినిమా థియేటర్ వద్దకు దూసుకొచ్చింది.

* వారు సినిమా చూస్తుండగా అతనికి ఫోన్‌కాల్ వచ్చింది. అతడు సరిగ్గా వినపడకపోవడంతో బయటికి వెళ్లాడు.
* ఒక ముసుగు వ్యక్తి వచ్చి అతన్ని కిరాతకంగా చంపాడు.
* అతడు ఎంతసేపటికీ రాకపోయేసరికి ఆమె అతన్ని వెదుక్కుంటూ బయటికి వచ్చింది. ఆ హంతకుడు ఆమెని కూడా చంపేశాడు.

❋ తెల్లవారింది. ఘటనాస్థలానికి పోలీసులు వచ్చారు. క్లూస్‌కోసం వెదికారు. వారికి సెల్‌ఫోన్ దొరికింది.

* మీడియా వారు హత్య ఎవరు చేసి ఉంటారని ప్రశ్నించారు. వారు కురిపించిన ప్రశ్నల వర్షానికి పోలీసుల నుండి సరైన సమాధానం రాలేదు.

❋ నగరంలో అతి స్వల్పకాలంలో వరుసగా నాలుగు హత్యలు జరగడం పోలీసుల అసమర్థతను తెలియజేస్తుందని, ఒకప్రక్క ప్రాణాలుపోతున్నా పోలీసులు చేతకానివారిలా నిమ్మకునీరెత్తినట్లు ఉన్నారని టి.వి ఛానెల్స్‌లో ప్రసారం చేశారు.

* ఈ వరుస నాలుగు హత్యల్లోనూ హంతకుడు హతుల అవయవాలు తెగనరకడం,హత్యచేసిన విధానం ఒకేలా ఉండడంబట్టి హంతకుడు ఒక్కడే కావచ్చనే అనుమానం వ్యక్తమవుతుందనీ, హత్యలు అత్యంత క్రూరంగా ఉండడంవల్ల ప్రజల మనసుల్లో సైకో కిల్లర్ తిరుగుతున్నాడనే భయం కూడా మొదలైందని అన్ని ఛానెళ్లలో ప్రసారం జరిగింది.
* పోలీసులు ఈ హత్యలమిస్టరీని ఎప్పుడు చేధిస్తారో వేచి చూడాల్సిందేనంటూ ఛానెల్స్‌లో ప్రసారాలు వచ్చాయి.

❋ పోలీస్ కాన్ఫరెన్స్. అనేక మంది సీనియర్ అధికారులు కాన్ఫరెన్స్‌లో కూర్చుని ఉన్నారు.

* నగర డిఐజి అందరికీ హత్యల వివరాలు తెలిపారు.
* నగరంలో మొదటిగా పాతికేళ్ళ మెడికల్ స్టూడెంట్ అజయ్ హత్యగావించబడ్డాడు.

* రెండవసారి యాభై ఏళ్ళ స్కూల్ టీచర్ ఆనందరావు హత్య గావించబడ్డాడు.
* మూడవసారి పాతికేళ్ళ లత, ఇరవై ఏడేళ్ళ ప్రభులు హత్యచేయబడ్డారు. అని వారి ఫోటోలు చూపించారు.
* హతుల వివరాలను బట్టి ఒకరికి మరొకరితో ఏ మాత్రం సంబంధంలేదని తేలింది. కానీ వారందరూ అతి క్రూరంగా అవయవాలు తెగనరకబడి ఒకే రకంగా చంపబడడం వల్ల హంతకుడు ఒక్కడేననే అనుమానం కలుగుతుంది.
* ఈ ఛాలెంజింగ్ కేసును ఛేదించడానికి తనకు తానుగా వైజాగ్ ఎసీపీ ప్రకాష్ ముందుకు వచ్చారు. ఆయన వెరీ ఇంటెలిజెంట్ఆఫీసర్. ఈ కేసు విషయమై ప్రకాష్ హైదరాబాద్‌కి రావడం జరిగింది...అంటూ డిఐజీ ప్రకాష్‌ని పరిచయం చేశారు.
* ప్రకాష్ తాను ఆ కేసుని ఒక ఛాలెంజ్‌గా తీసుకొని మిస్టరీని చేధిస్తానని మాటిచ్చాడు.

❁ కాలేజ్ క్యాంపస్. కొంతమంది కుర్రాళ్ళు జూనియర్స్‌ని ర్యాగింగ్ చేస్తున్నారు. వారు మితిమీరి ర్యాగింగ్ చేస్తున్నారు.

* అంతలో విక్రమ్ బైక్‌పై నుంచి దిగాడు. అతడు నీట్‌గా డ్రస్ వేసుకొని హుందాగా కాలేజ్‌లోకి నడుచుకుంటూ వస్తున్నాడు. ప్రియ అతన్ని చూస్తూ వుంది.
* ఆ సీనియర్స్ విక్రమ్‌ని పిలిచి ధారుణంగా ర్యాగింగ్ చేస్తున్నారు. కానీ అతడు ఏమాత్రం తిరగబడకుండా మొత్తం సహించాడు.
* ప్రియ విక్రమ్ నెమ్మదితనం మొత్తం గమనిస్తూ వుంది. అంతలో బెల్ మ్రోగడంతో ఎవరికి వారు క్లాస్‌లకు వెళ్లిపోయారు.
* ప్రియ విక్రమ్‌ను పరిచయం చేసుకొని 'అంత సాఫ్ట్‌గా ఉంటే ఈ కాలేజ్‌లో చదవడం కష్టం బాస్' అంటూ అతనితో నడుస్తూవుంది.

❁ విక్రమ్ చిరునవ్వు నవ్వి తిన్నగా ప్రిన్సిపాల్ రూంలోకి వెళ్లాడు.

❁ కొంతసేపటికి విక్రమ్ క్లాస్‌రూంకి వెళ్లాడు. స్టూడెంట్స్ అందరూ అతన్ని పరిచయం చేసుకున్నారు. అతన్ని కూర్చోమని ప్లేస్ చూపించారు.

* విక్రమ్ తిన్నగా వెళ్లి లెక్చరర్ కుర్చీలో కూర్చున్నాడు. వారంతా పెద్దగా అరిచి ప్రిన్సిపాల్ వస్తే చంపేస్తాడని అన్నారు.
* అంతలో ప్రిన్సిపాల్ రానే వచ్చారు. విక్రమ్ పైకి లేచాడు. ఆయన విక్రమ్‌ని పరిచయంచేసి ఆయన ఆ కాలేజికి క్రొత్తగా వచ్చిన ఇంగ్లీష్ లెక్చరర్ అని చెప్పారు. విక్రమ్ చాలా ఇంటిల్‌జెంట్ అని అతడు లెక్చరర్‌గా రావడం వారందరికీ అదృష్టమని చెప్పారు.
* స్టూడెంట్స్ అందరూ షాక్ అయ్యి విక్రమ్‌కు సారీ చెప్పారు. విక్రమ్ వారితో సరదాగా మాట్లాడుతూ వారితో కలిసి పోయాడు. ప్రియకు విక్రమ్ స్పెషల్‌గా కన్పించాడు.

❀ ఎసిపి ఆఫీస్. ప్రకాష్ కొత్తగా ఎసిపిగా ఛార్జ్ తీసుకున్నాడు.

* మీడియావారు వచ్చి అతనెలా ఆ కేసుని సాల్వ్ చేస్తాడని ప్రశ్నించారు.
* ప్రకాష్ తాను త్వరలోనే ఆ కేసును ఛేదిస్తానని అప్పటి వరకూ ఏమీచెప్ప దలచుకోలేదన్నాడు.

❀ విక్రమ్‌ను ఆ ముందుసారి ర్యాగింగ్ చేసిన స్టూడెంట్స్ మళ్ళీ ర్యాగింగ్ చెయ్యడానికి ప్రయత్నించారు.

* ప్రియ వచ్చి వారిని ఆపి ఆయన లెక్చరర్ అని చెప్పబోయింది. విక్రమ్ వద్దని ఆపేశాడు.
* ప్రియ వారిని ర్యాగింగ్ చెయ్యవద్దని చెప్పడంతో వారు ఆమెపైపడ్డారు. ఆమెపట్ల అసభ్యంగా ప్రవర్తించబోయారు. వారిలో ఒకడు ఆమె చున్నీ లాగాడు.
* విక్రమ్ వాడిని కొట్టి మిగిలిన వారినందర్నీ కూడా చిత్తుగా కొట్టిపడేసి స్టూడెంట్స్ స్టూడెంట్స్‌లా ఉండాలని, రౌడీలుగా మారకూడదన్నాడు.
* వారు ఏమీ చెయ్యలేక అతనివైపు కోపంగా చూస్తూ ఉండిపోయారు.
* ప్రియ విక్రమ్ హీరోయిజం చూసి అతనిపై అభిమానం ఏర్పరచుకుంది.

❀ వర్మ ఒక ఫోటో తీసుకుని వైజాగ్ అంతా వెదుకుతున్నాడు. అతడికి ఆచూకీ తెలియక పోవడంతో అతని అనుచరుల మీద మండిపడుతున్నాడు. అతని కళ్ళలో కోపం, పగ, అసహనం కన్పిస్తున్నాయి.

❋ సమయం సాయంత్రం 5. డాక్టర్ రఘురాంకు ఏదో ఫోన్ వచ్చింది. అతడు కంగారుపడుతూ కొంతడబ్బు తీసుకుని బయలుదేరాడు.

❋ విక్రమ్ బైక్‌పై వెళ్తుండగా అతనికి ప్రియ కలిసింది. ఆమె అదే దారిలో వెళ్లాల్సి ఉందని చెప్పడంతో అతడు ఆమెని కూడా అతనితో తీసుకెళ్తున్నాడు.

❋ డాక్టర్ రఘురాం ఒక నిర్మానుష్య ప్రదేశంలో తన కారు ఆపి లోపలికి వెళ్తున్నాడు.

❋ విక్రమ్ ఆ ప్రదేశానికి రాగానే అతనికి ఒక ఫోన్ కాల్ వచ్చింది. విక్రమ్ బైక్ ఆపి ఫోన్ మాట్లాడుతున్నాడు.

- ప్రియ రఘురాంని చూసి అతడు ఎందుకో కంగారుపడడం గమనించింది. వెంటనే అతనిని అనుసరించింది.
- అంతలో ఆమెకి ఒక ముసుగుమనిషి కన్పించాడు. ఆమె అతన్ని గమనిస్తుండగా అతడు అతి క్రూరంగా డాక్టర్‌ని చంపేశాడు. అదంతా ప్రియ ఆమెవద్ద ఉన్న కెమెరాతో రికార్డు చేసింది.
- ఆ హంతకుడు తిన్నగా చెట్లపొదల్లోకి వెళ్లిపోతున్నాడు. అంతలో ప్రియకి విక్రమ్ ఫోన్‌చేశాడు. ఆమె ఫోన్ ఎత్తి అతనితో మాట్లాడుతూ ఆ హంతకుణ్ని తన కెమెరాలో రికార్డు చేసింది.
- విక్రమ్ ప్రియను ఎక్కడికెళ్లావని అన్నాడు. ఆమె తాను ఆ ప్రక్కనే ఉందని అంది. అంతలో హంతకుడు చెట్లపొదల్లోకి వెళ్ళి కనుమరుగైపోయాడు.
- ప్రియ విక్రమ్‌తో మాట్లాడుతూ అతనిని వెదికింది. కానీ ఆమెకు హంతకుడు మళ్ళీ కన్పించలేదు.

❋ ప్రియ విక్రమ్‌ని కలిసి అతనికి ముఖ్యమైన విషయం చెప్పాలని ఆమె రూంకి తీసుకెళ్లి ఆ హత్యగురించి అతనికి వివరించింది.

❋ విక్రమ్ ఆ మరునాడు పోలీస్ కమీషనర్ ఆఫీస్‌కి వెళ్లి ఆ పెన్‌డ్రైవ్ ఇచ్చి జరిగిన నిజం చెప్దామని ఆమెతో అన్నాడు. ఆమె సరేనంది.

❋ మరుసటి రోజు హత్య జరిగిన స్థలానికి ఏసీపి ప్రకాష్ వచ్చాడు. అతడు ఆధారాలకోసం వెదికాడు. ఎప్పటిలాగే అతనికి సెల్‌ఫోన్ దొరికింది.

- ⋆ ప్రకాష్ మరేమైనా ఆధారాలు దొరుకుతాయేమోనని వెదికాడు. అతని కళ్ళు ఆకులతో కప్పబడి ఉన్న ఒక బ్రాస్‌లెట్‌పై పడింది.
- ⋆ ప్రకాష్ ఆ బ్రాస్‌లెట్ తీసుకొని అక్కడినుంచి వెళ్ళిపోయాడు.

❋ విక్రమ్, ప్రియలు పెన్‌డ్రైవ్ తీసుకొని పోలీస్ కమీషనర్ ఆఫీస్‌కు వెళ్లారు. ఆ కేసు డీల్ చేస్తున్న ఎసీపి రూంకి వారిని పంపించారు.

- ⋆ విక్రమ్ ప్రకాష్‌ని చూడగానే ఆశ్చర్యపోయాడు. వారు ప్రాణ స్నేహితులు.
- ⋆ ప్రకాష్ విక్రమ్‌కి సర్‌ప్రైజ్ ఇద్దామని ముందుగా చెప్పలేదని అన్నాడు. విక్రమ్ గౌతమి ఎలా ఉందన్నాడు. ప్రకాష్ ఆమె బాగుందని చెప్పాడు.
- ⋆ ప్రియ ప్రకాష్‌కు డాక్టర్ హత్యగురించి వివరంగా చెప్పింది. వారందరూ ఆ పెన్‌డ్రైవ్‌ను ప్లే చేయడానికి సిద్ధంగా ఉన్నారు.

❋ అంతలో ఒక కానిస్టేబుల్ వచ్చి ఆ బ్రాస్‌లెట్ మెడికల్ స్టూడెంట్ అజయ్‌దని తెలిసిందని చెప్పాడు.

- ⋆ వారంతా ఆ వీడియో చూశారు. వారు ఆ హత్య చూసి కలవరపడ్డారు. హంతకుడు డాక్టర్‌ని క్రూరంగా అవయవాలు తెగ నరికి హత్యచేశాడు.
- ⋆ వీడియో చూస్తున్న ప్రకాష్ కళ్ళు హంతకుని చేతికున్న బ్రాస్ లెట్‌పై పడింది.
- ⋆ హత్య చేసిన తర్వాత హంతకుడు ఆ డబ్బు తీసుకుని పరారయ్యాడు.

❋ వీడియో చూసిన ఒక ఎస్సై హంతకుడు మెడికల్ స్టూడెంట్ అజయ్‌ని చంపి బ్రాస్‌లెట్ తీసుకోవడం, డాక్టర్‌నిచంపి డబ్బుతీసుకోవడంబట్టి అతడు డబ్బు కోసమే ఆ హత్యలు చేస్తున్నాడేమోనని అన్నాడు.

- ⋆ ప్రకాష్ మాత్రం అతడు డబ్బుకోసం ఆ హత్యలు చేయడంలేదనీ ఎందుకంటే ఆ హంతకుడు తనకు తానుగా ఆ బ్రాస్‌లెట్ డాక్టర్‌ని హత్యచేసిన చోట పడేశాడని ఆ వీడియోని రివైండ్‌చేసి చూపించాడు.
- ⋆ హంతకుడు కావాలనే పోలీసుల్ని తికమకపెడుతున్నాడనీ అందుకనే అతడు ఆ బ్రాస్‌లెట్‌ను పోలీసులకి దొరికేలా చేశాడన్నాడు.
- ⋆ అంతేకాక హంతకుడు హతులకు వారిని హత్య చేసేముందు ఒక నెంబర్ నుంచి ఫోన్ చేశాడని ఆ నెంబర్ చనిపోయిన ఆ డాక్టర్ పేరుమీద రిజిష్టర్ అయ్యిఉందన్నాడు. దానిని బట్టి హంతకుడు కావాలనే పోలీసుల్ని మోసం చేస్తున్నాడన్నాడు.

* హంతకుడు హత్యలు పగడ్బందీగా చేస్తున్నందున అతడు తెలివైనవాడనీ, సైకోకిల్లర్ కావడానికి అవకాశం లేదన్నాడు.
* హంతకుడు ఆ హత్యలన్నింటిలోనూ వారిని ఒకేరకంగా చంపడం, అందు లోనూ చేతులు, కళ్ళు, పళ్ళు, పెదవులు, పురుషాంగము నరకడం బట్టి అతడు ఏదో చెప్పాలనుకుంటున్నాడని అన్నాడు.

❁ విక్రమ్ హతుల పూర్తివివరాలు, వారిపై నమోదైఉన్న కేసులు పరిశీలిస్తే వారి శత్రువులలో ఎవరైనా ఈ హంతకుడు కావచ్చని అన్నాడు.

* ప్రకాష్ అది కరెక్ట్ ఆలోచన అన్నాడు. అంతేకాక హంతకుడు హతులకు ఫోన్ చేసి చివరిగా ఏం మాట్లాడాడో తెలుసుకుంటే కేసు మిస్టరీ వీడే అవకాశం ఉందని విక్రమ్ అన్నాడు.
* ప్రకాష్ అది అద్భుతమైన ఆలోచన అని, తాను అలాగే ట్రై చేస్తానని అన్నాడు.

❁ కాలేజ్‌లో ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్‌కు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ రోజు చీఫ్‌గెస్ట్ గా మినిస్టర్‌ని పిలుస్తున్నట్లు, కావున ప్రోగ్రాం చాలా పగడ్బందీగా జరిపించాలనీ కాలేజి పరువుప్రతిష్టలు నిలపాలని ప్రిన్సిపాల్ భావించాడు. ఆ బాధ్యతల్ని నిర్వర్తించగల సమర్థుడు విక్రమ్ మాత్రమేనని భావించి అతన్ని పిలిచాడు ప్రిన్సిపాల్.

* ప్రిన్సిపాల్ విక్రమ్‌కి విషయం చెప్పి ఒక స్క్రిప్ట్ ఇచ్చి అది ప్రోగ్రాం డైరెక్షన్ స్క్రిప్ట్ అని దానిని సంవత్సరం నుంచి స్టాఫ్ అంతా ఆలోచించి తయారు చేశారని, దాని ప్రకారం ప్రోగ్రాంని జరిపించమని విక్రమ్‌ని కోరాడు. అది చాలా ముఖ్యమైన పని అని, కాలేజి పరువుతో ముడిపడివుందని పదే పదే జాగ్రత్త చెప్పాడు ప్రిన్సిపాల్. అదంతా విక్రమ్‌చే దెబ్బలు తిన్న స్టూడెంట్స్ చాటుగా విన్నారు.
* వారు విక్రమ్‌ని బుక్ చెయ్యడానికి, అతనిపై పగతీర్చుకోవడానికి అది సరైనఅవకాశం అని భావించారు.

❁ ఆ స్టూడెంట్స్ అందరూ ఒక ప్లాన్ ఆలోచించారు. ప్రోగ్రాం మొదలయ్యే ముందు ఆ స్క్రిప్టును దొంగిలించి ఆ స్థానంలో వేరే ఖాళీ కాగితాలు పెట్టి ప్రోగ్రాం ఫ్లాప్ చెయ్యాలని ఆలోచించారు.

* ప్రోగ్రాం విక్రమ్ చేతులమీద ఫ్లాప్ కాగానే అతని మీద చెప్పులు విసరాలని ప్లాన్ చేశారు.

❋ వారిలో ఒకడు అనుకున్న ప్రకారం స్క్రిప్ట్ దొంగిలించి ఆ స్థానంలో ఖాళీ పేపర్లు ఉంచాడు. అది తెలియని విక్రమ్ ఆ పేపర్లు పట్టుకొని స్టేజ్ ఎక్కాడు.

* ఆ కుర్రాళ్ళు ప్రక్కకు వెళ్లారు. వారిలో స్క్రిప్ట్ మార్చినవాడు మిగిలిన వారితో తాము అనుకున్నట్లు స్క్రిప్టు తాను మార్చేశానని, చెప్పులు విసరడానికి సిద్ధంగాఉందామని చెప్పుకొని అక్కడినుంచి స్టేజ్ ఎదురుగా వెళ్లి నిలబడ్డారు.
* అదంతా ప్రియ వినేసింది. ఆమె వెంటనే విషయాన్ని పోలీసులకు చెప్పింది.

❋ స్క్రిప్ట్ మిస్ కావడం గమనించాడు విక్రమ్. అతడు నాలుగు ప్రక్కలకూ చూశాడు.

* ఆ కుర్రాళ్ళు విక్రమ్ వైపుచూసి స్క్రిప్టు చూపించి అతన్ని ఎగతాళి చేశారు. వారు చెప్పులతో సిద్దంగా ఉన్నారు.
* విక్రమ్ ఒక నవ్వు నవ్వి తన సొంత ఆలోచనతో ప్రోగ్రాం మొత్తం నిర్వహించాడు.
* విక్రమ్ నిర్వహణ చూసిన వారంతా అతనికి హాట్సాఫ్ చెప్పారు. ప్రిన్సిపాల్ విక్రమ్‌ని కాన్సెప్ట్ మార్చినా అద్భుతంగా చేసినందుకు అభినందించాడు.
* ఆ కుర్రాళ్ళను పోలీసులు రెడ్‌హాండెడ్‌గా పట్టుకున్నారు. ప్రిన్సిపాల్ విషయం తెలుసుకొని వారిని డిబార్ చేసి పోలీసులకు అప్పగించాడు.

❋ అంతలో విక్రమ్ వచ్చి అది వారిఉజ్వల భవిష్యత్తుకు ఆటంకంగా నిలుస్తుందనీ కావున వారిని వదిలెయ్యమని, వారిని డిబార్‌కూడా చెయ్యవద్దని కోరాడు. ప్రిన్సిపాల్, పోలీసులు విక్రమ్ కోరికమేరకు వారిని విడిచిపెట్టారు.

* విక్రమ్‌మనసు తెలుసుకున్న వారంతా అతనికి క్షమాపణలు చెప్పారు. విక్రమ్ కూడా వారిని క్షమించి సరదాగా మాట్లాడాడు. వారంతా విక్రమ్‌తో కలిసి డాన్స్ చేశారు. ప్రియ విక్రమ్ గొప్పతనం చూసి అతనితో ప్రేమలో పడింది.

❋ కొందరు రౌడీలు ఒక 14 ఏళ్ళ పాపను కిడ్నాప్ చేసి తీసుకెళ్లడం ప్రియ చూసింది.

* ప్రియ వారిని ఫాలోచేసింది. వారు ఆ పాపను ఒక రహస్య స్థలానికి తీసుకెళ్లారు.
* అక్కడ అటువంటివారు మరొక తొమ్మిదిమంది ఉన్నారు.
* కిడ్నాప్ చేసిన వ్యక్తులతో వీడియో ఫోన్‌లో వర్మ మాట్లాడాడు. మరొక ఇద్దరు అమ్మాయిలు దొరకగానే వారిని ఎక్స్‌పోర్ట్ చేసెయ్యమని, క్యాష్ అతని అకౌంట్‌కి క్రెడిట్ చెయ్యించమని అన్నాడు.
* ప్రియ ఆ సన్నివేశం అంతా తన కెమెరాలో రికార్డు చేసింది.

❃ టి.వి. 25 ఛానెల్ హెడ్ ఆఫీస్. ఛానెల్ ఎండీ అతని పిఎ తో అతన్ని కలవడానికి ఒక అమ్మాయి వస్తుందనీ ఆమె సీనియర్ రిపోర్టర్ అనీ ఆమె రాగానే లోపలికి పంపించమని చెప్పాడు.

* కొంతసేపటికి అతని పిఎ ఆ అమ్మాయి వచ్చిందని లోపలికి పంపించాడు.
* ఎండీ ఆమెని చీఫ్ రిపోర్టర్ వైభవ్‌కి పరిచయం చేశాడు. 'ఆమెపేరు ప్రియ. సీక్రెట్ రిపోర్టర్. ఆమె చాలా ఎఫిషియంట్ మరియు క్లెవర్.' అని చెప్పాడు. అప్పటివరకూ సరదాగా స్టూడెంట్‌లా కన్పించిన ప్రియ రిపోర్టర్‌గా హుందాగా ఉంది.
* వైభవ్ ఆమె సీక్రెట్ రిపోర్టర్‌గా ఎందుకు వెళ్లిందని అడిగాడు.
* ప్రియ స్కూల్ టీచర్ ఆనందరావు హత్యకు గురైనప్పుడు న్యూస్ కవరేజ్‌కి వచ్చినప్పుడు ప్రిన్సిపాల్ ప్రసాదరావు ఘటనాస్థలం నుంచి కంగారుగా వెళ్లడం గమనించింది. అతనిపై అనుమానం కలిగిన ప్రియ అతని భయం వెనుకఉన్న రహస్యం కనిపెట్టాలనే ఉద్దేశ్యంతో అతను పనిచేస్తున్న కాలేజ్‌లో స్టూడెంట్‌గా చేరింది. ప్రియ ఎంతో సాహసంతో డాక్టర్‌హత్యను కూడా రికార్డుచేసింది.
* ప్రియ తనకు వర్మ చేస్తున్న అమ్మాయిల ఎక్స్‌పోర్టింగ్ వ్యాపారంకు సంబంధించి వివరాలు దొరికాయని వైభవ్‌కి ఒక పెన్‌డ్రైవ్ కాపీ ఇచ్చింది. మిగిలిన కాపీ పోలీసులకు అందచేస్తానని అంది.
* ప్రియ అతనికి ఆ పెన్‌డ్రైవ్‌ను అందించి అక్కడి నుంచి బయలుదేరి స్టూడెంట్‌లా మరల కాలేజ్‌కి వచ్చేసింది.

❋ వర్మ ఫోటో తీసుకుని వైజాగ్ కాలేజ్‌కి వెళ్లాడు. అతడు ప్రిన్సిపాల్ రూంకి వెళ్లి అతని ఎదురుగా ఆ ఫోటో పడేశాడు. అదెవరిదోకాదు. ప్రిన్సిపాల్ ప్రసాద రావుది. వైజాగ్‌కాలేజ్ క్రొత్త ప్రిన్సిపాల్ పాత ప్రిన్సిపాల్ ప్రసాదరావు అక్కడి నుంచి రాజమండ్రి ట్రాన్స్‌ఫర్ అయ్యాడనిచెప్పగా వర్మ కసితో అక్కడినుంచి రాజమండ్రి బయలుదేరాడు.

❋ ప్రిన్సిపాల్ ప్రసాదరావు ఫోన్‌లో ఎవరితోనో మాట్లాడుతూ ఉన్నాడు. ప్రియ అతన్నే కనిపెట్టుకుని ఉంది.

* ప్రిన్సిపాల్ ఫోన్‌లోని అవతలి వ్యక్తితో 'ఆ పాతిక లక్షలు చేరాల్సిన చోటుకి చేర్చావా ?' అన్నాడు. అవతలి వ్యక్తి 'యస్' అన్నాడు.
* ప్రిన్సిపాల్ అతన్ని జాగ్రత్తగా ఉండమని, కేసుని ఎసిపి ప్రకాష్ డీల్ చేస్తున్నాడనీ కావున కాస్త జాగ్రత్త వహించడం మంచిదనీ లేదంటే ప్రమాదమని అన్నాడు.
* అదంతా విన్న ప్రియకి ఆ వరుస హత్యల వెనుక ప్రిన్సిపాల్ హస్తం ఉందనే నిర్ధారణకు వచ్చింది. ప్రిన్సిపాల్ ప్రియ తనని చూడడం చూసేశాడు.
* ఆమె ఆ అవతలి వ్యక్తి ఎవరో కనుక్కొంటే చాలావరకు కేసు చిక్కుముడి విడిపోతుందని భావించింది.

❋ ప్రియ కాలేజ్ నుంచి వస్తుండగా ఆమెని కొంతమంది రౌడీలు ముట్టడించి ఆమె కెమెరా లాక్కోవడానికి ప్రయత్నించారు. ఆమెని చంపాలని చూశారు. విక్రమ్ వచ్చి ఆమెని కాపాడాడు.

❋ ప్రియ విక్రమ్‌తో ప్రిన్సిపాల్ మంచివాడు కాదనీ ఆ హత్యలకు కారణం అతడేననీ, ప్రిన్సిపాల్ ఒక వ్యక్తితో ఫోన్‌లో మాట్లాడడం తాను విన్నాననీ అతనికి చెప్పింది. బహుశా అందుకే అతడు ఆమెని చంపడానికి ఆ రౌడీలను పంపిఉంటాడని అంది.

* విక్రమ్ ఆ విషయం ఆ మరుసటిరోజు ప్రకాష్‌కు తాను తెలియజేస్తానని ఆమెతో అన్నాడు.

❋ ప్రియ ప్రిన్సిపాల్ ఆదమరపుగా ఉన్నపుడు అతని సెల్‌ఫోన్ తీసుకుంది. దానిలో అతడు ఫోన్‌చేసి మాట్లాడిన ఆ వ్యక్తి నెంబర్ నోట్ చేసుకుంది.

* ప్రియ ఆ నెంబర్ తీసుకొని కస్టమర్ కేర్‌కు వెళ్లింది. ఆ నెంబర్ ఎవరి పేరు మీద తీసుకోబడిందో అతని వివరాలు తెలుపమని అంది. తాను మీడియా రిపోర్టర్ అని చెప్పింది.

❋ ప్రియ వివరాలకోసం ఎదురుచూస్తుంది.

* ఆమె టి.వి.ఛానెల్‌లో వస్తున్న న్యూస్ విని షాక్ అయ్యింది. ఛానెల్‌లో వరుస హత్యల మిస్టరీ కాస్త వీడింది అనేది న్యూస్.
* ఎసిపి ప్రకాష్ ఆ హత్యల వెనుక ఉన్న ఆంతర్యాన్ని తెలియజేశాడు.
* ఆ హత్యలన్నీ అందరూ భయపడుతున్నట్లు సైకోవల్లనో లేక డబ్బుకోసమో జరగడం లేదన్నాడు ప్రకాష్.
* హంతకుడు చంపిన వారందరూ వారి చరిత్రలో రేప్ కేసుల్లోని ముద్దాయిలు. వారు కొంతమంది అమాయకపు స్త్రీలను చెరిచి చంపేశారు. హతులలోని స్త్రీ మరొక స్త్రీ మాన ప్రాణాలు దోచుకోవడంలో ఆ కామాంధుడికి సాయం చేసింది.
* హంతకుడు రేప్ చేసిన వారిని క్రూరంగా చంపుతున్నాడనీ, అందుకే అతడు వారి కామ అంగాలన్నింటినీ నరికేస్తున్నాడని ప్రకాష్ తెలిపాడు. త్వరలోనే అతన్ని పట్టుకుంటానని అన్నాడు.

❋ హంతకుడు ఎందుకోసం ఆ హత్యలన్నీ చేశాడో తెలుసుకున్న ప్రజలు ఆశ్చర్య పోయారు. ముఖ్యంగా స్త్రీలు అతనిపై అభిమానం పెంచుకున్నారు.

* ప్రజలందరూ ఎస్సెమ్మెస్‌ల ద్వారా అతనికి మద్దతు పలికారు. కొందరు టి.విలో ప్రత్యక్షంగా అతని ఆశయాన్ని కొనియాడారు.
* టి.వి.లో ఆ హతులు చేసిన నేరాలను వివరంగా తెలపడం వల్ల ప్రజలంద రికీ హంతకుడు హీరోలా కన్పించాడు. మెడికల్ స్టూడెంట్ అజయ్ ఒక అమ్మాయిని ప్రేమించానని నమ్మించి చెరిచి చంపేశాడు. స్కూల్ టీచర్ ఆనందరావు ట్యూషన్‌కు వచ్చిన తన కూతురి వయస్సు అమ్మాయిని చెరి చాడు. జంటగా హత్యగావించబడ్డ వారిలోని యువకుడు ఒక అమాయకు రాల్ని ఫ్రెండ్‌షిప్ పేరుతో మోసంచేసి క్రూరంగా అనుభవించి చంపేశాడు. దానికి ఆ హత్యగావించబడ్డ స్త్రీ సహకరించింది.

* అదంతా తెలుసుకున్న ప్రియ సైతం అతనికి అభిమానిగా మారింది.
* ఛానెల్‌లో ప్రజలందరూ ఆ మహాశయంతో ముందుకెళ్తున్న అతనిని చూడాలని తహతహలాడుతున్నారని అతనెల ఉంటాడో ఆ దేవుడికే తెలుసని ప్రసారం చేశారు.

❋ అంతలో ప్రియను కంప్యూటర్ ఆపరేటర్ పిలిచి ఇతనే మీరు అడిగిన నెంబర్‌కి ఓనర్ అని చెప్పింది.

* ప్రియ ఆత్రంగా అతని ఫోటో చూసింది. అతన్ని చూసిన ప్రియ షాక్‌కు గురయ్యింది. అతడు ఎవరోకాదు. తాను ప్రేమిస్తున్న విక్రమ్.
* విక్రమ్ అదంతా చేస్తున్నాడంటే ప్రియ నమ్మలేకపోయింది. తాను ప్రేమిస్తుంది ఒక గొప్ప వ్యక్తినని తెలుసుకొని గర్వపడింది.
* తిన్నగా అతని ఇంటికి వెళ్లింది. జరిగిన కథ తెలుసుకోవాలనీ, విక్రమ్‌నే స్వయంగా అడగాలని ప్రియ నిశ్చయించుకుంది.

❋ ప్రియ విక్రమ్ఇంట్లోకి రావడంతోనే ఆమెని ప్రిన్సిపాల్ "రామ్మా! నీకోసమే ఎదురుచూస్తున్నాం. నువ్వొస్తావని మాకు తెలుసు" అన్నాడు.

* విక్రమ్ కూడా ఆ ప్రక్కనే ఉన్నాడు. ప్రియ 'ఇదంతా చేస్తుంది మీరా?' అని అడిగింది.
* విక్రమ్ అవునన్నాడు.

❋ ప్రియ తాను నమ్మలేకపోతున్నాననీ, ఆమె అసలు ఆ కాలేజికి వచ్చిందే ఆ హత్యల గురించి తెలుసుకోవడానికనీ, కానీ ఆ హంతకుడు తాను ప్రేమించిన వ్యక్తనితెలిసినందుకు బాధగా ఉన్నా అతడు ప్రజలందరికీ హీరో అయినందుకు, ఒక గొప్పపని చేస్తున్నందుకు ఆనందంగానే ఉందని అంది.

* ప్రియ తాను స్టూడెంట్ కాదనీ తనొక రిపోర్టర్ అని విక్రమ్‌కు చెప్పింది. విక్రమ్ మొహంలో ఆశ్చర్యంలేదు.
* విక్రమ్ నవ్వుతూ తనకు ఆ విషయం తెలుసని అన్నాడు. కానీ ప్రియకే కొన్ని విషయాలు తెలియవని అన్నాడు. ప్రియకు అంతా అయోమయంగా అన్పించింది.

- ⋆ అసలు ప్రియకు అనుమానం కలిగేలా చేసందే విక్రమ్ అని, ఆమెను కాలేజిలో స్టూడెంట్‌గా చేరడానికి కారణం అతనేనని అన్నాడు. అంతేకాక ఎసిపి ప్రకాష్ ఆ కేసు తీసుకోవడానికి కూడా తానే కారణమన్నాడు.
- ⋆ అది విన్న ప్రియ షాక్ అయ్యింది.

❋ విక్రమ్ ప్రియను మొదటిసారి ఒక బాలికపై అత్యాచారం చేసిన ఎంఎల్ఏ కేసులో కవరేజ్‌కు వచ్చినపుడు చూశాడని చెప్పాడు.

- ⋆ ఆ రోజు ప్రియ ఆడవారిపై జరుగుతున్న ఆ అకృత్యాలపై తానెంతో బాధ పడిందనీ వాటిని తీవ్రంగా ఖండించిందనీ అన్నాడు.
- ⋆ ప్రియకు ఖచ్చితంగా తాను చేస్తున్న ఆహత్యలన్నీ మంచికేనని అన్పిస్తుందనీ, చట్టం శిక్షించలేని ఆ కామాంధుల్ని శిక్షిస్తున్న తనకు ఆమె సహాయం చేస్తుందనీ తెలిసే తన ప్లాన్ వర్క్ అవుట్ చేయడంలో ఆమెని ఉపయోగించుకున్నానని విక్రమ్ అన్నాడు.
- ⋆ విక్రమ్ తాను ప్రజలకు తెలియజేయాలనుకునే విషయాన్ని ప్రియ ద్వారా తెలియజేయాలని భావించాడు.
- ⋆ ప్రియకు ప్రిన్సిపాల్‌పై అనుమానం కలిగేలా చేసి ఆమె కాలేజ్‌లో చేరడానికి కారణమయ్యాడు.
- ⋆ ఆమెను కావాలనే డాక్టర్ హత్య వద్దకు తీసుకెళ్లి ఆమెతో ఆ హత్యను రికార్డు చేయించాడు.
- ⋆ ఆ సమయంలో విక్రమ్ ఇయర్‌ఫోన్స్ పెట్టుకుని ఆమెకి ఫోన్‌చేసి మాట్లాడడంతో ఆమెకి విక్రమ్‌పై ఏ మాత్రం అనుమానం రాలేదు.
- ⋆ విక్రమ్ తాను రేప్‌కు పాల్పడిన వారిని ఎంత క్రూరంగా చంపుతున్నాడో అందరికీ తెలిసేలా చెయ్యాలనే ఉద్దేశ్యంతో ప్రియతో ఆ హత్య రికార్డు చేయించాడు.

❋ విక్రమ్ ప్రియకు ప్రిన్సిపాల్ ఎసిపి ప్రకాష్ తండ్రి అని తెలియజేశాడు. ఆమె ఆశ్చర్యపోయింది.

❋ ఆ కేసుని ప్రకాష్ డీల్‌చేస్తే తాను ప్రజలకు తెలపాలనుకున్నది మరింత సులభం అవుతుందని భావించిన విక్రమ్ ప్రకాష్ ఆ కేసు తీసుకొనేలా అతని తండ్రితో చెప్పించాడు.

* ప్రియకు అనుమానం రాకుండా ఉండడం కోసం ప్రిన్సిపాల్ తనకు తెలియనట్లు, ప్రకాష్ ఆకేసు డీల్‌చేస్తున్నట్లుకూడా అతనికి తెలియనట్లు నటించాడు.

❃ విక్రమ్ తెలివిగా ప్రకాష్‌కు హంతకుడు మాట్లాడిన ఫోన్ లైన్ టాప్ చెయ్యమని చెప్పి అతడు హతులను వారు చేసిన నేరాలకు శిక్షగా చంపుతున్నాడని ప్రజలకి తెలిసేలా చేశాడు.

* విక్రమ్ ఆధారాలు మిగల్చకుండా పోలీసులను తికమక పెట్టాలనే బ్రాస్‌లెట్ విషయంలోనూ, సెల్‌ఫోన్ విషయంలోనూ జాగ్రత్తగా నడచుకున్నాడు.
* విక్రమ్ తాను తెలియచెప్పాలనుకున్నది ప్రజలకు తెలియచెప్పి ఆడపిల్లలకు తాను అండగా ఉన్నానని తెలిపి, కామాంధుల గుండెల్లో సింహస్వప్నంగా నిలిచాడు.
* విక్రమ్ డాక్టర్‌ని చంపి తీసుకున్న 25 లక్షలు ఆ డాక్టర్‌వల్ల నష్టపోయిన కుటుంబానికి అందించాడు.
* ప్రియ విక్రమ్‌ను తాను అదంతా చెయ్యాలని ఎందుకు నిశ్చయించుకున్నాడని అడిగింది.
* విక్రమ్ ఆమెకు తన గతాన్ని, అతడు హంతకుడిగా మారిన పరిస్థితుల్ని వివరించసాగాడు.

❃ విక్రమ్, ప్రకాష్‌లు మంచి ఫ్రెండ్స్. ప్రకాష్ వైజాగ్‌లో ఏసీపిగా పనిచేస్తున్నాడు.

* సంధ్య ప్రకాష్ చెల్లెలు. సంధ్య, విక్రమ్‌లు మనసారా ప్రేమించుకున్నారు. పెద్దలు వారిపెళ్లికి అంగీకరించి ముహూర్తాలు నిశ్చయించారు.

❃ సంధ్య తన పెళ్లి శుభలేఖలు పంచడానికి తన ఫ్రెండ్స్ ఇంటికి వెళ్లింది.

* విక్రమ్, ప్రకాష్‌లు పెళ్లి బట్టలకోసం షాపింగ్‌కు వెళ్లారు. గౌతమి తన మావయ్య ప్రసాదరావుకి తోడుగా ఇంట్లోనే ఉండిపోయింది.

❃ సంధ్య రాణిని కలిసి కార్డ్ ఇచ్చింది. ఆమె సంతోషంగా వెనక్కివస్తుండగా రాణి ఆమెకు తోడుగా వస్తుంది.

* రాహుల్ అనే కామాంధుడు అతని స్నేహితులతో సంధ్య, రాణిలనుఅడ్డగించి సంధ్యపట్ల అసభ్యంగా ప్రవర్తించాడు.

* సంధ్య అతనిపై ఎదురుతిరిగి వాడిని చెప్పుతో కొట్టింది. వాడు కోపంగా సంధ్యవైపు కసిగా చూస్తూ ఉండిపోయాడు.
* రాణి సంధ్యతో వాడు చాలా పలుకుబడి ఉన్నవాడనీ, అతన్ని కొట్టినందుకు వాడు ఆమెని ఏదైనా చేస్తాడేమోననీ ఆమెని జాగ్రత్తగా ఉండమని భయ పడుతూ చెప్పింది.
* సంధ్య ఆమె మాటల్ని పట్టించుకోకుండా అక్కడి నుంచి ఇంటికి వచ్చేసింది.

❀ విక్రమ్ సంధ్యకు కాల్‌చేసి తాను సాయంత్రం 5 కల్లా ఇంటికి వచ్చేస్తానని, ప్రకాష్ మాత్రం ముఖ్యమైన కేసు విషయమై చెన్నై వెళ్తున్నట్లు చెప్పాడు.
* సంధ్య ఆ విషయం తన వదిన గౌతమికి, తండ్రి ప్రసాదరావుకు చెప్పింది. గౌతమి ప్రకాష్‌కు ఫోన్‌చేస్తే తాను ఆ మరుసటిరోజు సాయంత్రానికల్లా వచ్చేస్తానన్నాడు.
* విక్రమ్ ప్రకాష్‌ని ఫ్లైట్ ఎక్కించి ఇంటికి బయలుదేరాడు.

❀ సాయంత్రం 3 అయ్యింది. సంధ్యకు రాణి ఫోన్ చేసి తమ స్నేహితురాలు లావణ్యకు యాక్సిడెంట్ జరిగిందని అర్జెంటుగా హాస్పటల్‌కి రమ్మని చెప్పింది.
* సంధ్య కంగారుపడుతూ విషయం తన తండ్రి, వదినలకు చెప్పి హాస్పిటల్‌కు బయలుదేరి వెళ్లింది.

❀ విక్రమ్ 5 అయ్యేసరికల్లా ఇంటికొచ్చాడు. సంధ్య మొబైల్ గంటసేపటి నుంచి స్విచాఫ్ వస్తుందనీ, ఆమె ఎక్కడికెళ్లిందని అడిగాడు.
* వారు లావణ్యకు యాక్సిడెంట్ అయ్యిందని చెప్పి సంధ్య వెళ్లిందని అన్నారు.
* అంతలో రాణి అక్కడికి పరిగెత్తుకొని వచ్చింది. ఆమె ఏడుస్తూ,ఆవేశపడుతూ విక్రమ్‌కి ఒక నిజం చెప్పింది.

❀ రాహుల్ ఆమెని చంపేస్తానని బెదిరించి సంధ్యను హాస్పిటల్‌కి రప్పించాడనీ అతడు ఆమెని ఏదైనా చేస్తాడేమోనని భయంగా ఉందని అంది.
* అది విన్న విక్రమ్ కంగారు పడ్డాడు. వారంతా భయపడుతూ వెంటనే హాస్పిటల్‌కు వెళ్లారు.

❀ హాస్పిటల్ అంతా వెదికినా వారికి సంధ్య ఎక్కడా కన్పించలేదు.

* వారు ఆ చుట్టుప్రక్కల అంతావెదికారు. ఒక నిర్మానుష్య ప్రదేశంలో సంధ్య చావు బ్రతుకుల్లో ఉంది. ఆమె కడుపులో గాజుసీసా దిగబడి వుంది.
* విక్రమ్, సంధ్య కుటుంబ సభ్యులు ఏడుస్తూ ఆమెని హాస్పిటల్‌లో చేర్చారు. ఆమె విక్రమ్‌ని పిలిచి అతనికి జరిగిన విషయం వివరించింది.

❁ రాహుల్ అతని స్నేహితులతో కలసి సంధ్యను కిడ్నాప్ చేసి అనుభవించడానికి ప్రయత్నించాడు.

* సంధ్య నిస్సహాయ స్థితిలో ఏమీ చెయ్యలేక ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధపడింది.
* వారికి లొంగకూడదని భావించిన సంధ్య ప్రక్కనే ఉన్న గాజు సీసా పగలకొట్టి తనను తాను పొడిచేసుకుంది.
* సంధ్య ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించడంతో వారు అక్కడినుంచి వెళ్లిపోయారు.
* సంధ్య విక్రమ్‌కు జరిగిన విషయం చెప్పి కన్నుమూసింది.

❁ గౌతమి ప్రకాష్‌కు ఫోన్ చెయ్యడానికి ప్రయత్నించింది. అతనికి జరిగిన విషయం చెప్పాలని భావించింది.

* విక్రమ్ ఆమెని ఆపి ప్రకాష్ నిజాయితీగల పోలీస్ ఆఫీసర్ అని అతనికి నిజంతెలిస్తే మహాఅయితే వారిని అరెస్టుచేస్తాడనీ, వారు చట్టాన్ని మోసగించి మళ్ళీ బయటికి వచ్చేస్తారని అన్నాడు. కావున వారిని తానే స్వయంగా చంపేస్తానని చెప్పి విక్రమ్ ప్రతినపూనాడు.
* ప్రసాదరావు కూడా ఆవేశంతో విక్రమ్‌తో ఏకీభవించాడు. గౌతమి కూడా సరేనంది.

❁ మరుసటిరోజు ఇంటికివచ్చిన ప్రకాష్‌కు సంధ్య యాక్సిడెంట్ జరిగి చనిపోయిందని చెప్పి పోస్ట్‌మార్టం చెయ్యనివ్వకుండా హడావిడిగా దహనం చేసేశారు. అతడు చెల్లెలి చావుచూసి గుండె బ్రద్దలయ్యేలాగ ఏడ్చాడు.

* పగతో రగలిపోతున్న విక్రమ్ రాహుల్‌ని అతని స్నేహితుల్ని రాణి సహాయంతో గుర్తుపట్టి వారిని ధారుణంగా చంపేశాడు.
* కానీ అంతటితో అతని ఆవేశం చల్లారలేదు. రాష్ట్రంలో అలాంటి ధారుణాలు ఎన్నో జరుగుతున్నాయని అలా అత్యాచారానికి వడికట్టిన ఏ ఒక్కడినీ

తాను వదిలేదిలేదని విక్రమ్ ప్రతిజ్ఞ చేశాడు. ప్రసాదరావు, గౌతమిలు అతనికి ప్రోత్సాహం అందించారు.

❁ విక్రమ్ తాను ఆ విధంగా ఆ కామాంధుల్ని ఏరిపారేసే మహా యాగాన్ని చేపట్టినట్లు ప్రియకు తెలియజేశాడు.

* ఆమె విక్రమ్ గతాన్ని తెలుసుకొని ఎంతగానో బాధపడింది. కూతుర్ని పోగొట్టుకున్న ప్రసాదరావుని చూసి ఆమెకు జాలి వేసింది.
* ప్రియ ఆ రోజు నుంచి తాను కూడా విక్రమ్ సాగించే సమరంలో పాల్గొంటానని అంది.

❁ విక్రమ్ ప్రియతో తనకొక ముఖ్యమైన విషయం చెప్పాలన్నాడు.

* ప్రియ తన ఎండీకి అందించిన వర్మ అవినీతి, దుర్మార్గ వ్యాపారంకు సంబంధించిన ఆధారాల్ని తన చీఫ్ రిపోర్టర్ వైభవ్ డబ్బుకు అమ్ముడుపోయి వాటిని వర్మకు అప్పగించాడని చెప్పాడు. ప్రియ అది తెలుసుకొని షాక్ అయ్యింది.
* అందుకే ఆ రోజు కొంతమంది గూండాలు తనను మట్టడించి కెమెరా లాక్కొని అందులో మిగిలిన ఆధారాల్నీ నాశనం చెయ్యాలని చూశారని, దానికోసం ఆమెని చంపడానికి కూడా సిద్ధపడ్డారని అన్నాడు. ఆ విషయం తాను కొట్టిన రౌడీల ద్వారా తెలుసుకున్నానని అన్నాడు.
* విక్రమ్ వర్మను వదిలిపెట్టనని, ఎంతోమంది ఆడపిల్లల జీవితాల్ని నాశనం చేస్తున్న వాడిని తాను చంపేస్తానన్నాడు.

❁ విక్రమ్ తాను రౌడీల ద్వారా ఆ ఆడపిల్లలు ఉన్న ప్లేస్‌ను కనుగొని వారందర్నీ కాపాడిన విషయం ఆమెకి చెప్పాడు.

❁ ఎసిపి ప్రకాష్‌కు డాక్టర్ రఘురాంవల్ల నష్టపోయిన కుటుంబానికి 25 లక్షలు ఆర్థిక సహాయం అందిందని తెలిసింది.

* అతడు వెంటనే ఆ డబ్బు హంతకుడే ఇచ్చి ఉంటాడని ఊహించాడు. అందుకే ఆ రోజు డాక్టర్‌ని హత్య చేసినపుడు హంతకుడు డబ్బు తీసుకెళ్లాడని ప్రకాష్‌కు అర్థమైంది. ప్రకాష్ ఆ కుటుంబాన్ని అరెస్ట్‌చేసి ఇంటరాగేట్ చెయ్యమని ఆజ్ఞాపించాడు.

❋ టి.వి.లో ప్రోగ్రాం వస్తుంది. ముసుగు హంతకుడు ప్రజల గుండెల్లో హీరోగా నిలచాడని ప్రజలందరూ అతన్ని తమ గుండెలపై (వస్త్రాలపై) ముద్రించుకుని తిరుగుతున్నారని చూపించారు.

- ⋆ ముసుగు హంతకుడు డాక్టర్‌ని హత్యచేసి పాతికలక్షలు తీసుకొని వాటిని ఒక కుటుంబానికి అందించాడనీ, వారు ఆ డాక్టరువల్ల నష్టపోయిన కుటుంబమని తెలిపారు.
- ⋆ డాక్టర్ రఘురాం కొన్నేళ్ళ క్రింద తనవద్దకు అర్థరాత్రి ప్రసవ వేదనతో వచ్చిన నిండుచూలాలిని త్రాగిన మైకంలో చెరచి చంపేశాడనీ, దానిని ప్రసవంరాక చనిపోయినట్లు చిత్రీకరించాడని మీడియా తెలిపింది.
- ⋆ ఎసిపి ప్రకాష్ ముసుగు మనిషిని త్వరలోనే పట్టుకుంటానని హామీ ఇచ్చారని ప్రసారం చేశారు.
- ⋆ ప్రజలు ముసుగుమనిషి దొరకకూడదని పూజలు చేశారు.
- ⋆ స్త్రీలు అతడు సమాజంలో ఉండడంవల్ల తాము స్వతంత్రంగా, స్వేచ్ఛగా తిరుగుతున్నామని చెప్పారు.
- ⋆ సర్వే ప్రకారం ముసుగువ్యక్తి వెలుగులోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రతి మగాడూ స్త్రీపట్ల చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.

❋ వర్మ రాజమండ్రి కాలేజ్‌కివచ్చి ప్రిన్సిపాల్‌ని బెదిరించగా ప్రసాదరావు హైదరాబాద్ డిప్యూటేషన్‌పై వెళ్లాడని తెలిసింది.

- ⋆ వర్మ ఆ క్రోధంతో అతని కొడుకు రాహుల్‌తో 'నీ రెండుకాళ్ళు నరికి నిన్ను చంపడానికి ప్రయత్నించిన వాడిని వదలిపెట్టను. ఇది వాడి మామ ఫోటో. వీడు దొరికితే నీకు ఈ గతి కల్పించినవాడు నాకు చిక్కుతాడు. నేను వాడిని నీ కళ్ళ ముందే చంపుతాను'. అంటూ అరిచాడు.

❋ ప్రియ, విక్రమ్‌లు వర్మ వివరాలు తెలుసుకోవడానికి అతని మనుషులు ఉండే ప్రదేశానికి వెళ్లారు.

- ⋆ ప్రియను ఆరోజు వీడియో రికార్డు చేస్తుండగా చూసిన వ్యక్తి ఆమెని గుర్తుపట్టి వెంటనే వర్మకు ఫోన్‌చేసి ప్రియ దొరికిందని అన్నాడు.

❋ వర్మ తాను ఆల్‌రడీ హైదరాబాద్‌లోనే ఉన్నానని, ఐదునిమిషాల్లో అక్కడ ఉంటానని అన్నాడు.

* వర్మ అన్నట్లే ఐదునిమిషాల్లో అక్కడికి వచ్చి ప్రియను చంపడానికి మనుషుల్ని పంపాడు.
* ఆ ప్రక్కనే ఉన్న విక్రమ్‌ని చూడగానే వారంతా పారిపోయి గట్టిగా అరుస్తూ వాడే తన కొడుకు రాహుల్ ఆ పరిస్థితికి కారణమని అన్నారు.
* అది తెలుసుకున్న వర్మ విక్రమ్‌ని చంపాలని అనుకున్నాడు. తాను వెదుకుతున్న వ్యక్తి తనకే ఎదురైనందుకు అతడు ఆనందపడ్డాడు.

❁ విక్రమ్ రాహుల్‌ని చూడగానే తాను చంపాననుకుంటున్న వ్యక్తి బ్రతికే ఉన్నందుకు కోపంతో వాడిని వెంటనే చంపాలని రగిలిపోయాడు. అతనికి రాహుల్‌ని చూడగానే సంధ్యపట్ల వాడు చేసిన అన్యాయం గుర్తొచ్చింది.

❁ విక్రమ్, వర్మలు ఒకరిపై ఒకరు పగతీర్చుకోవాలనుకొనేలోపే అక్కడికి పోలీసులు వచ్చారు. వారు వర్మను అరెస్ట్ చేశారు.

* టివి 25 ఎండీ కారుదిగి ప్రియను క్షమించమని అడిగి తమ ఛీఫ్ రిపోర్టర్ చేసిన నేరం అతనికి తెలిసిందని అందుకే వాడిని పోలీసులకి పట్టించి ఆమె ఎంతో కష్టపడి సంపాదించిన సమాచారం పోలీసులకు అందజేశానని అన్నాడు.
* పోలీసులు వర్మను, అతని కొడుకుని, అతని మనుషుల్ని అరెస్ట్ చేసి లాక్కొని పోయారు.
* చేతిలోకి వచ్చిన అవకాశం మిస్ అయ్యినందుకు వర్మ, విక్రమ్‌లు ఇద్దరూ బాధపడ్డారు.

❁ పోలీసులు ఎంత క్రూరంగా హింసించినాసరే విక్రమ్ నుంచి సాయంపొందిన ఆ కుటుంబం అతనెలా ఉంటాడో చెప్పలేదు.

* వారు ఎన్నిసార్లు అడిగినా ఆ మనుసుగుమనిషి ఎవరంటే దేవుణ్నే చూపించారు.
* ఆ వ్యక్తి బ్రతికిఉంటే ఎంతోమంది ఆడపిల్లల బ్రతుకులు బాగుంటాయనీ తమ ప్రాణాలు తీసినాసరే అతని వివరాలు చెప్పేదిలేదని తేల్చి చెప్పేశారు.
* ప్రకాష్ చేసేది లేక వారిని విడిచిపెట్టేశాడు.

❋ టి.విలో 'ముసుగుమనిషిని పట్టిస్తే 50 లక్షల బహుమానం ప్రకటించింది పోలీస్ వ్యవస్థ' అనే కథనం ప్రసారం అవుతుంది.

- ⋆ ప్రజలందరూ అతడు దొరకకూడదని పూజలు చేస్తున్నారని, కొంతమంది అతనికి బదులుగా తామే ముసుగు మనుషులుగా శిక్ష అనుభవించడానికి సిద్ధపడుతున్నారని తెలిపారు.
- ⋆ మొత్తం మీద ముసుగుమనిషి వల్ల రాష్ట్రంలో స్త్రీల పరిస్థితి ఉన్నతస్థాయికి చేరిందని టి.వి.లో తెలిపారు.

❋ విక్రమ్ అదంతా చూసి ఒక నిర్ణయానికి వచ్చాడు. ఎలాగూ రాష్ట్ర పరిస్థితులు చక్కబడ్డాయి. కావున తాను ఏదోఒకరోజు చట్టానికి లొంగిపోకతప్పదు కావున ఇప్పుడే అతడు లొంగిపోయి వర్మ, అతని కొడుకుల్ని చంపి అతని చివరి కోరిక నెరవేర్చుకోవాలని భావించాడు.

- ⋆ తనను ప్రజలంతా దేవునిలా కొలుస్తున్నారు కావున తన జన్మకు అదే చాలని భావించాడు.
- ⋆ విక్రమ్ తన ఆలోచనను ప్రియకు చెప్పి లొంగిపోవడానికి ప్రకాష్ వద్దకు వెళ్ళాడు.

❋ విక్రమ్ తానే ఆ ముసుగుమనిషినని చెప్తే ప్రకాష్ నవ్వి తాను కూడా అతనికి అభిమానిగా మారి శిక్ష అనుభవించాలని వచ్చాడని అన్నాడు.

- ⋆ విక్రమ్ కాదని చెప్పి అతన్ని ప్రక్కకు తీసుకెళ్లి జరిగిన విషయం చెప్పాడు. తన చెల్లెలిపట్ల జరిగిన అన్యాయానికి ప్రకాష్ రగిలిపోయాడు.

❋ విక్రమ్ ప్రకాష్‌ని తనకొక సాయం చెయ్యమన్నాడు. ప్రకాష్ సరేనన్నాడు.

- ⋆ విక్రమ్ ప్రకాష్‌తో అతన్ని వర్మఉన్న జైల్‌లోకి పంపించమని, తాను ఉరిశిక్షతో చనిపోయిన తర్వాత అతడు ముసుగుమనిషి కాదని, ముసుగుమనిషి సమాజం లోనే తిరుగుతున్నాడని ప్రజలలో ఆ భయం మిగల్చమని కోరాడు. విక్రమ్ ముసుగు మనిషి అని తెలుసుకొని ప్రజలంతా అతనికి నీరాజనం పలికారు.
- ⋆ విక్రమ్‌ని కోర్టుకు తరలించారు. న్యాయమూర్తి అతను చెప్పుకోవాల్సిందేమైనా ఉందా అని ప్రశ్నించాడు.

* విక్రమ్ ఆ సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న అరాచకాలను గుర్తు చేశాడు.
* చట్టం కఠినంగా శిక్షలు విధించకపోవడం వలనే నేరాలు తగ్గడం లేదన్నాడు.
* స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ళయినా స్త్రీ స్వతంత్రంగా నడవడానికి భయపడాల్సిన దుస్థితి ఇంకా పెరుగుతుందన్నాడు.
* కామంతో స్త్రీని చూసే ప్రతి పురుషుడినీ క్రూరంగా శిక్షించాలన్నాడు.
* కామంతో చూసే కళ్ళను, కామంతో ముట్టుకొనే చేతులను, కామంతో హింసించే పళ్ళను, పెదవులను, కామంతో చెలరేగే పురుషాంగమును నరికి వేయాలన్నాడు.
* మానానికి ప్రతిగా ప్రాణాన్ని తీయాలన్నాడు.
* అప్పుడే ఈ నేరాలన్నీ సమసిపోతాయని అన్నాడు.
* విక్రమ్ మాటల్ని టి.వి.ల ద్వారా ప్రత్యక్షంగా చూస్తున్న ప్రజలంతా అతనికి జోహార్లు పలికారు.
* న్యాయమూర్తి తనకు ఇష్టంలేకపోయినా తప్పక బాధపడుతూ ఆ హత్యలన్నీ తానే చేశాడని ఒప్పుకున్న విక్రమ్‌కు ఉరిశిక్ష విధించాడు. విక్రమ్ ఉరికి ప్రజలంతా నిరసనలు తెలిపారు.

❋ విక్రమ్ జైలులో వర్మ, అతని కొడుకు రాహుల్‌ను చంపేశాడు. ఇప్పుడు అతడు చనిపోవడానికి సిద్ధంగా ఉన్నాడు.

❋ విక్రమ్‌కు ఉరితీసేరోజు....

* ఉరి తాడు బిగించే సమయానికి ఒకవ్యక్తి పరుగుపరుగున వచ్చి రాష్ట్రపతి ఇచ్చిన క్షమాభిక్ష పత్రం తెచ్చాడు.
* విక్రమ్ అతని దృష్టిలో తాను చేసింది తప్పుకాదనీ కావున అతనికి క్షమాభిక్ష అవసరం లేదనీ, చట్టం దృష్టిలో అతను చేసింది నేరం కావున చట్టప్రకారం అతన్ని ఉరితీసెయ్యమన్నాడు.

❋ అంతలో అక్కడికి రాష్ట్రపతి స్వయంగా వచ్చారు.

- ⋆ విక్రమ్‌ని తాను చేసిన పనికి అభినందించారు. అతడు చేసింది చట్టపరంగా తప్పే అయినా పోలీసు వ్యవస్థ చేయలేని పనిని అతడు చేశాడని మెచ్చుకున్నారు.
- ⋆ విక్రమ్‌తో అది తాను పెట్టిన క్షమాభిక్ష అనుకోవద్దనీ, అది భిక్షే అయితే ఆయన విక్రమ్‌ని వెదుక్కుంటూ అక్కడికిరావాల్సిన పని ఉండేది కాదన్నాడు.
- ⋆ రాష్ట్రపతి విక్రమ్‌ను ఉరినుంచి విడిపించి అతనికి తననే నమ్ముకుని ఉన్న అశేష ప్రజానీకాన్ని చూపించాడు. ఆ జన సాగరాన్ని చూసిన విక్రమ్ మనసు కరిగిపోయింది. అతడు ప్రజల ఆరాధ్య దేవునిగా మారినందుకు కన్నీటి భాష్పాలు చిందించాడు. అతనికోసం ఢిల్లీ వరకూ వెళ్లి రాష్ట్రపతికి ఆ సంఘటన తీవ్రతను తెలియజేసిన ఆ ప్రజలకు చేతులెత్తి నమస్కరించాడు.
- ⋆ ప్రకాష్, గౌతమి, ప్రసాదరావుల కోరిక ప్రకారం విక్రమ్ ప్రియను పెళ్లి చేసుకున్నాడు.

❃ ప్రియ ఉదయం కాఫీతో పాటు విక్రమ్‌కి ముంబైలో బాలికపై అత్యాచారం జరిగిన ఘటన వ్రాయబడిన న్యూస్ పేపర్ ఇచ్చింది.

- ⋆ విక్రమ్ మళ్లీ ముసుగు మనిషిగా మారాడు.

The Story never ends....



మిస్టరీ

- The story of revenge...

“రేయ్ మావా, ఏం ఫిగర్‌రా!” అంటూ నలుగురు ఆకతాయి కుర్రాళ్ళు జానకి వెనుక నడుస్తున్నారు. వారు తనను ఏమైనా చేస్తారనే భయంతో జానకి తన నడక వేగాన్ని మరింత పెంచి తన గమ్యం వైపు సాగుతోంది. ఆమె మనసులో భయం క్షణ క్షణానికీ ఎక్కువవసాగింది. “హేపాప నీ ఏజ్ ఎంత? పదహారేమో రా. లేదెహే పన్నెండే! బాగా...” అంటూ కామెంట్ చేస్తున్న వారి మాటలకు జానకికి వారిని చెప్పుతీసుకొని కొట్టాలన్నంత కోపం వచ్చింది. కానీ ఆమెకి అంత ధైర్యం లేదు. పైగా తన కుటుంబ పరిస్థితులవల్ల తాను అలా చెయ్యలేదు. తనను కొందరు కుర్రాళ్ళు అలా ప్రతిరోజూ ఏడ్పిస్తున్నారని తన తండ్రి జానకిరామయ్యకు తెలిస్తే ఆయన వెంటనే ఆమెని కాలేజ్ మాన్పించేస్తాడు. దానివల్ల తన చదువు అర్థాంతరంగా ముగిసిపోతుంది. తాను ఎలాగైనాసరే డిగ్రీ పూర్తిచేసి ‘లా’ చదివి లాయర్ కావాలన్నది తన జీవిత ఆశయం. దానికోసం ఎన్ని కష్టాలనైనాసరే ఎదుర్కొని తన లక్ష్యం సాధించాలనేది తన ప్రగాఢ నిర్ణయం. అందువల్ల వారు ఆమెని ఎంతగా ఇబ్బంది పెడుతున్నా సరే కుక్కలు మొరుగుతున్నాయని భావించి అక్కడినుంచి వెళ్లిపోసాగింది.

ఎప్పటిలాగే వారు ఒక అరకిలోమీటరు వరకూ ఆమెని అనుసరించి ఆ తర్వాత ఎవరిదారిన వారు పోయారు. అది కోరుకొండ బస్‌స్టాప్. జానకి తన ఇంటివద్ద నుంచి బస్టాప్‌కు రావాలంటే కిలోమీటరు దూరంపైగా నడవాల్సి వుంది. ఈ ప్రయాణంలో ఆమె ప్రతిరోజూ మధ్యలో ఆ ఆకతాయి కుర్రాళ్ళ వెకిలి చేష్టలు సహించాల్సి వస్తుంది. వారు వుండే ఆ ప్రదేశానికి చేరుకొనేటపుడు ఆమె ఎంత భయపడుతూ, ఇబ్బందిపడుతూ ఉంటుందో అంతే రీతిలో దానికి వ్యతిరేకంగా ప్రవీణ్ కలిసినపుడు ఎంతో ఆనందంగా నిర్భయంగా ఫీలవుతుంది. ప్రవీణ్ తన కంప్యూటర్ క్లాస్‌మేట్. వారు ఒక కంప్యూటర్ ఇనిస్టిట్యూట్‌లో గత వారం రోజులుగా యానిమేషన్ కోర్సు నేర్చుకుంటున్నారు. ప్రవీణ్ ఆమెకంటే అయిదేళ్ళు పెద్దవాడు. అతను అప్పటికే డిగ్రీ పూర్తిచేసి ఉద్యోగ వేటలో ఉన్నాడు. ప్రవీణ్ కలిసాడంటే ఆమెకి కొండంత ధైర్యం. అతను ఆమె ప్రక్కన ఉన్నంతసేపూ ఆమె నిర్భయంగా ఉంటుంది. ప్రవీణ్ ఆమెని ఎన్నోసార్లు ఆ ఆకతాయి కుర్రాళ్ళు నుంచి కాపాడాడు.

అందుకే అతనంటే ఆమెకి అపారమైన గౌరవం, ఆ కుర్రాళ్ళకి ప్రవీణ్ అంటే కాస్త భయం.

జానకి తన కాలేజ్ ముగించుకొని ఇంటికి తిరిగివస్తూవుంది. ఆ రోజు ఉదయమే ఆ కుర్రాళ్ళు తనని వేధించిన విషయం జానకి ప్రవీణ్‌కి చెప్పింది. అతడు ఆ రోజు సాయంత్రం ఆమెతోపాటు తన ఇంటివరకూ వచ్చి వారి సంగతి చూస్తానని చెప్పాడు. జానకి, ప్రవీణ్‌లు ఒకరిప్రక్క ఒకరు నిలబడి ఏదోమాట్లాడు కుంటూ వస్తున్నారు. వారి అడుగులు మూడు నిమిషాల తర్వాత ఆ ఆకతాయి కుర్రాళ్లు ఉండే ప్రదేశానికి చేరుకున్నాయి. వాళ్ళు ప్రవీణ్‌తో కలసి నడుస్తూ వస్తున్న జానకిని చూశారు. ప్రవీణ్ కనీసం వారివైపు కూడా చూడలేదు. అతడు తన పాకెట్‌లో ఉన్న సెల్‌ఫోన్‌ను బయటికి తీస్తున్నాడు. ఇంతలో ఆ కుర్రాళ్ళు వీరిని చూసి భయంతో పరిగెత్తుకుంటూ క్రింద మీద పడుతూ అక్కడి నుంచి పారిపోయారు. అది చూసిన జానకి ఎంతో ఆశ్చర్యపోయింది. ఆ ఉదయం తాను ప్రవీణ్‌కి విషయం చెప్పిన తర్వాత బహుశా అతను వారికి ఏదోరకంగా బుద్ధిచెప్పిఉంటాడనీ అందుకే వారు అతన్ని చూడగానే అలా భయపడుతూ అక్కడి నుంచి పారిపోయి ఉంటారని ఆమె భావించింది. ప్రవీణ్ ఆమెని తన ఇంటివద్ద దిగబెట్టాడు. జానకి ప్రవీణ్‌కి ఒక విషయం చెప్పాలనీ ఆ మరుసటిరోజు ఉదయం తనను కలవమని ఆమె అతనికి చెప్పి సిగ్గు పడుతూ తన ఇంట్లోకి వెళ్ళిపోయింది. జానకి మాటలువిన్న ప్రవీణ్‌కి చాలా ఆనందం కల్గింది. బహుశా తాను ఊహిస్తున్నట్లు జానకి చెప్పబోతుందేమోనని అనుకున్నాడు. తన కోరిక నెరవేరబోతున్నందుకు అతడు ఎంతగానో ఆనందపడ్డాడు. జానకి ఆ సమయంలో తన తండ్రి ఇంట్లో ఉండడనే ధైర్యంతో ప్రవీణ్‌ను తనింటి వరకూ తీసుకెళ్లింది. కానీ తన ఆలోచన తారుమారైంది. ఆమె సిగ్గుపడుతూ ఇంట్లోకి వెళ్తూ ఎదురుగా నిలబడి తననే చూస్తూఉన్న తన తండ్రి జానకిరామయ్యను చూసింది. ఆయన పెద్దగా చదువుకోలేదు. పైగా అప్పటికే తాను ప్రేమ వ్యవహారాల్లో చాలా నష్టపోయి ఉన్నాడు. అతనికి ప్రేమ మీద ఏ మాత్రం నమ్మకంలేదు. పైగా అతనికి ప్రేమికులంటే తీవ్రమైన ద్వేషం. జానకి ప్రవర్తనను చూసిన ఆమెతండ్రికి పట్టరాని కోపం వచ్చింది. వెంటనే ఆమె చెంప చెల్లుమనిపించాడు. "నువ్వు కూడా ఇలాంటి పని చేస్తావని తెలిస్తే నిన్ను ఇంతదాకా రానిచ్చేవాడినే కాదే దౌర్భాగ్యురాలా! నన్నింత

మోసం చేస్తావా? బుద్ధిగా చదువుకుంటానని చెప్పి నువ్వు చేసే నిర్వాకం ఇదా? నీ అక్క లేచిపోయి వారం రోజులైనా కాలేదు. మళ్లీ నువ్వు తయారయ్యావ్." అంటూ ఆమెపై చిందులేసాడు. అది చూసిన జానకి సమాధానం చెప్పలేదు. ఆయన తిడు తుంది తనని కాదన్నట్లు మౌనంగా తన రూంలోకి వెళ్లిపోయింది.

జానకి చేసిన పనికి ఆమె తండ్రి ఎంతగానో కుమిలిపోయాడు. అప్పటికే జానకి అక్క ఊర్మిలను తలచుకొని ఎంతో బాధపడుతున్న ఆయన్ని ఈ సంఘటన మరింత క్రుంగదీసింది. ఏం చెయ్యాలో తోచని అభాగ్య స్థితిలో ఆయన కుర్చీలో జీవచ్ఛవంలా కూర్చుండిపోయాడు. ఆయనకు ఊర్మిల చేసిన పని తన కళ్ళముందు కదులుతూ ఉంది. సరిగ్గా నాలుగు రోజుల క్రితం. సోమవారం రోజు. "అమ్మా ఊర్మిలా, లెగరా టైమ్ 8 అయ్యింది. లెగమ్మా" అంటూ తన గదిలోకి వెళ్ళిన జానకిరామయ్యగారికి సమాధానం రాలేదు. "చూడు. చెల్లి నీ కంటే ముందే లేచింది. నువ్వు ఇంతసేపు పడుకుంటావా? లే తల్లీ లెగు" అంటూ మంచంమీద పడుకుని ఉన్న ఊర్మిలను తన తండ్రి లేపడానికి ప్రయత్నించాడు. మంచంమీద మనిషి రూపంలో తలగడలపై కప్పి ఉన్న దుప్పటిని చూసి అతను ఆశ్చర్యపోయాడు. ఆ ప్రక్కన పడివున్న ఒక ఉత్తరం చూశాడు. జానకి రామయ్య భార్య 'ఊర్మిల' ఇద్దరు కవలలకు జన్మనిచ్చి వెంటనే చనిపోయింది. ఆయన వారిద్దరికీ ఊర్మిల, జానకి అని ఆ దంపతుల పేర్లే పెట్టుకొని ఇరవై సంవత్సరాలుగా కంటిపాపలవలే పెంచు కున్నాడు. ఆయన తన కుమార్తెలపై ఎన్నో ఆశలు పెట్టుకున్నాడు. వారిలో ఒకర్ని పోలీస్ ఆఫీసర్‌గా మరొకర్ని లాయరుగా చూడాలనేది అతని చిరకాల వాంఛ.

మంచంమీద ఊర్మిల లేకపోవడం గమనించిన ఆయన ప్రక్కన పడిఉన్న ఉత్తరం చూడగానే కాస్త భయపడ్డాడు. ఆయన ఆ ఉత్తరం తెరిచి పూర్తిగా చదివాడు. ఊర్మిల తాను 'కుమార్' అనే వ్యక్తిని ప్రేమించినట్లు అతనిని పెళ్లిచేసుకోవడం కోసం ఇంట్లోంచి వెళ్ళిపోతున్నట్లు దానిలో వ్రాసి వుంది. ఆ ఉత్తరం చదివిన ఆయ నకు ఒక్కసారిగా గుండెపగిలిపోయింది. ఆ పరిస్థితుల్లో ఏం చెయ్యాలో ఆయనకి తోచలేదు. ఒక్కసారిగా నిలబడ్డవ్యక్తి నిలబడ్డచోటే కుప్పకూలిపోయాడు. ఎన్నో ఆశలతో పెంచి పెద్దచేసిన తన కూతురు అలా చెయ్యడంతో ఆయన భరించలేక పోయాడు. తన భార్యపేరు కావడంతో ఆయనకు జానకి కంటే ఊర్మిలపై కొంచెం

ప్రేమ ఎక్కువ. అలాంటి ఊర్మిల ఇలా చెయ్యడంతో ఆయన సహించలేకపోయాడు. చాలాసేపటికి తేరుకొన్నాడు. ఈలోపే ఆయన్ని చూసి జానకి కంగారుపడడం, చుట్టుప్రక్కల వారు గుమిగూడడంతో విషయం అందరికీ తెలిసిపోయింది. దానితో పరువుపోయిందని భావించిన ఆయన "ఈరోజు నుంచి నాకు ఒకే కూతురు. నా పెద్దకూతురు ఈ రోజే చచ్చింది" అంటూ ఏడ్వసాగాడు. అప్పటి నుంచి తమని ఎంతో అల్లారుముద్దుగా పెంచిన తమ తండ్రి పూర్తిగా భిన్నంగా మారిపోయాడు. చిన్న కూతురికి తాను ఇచ్చిన స్వేచ్ఛను నిర్బంధించి ఆమెను కట్టుదిట్టాల్లో పెట్టాడు. ఆమె ఎంతో ప్రాధేయపడగా తన చదువు పూర్తి చెయ్యడానికి అంగీకరించాడు. అలాంటి పరిస్థితుల్లో జానకి చేసిన పనికి ఆయనకేంచెయ్యాలో తోచలేదు. ఆ రాత్రి మొత్తం ఆయన దిగులుతో కూడిన భయంతో నిద్రపోలేదు.

రాత్రంతా ఆలోచించిన జానకిరామయ్య ఒక నిర్ణయానికి వచ్చాడు. కనీసం ఈ కూతురైనా ఆయనకు దూరంకాకుండా ఉండాలంటే ఆమెని తనకు నచ్చిన వ్యక్తికిచ్చి పెళ్లిచేయడమే సమంజసమనే నిశ్చయానికి వచ్చాడు. ఉదయమే జానకి గదిలోనికి ఆ విషయం చెప్పడానికి వెళ్లాడు. ఆమె గదిలోలేదు. ఎంత వెదికినాసరే ఆ చుట్టుప్రక్కల ఎక్కడా ఆమె కన్పించలేదు. ఈ పనితో ఆయన మరింత క్రుంగి పోయాడు. ఆమెకోసం వెదకడానికి పూనుకున్నాడు. అతనికి తెలిసిన వారందరి ఇళ్లకూ వెళ్లి ఆరా తీయసాగాడు. జానకి స్నేహితులందరినీ ప్రశ్నించాడు. ఆయన ఎంత వెదికినా ఆచూకీ తెలియలేదు.

జానకి ఆ ముందురోజు సాయంత్రం ఒక వ్యక్తితో కలిసి ఇంటికి వచ్చిన విషయం ఆయనకు ఆలస్యంగా గుర్తొచ్చింది. వెంటనే అతని గుర్తులు చెప్పి జానకి స్నేహితులను వివరాలు చెప్పమని ప్రాధేయపడ్డాడు. వారిలో ఒకామె అతను జానకి క్లాస్‌మేట్ కాదనీ తనకు కంప్యూటర్‌క్లాస్‌లో పరిచయమయ్యాడనీ ఆమె కూడా ఆక్లాస్‌కి వెళ్లడం వల్ల తనకి వివరాలు తెలుసని చెప్పింది. వెంటనే వారిరువురూ అతని ఇంటికి వెళ్లారు. ప్రవీణ్ అప్పటికే ఫ్రెండ్‌ని కలసివస్తానని చెప్పి ఎక్కడికో వెళ్లి చాలాసేపయ్యిందని అతని తల్లి చెప్పింది. బహుశా జానకి, ప్రవీణ్‌లు పెళ్లి చేసుకోవడానికై ఏ గుడికో లేక రిజిస్ట్రార్ ఆఫీస్‌కో వెళ్లి ఉంటారని భావించి చుట్టు ప్రక్కల అన్ని దేవాలయాలూ మరియు రిజిస్ట్రార్ ఆఫీస్‌లూ వెదికారు. కానీ వారి

ఆచూకీ ఎక్కడా దొరకలేదు. తిరిగి తిరిగి, ప్రయత్నించి ప్రయత్నించి అలసిపోయిన ఆయనకు ఎడారిలో ఒయాసిస్‌వలే ఒక చిన్న ఆచూకీ తెలిసింది. ప్రవీణ్ మరియు జానకిలు ఒక గంటక్రితం తన ఆటోలోనే అక్కడికి పది కి.మీ.ల దూరంలో ఉన్న ఒక నిర్మానుష్య ప్రదేశానికి వెళ్లారని తానే స్వయంగా వారిని అక్కడ దించి వచ్చాననీ ఒక ఆటో డ్రైవర్ తెలిపాడు. అది విన్న జానకిరామయ్య గుండె పగిలిపోయింది. జానకిని ఎలాగైనా కలవాలనీ ఆమెకు తన అంగీకారం తెలపాలనీ ఆయన వెంటనే అక్కడికి అదే ఆటోలో వెళ్లాడు.

ఆ ప్రదేశానికి చేరుకున్న జానకిరామయ్య ఆయన కళ్ళను ఆయనే నమ్మలేక పోయాడు. అసలు అక్కడ ఏం జరిగిందో ఆయనకు ఏమాత్రం తెలియలేదు. ఆ ప్రదేశంలో ప్రవీణ్ శవం, చుట్టూ పోలీసులు ఉన్నారు. జానకి అతన్ని చంపిందనీ అందుకే ఆమెను అరెస్టు చేస్తున్నామని పోలీసులు చెప్పారు. జానకి మాత్రం తనకు ఏ పాపం తెలియదనీ, అదెలా జరిగిందో తనకు ఏమాత్రం తెలియడంలేదనీ తాను ఆ హత్య చెయ్యలేదనీ ఎన్నోసార్లు చెప్పింది. కానీ జానకి హత్య చేస్తుండగా తాను కళ్లారా చూశానంటూ ఒక పశువుల కాపరి వాంగ్మూలం ఇచ్చాడు. జరుగుతున్న కథంతా చూస్తున్న జానకిరామయ్యకు ఏమాత్రం అర్థం కాలేదు. తాను ప్రేమించిన ప్రవీణ్‌ని తానే ఎందుకు చంపుతుందని ఆయన అనుకున్నారు. పోలీసులు బహుశా అతడు ఆమెని బలవంతం చెయ్యబోతుంటే చంపి ఉండవచ్చనీ, భయపడి నిజం ఒప్పుకోవడం లేదనీ మీడియాకు తెలియజేశారు. ఏదేమైనా ఆమెని ఇంటరాగేట్ చేసి సాక్ష్యాధారాలను పరిశీలించిన మీదట ఏం జరిగిందో చెప్పగలమని పోలీసులు తెలిపారు.

జానకి తనతండ్రిని చూసి ఏడుస్తూవుంది. పోలీసులు ఆమెని దగ్గరలోని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. జానకిరామయ్యగారు బెయిల్‌కోసం ప్రయత్నించగా ఇవ్వడం కుదరదనీ ఆ మరుసటిరోజే ఆమెని కోర్టులో హాజరుపరుస్తారనీ ఆ తరువాత కోర్టు అనుమతిమేరకు బెయిల్ మంజూరుచేసే అవకాశముందనీ పోలీసులు ఆయనకు తెలిపారు. మరునాడు ఉదయం జానకిని కోర్టులో హాజరుపరిచారు. హత్యా అభియోగ నేరంక్రింద ఆమెని విచారించసాగారు. తాను మాత్రం ఏ పాపం యెరుగనని చెబుతూనే వుంది. ఆ హత్యకు ప్రత్యక్షసాక్షి అయిన ఆ పశువుల కాపరిని

విచారించడానికి పిలిచారు. ఆ వ్యక్తి ఆ రోజు తన పశువులను మేపుతూ ఉండగా, జరిగిన ధారుణాన్ని కళ్ళారా చూశాననీ ఆ సంఘటన అతన్ని ఎంతో కలవరపెట్టిందనీ దానిని వివరించసాగాడు.

ఆ రోజు ఆ పశువుల కాపరి తన గేదెలను ఆ హత్యజరిగిన మైదానంలో మేపుతున్నాడు. అతనికి దాదాపు కనుచూపుమేరలో ఒక ఆటోవచ్చి ఆగింది. దానిలో నుంచి ఇద్దరు వ్యక్తులు దిగారు. వారే ప్రవీణ్ మరియు జానకిలు. వారు అక్కడ దిగగానే ఆ ఆటో అక్కడి నుంచి వెళ్లిపోయింది. వారిద్దరూ ఐదు నిమిషాలపాటు ఏదో మాట్లాడుకున్నారు. అక్కడ ఏం జరగబోతుందోనని ఆ కాపరి వారినే పరిశీలిస్తున్నాడు. అకస్మాత్తుగా ప్రవీణ్ భయపడుతూ “వద్దు, నన్నుచంపద్దు, వద్దు” అంటూ అరవడం మొదలుపెట్టాడు. జానకి తన ప్రక్కనే ఉన్న ఒక పదునైన కర్రను తీసుకుని అతనివైపే చూస్తుంది. “వద్దు, దయచేసి నన్ను వదిలెయ్యి. నన్ను నువ్వు మనసారా ప్రేమించావు. నన్ను నువ్వు చంపకూడదు. ప్లీజ్ విడిచిపెట్టు.” అంటూ ప్రవీణ్ భయపడసాగాడు. కానీ ఆమె అతని మాటల్ని వినిపించుకోకుండా తన చేతిలోని ఆ పదునైన కర్రను అతని గుండెల్లో దింపింది. అతడు ఆమెని అడ్డగించడానికి ఎంతో ప్రయత్నించాడు కానీ విఫలమయ్యాడు. చివరికి ఆ నిర్మానుష్య ప్రాంతంలో గిలగిలా కొట్టుకుంటూ ప్రవీణ్ తన ప్రాణాలు విడిచిపెట్టాడు. అంటూ ముగించిన ఆ పశువుల కాపరి లాయర్ ఏదో చెప్పబోతుండగా మరల కలుగజేసుకుని “ఇలా చెప్పకపోతే ఆ కేసు నామీదెడతానని పోలీసులు బెదిరించారండీ. అందుకే ఇలా చెప్పాను. దయచేసి పోలీసుల నుంచి నన్ను కాపాడండి” అని అన్నాడు. అది విన్న లాయర్, పోలీసులు, జడ్జి మరియు అక్కడ ఉన్నవారంతా ఒక్కసారిగా ఆశ్చర్యపడ్డారు. కానీ కేవలం అతని సాక్ష్యం ఆధారంగా మాత్రమే కేసు నిర్థారించ లేమనీ, కావున వేలిముద్రలను పరిశీలించవలసిందిగా సంబంధిత విభాగానికి ఆ ఘటనాస్థలంలో అతని శరీరంలో గుచ్చుకొని ఉన్న ఆ పదునైన కర్రను అప్పగించింది కోర్టు. కోర్టును వారం రోజుల పాటు వాయిదా వెయ్యడం జరిగింది. ఆ వారం రోజులూ జానకిని తన ఇంట్లోనే పోలీసుల నిర్బంధంలోఉండవలసిందిగా కోర్టు ఆదేశించింది.

వారం రోజులు గడిచాయి. కోర్టులో కేసు ఫైనల్ హియరింగ్‌కు వచ్చింది. వేలిముద్రల విభాగం నుంచి పత్రాలు కూడా సమర్పించబడ్డాయి. దాని ప్రకారం

ఆ కత్రపై ఉన్న వేలిముద్రలు, జానకి వేలి ముద్రలూ ఒకటికాదు. అంటే జానకి ఆ హత్య చెయ్యలేదని కోర్టు నమ్మింది. ఆమెను నిరపరాధిగా భావించి విడుదలచేసింది. కాగా ప్రవీణ్ శరీరంలో గుచ్చబడిన ఆ కత్రపై ఐదురకాల వేలిముద్రలు దొరికాయి. వాటిలో ఒక రకం ప్రవీణ్‌వే కాగా మిగిలినవి వేరొక నలుగురు వ్యక్తులవి. వారు ఎవరో తెలుసుకోవలసిందిగా కోర్టు పోలీసుశాఖను ఆజ్ఞాపించింది. పోలీసులు ఆ హంతకుల వేటలో కొనసాగుతున్నారు. వివరాలన్నీ సేకరించి పోలీసులు క్షుణ్ణంగా ఇన్వెస్టిగేషన్ చేయగా ఆ వేలిముద్రలు ప్రవీణ్ క్లోజ్ ఫ్రెండ్స్‌వి. అక్కడ మరొక ఆశ్చర్యకర సంఘటనేమిటనగా ఆ నలుగురూ కూడా ప్రవీణ్ హత్య జరిగిన ఆ ముందురోజే ధారుణంగా హత్య చేయబడ్డారు. వివరాలలోకెళ్తే వారు నలుగురూ చంపబడినరోజు సాయంత్రం వారు జానకిని ఏడిపించడానికి వచ్చి అక్కడి నుంచి ఎంతో భయంతో వారి వారి ఇళ్ళకు పారిపోయారనీ, తరువాత ఇంట్లోనే ప్రతీ ఒక్కరూ ధారుణంగా చంపబడ్డారని తెలిసింది. పోలీసులు ఎంత ప్రయత్నించినా మిస్టరీ వీడడంలేదు. వారు చంపబడిన ఆ నలుగురి కేసులూ క్షుణ్ణంగా దర్యాప్తు చేశారు. అక్కడ వారి హత్యలకై వాడిన వివిధ ఆయుధాలపై ప్రవీణ్ వేలి ముద్రలుండ డం మరొక విశేషం. దానితో పిచ్చెక్కిన పోలీసులు కేసును సగంలోనే వదలిపెట్టి వారి ఇతర కార్యక్రమాలు కొనసాగించారు.

జానకి రామయ్యగారు ఆమె ప్రేమించిన వ్యక్తి చనిపోయినందుకు జానకిని బాధపడవద్దని అనేకసార్లు వారించారు. కానీ జానకి తానసలు ప్రవీణ్‌ని ప్రేమించనే లేదని అతడు తనకు మంచి స్నేహితుడు మాత్రమేనని అన్నిసార్లూ అదే సమాధానం చెప్పింది. చివరికి ఆయన కూడా జానకి చెప్పిందే నిజమని ఆమెను అనేక ప్రశ్నలు అడిగిన తర్వాత నమ్మాడు. కానీ ఆయన ఆమెని పదే పదే అడిగిన ప్రశ్న ఆమె ప్రవీణ్‌ని ప్రేమించనపుడు అతనితో ఆ హత్యాస్థలానికి వెళ్లడం ఎందుకని. కానీ ఈ ప్రశ్నకు జానకినుంచి సమాధానం ఒక్కటే. అది తనకు ఏ మాత్రం తెలియదని. ఇలా ఈ ప్రశ్న అనేకసార్లు ఎదుర్కొన్న జానకి విసిగిపోయి తన గదిలోకి వెళ్లి మంచం మీద పడుకుంది. ఆమె నిదానంగా మగతలోనికి జారుకుంది. అక్కడ ఏం జరుగుతుందో తనకు ఏమాత్రం తెలియదు. తన గదిలో విచిత్ర శబ్దాలు విన్పిస్తు న్నాయి. గాలి తాకిడికి కిటికీ తలుపులు టపటపమని శబ్దాలు చేస్తున్నాయి. దూరం

నుంచి నక్కలు భయంకరంగా అరుస్తున్నాయి. ఆ వింత సంఘటనలతో జానకి దేహంలోంచి ఒక ఆకారం పైకి లేచింది. అదినెమ్మదిగా తలుపువైపు నడుస్తుంది. అది వెనక్కి తిరిగి జానకివైపు చూసింది. ఆ ఆకారం చూడడానికి భయంకరంగా వుంది. అది ఒక ప్రేతాత్మ. అది ఎవరోకాదు. సాక్షాత్తు జానకి అక్క ఊర్మిల ప్రేతాత్మ అది. పెళ్లికూతురిగా మారాలని ఇల్లు విడిచి వెళ్లిన ఊర్మిల ప్రేతాత్మగా ఎందుకు మారింది? అసలు ఆమెకి ఏమైంది?

ఊర్మిల తన తండ్రిని మోసంచేసి తన ప్రియుడు కుమార్‌ని పెళ్లి చేసుకోవాలనే కోరికతో ఇంటినుంచి పారిపోయి అతను చెప్పిన ప్రదేశానికి వెళ్లింది. అది జనసంచారంలేని ఒక ప్రదేశం. అక్కడ ఒక పాడుపడిపోయిన ఇల్లుతప్ప మరేమీలేదు. కుమార్ ఆమెని అక్కడికి ఎందుకు రమ్మన్నాడో తెలియని ఊర్మిల అతని రాకకోసం ఎదురు చూస్తూ వుంది. ఎంతసేపు వెయిట్ చేసినా సరే ఆ వ్యక్తి రాలేదు. ఆమె నెమ్మదిగా తన గతంలోకి జారుకుంది.

ఒకరోజు ఊర్మిల, తన చెల్లెలు జానకి కలసి కాలేజికి వెళ్తున్నారు. దారిలో ఒక స్నేహితురాలు కలవడంతో జానకిని వెళ్లిపొమ్మని చెప్పి ఊర్మిల ఆమెతో కలిసి మాట్లాడుకుంటూ నెమ్మదిగా వెనుక నడుస్తూ వుంది. ఆ క్షణంలో తనని ఎవరో తీక్షణంగా పరిశీలిస్తూ ఉన్నట్లు ఆమె గమనించింది. ఆ వ్యక్తి కొంతసేపటికి ఆమె ఎదురుగా వచ్చి అతడు ఆమెని ప్రేమిస్తున్నానని చెప్పాడు. మొదట ఆమె అంగీకరించలేదు. కానీ ఆ తర్వాత అతని ప్రేమను తెలుసుకొన్న ఊర్మిల అంగీకరించాల్సి వచ్చింది. ఆ తర్వాత ఊర్మిల ఎప్పుడూ తన చెల్లితో కలిసి కాలేజికి వెళ్లలేదు. ముందు జానకిని పంపించి, తాను కుమార్‌ని కలిసి కొంతసేపు అతనితో వుండి ఆ తరువాత కాలేజ్‌కి వెళ్లేది. జానకి అడిగితే తాను కంప్యూటర్ క్లాస్‌కి వెళ్తున్నట్లు చెప్పేది. అలా కొన్ని రోజులు గడిచాయి. ఒకరోజు జానకి తన అక్కతో మాట్లాడాలని కంప్యూటర్ క్లాస్‌కి వెళ్లింది. అక్కడ తన అక్కలేదు సరికదా నలుగురు కుర్రాళ్ళు ఆమెను అల్లరి చేశారు. జానకి జరిగిన విషయం తన అక్కకు చెప్పింది. ఊర్మిల ఆ విషయాన్ని కుమార్‌కి వివరించింది. అతడు ఆ కుర్రాళ్ళని ఊర్మిల ఎదురుగానే మందలించాడు. ఆ రోజునుంచి మరల వారెవరూ జానకి వెంటపడలేదు. ఆ సంఘటన జరిగి అప్పటికి వారం రోజులయ్యింది. ఆ ముందురోజు తమ ప్రేమ

విషయం వారి ఇంట్లో తెలిసిపోయిందనీ వెంటనే వారు పెళ్లిచేసుకోవాలని పెద్దలకు చెబితే ఇద్దరి పెద్దల తరుపు నుంచీ ఇబ్బంది ఎదుర్కోవాలనీ, కావున ఆ మరుసటిరోజు రహస్యంగా ఆ ప్రదేశానికి రావల్సిందిగా కుమార్ ఆమెకి విషయం చెప్పడంతో ఊర్మిల అక్కడికి వచ్చింది. ఆమెకు ఏదో చప్పుడు వినిపించడంతో ఊర్మిల ఊహల్లోంచి ఈ లోకానికి వచ్చింది. ఎదురుగా తన ప్రియుడు కుమార్. అతడు ఆమెని ఆ పాడుపడిన ఇంట్లోకి తీసుకెళ్లాడు. అతని వెనకే మరో నలుగురు కుర్రాళ్ళు కూడా వచ్చారు. వారు మరెవరో కాదు. కంప్యూటర్ క్లాస్‌లో జానకిని ఏడ్పించినవారే. ఊర్మిలకి విషయం మొత్తం అర్థమయ్యింది. వారంతా స్నేహితులని తెలిసింది. ఆ విషయం తెలుసుకున్న ఆమె ఖంగుతిన్నది. కుమార్‌కి అలాంటి వారితో స్నేహం ఏమిటనీ, పైగా ఆ సమయంలో వారు అక్కడికి ఎందుకు వచ్చారనీ ఊర్మిల కుమార్‌ని ప్రశ్నించింది.

ఆ వ్యక్తి సమాధానం విన్న ఊర్మిలకు ప్రాణం గాలిలో కలిసిపోయినట్లనిపించింది. అతని నిజస్వరూపం ఆమెకి అప్పుడర్థమయ్యింది. కానీ అప్పటికే పరిస్థితి చేజారిపోయింది. వారు అయిదుగురూ అమానుషంగా ఆమెని అనుభవించి తాను బయటికి వెళ్లకుండా కట్టేసి నాలుగు రోజులపాటు కాపలాగా ఉన్నారు. ప్రతీరోజూ ఎవడికి కావల్సినపుడు వాడు ఆమెని చిత్రహింసలు పెట్టి వారి కోరిక తీర్చుకుంటూనే ఉన్నారు. ఊర్మిలకి గుండెనిబ్బరం ఎక్కువ. తాను జీవితంలో పోలీస్‌ఆఫీసర్ కావాలనే ఆశయం కలది. అందువల్ల ఎలాగైనా వారందర్నీ చట్టానికి పట్టించాలనే ఉద్దేశ్యంతో అన్ని బాధలూ అనుభవించింది. కానీ ఆ రాక్షసులు అందరూ కలసి ఆమెని అమానుషంగా చంపేశారు. ఆమె శవాన్ని గొయ్యితీసి అక్కడే పాతిపెట్టేశారు.


ఊర్మిలకు అంతటి ద్రోహం చేసిన కుమార్ లక్ష్యం ఒక్కటే. ఆమెలాగే ఉన్న ఆమె చెల్లెలు జానకిని అనుభవించాలని. అతడు ఆమెని మొదటిసారిగా కాలేజికి వెళ్తుండగా చూశాడు. అప్పటికే అతని ఫ్రెండ్స్ ద్వారా ఆమె అచ్చం ఊర్మిలలాగే ఉంటుందని తెలుసుకున్న కుమార్ ఆమెని ప్రత్యక్షంగా చూసి ఆమెని ఎలాగైనా తన సొంతం చేసుకోవాలనుకున్నాడు. ఆ మార్గంలో తనకు అడ్డంగా ఉన్న తన ప్రియురాలు ఊర్మిలను అనుభవించి అడ్డు తప్పించాలనుకున్నాడు. అతని స్నేహితులతో విషయం చెప్పి వారంతా కలిసి ఒక ఉపాయం ఆలోచించి దాని ప్రకారం

ఆమెని అక్కడికి రప్పించి చెరిచి హత్యచేశారు. ఆ తరువాత జానకిని తనవైపు తిప్పుకోవడానికి విశ్వప్రయత్నం చేయసాగాడు. ఆ వ్యక్తే మిస్టర్ కుమార్ అలియాస్ ప్రవీణ్. నమ్మకద్రోహానికి మారుపేరైన ప్రవీణ్‌ను జానకి కూడా మంచివాడని నమ్మేసింది. కానీ ఆమె అతన్ని ప్రేమించేదాకా వెళ్లలేదు. కానీ ఈలోపే ఒక భయానకం జరిగింది. అదే ఊర్మిల ప్రేతాత్మ కావడం. పగతో మరణించిన ఊర్మిల ప్రేతంగా మారింది. తనకు అన్యాయం చేసిన ప్రవీణ్ మరియు అతని స్నేహితులపై ఎలాగైనాసరే పగ తీర్చుకోవాలని భావించింది. సరిగ్గా ఆమె చనిపోయిన రోజే ఆమె ప్రేతాత్మగా మారింది. తన చెల్లెల్ని కూడా ఆమెని మోసం చేసినట్లే మోసం చెయ్యాలని చూస్తున్న ప్రవీణ్, అతని స్నేహితుల్ని కాలరాయాలనుకుంది.

ప్రవీణ్ ప్లాన్ ప్రకారం అప్పటికే వారం రోజులకుపైగా ముందు నుండి అతని స్నేహితులు జానకిని ప్రతిరోజూ వేధిస్తున్నారు. ప్రవీణ్ వారం రోజుల క్రితం ఆమెకి పరిచయమయ్యి కొన్నిసార్లు ఆమె ఎదురుగా వారిని మందలించి ఆమె దృష్టిలో గొప్పవానిలా ముద్రవేసుకున్నాడు. వంద రకాల ప్రయత్నాలతో ఆమె మనసులో అతనిపై ప్రేమ కలుగజెయ్యాలనుకున్నాడు. సరిగ్గా ఊర్మిల ప్రేతాత్మగా మారిన రోజు కూడా ఆ స్నేహితులు జానకిని ఆటపట్టించడానికి రాబోయారు. కానీ ప్రవీణ్, జానకిల ప్రక్కనే వస్తున్న ఊర్మిలను చూసి వారు భయపడి పారిపోయారు. ఆ రాత్రే ఊర్మిల ప్రేతాత్మ జానకి శరీరంలో ప్రవేశించి వెంటాడి వేటాడి వారిని కడతేర్చింది. ఆ రోజు ప్రవీణ్‌ను చంపాలనే ఆలోచనతోనే ఊర్మిల జానకిలో ప్రవేశించి అతనికి సన్నిహితంగా ప్రవర్తించింది. ఆ మరుసటిరోజు అతన్ని ఒక నిర్మానుష్య ప్రదేశంలోనికి రప్పించి అత్యంత ధారుణంగా చంపివేసింది. పోలీసులకు ఆధారాలు దొరకకుండా వేలిముద్రలు మార్చి జానకిని రక్షించింది. ఆ పశువుల కాపరి కోర్టులో నిజంచెప్పకుండా అతని శరీరంలో ప్రవేశించి అతనితో అబద్ధం చెప్పించింది. ఈ విధంగా తన చెల్లెలి జీవితాన్ని తన జీవితంలా బలికాకుండా ఆ నీచుని బారి నుండి ఊర్మిల కాపాడింది. తాను వచ్చిన పని పూర్తయినందున, తనపగ తీరి పోయినందున ఆమె ఆత్మ ఈ లోకాన్ని విడిచిపెట్టి వెళ్లిపోయింది. లోకం దృష్టిలో మాత్రం ఊర్మిల లేచిపోయింది. తన తండ్రి, చెల్లెలు మొదట్లో ఆమెను ద్వేషించినా ఆ తరువాత ఎక్కడున్నా ఆమె క్షేమంగా ఉండాలని కోరుకున్నారు. ప్రేమ పేరుతో

క్షమించరాని ద్రోహం చేసిన ప్రవీణ్‌లాంటి నీచుల్ని ఎప్పుడో ఆ దేవుడు శిక్షిస్తాడని ఎదురుచూస్తే ఈలోపు వాడు మరెంతోమంది ఆడపిల్లల జీవితాల్ని నాశనం చేస్తాడు. కావున అలాంటివాడికి ఈ భూమిపై జీవించే హక్కులేదు.

- THE END -


వండర్ మెషిన్

వండర్ మెషీన్

- The eighth wonder....

పన్నెండేళ్ళ రవీందర్ కృషి ఫలితం పన్నెండు సెకన్లలో తెలియబోతుంది. కంప్యూటర్ డిస్‌ప్లేలో సెకన్లు ఒక్కొక్కటి తగ్గుతూ వస్తున్నాయి. తగ్గుతున్న ప్రతి సెకనుకూ రవీందర్ మనసులో భయం ఒక ప్రక్క ఆనందం మరో ప్రక్క ఆత్రుత ఇంకోప్రక్క అంచెలంచెలుగా ఎక్కువవుతున్నాయి. సెకన్ల సంఖ్య పన్నెండు నుంచి ఐదుకు తగ్గింది. రవీందర్ మనసులో ఆరాటం మరింత పెరగసాగింది. అతని హృదయ స్పందన వేగం రెండు రెట్లయ్యింది. సెకన్ల సంఖ్య మూడుకి తగ్గింది. మరో మూడు సెకన్లలో తన పన్నెండు సంవత్సరాల కఠోరశ్రమ తన కళ్ళముందు ఫలితంలా కన్పించబోతోందనే రవీందర్ ఆలోచన అతని హృదయస్పందన రేటుని అంతకంతకూ పెంచసాగింది. సెకన్ల సంఖ్య ఒకటికి చేరగానే రవీందర్‌కి బాహ్య ప్రపంచంలో జరుగుతున్నదేదీ తెలియడంలేదు. అతనిమనసు తన కళ్ళను తప్ప మరే అవయవాన్ని కూడా ఉపయోగించడానికి ఇష్టపడడంలేదు. జరగబోయే అపురూప సంఘటనను తన కళ్ళారా చూడగలిగితే అతని జన్మ ఫలించినట్లే. సెకన్ల సంఖ్య కనీసం మరొకటి ఎక్కువ మిగిలిఉన్నా ఆ ఒక్క సెకను వేచివుంటే అతని ప్రాణం పోయి ఉండేదేమో అన్నంత వేగంగా వుంది అతని హృదయ స్పందన. కంప్యూటర్ డిస్‌ప్లేలో మిగిలిన ఒక్క సెకనూ కూడా పూర్తయి సున్న కన్పించింది. రవీందర్ మనసులో మెరుపుపాటు వేగంతో తన లక్ష్యం మెరిసింది. 'టామీ నా యెదుట ఉన్న కుర్చీలో ఉండాలి' అనే అతని ఆలోచన కూడా అంతేవేగంతో భౌతికరూపం దాల్చింది. టామీ అతను కోరుకున్నట్లే ఎదురుగా ఉన్న కుర్చీలో ప్రత్యక్షమయ్యింది. రవీందర్‌కి తన పన్నెండు సంవత్సరాల నిద్రలేని శ్రమకి ఆశించిన ఫలితం కన్పించ గానే కాసేపు అతని కళ్ళని అతనే నమ్మలేకపోయాడు. కొద్ది సెకన్లలో మళ్ళీ ఈ లోకానికి వచ్చిన రవీందర్ ఆనందానికి అవధులు లేవు. ప్రపంచంలో అంతటి ఆనందాన్ని బహుశా మరేవ్యక్తీ అనుభవించి ఉండదు. న భూతో న భవిష్యత్ అన్న స్థాయిలో ఉంది అతని సంతోషం. మరి అంత శ్రమపడితే దాని ఫలితం అంత అద్భుతంగా ఉంటే ఆనందం అలాగే ఉంటుంది కదా!

రవీందర్ ఒక మేధావి అయిన శాస్త్రవేత్త. ఎలక్ట్రానిక్ రంగంలో అవిరళకృషి చేసిన గొప్ప భౌతికశాస్త్రవేత్త డాక్టర్ రవీందర్. సెల్‌ఫోన్ ద్వారా ఒక స్వరం వేరొక

చోట విన్పించినట్లు, లైవ్ టెలికాస్టింగ్ ద్వారా ఒక దృశ్యం మరొకచోట కన్పించినట్లు రవీందర్ కనుగొన్న పరికరం ద్వారా ఒక జీవి కనురెప్పపాటులో తాను కోరుకున్న ప్రదేశానికి మాయమవగలదు. ప్రపంచ చరిత్రలోనే అసాధ్యమనుకున్న ఈ అపురూప యంత్రాన్ని కనుగొన్న రవీందర్‌కి ఆనందం కట్టలుతెంచుకుని వచ్చిన గోదారిలా కాక మరెలా ఉంటుంది? రవీందర్ కనుగొన్న ఈ యంత్రంపేరు 'వండర్ మెషీన్' రవీందర్ ఈ యంత్రం ఆవిష్కరణను తన ఇరవైఎయిదోయేట ప్రారంభించి అతని ముప్ఫై ఏడవ ఏట పూర్తిచేశాడు. జనవరి 1, 2013కి రవీందర్‌కి అతని వండర్ మెషీన్ ని పరీక్షించడానికి వీలయింది. ఎన్నోసార్లు అనేక సాంకేతిక కారణాలవలన విఘటించిన ఈ ఆవిష్కరణ ఇన్నేళ్ళకు ఫలించింది.

రవీందర్ డిసెంబర్ 31, 2013న రాత్రి 11 గంటలకు అతికష్టంమీద అతని వండర్‌మెషీన్‌ను సకల హంగులతో అసెంబల్ చేశాడు. దాని పనితీరుని పరీక్షించ డానికై అతని పెంపుడు కుక్కపిల్ల టామీని వండర్ మెషీన్ క్యాబిన్‌లో పెట్టి మెషీన్‌కి సంబంధించిన అన్నికేబుల్స్‌ని టామీ అన్ని అవయవాలకు అమర్చాడు. ఆర్డర్స్‌పాసింగ్ కేబుల్‌ని మాత్రం అతని తలకు అమర్చుకున్నాడు. వండర్ మెషీన్ స్విచాన్ చేసి ప్రక్కన ఉన్న కంప్యూటర్ ముందుకూర్చొని ఆసక్తిగా టైమ్ డిస్‌ప్లేని చూస్తున్నాడు రవీందర్. తాను ఆశించిన అద్భుత ఫలితాన్ని అందించిన వండర్ మెషీన్‌ను పట్టుకొని ఎంతో సంతోషపడ్డాడు. వండర్ మెషీన్ అనేది దాదాపు అయిదు మంది పట్టే ఒక అద్భుత యంత్రం. వండర్ మెషీన్‌లోని కేబుల్స్ అన్నీ అమర్చుకున్న వ్యక్తికి తాను ఎక్కడికి కావలిస్తే అక్కడికి క్షణంలో వెళ్ళగల సామర్థ్యం వస్తుంది. వండర్ మెషీన్‌లోని ఆర్డర్స్ పాసింగ్ కేబుల్ ద్వారా మనం ఎక్కడికి కావాలంటే అక్కడికి వెళ్ళగలం. వండర్ మెషీన్‌లో లాక్ చేయబడిన వ్యక్తికి మానసిక ఆలోచనలు, భౌతిక అవసరాలు వుండవు. ఆ వ్యక్తి బయట ప్రపంచంలో ప్రత్యక్షమైనపుడు అక్కడే నిజమైన మనిషిగా ఉంటాడు. వండర్ మెషీన్ ద్వారా ప్రయాణించిన వ్యక్తికీ, సాధారణ ప్రయాణం చేసిన వ్యక్తికీ ఏ మాత్రం తేడాలేదు. కాకపోతే వండర్ మెషిన్ ప్రయాణం ఎంత దూరమైనా సరే పట్టే సమయం ఒక్కక్షణం మాత్రమే. వండర్ మెషీన్‌ను బయటి నుంచి ఎవరైనా నాశనంచేసి దాని ఫంక్షనింగ్‌ను నిలిపివేస్తే ఎక్కడ ఉన్న మనిషయినా మళ్ళీ అతని యథాస్థానానికి అనగా ఆ మెషీన్ ఉన్న చోటుకి వచ్చేస్తాడు. ఇంతటి

అద్భుతమైన వండర్‌మెషీన్‌ని కనుగొన్న రవీందర్ దాని పనితనాన్ని మరింత పరీక్షించదలిచాడు.

వండర్ మెషీన్ ఆర్డర్స్ పాసింగ్ కేబుల్‌ని తన తలకి పెట్టుకోవడంవలన వండర్ మెషీన్‌లోని టామీ రవీందర్ ఆలోచనల మేరకు ప్రయాణంచేస్తుంది. అతడు ఎక్కడికి వెళ్ళమంటే అక్కడికే వెళ్తుంది. ఆ మరునాటి ఉదయం రవీందర్ టామీని అతని ప్రాణ స్నేహితుడు ప్రేమ్ వద్దకు పంపాలనుకున్నాడు. ప్రేమ్‌కి ఫోన్ చేసి అతని వడిలో ఏముందని అడిగాడు. ప్రేమ్ తాను టి.వి.చూస్తున్నట్లు, అతని వడిలో దిండు ఉన్నట్లు చెప్పాడు. రవీందర్ ఆర్డర్ పాస్ చెయ్యగానే తనఇంట్లో ఉన్న టామీ ప్రేమ్‌వడిలో ఉన్న దిండుపైకి వెళ్ళింది. అది చూసిన ప్రేమ్ కంగారుపడ్డాడు. భయపడి అరిచాడు. రవీందర్ అతన్ని కంగారుపడవద్దనీ అదంతా వండర్ మెషీన్ ప్రభావమని దాని పంక్షనింగ్ గురించి తర్వాత చెప్తాననిచెప్పి టామీని తన ఎదుటికి తెప్పించుకున్నాడు. ప్రేమ్ మాత్రం అయోమయంలోనే ఉండిపోయాడు.

రవీందర్ టామీతో అతని భార్య లత వద్దకి వెళ్ళాడు. ఆమెని భోజనం చెయ్యడానికి పిలిచాడు. లతను టామీకి కూడా భోజనం పెట్టమని చెప్పి టామీని ఆమెకు ఇచ్చాడు. లత టామీని ప్రక్కకు తీసుకెళ్లి దాన్ని చైన్‌తో కట్టివేసి భోజనం తీసుకురావడానికి వెళ్లింది. అంతలో రవీందర్ టామీ తన వడిలోకి వచ్చేట్లు ఆర్డర్ పాస్ చేశాడు. లత టామీకి భోజనం పెట్టమని మళ్ళీ అతను ఎందుకు తన వద్దకు తెచ్చుకున్నాడని అంటూ మళ్ళీ టామీని తీసుకెళ్లి భోజనం పెట్టింది. ఆమె టామీవద్దే ఉండి దానికి భోజనం పెడుతున్నప్పుడు రవీందర్ టామీని మళ్ళీ అతని వద్దకు తెచ్చుకున్నాడు. టామీ హఠాత్తుగా ఆమె కళ్ళ ఎదురుగానే మాయమైపోవడంతో లతకి ముందు చాలా భయంవేసింది. ఆ తర్వాత తన భర్త వడిలోని టామీని చూసి అయోమయంలో పడింది. రవీందర్ ఆమె మనసులోని సందేహాన్ని గ్రహించి ఆమెకి వండర్ మెషీన్ సక్సెస్‌ను గురించి వివరించాడు. లత ఆ శుభవార్త వినగానే చాలా ఆనందపడింది. ఆమె వెంటనే తన స్నేహితురాలికి ఫోన్ చేసి ' మా టామీని చూస్తానన్నావుగా! ఒక్కక్షణంలో నీ ముందుంటుంది చూడు. కాసేపు దానితో ఆడుకొని నాకు ఫోన్‌చెయ్యి. నేను తీసుకెళ్తా' అంది. ఆ మాటలు విన్న లత స్నేహితురాలు కళకి విషయం ఏమాత్రం అర్థంకాలేదు ఎందుకంటే ఆమె ఆస్ట్రేలియాలో వుంది.

లత ఇండియాలో ఉంది. అందువల్ల కళ లతతో 'ఏమంటున్నావ్? అనే లోపే ఆమె ఎదురుగా టామీ వుంది. కళ టామీతో ఆడుకోవడంమాట ప్రక్కన పెడితే కనీసం దానిని చూడడానికి, ముట్టుకోడానికి కూడా భయపడింది. లత ఆమెని కంగారు పడవద్దని చెప్పి టామీతో ఆడుకోమంది. అదెలా సాధ్యమైందో తరువాత ఆమెకి తీరిగ్గా చెప్తానంది. కళ టామీని చూస్తూ ఉండిపోయింది. కాసేపటికి ధైర్యం తెచ్చుకుని లతకు ఫోన్‌చేసి టామీని తీసుకెళ్లిపోమంది. క్షణంలో టామీ తన ముందు లేకుండా మాయమైపోయింది. కళకు అది కలో నిజమో అర్థంకాలేదు. లత మాత్రం ఆమె భర్త ఘనతకు ఎంతో సంబరపడిపోయింది.

రవీందర్ ప్రస్తుత సమాజంలో జరుగుతున్న ప్రమాదాలను చూసి తన బాల్యంలోనే ఎంతో కలవరం చెందాడు. ప్రయాణంలో ప్రతిరోజూ కొన్ని వేలమంది చనిపోవడం, తద్వారా కొన్ని లక్షల మంది వేధనపడడం చూసి సహించలేకపోయాడు. తన చిన్న తనంలో తన తల్లిదండ్రులిద్దరూ ఒకేసారి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ సంఘటన అతని మనసులో బలంగా నాటుకుపోయింది. ఎలాగైనా ఈ యాక్సిడెంట్లేలేని సమాజాన్ని ఏర్పాటు చెయ్యాలని అప్పుడే నిర్ణయించుకున్నాడు రవీందర్. అప్పటి నుంచి కష్టించి, ఎంతో శ్రమించి అద్భుత మేధా సంపత్తిని పొందిన రవీందర్ ఎన్నో ఏళ్ళకు తన ఆశయాన్ని సాధించగలిగాడు. ఇప్పుడు ఈ వండర్ మెషీన్ సహాయంతో ప్రతీవ్యక్తీ ఏమాత్రం ప్రమాదం లేకుండా ఏ మాత్రం సమయంతీసుకోకుండా అనుకున్న ప్రాంతానికి ప్రయాణించగలడు. కాకపోతే అతనికి తాను వెళ్ళబోయే ప్రదేశం కనీసం ఊహల్లోనైనా ఎలాఉంటుందో తెలిస్తేచాలు.

'వండర్‌మెషీన్' అనే జగమెరుగని అద్భుతాన్ని ఆవిష్కరించిన రవీందర్ దాని సేవలను ప్రజలకు అందించాలనుకున్నాడు. 'స్వార్డ్స్' అనే కంపెనీకి తన ప్రాజెక్ట్‌ని అందించి దానికి ఫలితంగా అతి తక్కువ పారితోషికం తీసుకొని వండర్ మెషీన్‌లను వేల సంఖ్యలో తయారుచేసి వాటిని అతి తక్కువ లాభంతో ప్రజలందరికీ విక్రయించే విధంగా ఆ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకోవాలని భావించాడు. రవీందర్ అతని ఆలోచనల్ని అతని భార్యకి తెలిపాడు. ఆమె రవీందర్‌కి జాగ్రత్తగా వెళ్ళిరమ్మని చెప్పింది. ఆ సందర్భంగా అలాంటి అద్భుత యంత్రాన్ని గురించి ఆ కంపెనీవారికి తెలియజేసే ప్రయత్నంలో ఎంతోమంది స్వార్థపరులు కుట్రలు పన్నే అవకాశం

ఉందనీ, వండర్‌మెషీన్ ప్రయోజనాలను దర్వినియోగం చేసే అవకాశం లేకపోలేదనీ అతన్ని హెచ్చరించింది. అదివిన్న రవీందర్ పెద్దగా పట్టించుకోలేదు. అందరూ తనలాగే మంచిగానే ఉంటారనే అతి విశ్వాసంలో ఉన్నాడు. కాకపోతే తన భార్య మాటకు విలువిచ్చి ఎందుకైనా మంచిదని కాస్త జాగ్రత్తగానే ఉండాలని భావించిన రవీందర్ వండర్ మెషీన్‌ను గురించి కేవలం 'స్వార్డ్స్' కంపెనీ ఎండీకి మాత్రమే చెప్పాలనుకున్నాడు. సాయంత్రం అయ్యింది. భార్యతో తన ఆనందాన్ని చిన్న విందు రూపంలో పంచుకున్న రవీందర్ సమయం పదకొండు అయ్యేంతవరకూ వండర్ మెషీన్ ఫంక్షనింగ్‌ను ఖచ్చితంగా ధృవపరచి ఆ తరువాత తన బెడ్‌రూంలో ప్రశాంతంగా పడుకున్నాడు. రాత్రి ఒంటిగంట దాటినా సరే రవీందర్‌కి నిద్రపట్టలేదు. ఆ మరుసటిరోజు తాను చేయబోయే పనులే అతని మనసులో కదులుతున్నాయి. అతి కష్టంమీద సుమారు రెండుగంటల ప్రాంతంలో రవీందర్ నిద్రలోకి జారుకున్నాడు.

జనవరి 2, 2013. తెల్లవారుజామున 5 గంటలకు నిద్రలేచిన రవీందర్ శుభ్రంగా షేవింగ్ చేసుకొని తలస్నానం చేసి తన ప్రాజెక్ట్ ఫైల్స్ మరియు ల్యాప్‌టాప్‌లను తీసుకొని 'స్వార్డ్స్' కంపెనీకి ఒక అద్దెకారులో బయలుదేరాడు. ఉదయం 10 అయ్యేసరికి కంపెనీకి చేరుకొని ఎండీతో అపాయింట్‌మెంట్ తీసుకున్నాడు. ఎన్నో నెలలు తరబడి ప్రయత్నిస్తే తప్ప దొరకని ఎండీ అపాయింట్‌మెంట్ రవీందర్‌కి అతికొద్ది సమయంలోనే దొరికింది. 11 గంటలకి రవీందర్ ఎండీని కలిశాడు. అతనికి స్పష్టంగా తన ప్రాజెక్ట్‌ను గురించి తెలిపాడు. అది విన్న స్వార్డ్స్ ఎండీ చాలా ఆనందం వ్యక్తంచేశాడు. రవీందర్ ఆశయానికి తన తోడ్పాటును కూడా అందిస్తానని మాటఇచ్చాడు. వండర్ మెషీన్‌ని ఏమాత్రం లాభాపేక్ష లేకుండా తయారు చేయించి అందరికీ అందుబాటులోకి తెస్తామని కావున ఆ ప్రాజెక్ట్ విషయం మరెవ్వరికీ తెలియనివ్వద్దని రవీందర్ నుంచి మాట తీసుకున్నాడు ఎండీ. రవీందర్‌ని ఆ పని ఆరోజే మొదలుపెట్టవలసిందిగా కోరాడు. కావున ఆ వండర్ మెషీన్ కాన్ఫిగరేషన్ మొదలైన కీలక వివరాలను తమ శాస్త్రవేత్తలకు చెప్పవలసిందిగా కోరాడు. రవీందర్ దానికి సంకోచించాడు. అతనికి తన భార్య లత చెప్పిన మాటలు గుర్తు రావడంతో దానికి నిరాకరించాడు. వండర్ మెషీన్స్‌కి అవసరమైన మెటీరియల్‌ని

తన ల్యాబ్‌కి అందిస్తే తానే స్వయంగా వాటిని సాధ్యమైనంత త్వరలో తయారుచేసి వాటిని ప్రజలకు అందించిన తరువాత ఆ వివరాలను నిరభ్యంతరంగా వారికి వెల్లడిస్తానని మాటిచ్చాడు. ఆ సమాధానం విన్న స్వార్డ్స్ ఎండీకి మౌనమే సమాధాన మైంది. కొద్దిసేపు ఆలోచించినమీదట అతడు సరేనన్నాడు. రవీందర్ ఆ రోజే కావల్సిన మెటీరియల్‌ని తనల్యాబ్‌కి పంపించమని చెప్పి తన ఇంటికి బయలుదేరాడు.

రవీందర్ స్వార్డ్స్ కంపెనీ నుంచి బయటికి వచ్చి తాను అద్దెకు తెచ్చుకున్న కారు ఎక్కబోతున్నాడు. అంతలో అక్కడికి ఎవరోవచ్చి అతన్ని పిలిచారు. వెనక్కి తిరిగి చూసిన రవీందర్‌కి ఇద్దరు అపరిచితవ్యక్తులు కన్పించారు. వారు రవీందర్‌తో పర్సనల్‌గా మాట్లాడాలని అన్నారు. రవీందర్‌ని వారు వారి కారులో ఎక్కమన్నారు. రవీందర్ దానికి అంగీకరించలేదు. వారినే అతని కారులో ఎక్కమన్నాడు. వారు సరేనని చెప్పి రవీందర్‌తో పాటు అతని కారులో ఎక్కారు. అంతలో వేరొక వ్యక్తి కారు ఎక్కుతున్న రవీందర్ వద్దనున్న ల్యాప్‌టాప్ దొంగిలించి పారిపోయాడు. రవీం దర్ అతనికోసం పరిగెత్తగా ఈ ఇద్దరు వ్యక్తులూ రవీందర్‌ని బలవంతంగా వారి కారు ఎక్కించి అతన్ని చాలాదూరం తీసుకెళ్లిపోయారు. రవీందర్ వారిని అడ్డగించడానికి ప్రయత్నించినప్పటికినీ వారి వద్ద రివాల్వర్స్ ఉండడంతో అతడు వారిని ఎదిరించలేకపోయాడు. వారు రవీందర్ కళ్ళకు గంతలు కట్టడంతో తననెక్కడికి తీసుకెళ్తున్నారో అతనికి తెలియలేదు. ఒక గంట ప్రయాణించిన తర్వాత రవీందర్‌ని ఆ అపరిచితవ్యక్తులు లిఫ్ట్‌లో ఎత్తయిన బిల్డింగ్‌లోకి తీసుకెళ్లి ఒక పెద్ద గదిలో బంధించారు. ఒక గంటసేపటితర్వాత ఇద్దరు పొడవాటి వ్యక్తులు ఆ గదిలోనికి వచ్చారు. రవీందర్‌ని వారు వండర్ మెషీన్‌కి సంబంధించిన వివరాలు చెప్పమని అడిగారు. ఒకవేళ చెప్పకపోతే అతన్ని చంపుతామని బెదిరించారు. వారు తమ రివాల్వర్స్ ట్రిగ్గర్స్‌మీద వేళ్ళుపెట్టి అతని రెండు కణతల మీద రివాల్వర్స్ ఉంచారు. ఆ క్షణంలో రవీందర్ వారివైపుచూసి ఒక బిగ్గరనవ్వు నవ్వాడు. 'యు కాన్ట్ టచ్ ఎట్లీస్ట్ మై ఫింగర్' అంటూ మళ్ళీ నవ్వసాగాడు. అది విన్న వారికి విపరీతమైన కోపం వచ్చింది. అతని ప్రవర్తన వారికి ఏ మాత్రం అర్థంకాలేదు. రవీందర్ వారి వైపుచూస్తూ మనసులో ఏదో ఆలోచించాడు. మరుక్షణంలో రవీందర్ అక్కడ నుంచి మాయమైపోయాడు. ఆ వ్యక్తులకు రవీందర్ వండర్ మెషీన్‌లో స్వార్డ్స్ కంపెనీకి

వచ్చాడని అప్పుడు అర్థమైంది. వారు పడిన శ్రమంతా వృధాప్రయాస అయ్యింది. ఆ క్రితం రాత్రి భార్యమాటలు విన్నతర్వాత రవీందర్ మనసులో ఏదో ఒక మూల అనుమానం మొదలైంది. అందుకే తన జాగ్రత్తలో తాను ఉండాలని భావించిన రవీందర్ వెంటనే వండర్ మెషీన్‌లో ప్రవేశించి కేబుల్స్ ఎటాచ్ చేసుకున్నాడు. ఆర్డర్స్ పాసింగ్ కేబుల్‌ని అతని తలకు పెట్టుకొని స్విచాన్ చేశాడు. ఆ మరుక్షణంలో రవీందర్ తన కోరిక ప్రకారం తన బెడ్‌రూంలో అతని మంచంపై ప్రశాంతంగా పడుకొని ఉన్నాడు. అప్పటి నుంచి రవీందర్ ఒరిజినల్ స్టేట్ వదిలి వండర్ మెషీన్ జర్నీలో ఉన్నాడు. అందువలనే అత్యంత సులభంగా రవీందర్ కిడ్నాపర్స్ చేతిలో నుంచి తప్పించుకోగలిగాడు. ఆ పెద్దగదిలోనుంచి మాయమైన రవీందర్ తన ఇంట్లో ఉన్నాడు. అతనిపట్ల అంతటి కుట్రపన్నిన వారెవరో తెలుసుకోవాలనుకున్నాడు రవీందర్. అతని మొదటి అనుమానం స్వార్డ్స్ ఎండీ మీదనే. రవీందర్ జరిగిన విషయమంతా తన భార్యకి చెప్పాడు. ఆమె మొదట్లో కంగారుపడినా తరువాత జాగ్రత్తపడడానికి నిశ్చయించుకుంది. రవీందర్ తనకు తప్పిన ప్రమాదాన్ని తన స్నేహితుడు ప్రేమ్‌కి వివరించాడు. ప్రేమ్ ఆ విషయం తెలుసుకొని ఎంతో భయపడ్డాడు. రవీందర్‌ని జాగ్రత్తగా ఉండమని సలహాఇచ్చాడు.

రవీందర్ ప్రేమ్ ఇంటి నుంచి తన ఇంటికి వచ్చాడు. ఆ రోజు రాత్రంతా తాను తన ల్యాప్‌టాప్‌తోనే గడిపాడు. అతడు రకరకాల పరికరాలతో ఏవేవో ప్రయోగాలు చేస్తూ ఉన్నాడు. సుమారు తెల్లవారుజామున నాల్గింటి వరకూ రవీందర్ తన ల్యాబ్‌రూంలోనే ఉన్నాడు. అప్పుడు తన బెడ్‌రూంలోకి వచ్చాడు. లత రవీందర్ క్షేమంకోసం అతన్ని ఒరిజినల్ స్టేట్‌కి రావద్దనీ తనని వండర్ మెషీన్ జర్నీలోనే ఉండమని కోరడంతో రవీందర్ తాను ఒరిజినల్‌స్టేట్‌కి రాలేదు. తన ప్రయోగాలన్నీ జర్నీలో ఉన్నపుడే పూర్తిచేశాడు. ఇప్పటికీ రవీందర్ జర్నీలోనే ఉండడం వలన ఏ క్షణంలోనైనాసరే ఎక్కడికైనా మాయమవ్వగలడు. రవీందర్ రాత్రంతా ల్యాబ్‌లో ఉండి తనకు, తన భార్యకు రాబోయే అనేక సమస్యలను ఊహించి వాటి పరిష్కారానికి ముందు జాగ్రత్తలు తీసుకున్నాడు. రవీందర్ ఆ మరుసటిరోజే తన భార్య లతను ఆస్ట్రేలియాలోని ఆమె స్నేహితురాలు కళ ఇంటికి పంపివేశాడు. అతడు తన వండర్ మెషిన్ సమాచారం కోసం తనపై కుట్రపన్నిన వారి వివరాల అన్వేషణలో ఉన్నాడు.

రవీందర్ తన అన్వేషణలో అతని స్నేహితుడు ప్రేమ్ సహాయాన్ని కోరాడు. ప్రేమ్ ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. చిన్నప్పటినుంచీ వారిద్దరూ కలిసే చదువుకున్నారు. ఇద్దరూ ఎంతో తెలివైనవారు. చదువులో ఎప్పుడూ పోటీపడేవారు. ప్రేమ్ రవీందర్‌కి సహాయం చెయ్యడానికి ఒప్పుకున్నాడు. ప్రేమ్ కూడా రవీందర్‌లాగే మొట్టమొదటిగా స్వార్డ్స్ ఎండీనే అనుమానించాడు. ఆ తరువాత వారు ఆ రోజు రవీందర్ అద్దె కారులో స్వార్డ్స్‌కంపెనీకి వచ్చిన ఆ కారు డ్రైవర్‌ని అనుమానించారు. వారు స్వార్డ్స్ ఎండీ ఫోన్‌కాల్స్ ట్యాప్ చెయ్యడానికి ప్రయత్నించారు. అదే సమయంలో అతని రెగ్యులర్ టైం టేబుల్‌ని కూడా వాచ్ చేశారు. కానీ వారికి అతని ప్రవర్తనలో ఏ మాత్రం అనుమానం రాలేదు. వారు ఆ పనిని అక్కడితో ఆపకుండా కొనసాగిస్తూనే అదే సమయంలో ఆ కారు డ్రైవర్‌ని పరిశీలించారు. ఒకరోజు రవీందర్ ఆ డ్రైవర్ తనని చూసి భయపడడం గమనించాడు. వెంటనే అతన్ని పట్టుకొని నిలదియ్యాలనే ఉద్దేశ్యంతో రవీందర్ అతన్ని వెంబడించాడు. ఆ డ్రైవర్‌ని పట్టుకొని ప్రశ్నించగా ఆ రోజు స్వార్డ్స్ ఎండీయే రవీందర్‌ని కారు ఎక్కించుకొని వారు చెప్పిన ప్లేస్‌కి తీసుకువస్తే అతనికి కొంతడబ్బు ఇస్తానన్నాడని చెప్పాడు. కాబట్టే అతడు ఆ రోజు కారు ఎక్కగానే తీసుకెళ్దామని ప్రయత్నిస్తుండగా అంతలో ఆ అపరిచిత వ్యక్తులు రావడంతో ప్లాన్ మిస్సయ్యిందని చెప్పి క్షమించమని కోరాడు. తానేదో కేవలం డబ్బుకోసం కక్కుర్తి పడ్డాననీ దయచేసి అతన్ని క్షమించమని అర్థించాడు. అది విన్న రవీందర్ డ్రైవర్‌ని ఏర్పాటుచేసింది స్వార్డ్ ్స ఎండీ అయితే ఆ రోజు తనని కిడ్నాప్ చేసింది ఎవరా అని ఆలోచించాడు. జరిగిన విషయాన్ని ప్రేమ్‌కి చెప్పడానికి వెళ్లేసరికి రవీందర్‌కి ప్రేమ్ ఒక నిజాన్ని తెలిపాడు. ఆ నిజాన్ని తాను స్వార్డ్ ్స ఎండీ ఫోన్‌ను ట్యాప్ చేయడం ద్వారా తెలుసుకున్నట్లు చెప్పాడు. స్వార్డ్ ్స ఎండీయే ఆ రోజు ఆ కారు డ్రైవర్‌ని ఏర్పాటుచేశాడనే రవీందర్‌కి తెలిసిన విషయాన్ని, దానితో పాటుగా ఆ డ్రైవర్‌వల్ల ఆ పని జరగదని భావించిన ఎండీ మరల తానే ఆ కిడ్నాపర్స్‌ని ఏర్పాటు చేయించాడని తెలిపాడు. ప్రేమ్ ద్వారా విషయం తెలుసుకున్న రవీందర్‌కి వారు ఊహించినట్లే స్వార్డ్స్ ఎండీయే ఆ కిడ్నాప్‌కి కారణమని అర్థమయ్యింది. అతనిపై పోలీస్ కంప్లైంటు ఇస్తానని రవీందర్ చెప్పగా ప్రేమ్ వద్దని చెప్పి దానివల్ల వండర్ మెషీన్ గురించి అందరికీ లీక్ అయితే తన ఆశయం శాశ్వతంగా నెరవేరకపోవచ్చని చెప్పాడు. ప్రేమ్ తానే స్వయంగా ఇంటర్‌నెట్‌లో ఒక మంచి కంపెనీ కోసం వెదికి

ఆ కంపెనీ ద్వారా వండర్‌మెషిన్ ఉత్పత్తి చేయిద్దామని రవీందర్‌కు చెప్పాడు. దానికి రవీందర్ సరేనన్నాడు.

ప్రేమ్ ఆరోజు సాయంత్రం రవీందర్‌ని పిలిచి అతనికి 'ఫ్లైయింగ్ బర్డ్స్' అనే కంపెనీ గురించి చెప్పాడు. అది చాలా మంచి కంపెనీ అనీ పైగా అది కూడా వారికి తక్కువ దూరంలో అందుబాటులోనే ఉందని చెప్పాడు. ప్రేమ్ ద్వారా 'ఫ్లైయింగ్ బర్డ్స్' కంపెనీకి తన ప్రాజెక్ట్‌ను ఇవ్వడానికి రవీందర్ అంగీకరించాడు. వారిద్దరూ కలసి ఆ కంపెనీ ఎండీని కలిశారు. ఆ కంపెనీ ఎండీ కూడా స్వార్డ్స్ కంపెనీ ఎండీ లాగే వండర్‌మెషీన్ వివరాలు మొత్తం ముందుగానే చెప్పమన్నాడు. రవీందర్ దానికి అంగీకరించలేదు. ప్రేమ్ సైతం వేరొక మార్గంలేదని వారి డిమాండ్‌కు అంగీకరించమని, దానికి పారితోషికంగా తగినంత డబ్బు తీసుకొని తన ఆధ్వర్యం లోనే వండర్ మెషిన్స్ తయారీ పూర్తి చేయించమని రవీందర్‌ని కోరాడు. దానితో రవీందర్ అంగీకరించవలసిన పరిస్థితి ఏర్పడింది. కానీ అతనికి తన భార్య సలహా కూడా తీసుకుందామనిపించింది. వెంటనే ఆమెకి ఫోన్‌చేసి విషయం చెప్పాడు. ఆమె తిరస్కరించడంతో రవీందర్ మరల ఈ ఎండీకి కూడా తన తిరస్కారాన్ని వ్యక్తం చేశాడు. దానితో ఆ ఎండీ అసహనాన్ని వ్యక్తపరిచాడు. ప్రేమ్, రవీందర్‌లు ఆయా కంపెనీల ధోరణులకు చింతిస్తూ వెనక్కి వచ్చేశారు. ప్రేమ్ రవీందర్‌ని చింతించవద్దని చెప్పి వేరొక మార్గం ఆలోచించే ఏర్పాటు చేద్దామని అన్నాడు. కొద్ది రోజులు గడిచాయి. కానీ వారికి ఏ మార్గం కన్పించలేదు. ప్రేమ్ రవీందర్‌తో తన ఆశయం నెరవేరాలంటే ఫ్లైయింగ్ బర్డ్స్ కంపెనీకి వండర్ మెషిన్ కాన్ఫిగరేషన్ వివరాలు చెప్పితీరాలని అన్నాడు. అయినప్పటికీ రవీందర్ మనసులో చెప్పడం ఏ మాత్రం ఇష్టంలేదు. ప్రేమ్ తన స్నేహితుడి అభిప్రాయానికే గౌరవమిచ్చి ఇంకొన్నాళ్ళు వేచి చూద్దామని అన్నాడు.

రవీందర్ ప్రేమ్‌తో కలసి ప్రేమ్ ఇంట్లో ఉన్నాడు. రవీందర్ ఫోన్‌కి ఒక కాల్ వచ్చింది. కాల్ చేసిన వ్యక్తి లతను కిడ్నాప్ చెయ్యబోతున్నట్లు చెప్పాడు. కిడ్నాపర్లు అప్పటికే రవీందర్ ఇంట్లో ఉన్నట్లు, వారు లత కదలికలు గమనిస్తున్నట్లు తెలిపారు. ఆ మాటలు విన్న రవీందర్ గుండెల్లో భయం మొదలైంది. ఫోన్‌కాల్ విషయాన్ని ప్రేమ్‌కి చెప్పగానే ప్రేమ్ చాలా కంగారుపడ్డాడు. ఎవరికో ఫోన్ చెయ్యడానికి ప్రేమ్

వెంటనే తన ఫోన్ తీసుకొని బయటికి వెళ్లాడు. రవీందర్‌కి వీలైనంత తొందరగా తన ఇంటికి వెళ్లిపోవాలని ఉంది. ప్రేమ్‌కి చెబుదామంటే అతడు దూరంగా నిలబడి ఫోన్‌లో ఏదో మాట్లాడుతున్నాడు. రవీందర్ ప్రేమ్ ఫోన్ మాట్లాడేలోపు తన ఇంటికి వెళ్లివద్దామని భావించాడు. తాను వెంటనే ఆర్డర్‌పాస్ చేశాడు. మరుక్షణంలో రవీందర్ తన ఇంట్లో ఉన్నాడు. అప్పటికే కిడ్నాపర్లు లతను ఎత్తుకుపోయారు. రవీందర్ లతకోసం ఎంతప్రయత్నించినా కన్పించలేదు. జరిగిన విషయం ప్రేమ్‌కి చెబుదామని మరుక్షణంలోనే రవీందర్ ప్రేమ్‌వద్ద వాలిపోయాడు. ప్రేమ్ అప్పుడే తన ఫోన్‌కాల్‌ని ముగించుకొని రవీందర్ వద్దకు వచ్చాడు. రవీందర్ తాను ఈలోపు ఇంటికి వెళ్లి వచ్చినట్లు, లత గురించి ఏదో చెబుదామనుకొనేలోపే రవీందర్ సెల్‌ఫోన్ మ్రోగింది. అటెండ్ చెయ్యగానే అతనికి కిడ్నాపర్స్ స్వరం వినిపించింది. రవీందర్ వండర్ మెషీన్ వివరాలు చెప్పకపోతే వారు లతని చంపేస్తామని బెదిరించారు. కిడ్నాపర్స్ రవీందర్‌ని ఒకచోటుకి రమ్మనిచెప్పారు. రవీందర్, ప్రేమ్‌లు కలసి కిడ్నాపర్స్ చెప్పిన చోటికి వెళ్లారు. అక్కడ వారు లతని కుర్చీలో కట్టిపడేశారు. రవీందర్, ప్రేమ్‌లు అక్కడికి వెళ్లగానే ఆ కిడ్నాపర్లు వారిని పాయింట్ బ్లాక్‌లోపెట్టి వండర్ మెషిన్ వివరాలడిగారు. రవీందర్ నోరువిప్పక పోయేసరికి వారు లతని చంపడానికి తుపాకీ గురిపెట్టారు. ప్రేమ్ వెంటనే చలించి భార్య ప్రాణం కంటే ఆశయం గొప్పది కాదనీ ఆ వివరాలు వారికి చెప్పెయ్యమనీ అన్నాడు. రవీందర్ మాత్రం చెప్పలేదు. రవీందర్ మౌనంతో విసిగిపోయిన కిడ్నాపర్లు లతని చంపివెయ్యడానికి సిద్ధమయ్యారు. ప్రేమ్ రవీందర్‌ని ఆ వివరాలు చెప్పమని ఎంతోసేపు అభ్యర్థించాడు. రవీందర్ ఎంతసేపటికీ చెప్పడానికి ఒప్పుకోలేదు. ఆ మరుక్షణం రవీందర్ కళ్ళ ఎదుట అతని గుండెల్ని చీల్చే సంఘటన జరిగింది. రవీందర్ తన కళ్ళని తానే నమ్మలేక పోయాడు. ఆ క్షణంలో అతడు అనుభవించిన క్షోభ వర్ణనాతీతం. రవీందర్‌ని ఎంత బెదిరించినా అతని నుంచి సమాధానం రాకపోయేసరికి కిడ్నాపర్లు విసిగి పోయారు. రవీందర్‌ని ఎంత బ్రతిమాలినా, నచ్చజెప్పినా అతడు సమాధానం చెప్పక పోయేసరికి ప్రేమ్‌కి కోపంతీవ్రస్థాయికి చేరింది. వెంటనే తుపాకీ తీసుకొని రవీందర్‌కి గురిపెట్టి తన నిజస్వరూపం బయటపెట్టాడు. ప్రేమ్ తన స్నేహితుడైన రవీందర్ వెంటే ఉంటూ అతనికే ద్రోహం తలపెట్టాడు. రవీందర్ తాను వండర్ మెషీన్ కనిపెట్టగానే తాను మొట్టమొదట ఆ ఆనందాన్ని తన ప్రాణస్నేహితుడైన ప్రేమ్‌తో పంచుకున్నాడు.


కానీ ప్రేమ్ మాత్రం చిన్నప్పటినుంచీ రవీందర్ గొప్పతనాన్ని సహించలేకపోయేవాడు. అతని ఎదుగుదలని ఓర్వలేక మనసులో అతనిపట్ల ఈర్ష్యతో కూడిన ద్వేషం పెంచుకున్నాడు. రవీందర్ టామీని ప్రేమ్ వద్దకి పంపినప్పుడే అతనికి వండర్ మెషీన్ సక్సెస్ గురించి పూర్తిగా అర్థమయ్యింది. ప్రేమ్ ఆ మరుసటిరోజే ఆ విషయాన్ని ఫ్లైయింగ్ బర్డ్స్ కంపెనీ ఎండీకి తెలిపాడు. ఎప్పటినుంచో వండర్ మెషీన్ సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న ప్రేమ్ మరియు ఆ ఎండీలు ఆరోజు రవీందర్ స్వార్డ్స్ కంపెనీకి వెళ్తున్నాడని తెలిసి పథకం ప్రకారం అతన్ని కిడ్నాప్ చేసి వండర్ మెషీన్ వివరాలు సంపాదించాలనుకున్నారు. కానీ రవీందర్ అక్కడికి వండర్ మెషీన్ జర్నీలోనే రావడంతో వారి నుంచి ఎంతో సులువుగా తప్పించుకొనిపోయాడు. ఆ తరువాత తమ పథకం విధానాన్ని మార్చిన ప్రేమ్ ఆ కిడ్నాప్‌ను తెలివిగా స్వార్డ్స్ కంపెనీ ఎండీపై నెట్టాడు. అలాగే కారు డ్రైవర్‌కి డబ్బిచ్చి అతనితో అబద్ధం చెప్పించాడు ప్రేమ్. ఆ తరువాత పథకం ప్రకారం రవీందర్‌ని ఫ్లైయింగ్ బర్డ్స్‌కి తీసుకెళ్లడం, అతనివద్ద ఆ వివరాలు తెలుసుకోడానికి ప్రయత్నించడం జరిగాయి. కానీ ఎంత ప్రయత్నించినా, ఎన్నివిధాలుగా ప్రయత్నించినా రవీందర్ వివరాలు చెప్పకపోవడంతో చివరిగా లతను కిడ్నాప్ చేయించాడు ప్రేమ్. అప్పటికీ రవీందర్ వివరాలను బయటపెట్టకపోవడంతో ప్రేమ్‌కి తన నిజస్వరూపం బయట పెట్టాల్సిన అసవరం వచ్చింది. ప్రేమ్ చేసిన ద్రోహాన్ని రవీందర్ ఇముడ్చుకోలేక పోయాడు. తాను ప్రాణంగా భావించిన తన స్నేహితుడే డబ్బుకోసం అంతటి ద్రోహానికి పాల్పడతాడని రవీందర్ ఊహించలేదు. అందుకే రవీంద్ర ప్రేమ్ ద్రోహాన్ని చూసి తన కళ్ళని తానే నమ్మలేకపోయాడు. ఆ క్షణంలో వర్ణనాతీత క్షోభను అనుభవించాడు.

రవీందర్ కాసేపటికి ప్రేమ్ ఇచ్చిన షాక్ నుంచి తేరుకున్నాడు. ప్రేమ్ క్రూరంగా లతని చంపివేస్తానని బెదిరించసాగాడు. అయినాసరే రవీందర్ భయపడకపోయేసరికి ప్రేమ్ మరింత క్రూరంగా మారి నిర్దాక్షిణ్యంగా లతని షూట్‌చేశాడు. అది చూసిన రవీందర్ పగలబడి నవ్వాడు. లతకు ఏం కాలేదు. కారణం ఆమె లతకాదు అది రవీందర్ ముందుచూపుతో లత రూపంలో తయారుచేసిన అచ్చం మనిషిలానే ఉండే ఒక రోబో. రవీందర్ లత క్షేమంకోసం, ఆమెని ఆస్ట్రేలియా పంపించిన ఆ సమయంలో అతని అవసరాలను తీర్చడం కోసం ఆ రోబోని తయారు చేశాడు. ఆ విషయాన్ని చర్చించే సందర్భం రాకపోవడంతో రవీందర్ ఆ విషయం ప్రేమ్‌కి

చెప్పలేదు. కిడ్నాపర్స్ ఫోన్ చేసినపుడు కూడా వారు వండర్ మెషిన్‌ను ఏదైనా చేస్తారనే రవీందర్ భయపడ్డాడు కానీ లత గురించికాదు. రవీందర్ ఇచ్చిన టెక్నికల్ షాక్ నుంచి ప్రేమ్ తేరుకోలేకపోయాడు. చేతిదాకా వచ్చిన ముద్ద నోట్లో పెట్టుకొనే లోపే గ్రద్దవచ్చి ఎత్తుకుపోయినట్లయ్యింది ప్రేమ్‌కి. రవీందర్‌ని ఏదైనా చేద్దామనేలోపే అతడు అక్కడి నుంచి మాయమైపోయాడు. ప్రేమ్ మరియు ఫ్లైయింగ్ బర్డ్స్ ఎండీ చివరికి ఒక నిర్ణయానికి వచ్చారు. తమకెలాగూ ఆ వండర్ మెషీన్ దక్కదని తెలుసుకున్న వారు దాన్ని శాశ్వతంగా నాశనం చెయ్యాలని నిశ్చయించుకున్నారు. వారు వెంటనే రవీందర్ ఇంటికి బయలుదేరారు.

మాయమైన రవీందర్ నేరుగా డీసీపి వద్ద ప్రత్యక్షమయ్యి జరిగిన విషయమంతా చెప్పి ప్రేమ్ తదితరులు తరువాత ఏం చేస్తారో ఊహించి నేరుగా ఆయన్ని తన ఇంటికే తీసుకెళ్లాడు. రవీందర్, డీసీపి మరియు పోలీసులు తన ఇంట్లో అడుగుపెట్టే సమయానికే ప్రేమ్ తదితరులు అతికష్టం మీద వండర్ మెషీన్ డోరుని తెరిచారు. ఆ మరుక్షణంలో బాహ్య ప్రపంచంలో జర్నీలో ఉన్న రవీందర్ మాయమైపోయి వండర్ మెషీన్ క్యాబిన్ లో ఉన్న అతని ఒరిజినల్ బాడీ లోకి ఒరిజినల్ స్టేట్‌కి వచ్చేశాడు. వారు అతన్ని బయటికి లాగి చంపడానికి ప్రయత్నించే లోపే డీసీపి,పోలీసులు వచ్చి వారిని అరెస్టుచేసి కోర్టుకు తరలించారు. కోర్టులో న్యాయమూర్తి వారుచేసిన నేరాలకు కఠినశిక్ష విధించారు. రవీందర్ మేధా సంపత్తిని, అతని అశయాన్ని మెచ్చుకొని కోర్టు అతన్ని ప్రశంసించింది. ఆ తరువాత స్వార్డ్స్ మరియు అనేక పెద్దపెద్ద కంపెనీలు అతని వండర్ మెషీన్స్‌ను తయారుచెయ్యడానికి అంగీకరించాయి. రవీందర్ తానే స్వయంగా ఎన్నో వండర్ మెషీన్స్‌ని తయారు చేసి అందరికీ అందుబాటులోకి తెచ్చాడు. ఆ రోజు నుంచి ఈ ప్రపంచంలో యాక్సి డెంట్లనేవి కనుమరుగైనాయి. రవీందర్ భార్య లత కూడా ఆస్ట్రేలియా నుంచి సెకనులో వండర్ మెషీన్‌లో వచ్చి వాలిపోయింది. తన భర్త ఆశయం నెరవేరినందుకు ఆమె ఎంతో సంతోషించింది. ప్రపంచానికి ఇంతటి మేలుచేసిన రవీందర్ చిరస్థాయిగా ప్రజల మనసుల్లో నిలిచిపోయాడు.

- THE END -


నీ కోసం
ప్రతీ క్షణం

నీకోసం ప్రతీక్షణం...

- My eyes never leave you.

❋ రాణి రెండు కళ్ళూ ఎర్రగా మారిపోయాయి. ఆమె కళ్ళలో నుంచి కన్నీళ్ళు ప్రవాహంలా ఉప్పొంగుతున్నాయి.

* అంతలో రాణి తల్లి అక్కడికి వచ్చింది. "పెళ్లయిన తర్వాత కూడా నువ్వు చదువుకోవడానికి పెళ్లికొడుకు ఒప్పుకున్నాడని చెప్పిన తర్వాత కూడా నువ్విలా బాధపడడం సరికాదమ్మా...! నాన్న చూశారంటే బాధపడతారు. లే...రెడీ అవ్వు" అంటూ రాణిని ప్రేమగా దగ్గరకు తీసుకొంది ఆమెతల్లి.
* కానీ రాణి బాధ క్షణక్షణం ఎక్కువవసాగింది. ఆమె ఎంత బ్రతిమాలినా తన తల్లిదండ్రులు ఆ పెళ్లి జరిపించితీరాలని నిశ్చయించుకున్నారు. ఎందు కంటే అబ్బాయి గుణవంతుడు, గవర్నమెంట్ ఉద్యోగస్తుడు. అన్నింటికీ మించి రాణిని ప్రేమగా చూసుకుంటాడని వారి గట్టినమ్మకం.

❋ రాణి అయిష్టంగానే రెడీ అయ్యింది. తన మనసులోని బాధ కట్టలు తెంచుకుంది. చూస్తూ చూస్తూనే ఆమె పెళ్లి జరిగిపోయింది.

* పెళ్లికొడుకు రాజు ఆమెని బాధపడవద్దనీ పెళ్లయిన తర్వాత తాను కోరిన విధంగా చదువుకోవచ్చని, నచ్చినన్నాళ్ళు తల్లిదండ్రుల వద్ద ఉండవచ్చని, కాబట్టి ఇంకెందుకు భయపడడం అని పెళ్లి పీటల మీద కూడా ఆమెకి భరోసా ఇచ్చాడు.

❋ రాణికి పెళ్లయిన కొన్నిరోజులకి ఆమె అత్తవారింటికి వెళ్లాల్సి వచ్చింది. ఆమె అయిష్టంగానే బయలుదేరింది.

* కానీ ఆమెకి తన భర్త రాజు నుంచి పూర్తిస్థాయిలో తోడ్పాటు లభిస్తుంది. అతడు ఆమెని ప్రాణంగా చూసుకుంటున్నాడు.
* రాజు, రాణి మరియు వారి బంధువులు కొందరు రాజు కారులో రాజు ఇంటికి హైదరాబాద్ బయలుదేరారు.

❋ రాజు డ్రైవర్ గోపి డ్రైవింగ్ చేస్తున్నాడు. పెళ్లి పనుల్లో అలసిపోయి ఉన్న గోపికి రాత్రి 12 అయ్యేసరికి నిద్ర ముంచుకొస్తుంది.

* కానీ ఉదయం 7 గంటల 20 నిమిషాలకి ముహూర్తం ఉండడంతో అతను మితిమీరిన వేగంతో కునికిపాట్లు పడుతూనే కారు నడుపుతున్నాడు.

* రెప్పపాటులో గోపి హైవే దాటుతున్న ఒక వ్యక్తిని కారుతో గుద్దేశాడు.
* గోపికి భయంతో ఏం చెయ్యాలో తెలియలేదు. కారులో ఉన్నవారంతా గాఢ నిద్రలో ఉన్నారు.
* అర్థరాత్రి కావడంతో రోడ్డంతా నిర్మానుష్యంగా ఉంది. గోపి పోలీసుకేసు అయితే తన జీవితం నాశనం అయ్యిపోతుందని భావించి కనీసం ఏం జరిగిందో కూడా చూడకుండానే కారు వేగం మరింత పెంచి ముహూర్త సమయానికి హైదరాబాద్‌లోని రాజు ఇంటికి చేరుకున్నాడు.

❋ జరిగిన నిజం తెలిస్తే రాజు అతన్ని పనిలోనుంచి తీసెయ్యడమేకాకుండా పోలీసులకి కూడా తెలియజేసే ప్రమాదముందని గోపి ఆ యాక్సిడెంట్ గురించి రాజుకి కూడా చెప్పలేదు.

* కానీ గోపి ప్రతీక్షణం ఏం జరుగుతుందోనని, ఎక్కడ పోలీసులు అతన్ని వెదుక్కుంటూ వస్తారోనని భయపడసాగాడు.

❋ గోపి ఎంతో భయపడుతూ టి.వి లో వార్తలు చూస్తున్నాడు. తాను చేసిన ఆ యాక్సిడెంట్ గురించి న్యూస్ చూస్తున్న గోపికి ఒళ్ళంతా చెమట్లుపట్టాయి. అతని గొంతు తడి ఆరిపోయింది. భయంతో అతని కాళ్ళు వణకసాగాయి.

* గోపి ప్రవర్తనను గమనించిన రాణి ఆశ్చర్య పడింది. ఆమె అతన్ని పిలిచి అనుమానంగా మొహంపెట్టి ఏం జరిగిందని అడిగింది. అతడు ఏమీ లేదన్నాడు. ఆమె అతని నుంచి నిజం రాబట్టాలని ఆలోచించి కావాలనే ఆమెకి జరిగిందంతా తెలుసని కాబట్టి నిజం ఒప్పుకోమని అంది. లేదంటే రాజుకి చెప్తానంది.
* గోపి ఒక నవ్వు నవ్వి రెండు రాత్రులుగా నిద్రలేకపోవడం వల్లనే తాను అలా ఉన్నట్లు ఆమెకి చెప్పాడు.
* గోపి రాణికి ఆ యాక్సిడెంట్ గురించి తెలిసిఉంటుందేమోనని భయపడసాగాడు.

❋ రాణి తాను ఆ పెళ్లి అయిష్టంతో చేసుకున్నప్పటికీ రాజుప్రేమ ఆమె అయిష్టతని ఇష్టంగా మార్చగలిగింది. పెళ్లయిన పదిరోజులకే వారి బంధం ధృఢపడింది.

* కాలంతో పాటే ఆమెకి గోపిపై అనుమానం పెరగసాగింది.

❋ ఒకరోజు రాణి రాజుతో గోపి ప్రవర్తనను గురించి చెప్పింది. అతను మంచి వాడుకాదనీ, ఏదో తప్పుని కప్పిపుచ్చడానికి అతను ప్రయత్నిస్తున్నట్లు ఆమెకి అనుమానంగా ఉందని చెప్పింది.

- రాజు గోపి చాలా నమ్మకస్తుడనీ, నిజాయితీపరుడనీ అతనికి కాస్త మొహ మాటం ఎక్కువకావడంతో ఆమెవద్ద కాస్త విచిత్రంగా ప్రవర్తించి ఉండ వచ్చని రాజు అన్నాడు.
- కానీ రాణి మనసుమాత్రం గోపిని ఏదో ఒక మూలన అనుమానిస్తూనే ఉంది.

❋ పెళ్లి హడావిడి పూర్తిగా ముగిసింది. రాణి తల్లిదండ్రులు, బంధువులంతా ఎవరి ఇళ్ళకు వారు వెళ్లిపోయారు.

- గోపి మాత్రం రాణి తన గురించి ఏమనుకుంటుందోనని, రాజుకు ఆ యాక్సిడెంట్ గురించి చెప్పేస్తుందేమోనని భయపడుతూ ఆమెను ఒక కంట కనిపెడుతూనే ఉన్నాడు.
- రాణి పెళ్లయి అన్నిరోజులైనా గోపి ఆమెతో మాట్లాడడానికి ఎప్పుడూ ధైర్యం చెయ్యలేదు.
- ఆమె ఏదైనా పనిచెప్తే ఆ వస్తువులు తెచ్చి పనిమనిషి కాంతమ్మకు ఇచ్చి అమ్మగారికి ఇమ్మని చెప్పేవాడు.
- కాంతమ్మ మాత్రం రాణితో చాలా అభిమానంతో వ్యవహరించేది.
- రాణి ఒకరోజు వంటగదిలో వంటచేసుకుంటూ చాలా బిజీగా ఉంది.
- అంతలో అకస్మాత్తుగా ఆమె భుజంపై ఎవరో చెయ్యివేసినట్లు రాణికి అన్పించింది.
- వెనక్కి తిరిగి చూడగానే ఆమెకి రెండు కళ్ళు గాలిలో తేలుతూ కన్పించాయి.
- ఆమె భయంతో గట్టిగా అరిచింది. కాంతమ్మ వెంటనే పరిగెత్తుకుంటూవచ్చి ఏం జరిగిందని అడిగింది.
- రాణి ఎంతో భయపడుతూ జరిగిన విషయం చెప్పింది.
- కాంతమ్మ అదంతా తన భ్రమ అయ్యిఉంటుందనీ దిష్టితీస్తానని చెప్పి ఆమెకి దిష్టితీసి మరేం పర్వాలేదని అంది.
- డ్రైవర్ గోపి అదంతా డోర్ చాటునుంచి గమనిస్తున్నాడు.

❋ అంతలో రాజు అక్కడికి వచ్చాడు. గోపిని అక్కడేం చేస్తున్నావని అడిగాడు. గోపి మంచి నీళ్ళకోసం అక్కడికి వచ్చానని అక్కడ అమ్మగారు అలా కంగారు పడడంతో అతనికి కూడా భయం వేసిందని అన్నాడు.

- ⋆ రాణి భయంతో రాజుని కౌగిలించుకుని గోపివైపు చూసింది. అతడు ఆమెని తీక్షణంగా చూస్తూ అక్కడి నుంచి వెళ్లిపోయాడు.
- ⋆ రాణి రాజుతో గోపిని ఉద్యోగంలోనుంచి తీసివెయ్యమని అడిగింది. రాజు గోపి మంచివాడని అలా చెయ్యకూడదని ఆమెకి సర్దిచెప్పాడు.

❋ రాణి ఆ మరుసటిరోజు కాంతమ్మని పిలిచి గోపి ఎలాంటి వాడని అడిగింది.

- ⋆ కాంతమ్మ కూడా గోపి చాలా మంచివాడని పేరుకి డ్రైవర్ అయినాసరే ఇంట్లోవాడిలా నమ్మకంగా ఉంటాడని చెప్పింది.
- ⋆ రాణి ఆ మాటలు విని అతని గురించి కాంతమ్మతో వ్యతిరేకంగా ఏమీ మాట్లాడలేకపోయింది.
- ⋆ రాణి ఆరోజు జరిగిన విషయాలన్నీ తన డైరీలో వ్రాసింది. ఆమెని కలత పెడుతున్న ఆ కళ్ళు గురించి పదేపదే అందులో ప్రస్తావించింది.

❋ ఆ తరువాత రాణి సోఫాలో కూర్చుని టి.వి.చూస్తుంది. రాజు ఆమెకి ఫోన్‌చేసి తాను రావడం ఆలస్యమౌతుందని చెప్పాడు.

- ⋆ కాంతమ్మ పనిమీద బయటికి వెళ్లింది.

❋ ఇంట్లో రాణి మాత్రమే ఉంది. సమయం రాత్రి 9 అయ్యింది.

- ⋆ రాణి టి.వి లో హర్రర్ మూవీ చూస్తుంది. అకస్మాత్తుగా కరెంట్‌పోయింది.
- ⋆ రాణి కొవ్వొత్తి కోసం వెదికింది. చాలాసేపటికి ఆమెకి కొవ్వొత్తి దొరికింది.
- ⋆ ఆమె అగ్గిపుల్లగీసి కొవ్వొత్తి వెలిగిస్తూంది. ఆమె ఎదురుగా ఆ రెండు కళ్ళూ ప్రత్యక్షమయ్యాయి. అంతా చీకటి. రెండు కళ్ళు మాత్రం స్పష్టంగా కన్పిస్తున్నాయి.
- ⋆ రాణి గుండె జారిపోయింది. ఆమె గట్టిగా అరిచి క్రిందపడిపోయింది.

❋ అంతలో కాంతమ్మ వచ్చింది, కరెంట్ వచ్చింది.

- ⋆ కాంతమ్మ రాణి మొహంపై నీళ్ళు చల్లి ఆమెని స్పృహలోకి వచ్చేలా చేసింది.
- ⋆ అంతలో రాజు, గోపిలు ఆఫీస్ నుంచి వచ్చారు.

* రాణి భయంతో వణికిపోతుంది. రాజు ఆమెని దగ్గరకితీసుకొని ధైర్యం చెప్పాడు.
* ఆమె మాత్రం గోపి వైపే చూస్తూ ఉంది. అతడు వెనక్కితిరిగి రాణిని చూస్తూ అక్కడినుంచి కార్ వద్దకు వెళ్లిపోయాడు.
* రాణి గోపిని పని మాన్పించెయ్యమని రాజుతో వివాదానికి దిగింది. కానీ రాజు ఒప్పుకోలేదు.

❁ రాజు రాణిని ఎవరైనా మంచి సైకియాట్రిస్ట్ వద్దకి తీసుకెళ్లాలని నిర్ణయించుకుని గోపిని కారు తియ్యమన్నాడు.

* గోపి తమతో రావడం ఆమెకి ఇష్టంలేదని, కాబట్టి వారిద్దరూ మాత్రమే డాక్టర్ వద్దకి వెళ్దామని రాణి పట్టుపట్టింది.
* రాణి కోరిక ప్రకారం రాజు గోపిని ఇంటివద్దనే ఉండిపొమ్మని చెప్పి రాణిని డాక్టర్ వద్దకు తీసుకెళ్లాడు.

❁ గోపి కాంతమ్మ దగ్గరకి వెళ్లి ఆమెని టీ పెట్టి ఇమ్మన్నాడు.

* కాంతమ్మ వంటగదిలోకి వెళ్లి టీ పెడుతూఉంది.
* గోపి హడావిడిగా రాణి రూంలోకి ప్రవేశించాడు. ఆమెకి డైరీవ్రాసే అలవాటు ఉందని తెలుసుకున్న గోపి ఆమె డైరీకోసం వెదికాడు.
* గోపి తాను యాక్సిడెంట్ చేసిన రోజునాటి పేజీతీసి చదవడం ప్రారంభించాడు.
* అంతలో కాంతమ్మ పిలవడంతో డైరీ మూస్తూ ఆ పేజీలో 'యాక్సిడెంట్' అనే పదాన్ని చూశాడు.
* గోపి అనుమానం నిజమైంది. రాణికి తానుచేసిన యాక్సిడెంట్ గురించి తెలుసనే నిర్ధారణకి వచ్చాడు గోపి.
* గోపిలో భయం తీవ్రస్థాయికి చేరింది.
* కాంతమ్మ గోపికి టీ ఇస్తూ ఎక్కడికెళ్లావని అడిగింది. గోపి కంగారుగా అతనికి టీ వద్దని అక్కడినుంచి వెళ్లిపోవడానికి ప్రయత్నించాడు.
* కాంతమ్మ మరెందుకు టీ అడిగావని అతన్ని ప్రశ్నించేలోపే గోపి అక్కడినుంచి వెళ్లిపోయాడు.

❋ రాజు రాణిని సైకియాట్రిస్ట్ వద్దకు తీసుకెళ్లాడు. డాక్టర్ ఆమెని ఆందోళన చెందవద్దనీ ఆమె సమస్యని ధైర్యంగా చెప్పమని అన్నాడు.

* రాణి తనకి ఆ కళ్ళు పదేపదే కనబడుతున్నాయని ఆ చూపుకి ఆమెకి చాలా భయంగా ఉందని అంది.
* డాక్టర్ ఆమె మాటలు విని ఆమె ఏదో విషయానికో లేక ఎవరో వ్యక్తికో అనవసరంగా భయపడుతుందని అన్నాడు.
* డాక్టర్ తనకి ఈవిధంగా ఎంతకాలంనుంచి అనిపిస్తుందని రాణిని అడిగాడు.
* రాణి పెళ్ళయిన కొన్నాళ్ళనుంచే అలా అనిపిస్తుందనీ, పెళ్లికి ముందు తనకు ఎలాంటి మానసిక సమస్యాలేదని చెప్పింది.
* అది విన్న డాక్టర్ ఆమెని బయటికి వెళ్లి వెయిట్ చెయ్యమన్నాడు.

❋ డాక్టర్ రాజుతో ఆమె తరచూ ఏదైనా విషయం గురించి అతనితో గొడవ పడుతుందా అని అడిగాడు.

* రాజు వాళ్ళది అన్యోన్య దాంపత్యమని వారి మధ్య ఎలాంటి గొడవలూలేవని సమాధానమిచ్చాడు.
* డాక్టర్ కనీసం వారు తరచూ ఏదైనా విషయానికి వాదోపవాదాలు జరుపు కుంటారా అని అడిగాడు.
* రాజు గోపి విషయంలో వారి మధ్య కొన్నిసార్లు సంఘర్షణ తలెత్తిందని చెప్పాడు.
* డాక్టర్ గోపి ఎవరని ప్రశ్నించగా రాజు అతను డ్రైవర్ అనీ, రాణికి అతనంటే అస్సలు నచ్చదని అతన్ని ఉద్యోగంలోనుంచి తీసివెయ్యమని చాలాసార్లు చెప్పిందని అన్నాడు.

❋ డాక్టర్ రాజుని బయటికి వెళ్లమనిచెప్పి రాణిని లోపలికి పిలిచాడు.

* ఆమెని గోపి గురించి ప్రశ్నించాడు. రాణి గోపి ప్రవర్తన సరిగ్గాలేదని, అతడు ఏదో తప్పు చేశాడనీ కానీ అమాయకుడిలా నటిస్తున్నాడని డాక్టర్‌కి చెప్పింది.
* అతన్ని అనుమానిస్తున్న కారణంగా గోపి ఆమెని ఎప్పుడూ కోపంగా చూస్తు న్నాడని, అతని చూపులు చూస్తుంటే ఆమెకి చాలా భయం కలుగుతుందనీ

అందుకే అతన్ని పనిలోంచి తీసివెయ్యమని తన భర్తని ఎన్నోసార్లు బ్రతిమాలిన విషయం చెప్పింది.

❋ డాక్టర్ ఆమెకి కన్పించే కళ్ళు మరెవరివోకావని, అవి ఆ గోపి కళ్ళేనని ఆమె అతని చూపుల్ని చూసి భయపడినందువల్ల సబ్‌కాన్షియస్ మైండ్‌లో వాటి రూపం ముద్ర పడిపోయిందనీ అందుకే ఒంటరిగా ఉన్నప్పుడల్లా ఆ కళ్ళు తన ముందు ప్రత్యక్షమైనట్లు ఊహించుకుని ఆమె భయపడుతుందనీ అన్నాడు.

- ⋆ రాణి డాక్టర్ మాటలతో ఏకీభవించలేదు. ఆమెకి గోపి కళ్ళలో ఆమెపై కోపం కనబడుతుందనీ కానీ ఆమెకి గాలిలో కనిపించే కళ్ళలో కోపంలేదనీ ఆమెని ఆత్రంగా చూస్తున్నట్లు ఆ కళ్ళలో తెలుస్తుందని అంది.
- ⋆ డాక్టర్ అదంతా తన ఊహ అనీ ఈసారి గోపి కళ్ళను నిశితంగా పరిశీలించి తనకు గాలిలో కనబడే ఆ కళ్ళతో పోల్చుకొని చూడమనీ గోపి కళ్ళూ, తనకు కన్పించే కళ్ళూ ఒకేలా కన్పిస్తాయని అన్నాడు.
- ⋆ ఎప్పుడైతే ఆమెకి గోపి చూపులో తనకు గాలిలో కనిపించే కళ్ళలో ఉన్న భావమే కన్పిస్తుందో అప్పటి నుంచి ఆమెకి ఆ కళ్ళు కన్పించినట్లు మళ్ళీ ఆ భావన కలగదని చెప్పాడు.
- ⋆ సృష్టిలో తొంభైశాతం పనులకి మానవ మనసు చేసే ఊహలే కారణమనీ కావున పాజిటివ్ థింకింగ్ పెంచుకోమనీ అనవసరంగా గోపిని కూడా అనుమానించవద్దని డాక్టర్ చెప్పాడు.
- ⋆ రాణి డాక్టర్ చెప్పిన ధైర్యంతో కాస్త కుదుటపడిన మనసుతో ఇంటికి చేరుకుంది. ఇకపై గోపిని అనుమానపు దృష్టితో చూడకూడదని నిర్ణయించుకుంది.

❋ గోపి ఇంటికి వెళ్లి తన భయాన్ని పోగొట్టుకోవడానికి విపరీతంగా మద్యం త్రాగాడు.

- ⋆ మత్తులో మునిగిపోయిన అతని మనసులో భయంకరమైన ఆలోచన తలెత్తింది.
- ⋆ తాను ఆ యాక్సిడెంట్ చేసిన విషయం రాణికి మాత్రమే తెలుసు కాబట్టి ఆమెని చంపేస్తే ఆ యాక్సిడెంట్ విషయం శాశ్వతంగా రహస్యంగా మిగిలి పోతుందని భావించాడు.

- ⋆ క్రూరత్వంతో నిండిన ఆలోచనలతో గోపి రాణిని చంపడానికి బయలు దేరాడు.

❋ రాజు రాణిని ఇంటికి తీసుకొనివచ్చాడు. ఆమెని కొంతసేపు రెస్ట్ తీసుకోమని డాక్టర్ ఆమెని ప్రశాంతంగా ఉండే చోటుకి అప్పుడప్పుడూ తీసుకెళ్లమన్నారని కాబట్టి ఆ సాయంత్రం ఆమెని పార్క్‌కి తీసుకెళ్తానన్నాడు.

- ⋆ రాణి సాయంత్రం వరకూ ఎందుకనీ వెంటనే పార్కుకి వెళ్దామనీ ఆ ప్రశాంత వాతావరణంలో మనసు కాస్త కుదుటపడుతుందని అంది.
- ⋆ రాజు, రాణిలు వెంటనే కారు తీసుకొని గ్రీన్ పార్క్‌కి వెళ్లారు.

❋ గోపి కాంతమ్మని కలిసి అమ్మగారెక్కడున్నారని అడిగాడు. కాంతమ్మ భార్యా భర్తలిద్దరూ గ్రీన్ పార్క్‌కి వెళ్లారని చెప్పింది.

- ⋆ కాంతమ్మ అతను త్రాగి ఉండడం గమనించి అతనికి ఆ క్రొత్త అలవాటు ఎక్కడినుంచి వచ్చిందని అడిగి తనకు అతనిపట్ల ఉన్న చనువుతో అతన్ని నానాతిట్లు తిట్టింది.
- ⋆ త్రాగిన మైకంలో అప్పటికే ఆవేశంతో ఊగిపోతున్న గోపి ఆమెని చెంపమీద గట్టిగా కొట్టాడు.ఆమె గ్యాస్ సిలిండర్‌పై బలంగా పడడంతో తల పగిలి వెంటనే చనిపోయింది.
- ⋆ గోపి ఆ హత్య నుంచి తప్పించుకోవడానికి ఆ హత్యను యాక్సిడెంట్‌గా చిత్రీకరించాలని భావించి, వంటగది తలుపులు వేసి గ్యాస్ లీక్‌చేసి కొవ్వొత్తి వెలిగించి అక్కడి నుంచి రాణిని చంపడానికి బయలుదేరాడు.
- ⋆ వంటగది అంతా నెమ్మది నెమ్మదిగా గ్యాస్ లీక్‌అవుతూ ఉంది. అది కొవ్వొత్తిని చేరుకున్న వెంటనే సిలిండర్ పేలి కాంతమ్మ శవం మొత్తం కాలిపోతుంది.

❋ రాజు,రాణిలు పార్క్‌లో సరదాగా ఎంజాయ్ చేస్తున్నారు. రాణి మనసు ఇప్పుడు ప్రశాంతంగా ఉంది. ఆమెకి గోపిపై కోపం కూడా దాదాపుగా పోయింది.

- ⋆ రాణి రాజుతో గోపిని పనిలోనుంచి తీసివెయ్యాల్సిన అవసరం ఇకపై లేదని నవ్వుతూ చెప్పింది.

❋ రాజు తన భార్య ఆనందంగా ఉన్నందుకు ఎంతో సంతోషించాడు.

- ⋆ అంతలో బైక్ వేగంగా అక్కడికి దూసుకొచ్చింది. గోపి బైక్ దిగాడు.

- ★ రాజు రాణికి ఐస్‌క్రీమ్ తీసుకురావడానికి వెళ్లాడు.
- ★ రాణి పార్క్‌ని ఆనుకొని ఉన్న లోయ అందాల్ని చూస్తూ వుంది.
- ★ గోపి తుపాకి నుంచి దూసుకొస్తున్న తూటాలా అక్కడికి వస్తున్నాడు. అతడు రాణిని లోయలోకి తోసి చంపాలని నిర్ణయించుకున్నాడు.

❁ అంతలో రాణి ఫోన్ రింగ్ అయ్యింది. ఆమె వెనక్కి తిరిగి ఫోన్ లిఫ్ట్‌చేసింది.

- ★ ఆమె వెంటనే కంగారుపడుతూ గట్టిగా అరుస్తూ రాజుని పిలిచింది.
- ★ గోపి రాజుని చూసి ప్రక్కకి తప్పుకున్నాడు. తన కోరిక తీరనందుకు బాధ పడ్డాడు. కానీఎలాగైనా ఆమెని వెంటనే చంపెయ్యాలని నిర్ణయించుకున్నాడు.
- ★ రాణి ఏడుస్తూ గ్యాస్ సిలిండర్ పేలిపోయిందని, కాంతమ్మ చనిపోయిందని ప్రక్కింటి ఆవిడ ఫోన్‌చేసి చెప్పారని రాజుతో చెప్పింది.
- ★ రాజు బాధపడుతూ రాణితో కలిసి కంగారుగా ఇంటికి బయలుదేరాడు.

❁ గోపి ఎలాగైనా రాణిని చంపాలని వారినే వెంబడించాడు.

- ★ గోపి కారుతో సమానంగా బైక్‌మీద వారిని వెంబడించసాగాడు. దురదృష్ట వశాత్తు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టడంతో గోపి భయంకరమైన యాక్సిడెంట్‌కి గురయ్యాడు.
- ★ తాను చేసిన యాక్సిడెంట్‌ని కప్పిపుచ్చాలనే ప్రయత్నంలో అనుకోకుండా హత్యచేసి, మరొక హత్య చెయ్యాలని ప్రయత్నిస్తుండగా గోపి యాక్సిడెంట్‌కి గురయ్యాడు. అతన్ని 108 లో దగ్గరలోని హాస్పిటల్‌లో చేర్చారు.
- ★ డాక్టర్లు అతను అప్పటికే చనిపోయాడని చెప్పారు.

❁ రాజు,రాణిలు ఇంటికి చేరుకున్నారు. కాంతమ్మ శవాన్ని చూసి రాణి ఎంత గానో ఏడ్చింది.

- ★ రాజుసైతం అన్ని సంవత్సరాలుగా నమ్మకంగా పనిచేసిన కాంతమ్మ చావుని జీర్ణించుకోలేకపోయాడు.
- ★ రాజు ఫోన్ రింగయ్యింది. గోపికి యాక్సిడెంట్ జరిగిందని తెలుసుకున్న రాజు మరింత క్రుంగిపోయాడు. రాణి కూడా చాలా బాధపడింది.
- ★ వారిద్దరూ అతనికెలా ఉందోననే భయంతో కంగారుగా హాస్పిటల్‌కి పరిగెత్తారు.

* డాక్టర్‌ని కలిసి అతని పరిస్థితి ఏమిటని అడిగాడు. డాక్టర్ అతడు చనిపోయాడనీ, శవాన్ని తీసికెళ్లిపోమని చెప్పాడు.
* రాణి అతను బ్రతికున్నంత కాలం అతన్ని అపార్థం చేసుకున్నాననే బాధతో అతని శవం వద్ద ఎంతో ఏడ్చింది.

❋ అక్కడ వైద్య శాస్త్రానికే అంతుచిక్కని ఒక అద్భుతం జరిగింది.

* రాజు ఆ అద్భుతాన్ని చూసి ఆశ్చర్యపోయాడు. అది చూసి రాణి చాలా సంతోషించింది.
* గోపి తన చేతిని నెమ్మదిగా కదిల్చాడు. డాక్టర్లు అతన్ని ఐసియులో ఉంచి ట్రీట్‌మెంట్ చేశారు.
* గోపి బ్రతికాడనీ, మీరు వెళ్లి చూడవచ్చనే మాటలు డాక్టర్ల నోటి నుండి వినగానే రాజు, రాణిలు ఎంతగానో సంబరపడిపోయారు.

❋ రాణి గోపిని చూడడానికి రాజుతో కలసి లోపలికి వెళ్లింది.అతను కళ్లు తెరిచి రాణివైపు చూశాడు.

* రాణి అతని కళ్ళలోకి చూసింది. ఈసారి నిజంగానే డాక్టరు చెప్పినట్లు అతని చూపుల్లో కోపం కాకుండా ఆ గాలిలో కన్పించే కళ్ళలో కన్పించిన ఆ ఆత్రం అతని కళ్ళలో ఆమెకి కన్పించింది.
* గోపి ఆమెవైపు తదేకంగా చూస్తున్నాడు. అతని కళ్ళలో ఆమెపట్ల ఏదో తెలియని భావం కన్పిస్తుంది. రాణికి ఆ గాలిలో చూసిన కళ్ళే ప్రత్యక్షంగా గోపి కళ్ళుగా కన్పిస్తున్నట్లు అనిపించింది.
* అతడు బ్రతికినందుకు వారిద్దరూ చాలా సంతోషించారు.

❋ రాజు,రాణిలు కాంతమ్మ చావుతో ఇకపై ఆ ఇంట్లో ఉండలేమని నిర్ణయించుకున్నారు.

* వారు ఒక అద్దె ఇల్లు చూసుకొని అక్కడికి వారి సామాన్లతో మారిపోయారు.
* గోపిని డిశ్చార్జ్ చేయించి రాణి,రాజులు నేరుగా వారింటికి తీసుకెళ్లారు.
* గోపి ఉదయం నుంచి రాత్రి వరకూ రాణిని తదేకంగా అలాగే చూసేవాడు.
* మొదట్లో రాణి సరిపెట్టుకున్నా కొన్నాళ్ళకి అతని క్రొత్త ప్రవర్తన కూడా ఆమెకి చాలా ఇబ్బందిగా మారింది. ఆ కళ్ళు మరల ముందులాగే ఆమెకి పదే పదే గుర్తొచ్చి నిద్రపట్టనిచ్చేవి కావు.

* గోపి ప్రవర్తన రాజుకి చాలా కోపాన్ని తెప్పించింది. తన భార్య మళ్ళీ భయానికి లోనుకావడం అతను సహించలేకపోయాడు.

❋ రాజు గోపిని మందలించడంతో అతడు ఆ రోజు నుంచి రాణిని చాటుగా చూసి ఆనందించేవాడు.

* అది గమనించిన రాజు చిన్నప్పటి నుంచీ నమ్మకంగా పనిచేసినందున గోపిని ఉద్యోగంలోంచి తీసెయ్యలేక రాణిని అతనితోపాటు ఆఫీస్‌కి తీసు కెళ్ళడం ప్రారంభించాడు.
* దానితో గోపికి రాణిని చూడడం కుదిరేది కాదు.

❋ రాణి, రాజులు ఆఫీసుకి వెళ్ళిపోయిన తరువాత గోపి రాణి గదికి వెళ్లాడు.

* ఆమె వస్తువుల్ని, దుస్తుల్ని తాకి ఆనందించాడు.
* గోపి ఆమె డైరీ తీసాడు. అందులో భాగంగా అతను తాను యాక్సిడెంట్ చేసిన రోజుకి సంబంధించిన పేజీని కూడా చదివాడు. అందులో తాను యాక్సిడెంటల్‌గా కలిసి ప్రాణంగా ప్రేమించిన రవిని పొందలేకపోయానని రాణి వ్రాసుకుంది. అది చదివిన గోపి చాలా ఆనందపడ్డాడు. ఆ తరువాత పేజీల్లో రాజు ఆమెని ప్రాణంగా చూసుకుంటున్నట్లు, రవిని పెళ్లిచేసుకున్నా సరే ఆమె అంత ఆనందంగా ఉండదేమోనని వ్రాసుకుంది.

❋ గోపి రాణికి పెళ్లికాకముందు జరిగిన విషయాలు, రవిని ప్రేమించడం, అతన్నే పెళ్లి చేసుకోవాలనుకోవడం వంటి విషయాల్ని చదివాడు.

* ఆమె రాజుతో పెళ్లిని ఎలాగైనా తప్పించుకోవాలని భావించి తాను ఇంకా పెద్ద చదువులు చదవాలని కోరుకుంటున్నట్లు, దానికి పెళ్లి అవరోధం కాబట్టి తాను ఆ పెళ్లి చేసుకోనని తన తల్లిదండ్రులకి చెప్పి చాలా ఏడ్చినట్లు రాణి వ్రాసింది.
* రాణి తన ప్రేమ విషయం తల్లిదండ్రులకి చెప్పే ధైర్యంలేక విధికి తలవంచి ఇష్టంలేకపోయినా రాజుతో పెళ్లికి అంగీకరించిన విషయం కూడా వ్రాసు కుంది.
* అది చదివిన గోపి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. అతడు చాలా బాధపడ్డాడు.
* గోపి రాణి,రవిల ప్రేమను చదివి ఎంతో ఆనందించాడు.

❋ ఆ రోజునుంచి గోపి రాజు, రాణిలు ఆఫీసుకి వెళ్లగానే రాణి డైరీ తీసి ప్రతిరోజూ రవి, రాణిల ప్రేమ, వారి మధురానుభూతులు చదివి విపరీతంగా ప్రవర్తిస్తూ విచిత్ర ధోరణిలో నవ్వుకొనేవాడు. ఎగిరి నాట్యం చేసేవాడు, పిచ్చివాడిలా ప్రవర్తించేవాడు, రాణి విడిచిన వస్త్రాలు తాకి ఆనందించేవాడు.

❋ ఒక రోజు అనుకోకుండా రాజు అతని ప్రవర్తన, పిచ్చి చేష్టలు చూశాడు. అతనికి విపరీతంగా కోపం వచ్చింది.

* రాజు మొహం కోపంతో కందిపోయింది. అతని కళ్ళు ఎర్రగా మారి పోయాయి. అతను ఆవేశంతో ఊగిపోయాడు.
* రాజు గోపిని తీవ్రంగా కొట్టి మెడపెట్టి ఇంట్లోంచి బయటికి నెట్టివేశాడు. రాణి గోపిని తీవ్రంగా దూషించింది.
* గోపి రాజు, రాణిల వైపు కోపంగా చూస్తూ గేటువద్ద నుంచి దూరంగా నడుస్తూ వెళ్లిపోయాడు.

❋ అదేరోజు. అర్ధరాత్రి. సమయం 12 అయ్యింది. ఎవరో తలుపుకొట్టినట్లయ్యింది.

* రాజు ఆ సమయంలో తలుపు కొట్టింది ఎవరై ఉంటారా అని ఆలోచిస్తూ తలుపు తీశాడు.
* ఎదురుగా గోపి గొడ్డలితో కన్పించాడు. సైకోలా రాజుపై దాడిచేశాడు. రాణిని చంపడానికి విశ్వప్రయత్నాలు చేశాడు.
* రాజు ఎలాగో కష్టపడి గోపి నుంచి తప్పించుకున్నాడు. రాణిని కూడా కాపాడుకోగలిగాడు.
* అంతలో రాణి పోలీసులకి ఫోన్ చేసింది. సమయానికి వచ్చిన పోలీసులు గోపిని పట్టుకున్నారు.
* రాజు గోపి వింత ప్రవర్తన చూసి, అతనికి సైకలాజికల్‌గా ఏదో సమస్య ఉందని భావించాడు. గోపికి కూడా స్వంతవారు ఎవరూ లేకపోవడంతో అతనికి తానే స్వయంగా ట్రీట్‌మెంట్ ఇప్పించాలనుకున్నాడు.

❋ పోలీసుల సహాయంతో రాజు గోపిని సైకియాట్రిస్ట్ వద్దకు తీసుకెళ్లాడు. రాణి భయపడుతుండడంతో ఆమెని తీసుకొనిరాలేదు.

* ఆ డాక్టర్‌కి గోపి మానసిక పరిస్థితి అర్థంకాకపోగా అతని ప్రవర్తనచూసి భయపడ్డాడు. తనవల్లకాదని తేల్చిచెప్పేశాడు.

* రాజువాళ్ళ ఎదురింట్లో ఉండే ఒక ముసలావిడ గోపికి దయ్యం పట్టిందనీ అతన్ని భూతవైద్యుని వద్దకు తీసుకెళ్లాలని అంది.
* రాజు అతనికి అలాంటివాటిపై నమ్మకం లేకపోయినా తప్పక, అతన్ని అలాగే వదిలివెయ్యలేక కొంతమంది మనుషుల సాయంతో అతన్ని భూత వైద్యుని వద్దకు తీసుకెళ్ళడానికి ప్రయత్నించాడు.
* రాజు ప్రయత్నం విఫలమయ్యింది. గోపి రాజుతోపాటుగా అందరిమీదా దాడిచేసి చివరిగా రాణిని చంపడానికి ప్రయత్నించాడు. ఆమె ఎంతో భయానికి లోనైంది.

❋ అంతలో ఆ ఊరిజనం ద్వారా విషయాన్ని తెలుసుకున్న ప్రఖ్యాత సిద్ధాంతి 'రామానుజం' అక్కడికి చేరుకున్నాడు.

* అతను అతికష్టం మీద ఏవో మంత్రాలు చదివి, తాయత్తు కట్టి చివరికి గోపిని నిలువరించగలిగాడు.
* రామానుజం తాను ఊరిజనం ద్వారా గోపి ప్రవర్తన మొత్తం తెలుసుకున్నట్లు చెప్పాడు. గోపి జాతకం తెప్పించి చూసినట్లు చెప్పాడు.
* రామానుజం వారికి ఒక భయంకరమైన నమ్మలేని నిజాన్ని తెలియజేశాడు.

❋ గోపి వాస్తవానికి లారీగుద్ది యాక్సిడెంట్‌కి గురయ్యిన రోజే చనిపోయాడని రామానుజం చెప్పాడు. ఆ విషయాన్ని అతను గోపి జాతకం చూసి తెలుసు కున్నట్లు చెప్పాడు.

* అదలా ఉండగా ఇప్పుడు గోపిగా ఈ అరాచకాల్ని సృష్టిస్తూ, రాణిని చంప డమే ధ్యేయంగా మార్చుకున్న ఈ వ్యక్తి ఒక ప్రేతాత్మ అనీ అతడు గోపి శరీరాన్ని ఆవాసంగా చేసుకొని తనయొక్క తీరని కోరికని నెరవేర్చుకోవాలని ప్రయత్నిస్తున్నాడనీ చెప్పాడు. అది తెలుసుకున్న రాజు,రాణిలు చాలా భయ పడ్డారు.

❋ సిద్ధాంతి ఏదో తీర్థం చల్లగానే ఒక వికృతమైన రూపం గోపి శరీరం నుంచి బయటికి వచ్చింది.

* సిద్ధాంతి ఆ ఆత్మని తానెవరో చెప్పమనీ లేదంటే శాశ్వతంగా తనని నాశనం చేస్తానని బెదిరించాడు.

* దానితో ఆ వికృతరూపం ఒక యువకుడిగా మారింది.
* అతన్ని చూడగానే రాణి ఆశ్చర్యంతో కూడిన విషాదంలో మునిగిపోయింది. అతను మరెవరో కాదు. ఆమెని ప్రాణంగా ప్రేమించిన, ఆమె ప్రాణంగా ప్రేమించిన రవి.
* రాణి చాలా బాధతో తాను ఎలా చనిపోయాడనీ ఇదంతా ఏమిటని అడిగింది.

❋ రవి జరిగిన చేదు విషాదాన్ని వారందరికీ తెలియజేయడం ప్రారంభించాడు.

* రవి చిన్నతనంలోనే తల్లిని పోగుట్టుకున్నాడు. అతనికి తండ్రి మాత్రమే ఉన్నాడు. ఆయన రవిని చాలా క్రమశిక్షణతో పెంచాడు.
* రవి తన ప్రేమ గురించి అతని తండ్రికి చెప్పి అతికష్టం మీద ఆయన్ని ఒప్పించాడు. రవి తండ్రి రవితో తన జీవితంలోనే ఎప్పుడూ ప్రేమగా మాట్లాడలేదు. అలాంటి వ్యక్తిని రవి పెళ్లికి ఒప్పించగలిగాడు.
* ఆ తరువాత రవి తన తండ్రిని వెంటబెట్టుకుని రాణి ఇంటికి వచ్చి, ఆమె తల్లిదండ్రుల్ని ఒప్పించాలని బయలుదేరాడు.

❋ కానీ దురదృష్టంకొలదీ అదేరోజు రాణికి రాజుతో పెళ్లి జరిగిపోయిందని తెలుసుకున్న రవి తన తండ్రికి అతని మొహాన్ని చూపలేకపోయాడు.

* రవితండ్రి రవి ప్రేమించినంత నిజాయితీగా, గాఢంగా రాణి కూడా అతన్ని ప్రేమించి ఉంటే ఆ పెళ్లి ఎలా చేసుకోగలిగిందని అడిగాడు.
* ఆమెది నిజమైన ప్రేమకాదనీ కాబట్టి ఆమెని మర్చిపోయి క్రొత్త జీవితాన్ని ప్రారంభించమనీ కోరాడు.
* కానీ రవి మాత్రం ప్రేమలో ఓడిపోయి బ్రతకలేనని నిర్ణయించుకున్నాడు.

❋ తాను చనిపోతున్నట్లు ఒక ఉత్తరం వ్రాసి తన చావుకి ఏ ఒక్కరూ కారణం కాదనీ, తనని క్షమించవలసిందిగా తన తండ్రిని ఆ ఉత్తరంలో కోరాడు.

* రవి ఆ ఉత్తరంపై సంతకం చేసి విషం త్రాగడానికి సిద్ధమవుతుండగా అతని తండ్రి అక్కడికి వచ్చాడు.
* రవి వెంటనే ఆ ఉత్తరాన్ని, విషాన్ని తన జేబులో దాచివేశాడు.

* రవితో అతని తండ్రి జీవితంలో మొదటిసారి మనసువిప్పి ప్రేమగా మాట్లాడాడు. దానితో రవికి అతని తండ్రి మనసులో అతనిమీద ఎంత ప్రేమ ఉందో అర్థమైంది. జీవితాంతం తల్లి ప్రేమను నోచుకోని రవికి రాణిప్రేమ ఆ లోటు తీరుస్తుందని అనిపించేది.

❁ కానీ అతని తండ్రివద్ద తల్లి, తండ్రి, రాణిల ప్రేమను సంయుక్తంగా చూడగలిగాడు రవి.

* రవికి అతని తండ్రి ఇంతకాలం తన మనసులో అణచిదాచుకున్న ప్రేమ స్పష్టంగా కన్పించింది.
* రవి తండ్రికి రవే సర్వస్వమనీ ఆయన జీవితమే అతని కోసం త్యాగం చేశాడని రవి తెలుసుకున్నాడు.
* యుక్తవయసులో భార్యని పోగొట్టుకుని మళ్ళీ పెళ్లి చేసుకోకుండా రాత్రి వాచ్‌మెన్‌గా కష్టపడి పనిచేస్తూ, పగలు షాపు చూసుకుంటూ రవే తన ప్రాణంగా భావించి అతనికోసమే బ్రతుకుతున్న తన తండ్రి కోసం తాను బ్రతకాలని రవి నిర్ణయించుకున్నాడు.

❁ రవి తన నిర్ణయాన్ని, అతనికి తన తండ్రిమీద ఉన్న ప్రేమని తన తండ్రికి చెప్పాలని ఎన్నో గంటలపాటు షాపుకి వెళ్ళిన తన తండ్రి రాకకోసం ఎదురు చూసాడు.

* ఆయన ఎంతసేపటికీ రాకపోయేసరికి రవి ఆయనకు ఫోన్ చేశాడు.ఆయన షాపు నుంచి తిన్నగా వాచ్‌మెన్‌గా డ్యూటీలోకి వెళ్ళిపోయినట్లు తెలిపాడు. రవి తిన్నగా ఆయన వద్దకే వెళ్లాలనుకున్నాడు.

❁ సమయం రాత్రి 12 అయ్యింది. రోడ్డంతా నిర్మానుష్యంగా ఉంది.

* రవి తన తండ్రి వద్దకు వెళ్లాలంటే హైవే క్రాస్ చెయ్యాలి.
* రవి రోడ్డు దాటుతుండగా డ్రైవర్ గోపి రాంగ్ రూట్‌లో వచ్చి రవిని కారుతో గుద్ది యాక్సిడెంట్ చేశాడు. రవి అక్కడికక్కడే చనిపోయాడు. గోపి కనీసం కారు ఆపి చూడనైనా చూడకుండా వెళ్లిపోయాడు.
* రవి చావుని అతని తండ్రి జీర్ణించుకోలేకపోయాడు. రవి తప్ప ఈ ప్రపంచంలో ఆయనికి ఎవ్వరూలేరు.

* రవి జేబులోఉత్తరం చూసిన పోలీసులు అతనిది ఆత్మహత్య అని భావించి కేసుని మూసివేశారు. అందువల్ల పోలీసులు గోపి కోసం హైదరాబాద్ రాలేదు.
* కేవలం రవికోసమే బ్రతుకుతున్న అతని తండ్రి రవి ఎడబాటు భరించలేక ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు.

❋ రవికి గోపి అమానుషత్వానికి ప్రతీకారం తీర్చుకోవాలని తీవ్రమైన ప్రేతాలోచన కలిగింది.

* అందువల్ల అతని ఆత్మకి శాంతి లభించలేదు.
* గోపిని చంపాలనే నిర్ణయంతో రవి ఆత్మ గోపిని వెదుక్కుంటూ వచ్చింది.
* అక్కడ అదే ఇంట్లో రాణిని చూసిన రవి ఆత్మకి తన ప్రేమ మరొకసారి జ్ఞాపకం వచ్చింది.

❋ గోపి రాణి ఆ యాక్సిడెంట్ చూసిందేమోననే భయంతో నరకయాతనపడడం రవి ఆత్మ చూసి అతన్ని కొంతకాలం ఆ బాధ భరించేటట్లు చేసి ఆ తర్వాత చంపాలని నిర్ణయించుకుంది.

* తాను ప్రాణంగా ప్రేమించిన రాణి ఎదురుగా కన్పిస్తుంటే రవి మనసు బాధతో విలపించింది. అందుకే అతని కళ్ళు ఆమెని నిత్యం చూస్తూ రెండు సార్లు ఆమె కంటబడ్డాయి.
* రవి ఆత్మ గోపిని యాక్సిడెంట్ ద్వారా చంపిన తరువాత రాణిని వదిలి వెళ్లలేక ఇంకొంతకాలం ఆమెని మనసారా చూసుకొని ఆ తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోవాలనుకుంది. అందుకే గోపి శరీరంలోకి ప్రవేశించింది. అందుచేతనే హాస్పటల్‌లో గోపికళ్ళు రాణికి ఆ గాలిలోకన్పించే రవి కళ్ళలా స్పష్టంగా కప్పించాయి.

❋ కానీ ఎప్పుడైతే రాణి తనను ఎంతో ప్రాణంగా ప్రేమించి, తప్పనిసరి పరిస్థితుల్లో తప్పక మనసు చంపుకుని రాజుని పెళ్లి చేసుకుందని డైరీ చదవడం ద్వారా తెలుసుకుందో అప్పుడే రవి ఆత్మ శాశ్వతంగా రాణిని చూస్తూ ఉండిపోవాలని

భావించింది. ప్రతిరోజూ డైరీ చదువుకుంటూ అలాగే ఆనందపడుతూ కాలం గడపాలని నిశ్చయించుకుంది.

* కానీ తాను భావించిన విధంగా జరగదని రాజు వారిమధ్య అడ్డంగా ఉంటాడని తెలుసుకున్న రవి ఆత్మ రాజుని చంపాలనుకుంది. కానీ మనిషి, ఆత్మ కలిసుండడం అసాధ్యం; కావున రాణినే చంపేస్తే ఆ రెండు ఆత్మలూ కలిసి జీవించడం సాధ్యం అవుతుందనే మూర్ఖపు ఆలోచనతో రవి ఆత్మ రాణిని చంపాలని ప్రయత్నించింది.
* అదే కోరికతో ఇప్పటికీ రవి ఆత్మ రగిలిపోతుంది.

❁ రవి ఆత్మ చెప్పిన నిజాలన్నీ తెలుసుకున్న రాజు, రాణిలు చాలా బాధపడ్డారు.

* కానీ రాణిని చంపాలనే రవి ఆలోచన ఘోరం కాబట్టి అతని ఆత్మని నాశనం చేయడం తప్ప వారికి వేరొకమార్గం లేదు.
* రాజు కోరికమేరకు సిద్ధాంతి రామానుజం రవి ఆత్మని శాశ్వతంగా నాశనం చేశాడు.
* రాణి రవి చనిపోయాడనే బాధను తట్టుకోలేకపోయింది.
* అదే సమయంలో రాజుకి తన ప్రేమ గురించి నిజం చెప్పనందుకు రాణి పశ్చాత్తాపంతో కుమిలిపోయింది.
* రాజు పెద్ద మనసుతో అర్థం చేసుకొని అప్పటి నుంచి ఆమెని మరింత ప్రేమతో కంటికి రెప్పలా కాపాడుకోసాగాడు.

- THE END -


బిజినెస్ మేన్

బిజినెస్ మేన్

- The Lover of Love....

"డాక్టర్ ...ప్లీజ్ డాక్టర్, దయచేసి మా నాన్నని ఎలాగైనా సరే కాపాడండి. ప్లీజ్. "అంటూ రెండుచేతులూ జోడించి డాక్టర్‌ని అభ్యర్థించింది కావ్య. "సిస్టర్ ఆ పేషంట్‌ని ఐసీయూలోనికి షిఫ్ట్ చేయండి" అంటూ డాక్టర్ పలికిన మాటలకు కావ్య మనసు మరింత గాబరాపడసాగింది. తన తండ్రిని ఆ నర్స్‌లు ఐసీయూ రూంలోనికి స్ట్రెచ్చర్‌పై పడుకోబెట్టి తోసుకుని వెళ్తున్నారు. ఆపరిస్థితుల్లో తన తండ్రిని చూడవలసిన దుస్థితి వచ్చినందుకు ఆమె ఎంతగానో కుమిలిపోయింది. కావ్యకు మూడేళ్ల వయస్సులో తన తల్లి చనిపోవడంతో అన్నీ తానే అయ్యి పెంచి ఆమెని డిగ్రీ వరకు చదివించారు ఆమె తండ్రి మాధవరావుగారు. అలాంటి వ్యక్తి గుండె నొప్పితో చావుతో పోరాడుతూ ఉంటే కావ్య చూసి తట్టుకోలేకపోయింది. ఆయన్ని స్ట్రెచ్చర్ మీద తీసుకెళ్తున్నపుడు ఆయన కావ్యవైపు చూసిన ఆ చూపుల్లో ఆయనకు ఆమెపై ఉన్న ప్రేమానురాగాలు ప్రస్ఫుటంగా కన్పించాయి. ఆ పరిస్థితుల్లో ఆయన చనిపోతారేమో అనే బాధ కంటే కావ్య ఒంటరిదైపోతుందేమోననే బాధే ఆయన గుండెను దహించివేస్తుంది.

ఐసీయూలో ఉంచబడిన మాధవరావుగారి కండిషన్‌ను పరీక్షించిన తరువాత డాక్టర్ రూంలోనుంచి బయటికి వస్తూ కావ్య వైపు చూస్తూ తన రూంలోకి వెళ్ళి పోయాడు. కావ్యగుండె మరింత బరువెక్కింది. ఆయన చూపులకు, డాక్టర్ ఏం చెప్పబోతున్నారో అనే కలవరం కావ్య మనసులో మొదలైంది. రెండు నిమిషాల తర్వాత డాక్టరు నుంచి కావ్యకి కబురు వచ్చింది. ఆమె భయపడుతూ ఆయన రూంలోకి వెళ్లింది. డాక్టర్ కావ్యతో ఆమె తండ్రికి కేవలం సాధారణ హార్ట్ ఎటాక్ మాత్రమే కాదనీ ఆయన అతిగా పనిచెయ్యడంవల్ల హార్ట్ వీకయ్యి అలా జరిగిందనీ వెంటనే ఆపరేషన్ చెయ్యకపోతే ఆయన బ్రతకరనీ చెప్పారు. ఆ విషయం విన్న కావ్య గుండెల్లో అలజడి మొదలైంది. ఆ ఆపరేషన్‌కు ఎంత ఖర్చవుతుందోనని ఆమెకి చాలా టెన్షన్‌గా వుంది. ఆ విషయాన్ని డాక్టరుని అడుగుదామనేలోపే ఆయనే ఆ ప్రస్తావన తెచ్చాడు. ఆ ఆపరేషన్‌కి దాదాపు 12 లక్షలు ఖర్చు అవుతుందనీ హాస్పిటల్ ఖర్చులు, మందులు నిమిత్తం 13 లక్షలు చూసుకోవలసిందిగా ఆమెకి

తెలిపాడు. కావ్య తండ్రి ఒక సాధారణ స్కూల్ టీచర్. ఆయన జీవితాంతం సంపాదించిన డబ్బు కేవలం 3 లక్షల రూపాయలు. అలాంటి వ్యక్తి యొక్క కూతురైన కావ్యకి 10 లక్షలు ఎక్కడి నుంచి తేవాలో అర్థం కాలేదు. కానీ ఆ దుస్థితిలో ఏం చెయ్యాలో తోచక ఆమె డబ్బు వేటలో పడింది.

ముందుగా ఆమె తన బంధువులందర్నీ ఒకరి తర్వాత ఒకరుగా డబ్బు సహాయం చెయ్యమని కోరింది. ఆమె తండ్రి ఆరోగ్యం సజావుగా ఉన్నరోజుల్లో వారంతా కావ్య ఇంటినుంచి ఏదోరకంగా సహాయం పొందినవారే. కానీ ఏ ఒక్కరూ కూడా కావ్యకి అంత డబ్బు సహాయం చెయ్యడానికి ముందుకు రాలేదు. కనీసం తలా ఒకింత సహాయం అందించమని కావ్య వారిని వేడుకుంది. కానీ దానికి కూడా వారి నుంచి స్పందన లభించలేదు. బంధువులు చేసిన మోసంతో అలసిపోయిన కావ్య స్నేహితుల్ని అర్థించింది. కానీ ఈ సారి కూడా ఆమెకు విధి సహకరించలేదు. ఆమె తండ్రిని కాపాడుకోవాలనే తపనతో తనకు అందుబాటులోని అన్ని అవకాశా లనూ అందుకోవడానికి ఆమె అనేక ప్రయత్నాలు చేసింది. కానీ ఆమె చేసిన పాప ఫలమేమో అన్నట్లు ఆమెకి ఎక్కడా డబ్బు లభించలేదు. ఏ ఒక్కరికీ ఆమె దయనీయ స్థితిని చూసి మనసు కరుగలేదు.

తిరిగి తిరిగి అలసిపోయిన కావ్య తన తండ్రి వద్దకు వచ్చింది. ఆమె రాగానే డాక్టరు ఆమెకి డబ్బు విషయం గుర్తుచేశాడు. కావ్యకి ఏం చెయ్యాలో తోచడం లేదు. తండ్రి ప్రాణం నిలుపుకోవడానికి కిడ్నీ అమ్ముకొనో లేదా మానం తాకట్టు పెట్టో డబ్బు సంపాదించడానికి ఇది సినిమాకాదు కదా ! జీవితం. కాబట్టి కావ్యకి వెన్నంటి ఓదార్చే చెయ్యి కరువైంది. దిక్కులేని స్థితిలో దిక్కుతోచని దిశలో కావ్య తన ప్రయాణాన్ని కొనసాగిస్తుంది. ఆమె తనకు తెలిసిన ప్రతీ వ్యక్తినీ డబ్బు అడుగుతూ వారిలో ఏ ఒక్కరైనా ఆమెకు సహాయం అందించకపోతారా అనే ఆశతో తాను ప్రయత్నిస్తూ ఉంది.

కావ్య తన చిన్ననాటి స్నేహితురాల్ని డబ్బుకోసం అర్థించి ఆమె నిరాకరించగా అలసిపోయి హాస్పిటల్ వద్దకు నడుస్తూ వస్తుంది. అంతలో ఆమె ప్రక్కగా ఒక కారు వచ్చి ఆగింది. దానిలో నుంచి ఒక వ్యక్తి క్రిందకు దిగాడు. ఆరడుగుల పొడవు,చక్కని రంగు, మంచిదుస్తుల్లో చూడడానికి చాలా ధనవంతునిలా కన్పిస్తు

న్నాడు. కావ్య అతన్ని గమనించకుండా తన దారిలో తాను వెళ్తూ వుంది. ఆ కారులోని వ్యక్తి ఆమెని తదేకంగా చూస్తూ ఉన్నాడు. కావ్య తిరిగి తన తండ్రి వద్దకు వచ్చింది. డాక్టరుతో పరిస్థితిని వివరించి ఆయనే ఏదోరకంగా దారి చూప వలసిందిగా ప్రాధేయపడింది. ఆయన మాత్రం ఆమె ఆవేదనకు చలించలేదు. డబ్బు కట్టలేని పక్షంలో తన తండ్రిని వెంటనే అక్కడి నుండి తీసుకుపొమ్మని, అప్పటి వరకూ కట్టిన డబ్బు హాస్పిటల్ ఖర్చులకు సరిపోతాయనీ నిర్ధాక్షిణ్యంగా తెగేసి చెప్పాడు. కావ్య ఆ పరిస్థితిలో ఏడవడం తప్ప మరేమీ చెయ్యలేకపోయింది.

సమయం రాత్రి 8 కావస్తుంది. ఆ మరుసటి రోజే కావ్య డబ్బు కట్టడానికి ఆఖరిరోజు. కావ్య ఏడ్చి ఏడ్చి ఆమె కన్నీళ్ళు ఇంకిపోయాయి. ఆ దైవమే తనకు ఏదో ఒక రూపంలో సహాయం చెయ్యకపోతుందా అనే ఆశతో కావ్య దేవునిపై భారం ఉంచి ఏడుస్తూ కూర్చుంది. సమయం 9 అయ్యింది. ఒక వ్యక్తి వచ్చి కావ్య ఎదురుగా నిలబడ్డాడు. కావ్య తలెత్తి ఎవరోనని చూసింది. ఆ వ్యక్తి చూడడానికి నల్లగా పొట్టిగా ఉన్నాడు. వయస్సు సుమారు 45 సం॥లు ఉంటుంది. కావ్య పరిస్థితి తనకు తెలుసనీ అతను చెప్పినట్లు చేస్తే ఆమెకు కావలసినంత డబ్బు తాను ఇప్పిస్తానని అతడు చెప్పాడు. కావ్యకు ఏం చెయ్యాలో తోచలేదు. అతడు ఏమంటున్నాడో ఆమెకి కొంచెం కూడా అర్థం కాలేదు. ఆమె అతనికి ఏం సహాయం చెయ్యగలదా అనే ఆలోచనలో అతనివైపు అమాయకంగా చూస్తూ ఉండిపోయింది. ఆ వ్యక్తి తాను ఒక పెద్ద బిజినెస్‌మేన్ వద్ద సెక్రటరీ అనీ, ఆ వ్యక్తి కావ్యని చూసి మనసుపడ్డాడనీ కావున ఆ రాత్రి అతనితో ఉంటే ఆమెకు కావాల్సినంత డబ్బు అతడు సమకూరుస్తాడనీ చెప్పాడు. కావ్య గుండె జారిపోయింది. ఆమె పరిస్థితిని చూసి ఆమే జాలిపడింది. ఆ వ్యక్తి ఆమెకి ఒక ఫోన్ నెంబర్ ఇచ్చి అక్కడి నుంచి వెళ్ళిపోయాడు. సమయం రాత్రి 10 అయ్యింది. కావ్య ఫోన్‌లో ఆ సెక్రటరీ ఇచ్చిన నంబర్ డయిల్ అయ్యింది. పది నిమిషాల్లో అక్కడికి ఒక కారు వచ్చి ఆగింది. దానిలో ఆ సెక్రటరీ వచ్చి 10 లక్షల డబ్బు తెచ్చి కౌంటర్‌లో కట్టాడు. ఆమెని వచ్చి కారు ఎక్కవలసిందిగా కోరాడు. కావ్య గుండెల్లో భయం మొదలైంది. తండ్రికి ఆపరేషన్ జరుగుతున్నందుకు ఆనందపడాలో లేక తన పరిస్థితి అలా మారినందకు విచారించాలో ఆమెకి ఏమాత్రం అర్థంకాలేదు. అలసిపోయిన శరీరంతో

విసుగుచెందిన హృదయంతో ఈ సమాజం మీద ద్వేషంతో ఆమె అడుగులు ఆ కారువైపుగా సాగుతున్నాయి.

"కావ్య !" అనే పిలుపుతో కావ్య ప్రక్కకి తిరిగి చూసింది. ఆమె ఎదురుగా సురేష్ ఉన్నాడు. అతన్ని చూడగానే కావ్య మనసులో ఏదో తెలియని దిగులు మొదలైంది. ఆమెకి అతని మొహం చూడాలంటే చాలా భయంగా వుంది. అతనితో మాట్లాడాలంటే సిగ్గనిపించింది. సురేష్ ఆమె వద్దకి వచ్చాడు. ఏం జరిగిందని ఆమెని ప్రశ్నించాడు. ఆమె అతని కళ్ళలోకి చూస్తూ మాట్లాడలేకపోయింది. సురేష్ ఆమెని ప్రశ్నల వర్షంలో ముంచెత్తడంతో ఆమెకి నోరువిప్పక తప్పలేదు. జరిగిన విషయమంతా అతనికి వివరించింది. అది తెలుసుకున్న సురేష్ తనకి ఆ విషయం ఎందుకు చెప్పలేదని బాధపడ్డాడు. అతను వెంటనే తన కారు అమ్మివేసి ఆ డబ్బు ఏదో విధంగా కడతాననీ ఆసెక్రటరీని అతని డబ్బుతో వెనక్కి పంపించెయ్యమనీ ఆమెకి చెప్పాడు. అతని మాటలు విన్న కావ్యకి ప్రాణం పోయినట్లయింది. అతని ఔదార్యానికీ గొప్ప మనసుకీ అతని ముందు నిలబడేంత ధైర్యం ఆమెకి రాలేదు. అతని సాయాన్ని పొందే అర్హత తనకు లేదని ఆమె ఎంతగానో ఏడ్చింది. అతనిపట్ల ఆమె ప్రవర్తించిన తీరు, అతనికి ఆమె చేసిన ద్రోహం మర్చిపోయి సురేష్ తనపై చూపిస్తున్న అభిమానాన్ని ఆమె తట్టుకోలేకపోయింది. అతని సాయం పొందే అర్హత తనకు లేదనీ అతన్ని అక్కడినుంచి వెళ్ళిపోమని అభ్యర్థించింది. కానీ తనని అలా మాట్లాడవద్దని సురేష్ వారించాడు. అతని కారు అమ్మి డబ్బు తీసుకొస్తానని, ఆమెని అక్కడినుంచి కదలవద్దనీ చెప్పి అతను వెళ్లాడు. ఆ సెక్రటరీ జరుగుతున్న దంతా చూస్తూ అక్కడే నిలబడిపోయాడు.

కావ్య సురేష్ చూపించిన అభిమానానికి ఎంతో ఆనందపడింది. అదే సమయంలో అతనికి ఆమె చేసిన ద్రోహానికి ఎంతో బాధ కలిగింది. అది కావ్య డిగ్రీ చదువుతున్న రోజులు. సురేష్, కావ్యలు ఒకరినొకరు ప్రాణంగా ప్రేమించుకున్నారు. సురేష్ ఒక కారు డ్రైవర్ కమ్ ఓనర్. అతని ఆస్తి మొత్తం ఆ ఒక్క కారే. సురేష్ అతని మనసులాగే తాను కూడా చాలా అందంగా ఉంటాడు. అతన్నిచూస్తే చాలా ధనవంతునిలా కన్పిస్తాడు. కావ్య డిగ్రీలో తాను కాలేజ్‌కి వెళ్తున్నప్పుడు ప్రతీరోజూ సురేష్ ఆమెకి లిఫ్ట్ ఇచ్చేవాడు. అతడు ప్రతీరోజూ ఆ సమయంలో తన ఇంటివద్ద

నుండి కారు తీసుకొని కస్టమర్స్ కోసం బయలుదేరేవాడు. సురేష్ కూడా కావ్యని తొలిచూపులోనే గాఢంగా ప్రేమించాడు. అందువల్ల అతడు ఏ రోజూ కూడా ఆమెని డ్రాపింగ్‌కు డబ్బు అడగలేదు. కారులో కాలేజికి వెళ్లడంతో మొదలైన వారి ప్రేమ కార్లలో సినిమాలకు, పార్క్‌లకూ వెళ్లడం వరకూ సాగింది. సురేష్‌కి తల్లి దండ్రులు, కుటుంబం లేదు. అతను ఒక అనాథ. అతడు ప్రేమంటే ఏమిటో మొదటి సారిగా కావ్య ద్వారా తెలుసుకున్నాడు. అతనికి బాధ్యతలేమీ లేకపోవడంతో అతడు ఏ రోజూ డబ్బు విషయంలో ఆలోచించలేదు. సినిమాకి వెళ్ళినప్పుడు, పార్క్‌కి వెళ్ళినప్పుడూ మొదలైన సందర్భాల్లో అతడు విచ్చలవిడిగా డబ్బు ఖర్చుపెట్టేవాడు.

సురేష్, కావ్యల ప్రేమ రోజురోజుకీ బలపడసాగింది. వారు ఒకరిని వదలి మరొకరు ఒక్క క్షణం కూడా గడుపలేనంత గాఢంగా ప్రేమించుకోసాగారు. రోజులు గడుస్తున్నాయి. వారు పెద్దల్ని ఒప్పించి పెళ్లిచేసుకోవాలని అనుకున్నారు. దాని కోసం ముందుగా సురేష్ వారు ఒక ముఖ్యమైన వ్యక్తి పర్మిషన్ తీసుకోవాలని కావ్యతో అన్నాడు. సురేష్‌కి తల్లిదండ్రులు లేరనే విషయం కావ్యకు కూడా తెలుసు. మరి అతడు ఎవరి అంగీకారం కోసం ఎదురుచూస్తున్నాడో ఆమెకి అర్థం కాలేదు. అదే విషయం ఆమె సురేష్‌ని అడిగింది. దానికి బదులుగా అతనికి తల్లిదండ్రులు లేకపోయినా అంతకంటే ఒక గొప్పవ్యక్తి ఒకరు ఉన్నారనీ అతడు తనను పెంచి పెద్ద చేసిన తన మేనమామ అని చెప్పాడు. అప్పటివరకూ సురేష్‌కి ఒక మేనమామ ఉన్నాడనే విషయం కావ్యకి తెలియదు. సురేష్ కోరిక ప్రకారం వాళ్లిద్దరూ కలసి సురేష్ మేనమామ అయిన దశరథరామయ్యగారి వద్దకు వెళ్లి వారి ప్రేమ విషయం చెప్పారు. అది వినగానే ఆయన ఒక్కక్షణం మౌనంగా ఉండిపోయాడు. ఆ తర్వాత తనకు ఆ పెళ్లి ఇష్టమేననీ సురేష్ సంతోషమే తన సంతోషమని చెప్పాడు. సురేష్ ప్రేమలోపడిన విషయం అప్పటివరకూ తనకు తెలియకపోవడంవల్ల అకస్మాత్తుగా చెప్పడంతో ముందు ఆశ్చర్యపోయాననీ ఆయన వివరించారు. ఆ రోజు ఆయన వారిద్దర్నీ కన్న పిల్లలకంటే మిన్నగా చూసుకున్నాడు. ఆయన సురేష్‌కి తల్లిదండ్రులు లేని లోటు తెలియకుండా పెంచారని వివిధ సందర్భాల్లో కావ్యకి అర్థమయ్యింది.

ఆ రెండవరోజు సురేష్, కావ్యలు కావ్య నాన్నగారైన మాధవరావు గారి అంగీకారం కోసం ఆయన వద్దకు వెళ్లారు. సురేష్ తాను కావ్యని ప్రేమించాడనీ

ఆమె కూడా అతన్ని మనసారా ప్రేమిస్తుందనీ ఆయనకు చెప్పాడు. కావ్య వారిద్దరికీ కాఫీ తీసుకొనివచ్చి ఇచ్చింది. మాధవరావుగారు సురేష్ ఏం చేస్తుంటాడని ప్రశ్నించారు. తాను ఒక కార్ ఓనర్ అనీ ఆ కారు నడుపుకుంటూ జీవితం కొనసాగిస్తున్నాననీ ఆయనకు వివరించాడు. ఆ మాటలకు మాధవరావు గారు అగ్గిమీద గుగ్గిలమయ్యాడు. 'ఆఫ్టరాల్ ఒక డ్రైవర్‌కి నా కూతుర్నిచ్చి పెళ్లి చెయ్యాలా?' అంటూ సురేష్ మీద మండిపడ్డాడు. సురేష్‌కి ఏం చెప్పాలో తోచలేదు. తాను డ్రైవర్ అనే విషయం కావ్యకి తెలిసే తనను ప్రేమించిందనీ అయినా ప్రేమకు అంతస్తు అడ్డం కాదని ఆయనకు చెప్పాడు. ఆ మాటలు విన్న మాధవరావు అతన్ని తక్షణం తన ఇంట్లోంచి బయటికి పొమ్మని సురేష్‌ని అవమానించాడు. అక్కడ అంత జరుగుతున్నా కావ్య నోరు మెదపకపోవడంతో సురేష్‌కి కాస్త బాధ కలిగింది. అతడు ఆమెవైపు బాధగా చూశాడు. అప్పటికి ఆమె కళ్ళల్లో నీరు ప్రవాహంలా కారుతుంది. 'కావ్యా! నువ్వైనా చెప్పు'. అనే సురేష్ మాటకి కావ్య పెద్దగా అరుస్తూ 'ఛీ ! యూ చీట్, నన్ను ఇంతలా మోసంచేస్తావా?' అంటూ సురేష్‌మీద విరుచుకుపడింది. ఆ మాటలకు సురేష్ షాక్ అయ్యాడు. అతనికి ఒక్కక్షణం ఏమీ అర్థం కాలేదు. కావ్య కూడా అతన్ని పెద్ద ధనవంతునిలా భావించిందనీ, అందుకే ప్రేమించిందనీ తెలుసుకునే లోపే కావ్య తన మిగిలిన భావాలను అతనికి తెలిపింది. అతడు పెద్ద ధనవంతుడనుకొని అతనితో జల్సాగా గడపవచ్చని అతన్ని ప్రేమించిందనీ తాను ఒక డ్రైవర్‌ని ప్రేమించేటంత అమాయకురాలు కాదనీ, అతన్ని తక్షణం అక్కడి నుంచి పొమ్మనీ, జీవితంలో ఆమెకి అతని మొహం మరల చూపించవద్దనీ అంది. ఆ మాటలకు సురేష్ ఖంగుతిన్నాడు. ఆ పరిస్థితిలో ఏం చెయ్యాలో అతనికి అర్థంకాలేదు. తనను మోసం చేసిన కావ్యని తలచుకుంటే అతనికి మనసులో పట్టలేనంత కోపం వచ్చింది. అదే సమయంలో కావ్యమీద ప్రేమ గుర్తొచ్చి భరించలేనంత బాధ కలిగింది. కానీ చేసేదిలేక అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఈ సంఘటన జరిగి దాదాపు ఐదేళ్ళు గడిచాయి. కావ్య డిగ్రీ పూర్తిచేసి ఉద్యోగ ప్రయత్నాల్లో ఉంది. ఆ తరువాత ఆమె తండ్రి ఆరోగ్యం రోజురోజుకీ క్షీణించడం తద్వారా హార్ట్ ఎటాక్ రావడం, దానివల్ల హాస్పిటల్‌కి రావడం జరిగాయి. మళ్ళీ కావ్య తండ్రికి ఈ విధంగా జరిగిందని తెలిసి తనకు అంత అన్యాయం చేసినా ఆమెకి సహాయంచేసి ఆమెని ఆదుకోవాలనే సదుద్దేశ్యంతో సురేష్ మళ్ళీ ఆమెకి తన మొహం చూపించాల్సివచ్చింది.

అరగంట గడిచింది. సురేష్ పదిలక్షల డబ్బు తీసుకొని అక్కడికి వచ్చాడు. ఆ డబ్బు కావ్య ద్వారా అక్కడ వేచిఉన్న సెక్రటరీకి ఇప్పించి అతన్ని వెళ్లిపొమ్మన్నాడు. ఆ వ్యక్తి ఆ డబ్బుతో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. కావ్య తాను చేసిన సహాయానికి సురేష్‌కి ఎంతో ఋణపడిపోయిందని అంది. అంత డబ్బిచ్చినా అడ్డుచెప్పని సురేష్ భార్య మరింత గొప్పదని ఆమెని కొనియాడింది. అది విన్న సురేష్ ఏదో చెబుతుండగా అక్కడికి ఒక కారు వచ్చి ఆగింది. దానిలో ఆ సెక్రటరీ, మరొక వ్యక్తి దిగారు. వారు తమ డబ్బుని కావ్యకు అర్థగంటసేపు అప్పు ఇచ్చారనీ దానికి ప్రతిఫలంగా యాభైవేల రూపాయలు ఇవ్వాలనీ చెప్పారు. అది విన్న కావ్య ఆశ్చర్యపోయింది. అరగంటకు యాభైవేలు వడ్డీ ఏంటని ప్రశ్నించింది. వారి వ్యాపారం అలాగే ఉంటుం దనీ, అప్పటికప్పుడు ఆ సొమ్ము ఇవ్వకపోతే దానికి కూడా వడ్డీ ఇవ్వాల్సి ఉంటుందనీ హెచ్చరించారు. ఆ మాటలకు కావ్య మరింత భయానికి లోనైంది. సురేష్ పోలీస్ కేసు పెడతాననడంతో వారు భయపడకపోగా వారే పోలీసులను పిలిపించి సురేష్‌ను డబ్బు దొంగిలించాడనే నెపంతో అరెస్టు చేయించారు. కావ్యకు ఆ క్షణంలో భయ పడాలో, బాధపడాలో తెలియలేదు. తనకు సహాయం చేయడానికి వచ్చిన సురేష్ తనవల్ల ఆ కేసులో ఇరుక్కోవాల్సి వచ్చినందుకు ఎంతో బాధపడింది. చివరికి ఆ బిజినెస్‌మేన్ కోరిక తీరిస్తే సురేష్ విడుదలవుతాడనీ అదేవిధంగా కావ్య తండ్రి ఆపరేషన్ కూడా సక్రమంగా జరుగుతుందనీ కావ్యకి అర్థమైంది. తప్పక తప్పనిసరి పరిస్థితుల్లో కావ్య కారు ఎక్కింది.

కారు హాస్పిటల్ ప్రాంగణాన్ని వదలి ఊరిలోకి ప్రవేశించింది. కారు చక్రాలు వేగంతో గిర్రున తిరుగుతున్నాయి. అలాగే కావ్య మనసులో ఆలోచనలు వాటికంటే వేగంగా తిరుగుతున్నాయి. ఒక ప్రక్క తండ్రి ఆరోగ్యం పట్ల బాధ, మరొక ప్రక్క సురేష్‌ని పోలీసులు ఏం చేస్తారోననే భయం,ఇంకొక ప్రక్క ఆ బిజినెస్‌మేన్ తన జీవితాన్ని నాశనం చెయ్యబోతున్నాడనే ఆందోళనల మధ్య కావ్య ప్రయాణం లక్ష్యం వైపు సాగుతున్నది. కొంతసేపటికి కావ్య ఎక్కిన కారు చక్రాలకు బ్రేక్‌పడింది. కానీ కావ్య మనసులోని ఆలోచనలకు బ్రేక్ పడలేదు. కావ్య కారు దిగింది. ఆ వ్యక్తులు ఆమెని ఒక పెద్ద ఇంట్లోని ఒక గదిలోనికి తీసుకెళ్లారు. ఆ గది ఒక పెద్ద మెత్తని పాన్పు, అందమైన సామాన్లు, అత్యంత చల్లని ఎ.సి వంటి విలాసవంతమైన వస్తువు

లతో నిండి వుంది. ఆమె హృదయం భయంతో కూడిన బాధతో విలవిలలాడి పోతుంది. తన జీవితం అలా దయావిహీనంగా మారినందుకు ఆమె ఎంతో బాధ పడింది.

ఇంతలో ఒక వ్యక్తి ఆమె ఎదురుగా ప్రత్యక్షమయ్యాడు. అతనే ఆ ఆరడుగుల బిజినెస్‌మేన్. అతను చూడడానికి విలాసవంతమైన జీవితానికి మారుపేరుగా కన్పిస్తున్నాడు. అతను కావ్య ఎదురుగా వెనక్కి తిరిగి నిలబడ్డాడు. ఆ వ్యక్తి తన చేతిలో పైప్‌ను కాలుస్తూ ఆమెతో మాట్లాడడం మొదలుపెట్టాడు. తాను ఆమెని అనుభవించడానికి అక్కడికి రప్పించలేదనీ ఆమెని చూసి తాను తొలిచూపులోనే ప్రేమలో పడ్డాననీ కావున తనను పెళ్లిచేసుకోవలసిందిగా కావ్యను కోరాడు. అతని మాటలు విన్న కావ్యకు అతను తాను ఊహించినంత కఠినహృదయుడు కాదని ఆమెకి అర్థమయ్యింది. అప్పుడు ఆమె మనసు కాస్త కుదుటపడింది. ఎలాగైనా అతన్ని ఒప్పించి సురేష్‌ని విడిపించాలనుకుంది. కావ్య అతనితో తాను అతని కోరికను మన్నించలేదనీ దయచేసి ఆమెని ఇబ్బంది పెట్టవద్దనీ ఆయన తనను నిజంగా ప్రేమిస్తే సురేష్‌ని విడిచిపెట్టమనీ కోరింది. ఆ బిజినెస్‌మేన్ కావ్య అతన్ని పెళ్లి చేసుకోవడానికి నిరాకరించడానికి గల కారణం అడిగాడు. దానికి బదులుగా ఆమె అప్పటికే ఒక వ్యక్తిని ప్రేమించిందనీ ఈ జన్మకి అతన్ని తప్ప మరెవర్నీ పెళ్లి చేసుకొనే ఉద్దేశ్యంలేదనీ తేల్చి చెప్పింది. ఆ అదృష్టవంతుడెవరని ఆ వ్యక్తి ప్రశ్నించాడు. దానికి సమాధానంగా కావ్య అతని పేరు సురేష్ అనీ, అతనొక డ్రైవర్ అనీ, అతన్నే తన సిబ్బంది అరెస్టు చేయించారనీ తెలిపింది. ఎలాగైనా అతన్ని విడిపించమని కోరింది.

ఆ బిజినెస్‌మేన్ కావ్య మాటలు విని బిగ్గరగా నవ్వాడు. ఆమె సురేష్‌ని ఎలా మోసగించిందో అతనికి తెలుసనీ ఆమె అతన్ని డబ్బులేదని వదిలేసిన విషయం తెలిసే తాను కావ్యకి ప్రపోజ్ చేసానని తెలిపాడు. తాను ఎంతో ధనవంతుడు, పలుకుబడి కలిగిన వ్యక్తి కావడంచేత అతనైతే కావ్యకు తాను కోరుకునే విధంగా ఉంటాడని తెలిపాడు. ఆ మాటలు విన్న కావ్య ఒక్కసారిగా నిర్ఘాంతపోయింది. ఆ విషయం ఆయనకి తెలియడంవల్ల ఆమె ఆశ్చర్యం వ్యక్తంచేసింది. జరిగింది అదే అయినా తనకు ఆయన్ని పెళ్లిచేసుకోవడానికి తన మనసు అంగీకరించదనీ, దయచేసి తనని వదిలెయ్యమని కావ్య అతన్ని ప్రార్థించింది. "నీలాంటి మోసగత్తెకు

మనసెక్కడిది?" అనే మాటలతో ఆమె హృదయం జారిపోయింది. ఇంతలో ఆ బిజినెస్‌మెన్ ఎట్టిపరిస్థితుల్లోనూ ఆమె అతన్ని పెళ్లిచేసుకొని తీరాలని షరతు విధిం చాడు. అలాంటి పరిస్థితిలో తాను అప్పటివరకూ తన గుండెల్లో దాచుకున్న రహస్యం బయటపెట్టాల్సిన సందర్భం కావ్య ఎదుర్కోక తప్పలేదు. కావ్య తాను మోసగత్తెకాదనీ ఆ రోజు సురేష్ విషయంలో ఆమె అలా చెయ్యడానికి వేరొకకారణం లేకపోలేదనీ జరిగిన సంఘటన వివరించసాగింది.

సురేష్ మరియు కావ్యలు సురేష్ మేనమామ అయిన దశరథరామయ్య గారి అంగీకారం తీసుకున్నరోజు సాయంత్రం ఎవ్వరికీ తెలియని ఒక సంఘటన జరి గింది. ఆ రోజు సాయంత్రం మాధవరావుగారిని దశరథరామయ్యగారు కలిశారు. సురేష్ మావయ్య తన తండ్రిని కలిసినందుకు కావ్య ఎంతగానో సంతోషించింది. తమ పెళ్లికి ఏర్పాట్లు చెయ్యడానికి ఆయన తన నాన్నను కలిసి ఉంటారని ఆమె ఊహించింది. కానీ దురదృష్టవశాత్తు ఆమె అంచనాలు తల్లక్రిందులయ్యాయి. దశరథ రామయ్యగారు వచ్చింది తమ పెళ్లి ఆపడానికని తెలుసుకున్న కావ్య ఎంతో బాధపడింది. ఆయనను తీవ్రంగా ద్వేషించింది. కానీ ఆయన కావ్యకు అతని వ్యధను చెప్పుకున్నాక ఆయనదీ న్యాయమేననిపించింది.

దశరథరామయ్య గారికి ఒక్కగానొక్క కూతురు లత. ఆమె పుట్టుకతోనే మూగది. ఆమె తన చిన్నప్పటినుంచీ తన బావ అయిన సురేష్‌పై ఎన్నో ఆశలు పెట్టుకుంది. అతన్ని ప్రాణంగా ప్రేమించింది. అతను లేకుండా బ్రతకలేనంతగా అతనిపై ప్రేమ పెంచుకుంది. సురేష్, కావ్యలు తమ పెళ్లికోసం తన అంగీకారం తెలుపవలసిందిగా దశరథరామయ్యగారిని కోరినప్పుడు తన తండ్రి ద్వారా విషయం తెలుసుకున్న లత వారు అక్కడినుంచి వెళ్లిన వెంటనే ఆత్మహత్యాయత్నం చేసింది. సమయానికి తన తండ్రి ఆమెని రక్షించడంతో బ్రతికింది. ఎలాగైనా బావని ఒప్పించి తనతో పెళ్లి చేస్తానని ఆమెకి మాటవ్వడంతో ఆమె ఆత్మహత్య ప్రయత్నం విరమించుకుందని ఆయన కావ్యకి తెలిపారు. ఎలాగైనా పెద్దమనసు చేసుకుని తన కూతురి జీవితం కాపాడమని ఆయన కావ్య కాళ్ళు పట్టుకున్నాడు. అటువంటి పరిస్థితిని ఎదుర్కొన్న కావ్యకి అతని మనసులో తన తండ్రి మనసు కన్పించింది. ఆయన్ని బాధపెట్టకూడ దనీ, ఆ అమాయకురాలికి మంచి జీవితం ప్రసాదించాలనీ భావించిన కావ్య తన

ప్రేమను త్యాగం చెయ్యడానికి సిద్ధపడింది. తాను ఏదో విధంగా సురేష్ మనసు మారేలా చేస్తానని ఆమె ఆయనకు మాటిచ్చింది. దశరథరామయ్యగారు వెళ్లిన తరువాత కావ్య తన అభిప్రాయం తండ్రితో చెప్పింది. సురేష్ మనసు మార్చే విషయంలో తనకు సహాయం చెయ్యమని ఆయనను కోరింది. దాని ప్రకారం ఆ మరుసటిరోజు సురేష్‌ను తన ఇంటికి పిలిచి కావాలనే అతన్ని అవమానించింది. తాను కూడా అతని డబ్బుని చూసే ప్రేమించినట్లు అతనికి భావన కలిగేలా ప్రవర్తించింది. తరువాత కొన్నాళ్ళకు ఆ బాధ భరించలేని సురేష్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలుసుకున్న కావ్య ఎంతో బాధపడింది. సురేష్‌ని పెళ్లిచేసుకోవాలని భావించి తన నిర్ణయం ఆతనికి చెప్పడానికి వెంటనే హాస్పిటల్‌కు వెళ్లింది. అక్కడ అతనికి సేవలు చేస్తున్న అతని మరదల్ని చూసి సురేష్ ఆమెకి దగ్గరయ్యాడని భావించి వెనక్కి వచ్చేసింది. ఆరోజే సురేష్‌ను భర్తగా పొందలేని తాను జీవితంలో మళ్ళీ పెళ్ళిచేసుకోకూడదని నిశ్చయించుకుంది. ఈ విధంగా తన ప్రేమని, జీవితాన్ని త్యాగం చేసిన కావ్య ప్రజల దృష్టిలోనే కాకుండా తను ప్రాణంగా ప్రేమించిన, తనను ప్రాణంగా ప్రేమించిన సురేష్ దృష్టిలో కూడా ఒక మోసగత్తెగా మిగిలిపోయింది. ఈ విధంగా కావ్య తాను చేసిన త్యాగాన్ని ఆ బిజినెస్‌మేన్‌కు వివరించింది.

కావ్య ద్వారా విషయాన్ని తెలుసుకున్న ఆ బిజినెస్‌మేన్ మనసు కరిగిపోయింది. అతని కళ్ళలోంచి కన్నీళ్ళు వరదలుగా ప్రవహించాయి. అతడు గొంతుమార్చి “నన్ను క్షమించు కావ్యా ! నీ మనసు తెలుసుకోవడానికే ఇలా ప్రవర్తించాను” అంటూ వెనక్కి తిరిగాడు. అతన్ని చూసిన కావ్య ఆశ్చర్యపోయింది. అతను మరెవరో కాదు. సాక్షాత్తు సురేష్. సురేష్‌ని చూసిన కావ్యకు ఏమీ అర్థంకాలేదు. అదంతా ఏమిటని ఆశ్చర్యపోతూ అడిగింది. దానికి సమాధానంగా సురేష్ జరిగిన విషయమంతా వివరించాడు.

కావ్య త్యాగం తెలియని సురేష్ ఆమె తనని మోసం చేసిందని భావించి ఆమె లేనప్పుడు తనకు ఆ జీవితమే వద్దనుకొని చనిపోవాలని నిశ్చయించుకొని ఆత్మహత్యాయత్నం చేశాడు. కానీ సమయానికి అతని మరదలు, మేనమామలు రక్షించడంతో బ్రతికాడు. అది చూసిన తన మరదలు లత అతనికి కావ్య మీద అమితమైన ప్రేమ ఉందనీ అతని మనసులో స్థానం కావ్యకే తప్ప తనకు దక్కకూడదని భావించి తన

ప్రేమను వదులుకోవడానికి సిద్ధపడింది. కానీ ఈసారి ఆమె చనిపోవాలని అనుకో లేదు. తన ప్రేమను గెలిపించుకోలేని లత తన బావ ప్రేమనైనా గెలిపించాలని భావించి, తన తండ్రి కావ్యను కలిసిన విషయం తెలియని ఆమె కావ్య నిజంగానే సురేష్‌ని ధనవంతుడిగా చూడాలనుకుందని అపార్థం చేసుకుని ఆమె తన బావకు ఒక ఉత్తరం వ్రాసింది. కావ్యను తాను నిజంగా ప్రేమిస్తే తన కోసం చావకూడదనీ అతనిని ఆమె ఎలా కోరుకుందో అలాగ తననుతాను మార్చుకొని ఆమె ముందు నిలిచి తనకు తగిన గుణపాఠం చెప్పాలని ఆ తర్వాత ఆమె మనసు మార్చి పెళ్ళిచేసుకోవాలనీ ఆ ఉత్తరం ద్వారా తెలియజేసింది. ఆ మాటలకు చైతన్యపరచబడిన సురేష్ ఎన్నో కష్టాలను అనుభవించి చిన్నవ్యాపారస్తునిగా జీవితం ప్రారంభించి, పెద్ద వ్యాపారస్తునిగా మార్పు చెందాడు. ఆ పరిసర ప్రాంతాల్లో సాంఘికంగా, రాజకీయంగా అత్యున్నత స్థాయికి ఎదిగాడు. తాను పేరుమార్చుకొని అదంతా చేయడంతోఅతని పేరు అనేకసార్లు విన్నాసరే కావ్యకు అతనెవరో తెలియలేదు. ఈ విధంగా కావ్యపైన తనకున్న అమితమైన ప్రేమను ఆయుధంగా చేసుకుని ఎంతో గొప్ప స్థానానికి ఎదిగాడు సురేష్.

జరిగిన విషయమంతా తెలుసుకున్న కావ్య ఎంతో సంతోషించింది. సురేష్‌కు పెళ్లికానందుకు, తాను అతన్ని పెళ్లిచేసుకోబోతున్నందుకూ ఆమె ఎంతగానో సంబర పడింది. ఆ తర్వాత వారిద్దరూ కలసి హాస్పిటల్‌కు వెళ్లి ఆ మరుసటిరోజు ఆమె తండ్రి ఆపరేషన్ పూర్తి చేయించారు. ఆ తరువాత ఆయన పూర్తిగా కోలుకున్నారు. కొన్నాళ్ళకు ఒక మంచిరోజు చూసుకుని సురేష్ మరియు కావ్యలు పెళ్లిచేసుకున్నారు. ఆ ప్రేమికులిద్దరూ కలిసినందుకు ముందుగా సంతోషించింది సురేష్ యొక్క మరదలు లత. త్యాగం చేయగల ప్రేమ త్యాగంగా ఎన్నటికీ మిగిలిపోదు. అది అందరికీ ఆదర్శమవుతుంది.

- THE END -



ప్రక్షాళన

- A New Step of reformation....

విశాఖపట్నం, జిల్లా కలెక్టర్‌వారి కార్యాలయం. సమయం ఉదయం 9 అయ్యింది. కలక్టరేట్ ప్రాంగణంలో తమ తమ డిమాండ్లను సాధించుకోవడానికి దీక్షలు చేస్తున్న ఉద్యోగులు, తమ అవసరాలకోసం అక్కడికి వచ్చి పడిగాపులు కాస్తున్న ప్రజలు, వృద్ధ్యాప్య ఫించను, వికలాంగుల పింఛను అంటూ తమకు అందవలసిన సొమ్ముకోసం ఎంతోకాలంగా సంబంధిత అధికారుల చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయి, నిలబడడానికి శక్తిలేక ఆ ఆవరణలోనే కుప్పకూలిపోయిన దీనులు. ఇలా ఎంతోమంది ప్రజలతో కిటకిటలాడుతున్న ఆ కార్యాలయపు మెయిన్ గేట్ వద్దకు ఒక ఆటోవచ్చి ఆగింది. దానిలోంచి ఒక ముసలి అవ్వ దిగింది. కనీసం తనంతట తానుగా ఆటోదిగే ఓపిక కూడా ఆమెకు లేదు. ఆ ఆటో డ్రైవర్ సహాయంతో ఆ అవ్వ పింఛను ఇచ్చే ఆఫీసర్ ఛాంబర్ వద్దకు వచ్చింది. ఆమె తన మొలలో దాచుకున్న చిల్లర మూట బయటికి తీసి దానిలో నుంచి ఐదురూపాయల చిల్లరతీసి ఆ ఆటోవ్యక్తికి ఇచ్చింది. అది చూసిన ఆ డ్రైవర్ యాభై రూపాయలు ఇవ్వమని డిమాండ్ చేశాడు. తన వద్ద అంత డబ్బులేదని, ఆమె కనీసం నిలబడలేక పోతున్నందున తనపని పూర్తయ్యేంత వరకూ సహాయంగా ఉంటే తనకు రావల్సిన డబ్బు రాగానే అతనికి వందరూపాయలు ఇస్తానంది. మొత్తానికి పోగొట్టుకోవడం కంటే కాసేపు ఆగితే లాభంకూడా వస్తుందని భావించిన ఆ డ్రైవర్ ఆమెకి తోడుగా అక్కడే నిలబడ్డాడు. ఆ ముసలి అవ్వలాగే తమకు రావల్సిన పింఛను కోసం అక్కడ ఎదురుచూస్తున్న వృద్ధులు, వికలాంగులూ మరెందరో ఉన్నారు. వారి విషమ పరిస్థితిని చూస్తే ఎవరికైనాసరే జాలికలుగక మానదు.

సమయం 11 గంటలయ్యింది. కానీ ఆఫీసరు రాలేదు. ఆ డ్రైవర్‌కి ఎదురు చూసీ చూసీ విసుగు ఎక్కువవసాగింది. అవ్వకు మాత్రం అలా ఎదురుచూడడం క్రొత్తకాదు. అందువలన ఆమె మాత్రం తనకు అందవలసిన రెండు సంవత్సరాల వృద్ధాప్య పింఛను కోసం ఎదురుచూస్తుంది. అది మొత్తం ఐదువేల రూపాయలు, ఆ డబ్బుకోసం ఆమె అప్పటికే పదమూడు సార్లు అక్కడికి వచ్చింది. ఎంతో కాలంగా బి.పి. మరియు షుగర్‌తో బాధపడుతున్న ఆమె వైద్యం చేయించుకోవడానికి ఆ

సొమ్ము ఉపయోగపడుతుందనే ఆశతో దానికోసం ఎంతగానో పరితపిస్తుంది. ఇది కేవలం ఆ అవ్వ అవసరం మాత్రమేకాదు. అక్కడ ఎదురుచూస్తున్న ఎంతోమంది అభాగ్యుల ఆవేదన కూడా. తమ తమ అనివార్య అవసరాలను తీర్చుకోవడానికి అవసరమైన ఆ డబ్బుకోసం వారెంతో కాలంగా ఎంతో కష్టించి ఎదురుచూస్తున్నారు. సమయం పదకొండు దాటినా ఆ ఆఫీసరు రాకపోవడంతో విసుగుచెందిన ఆ ఆటో డ్రైవరు ఆ అవ్వను తిట్టుకుంటూ ఆ ఎదురుచూసిన సమయంలో ఆటో నడుపుకొని ఉంటే అంతకంటే ఎక్కువ డబ్బులొచ్చేవని సణుగుకుంటూ అక్కడి నుంచి వెళ్లిపోయాడు.

సమయం 12 అయ్యింది. అవ్వ కదలలేని స్థితిలో ఆ ఆఫీసరు రూమ్ డోర్‌వద్ద చతికిలబడి కూర్చుంది. అక్కడే దాదాపు ఇరవైమంది వికలాంగులు, ఎనిమిది మంది వృద్ధులు పడిగాపులు కాస్తున్నారు. ఆఫీసరు వస్తే తిడతాడని అక్కడినుంచి వారిని పొమ్మని ఎన్నోసార్లు తిట్టిన క్రొత్త అటెండరు చివరికి తలా పది రూపాయిలూ తీసుకున్న తర్వాత నిశ్శబ్దం వహించాడు. సమయం ఒకటిన్నర అయ్యే సమయానికి ఒక కారు వచ్చి ఆగింది. దానిలోనుంచి అయ్యగారు దిగారు. అంతలో ఆ అటెండరు గబగబా వెళ్లి డోరు వద్ద కూర్చున్న ఆ దీనుల్ని కాళ్ళతో ప్రక్కకు నెట్టి ఆఫీసరు గారికి స్వాగతం పలికాడు.ఆయన తాపీగా అప్పుడే తెల్లవారినట్లు నెమ్మదిగా తన గదిలోకి వెళ్లాడు. ఒక అరగంట గడిచింది. ఉదయం నుంచి తిండీ తిప్పలూ మాని ఆయన రాకకోసం ఎదురుచూస్తున్న ఆ అభాగ్యులు ఇప్పుడు ఆయన పిలుపుకోసం ఎదురుచూడసాగారు. అంతలో అటెండరు బయటికి వచ్చి ఒక వికలాంగురాలిని లోపలికి పిలిచాడు. రెండు కాళ్ళులేని ఆమె తన చేతుల సాయంతో నడుచుకుంటూ అతికష్టంమీద లోపలికి వెళ్లింది. ఐదు నిమిషాల్లో తనకు రావలసిన పదివేలలో సగండబ్బు తీసుకొని బయటికి వచ్చింది. తనకు ఐదువేల రూపాయలు అందినం దుకు ఆనంద పడాలో లేక లంచంగా తాను కోల్పోయిన ఐదువేలకు విచారించాలో ఆమెకు అర్థం కాలేదు. కానీ ఆమె అల్పసంతోషి కావడంచేత తనకు కనీసం ఆ సొమ్ము అయినా అందినందుకు ఆనందిస్తూ అతికష్టంమీద అక్కడినుంచి వెళ్లి పోయింది. ఇలా ఒక్కరి వద్ద నుంచి కాదు మొత్తం ఇరవై ఏడుమంది నుంచి ఆ ఆఫీసరు వసూలు చేసిన సొమ్ము ఒకలక్షా ఇరవైవేల రూపాయలు. చివరిగా అవ్వ వంతు వచ్చింది. అప్పటికి సమయం మధ్యాహ్నం రెండున్నరయ్యింది.

అవ్వకు సుమారు రెండు సంవత్సరాల నుంచి పింఛను అందడం లేదు. ప్రతినెలా పింఛనుకోసం వస్తుంటే సరైన సమాధానంలేదు. తన సొంత ఊరైన రాజానగరంలో రెవెన్యూ ఆఫీసు చుట్టూ తిరిగి అలసిపోయిన అవ్వ కలెక్టరేట్‌ని ఆశ్రయించింది. అక్కడ సైతం పదమూడుసార్లు తిరిగినా ఫలితం రాలేదు. పన్నెండవ సారి కలెక్టరేట్‌కు వచ్చిన అవ్వకు తన సొమ్ములో సగండబ్బు తనకుఇస్తే ఆ మిగిలిన సగాన్ని పింఛనుగా ఇస్తాననే చల్లని కబురు చెప్పాడు ఆ ఆఫీసర్. అది విన్న అవ్వ బాధతో వెళ్ళిపోయి వేరే దిక్కులేక ఆ తరువాతసారి మళ్ళీ వచ్చి సరేనని అంగీకరించింది. కానీ ఆ ఆఫీసరు తన అధికారాన్ని ఉపయోగించి మరల వాయిదా వేశాడు. అప్పటికే అవ్వ ఆరోగ్యస్థితి విషమంగా వుంది. అది తెలుసుకున్న ఆఫీసరు ఆమె చనిపోతే ఆ డబ్బంతా తానే తీసుకోవచ్చని భావించాడు. ఆ పథకంతో ఉన్న ఆఫీసరు ఈసారి మళ్ళీ అవ్వ వచ్చిందనీ, ఆమె ఇంకా చనిపోలేదనీ తెలుసుకుని చాలా బాధపడ్డాడు. అవ్వను ఆ అటెండరు లోపలికి తీసుకెళ్ళాడు. ఆమెను చూడగానే ఆ ఆఫీసరు ఆశ్చర్యపోయాడు. తాను అంతకు ముందు పదమూడుసార్లు చూసిన అవ్వ ఆమె కాదనిపించింది. కానీ తాను ఎంతోమందిని పురుగులకంటే హీనంగా చూస్తుంటాడు.అలాంటివాడు అవ్వ మొహం మర్చిపోవడంలో ఆశ్చర్యంలేదు. బహుశా ఆమె మొహంమర్చిపోయి ఉండవచ్చుననుకున్నాడు. ఎందుకైనా మంచిదని భావించిన ఆఫీసరు అవ్వఫైలు తెరిచి ఫోటోచూశాడు. అవ్వ మారిపోవడం గమనిం చిన ఆఫీసరు ఖంగుతిన్నాడు. తన వద్దకు కాళ్ళు అరిగేలా తిరిగిన అవ్వా, ఈ అవ్వా ఒకరుకాదు. దానితో ఆఫీసరుకి కోపం తీవ్రస్థాయికి చేరింది. కోపంతో పైకిలేచి అరవబోతున్న ఆ ఆఫీసరు మరుక్షణంలో తన కుర్చీలో మాటలేకుండా పడిపోయాడు. అప్పటివరకూ ఒక అడుగు కూడా స్వతంత్రంగా వెయ్యలేకపోయిన ఆ అవ్వ చటుక్కునలేచి తన చేతిలోని కెమికల్‌ని అతనిపై స్ప్రే చెయ్యడంతో కదలలేని స్థితిలో జరుగుతున్నదంతా చూస్తుండిపోయాడు. అంతలో లోపలికి తన వాటాకోసం వచ్చిన అటెండరు అదంతా చూసి ఎంతో ఆశ్చర్యపోయాడు, భయపడ్డాడు. బయటికి పారిపోవడానికి ప్రయత్నిస్తున్న ఆ అటెండరు కోపంతో నిండిన ఎర్రని అవ్వకళ్ళలో పడ్డాడు. అతని అడుగు ముందుకి పడేలోపే అతని వెన్నుముకలో కత్తి గుచ్చుకుంది. ఆ కత్తి విషపుకత్తి కావడంతో అతడు కనీసం ఒక్కఅరుపు కూడా అరవలేక నిలబడిన చోటే కుప్పకూలిపోయి గిలగిలా కొట్టుకుంటూ ప్రాణాలు విడిచాడు. అదంతా

చూస్తున్నాడే కానీ ఆఫీసరు ఆ కెమికల్ ప్రభావం వలన ఏమీ చెయ్యలేక చలనం లేకుండా ఉండిపోయాడు. ఆ అవ్వ ఆఫీసరు టేబుల్ డస్క్‌లోని డబ్బుని బ్యాగ్‌లో వేసుకుని అతన్ని ఆమె భుజంపై వేసుకొని అక్కడి నుంచి కనుమరుగైపోయింది. అదంతాచూస్తున్న ప్రజలంతా తేరుకొనేసరికి ఒక కిడ్నాప్, ఒక మర్డర్ పూర్తయి పోయాయి. ఆ ప్రక్కనే ఉన్న పోలీసులు అక్కడికి వచ్చేసరికి వారికి ఆ అటెండరు శవంతప్ప మరేమీ కన్పించలేదు. వారు ఆ శవాన్ని పోస్టుమార్టంకి పంపించారు.

ఆ కిడ్నాప్ ఉదంతాన్ని చూసిన ప్రజలను ప్రశ్నించగా ఒక అవ్వ ఆఫీసర్‌ని ఎత్తుకుపోయిందని విన్న పోలీసులకి ఏమీ అర్థంకాలేదు. వారు అది ఎవరో కిడ్నాపర్ పనేమోనని వెంటనే ఆ పరిధిలోని పోలీసులందర్నీ అప్రమత్తంచేసి వీరు సేకరించిన ఆ అవ్వ వివరాలను వారికి తెలిపారు. పోలీసులు ఆ రోజు, ఆ రాత్రి మొత్తం గాలించినాసరే ఆ అవ్వగానీ, ఆ ఆఫీసరుగానీ వారికి దొరకలేదు.

మరునాటి ఉదయం. ఆ ముందు రోజు కలెక్టరేట్‌లో కిడ్నాప్ చెయ్యబడిన ఆఫీసరుకు లంచాలు ఇవ్వవలసివచ్చిన ఆ వృద్ధుల, వికలాంగుల ఇంటి డోరు వద్ద బ్యాగ్స్ కన్పించాయి. వారు ఆ బ్యాగ్స్ తెరిచి చూడగా వారికి రావలసిన మిగిలిన సొమ్ము అందులో వుంది. దానితోపాటుగా ఒక కాగితం వుంది. దానిపై 'లంచం తీసుకోవడమే కాదు ఇవ్వడం కూడా నేరమే' అని క్రింద 'జానకమ్మ' అని వ్రాసి వుంది. ఆ డబ్బు అందుకున్నవారు ఆ జానకమ్మకి మనసారా కృతజ్ఞతలు చెప్పు కున్నారు.

ఈ కేసు మిస్టరీని ఛేదించడానికి వైజాగ్ జోన్ డిఎస్పీ విజయ్‌కుమార్ స్పెషల్ ఫోర్స్‌ని కూడా నియమించారు. పోలీసులు ఆ హత్య, కిడ్నాప్‌ల రహస్యాన్ని ఛేదించ డానికి రంగంలోకి దిగారు. ఆ ముందురోజు పింఛను కోసం వచ్చిన ముసలి అవ్వ వివరాలు సేకరించారు. అదే సమయంలో కిడ్నాప్ అయిన ఆ ఆఫీసర్ వివరాలు కూడా సేకరించారు. అతని అవినీతిని మొత్తాన్ని తెలుసుకున్న పోలీసులు ఆశ్చర్య పోయారు. వాస్తవానికి వారిలో ఎవరూ కూడా అవినీతికి పాల్పడనివారు కారు. కానీ ఆ స్థాయిలో అరాచకాలకు మాత్రం వారెవరూ దిగజారలేదు. ఇదిలా ఉండగా ఆ అవ్వపేరు జానకమ్మ అనీ ఆమె అప్పటికి రెండురోజుల క్రితమే అనారోగ్యంతో మరణించిందని చుట్టు ప్రక్కలవారు చెప్పారు. సరైన సమయానికి వైద్యం అందక

ఆమె చనిపోయిందనీ, ఆఫీసరు సమయానికి పింఛను ఇచ్చి ఉంటే ఆమె బ్రతికి ఉండేదనీ వారు పోలీసులకు తెలిపారు. ఇదంతా విన్న పోలీసులు ఒక నిర్ధారణకు వచ్చారు. బహుశా డబ్బుకోసం ఎవరోవ్యక్తి అవ్వ వేషంలో వచ్చి ఆ డబ్బుని, ఆఫీసర్‌ని ఎత్తుకుపోయి ఉంటాడని భావించారు. ఆ వ్యక్తి మరింత డబ్బు కావాలని ఆఫీసరు ఇంటికి ఫోన్ చేస్తాడని ఆలోచించిన ఆ పోలీసులు ఆ లైన్లన్నీ టాప్‌చేయడం ప్రారంభించారు. కానీ వారికి ఎలాంటి సమాచారం లభించలేదు. ఆ ఆఫీసరు ఇంటికి ఒక ఫోన్‌కాల్ కూడా రాలేదు. పోలీసులు విచారణలో భాగంగా ఆ అవ్వ వేషంలో వచ్చిన వ్యక్తి ఎక్కిన ఆటో యొక్క డ్రైవర్‌కోసం వెదికారు. ఆ డ్రైవర్‌కానీ, ఆటోకానీ ఎక్కడా కన్పించలేదు. రెండురోజులు గడిచాయి. పోలీసుల నిఘా మరింత ఎక్కువైంది. కానీ ఆచూకీ తెలియరాలేదు. ఎవ్వరూ ఊహించని విధంగా అందరూ ఆశ్చర్యపోయేటట్లు ఆఫీసరు క్షేమంగా ఇంటికి వచ్చేశాడు. అది తెలుసుకున్న పోలీసులు, మీడియా అతన్ని ప్రశ్నించి వివరాలు తెలుసుకొనేందుకై హుతాహుటీన అక్కడికి వచ్చారు. ఆ ఆఫీసరు కిడ్నాపర్ వివరాలను తెలుపడానికి బదులు అతని నేరచరిత్రను తానే స్వయంగా వివరించి ఆ అక్రమ సంపాదనంతా చేరవలసిన వారికి చేరే విధంగా చర్యలు తీసుకోమని ఆ డబ్బంతా పోలీసులకు, మీడియాకు అందించాడు. ఆ తరువాత కూడా అసలు ఏం జరిగిందో ఆ ఆఫీసరు నోరువిప్పి చెప్పకపోవడంతో పోలీసులకు తమ ప్రశ్నలకు సమాధానం లభించలేదు. ఆఫీసరు చేసిన నేరాలకు శిక్షగా పోలీసులు అతన్ని కోర్టులో ప్రవేశపెట్టడానికి అరెస్టు చేశారు. అతన్ని స్టేషన్‌కు తరలించి లాకప్‌లో ఉంచారు.

పోలీసులు కేసుని రకరకాల కోణాల్లో దర్యాప్తు చేసినా ఫలితం లభించలేదు. ఎలాగైనా ఆఫీసరు నుంచి జరిగిన విషయం రాబడితే కేసులోని చిక్కుముడి వీడే అవకాశం ఉందని భావించిన పోలీసులు అతన్ని తమ స్టైల్లో ప్రశ్నించారు. దానితో అతడు జరిగినదంతా బయటపెట్టాడు. అది తెలుసుకున్న పోలీసులకి చెమటలు పట్టాయి. వారు ఆ కిడ్నాపర్ ఉద్దేశ్యం అర్థం చేసుకోలేకపోయారు. కానీ అతని క్రూరత్వం మాత్రం పూర్తిగా తెలుసుకున్నారు. కిడ్నాప్ జరిగినరోజు అవ్వ వేషంలో వచ్చిన ఆ కిడ్నాపర్ ఆఫీసర్‌పై ఏదో మందు చల్లడంతో అతనికి స్పృహ ఉన్నప్పటికీ చలనం పోయింది. దానివల్ల ఆ కిడ్నాపర్ అతన్ని చాలా సునాయాసంగా భుజంపై

వేసుకొని అక్కడి నుంచి తీసుకెళ్ళిపోయాడు. ఆ కిడ్నాపరు కలెక్టరేట్ నుంచి సుమారు యాభై అడుగులు వేసేలోపే అతని ఎదురుగా ఒక ఆటోవచ్చి ఆగింది. ఆ ఆటోలో వారు ఆఫీసర్‌ని నిర్మానుష్యంగా ఉన్న ఒక సుదూర ప్రదేశానికి తరలించారు. ఆ ఆటో డ్రైవర్ కూడా విచిత్ర వేషధారణలో గుర్తుపట్టడానికి సాధ్యంకానివిధంగా ఉన్నాడు. వారిద్దరూ కలిసి ఆఫీసర్‌ని కిడ్నాప్ చేసి ఆ ప్రదేశంలో ఉన్న పాడుపడిన ఇంట్లో కట్టిపడేశారు. అతన్ని తీసుకెళ్తున్నప్పుడు అతనికి దారి తెలియకుండా కళ్ళకు గంతలు కట్టడంతో ఆ నిర్మానుష్య ప్రదేశం ఎక్కడుందో అతడు గుర్తించలేకపోయాడు.

ఆఫీసర్‌ని కిడ్నాప్ చేసిన ఆ వ్యక్తి అతను చూస్తుండగానే అవ్వ రూపంలో వచ్చిన తనవద్ద యాభైరూపాయలు అడిగిన కారణంగా ఆ ఆటో డ్రైవర్‌ని చంపివేస్తు న్నట్లు చెప్పి ఎంతోక్రూరంగా, నిర్దాక్షిణ్యంగా చంపివేశాడు. ఆ హత్య చూసిన ఆఫీసరు తీవ్రభయానికి గురయ్యాడు. అప్పటికే అటెండరుని క్రూరంగా చంపడం చూసిన ఆఫీసరు ఈ హత్య చూడడంతో మరింత మానసికంగా క్రుంగిపోయాడు. ఆ కిడ్నాపర్ మరెప్పుడైనా లంచంపేరెత్తితే ఆ రెండుహత్యల కంటే క్రూరంగా అతని హత్య ఉంటుందని ఆఫీసర్‌ని బెదిరించి మరల కళ్ళకుగంతలు కట్టి తీసుకుని వచ్చి అతని ఇంటివద్ద వదిలిపోయాడు. మరియు జరిగిన విషయం ఎక్కడా చెప్ప కూడదని ఆ కిడ్నాపర్ బెదిరించడంతో అతని క్రూరత్వానికి భయపడిన ఆఫీసరు మొదట పోలీసుల వద్ద నోరువిప్పలేదు. కానీ చివరికి వారు తమ తరహాలో అడగడంతో నిజం చెప్పాల్సి వచ్చింది. ఇదంతా తెలుసుకున్న పోలీసులు మాత్రం ఆకిడ్నాపరు డబ్బుకోసమే అలాచేసి ఉంటాడని భావించారు. అందుకే ఆ ఆటోడ్రైవర్‌కి భాగం ఇవ్వాల్సి వస్తుందని భావించి యాభైరూపాయలు అడిగాడనే సాకుతో అతన్ని చంపివేశాడనే నిర్ధారణకు వచ్చారు. జరుగుతున్న పరిణామాలన్నీ మీడియా ద్వారా ప్రజలందరికీ తెలుస్తున్నాయి. అలాగే లంచగొండి అధికారుల మనసులో బాణాలూ గుచ్చుతున్నాయి. కానీ ఆ లంచగొండులందరూ తమ మనసుల్లో పోలీసులు అనుకుంటున్నట్లు ఈ హత్యలు చేసిన వ్యక్తి నిజంగా దొంగే అయితే బాగుంటుందని భావించారు. ఎందుకంటే అతడు అవినీతిని నిర్మూలించడానికి కంకణం కట్టుకున్న విప్లవవాది అయితే అతని వల్ల వారికి ప్రమాదం పొంచి ఉందని వారు భయపడసాగారు. వారు అనుకున్నట్లే ఆ వ్యక్తి అవినీతి నిర్మూలనకు ఆ హత్యలు చేస్తున్నాడని నిర్ధారణ అయ్యింది. ఆ

వ్యక్తి ఆఫీసరు వద్ద తీసుకున్న డబ్బుని నష్టపోయిన వారికి అందించిన విషయం వెలుగులోకి రావడంతో అతని మార్గం చట్టవిరుద్ధమైనా అతని ఆలోచన న్యాయసమ్మతమేనని ప్రజలంతా అంగీకరించారు. పోలీసులు మాత్రం అతని వేటలోనే కాలం గడపసాగారు.

రోజులు గడవసాగాయి. కానీ హంతకుడి ఆచూకీ ఏమాత్రం తెలియలేదు. కనీసం ఆటోడ్రైవర్ శవం కూడా పోలీసులకి దొరకకుండా జాగ్రత్తపడ్డ ఆ హంతకుని తెలివితేటలకు వారు అబ్బురపోయారు. పోలీసులకు రిపోర్టు అందింది కేవలం ఆ అటెండరు మృతదేహం వలనే. అతడు కత్తితో పొడవడం వలనే హత్య చెయ్యబడ్డాడనీ అది ఒక పగడ్బందీగా ఆలోచించి అమలుచేసిన ఉపాయంలో భాగంగా జరిగిన హత్య అనీ, హంతకుడు బాగా తెలివితేటలు కలవాడనీ ఆ పోస్ట్‌మార్టం రిపోర్టువలన తెలిసింది. పోలీసులు హంతకుని వివరాలకోసం వైజాగ్ పరిసర ప్రాంతాలు గాలింపు చేసినా జాడ తెలియలేదు. అప్పటికే ఎన్నో సందేహాల మధ్య కేసు చిక్కువీడక బాధ పడుతున్న పోలీసులకి ఖంగుతినిపించే వార్త తెలిసింది. హైదరాబాద్ కలెక్టరేట్‌లో ఒక అధికారి కిడ్నాప్‌కు గురయ్యాడని తెలుసుకున్న పోలీసులకు విషయం అంతు చిక్కలేదు. అక్కడ కూడా ఈ కేసులాగే హంతకుడు ఒక వికలాంగుడి రూపంలో వచ్చి అటెండరునిచంపి ఆఫీసర్‌ని ఎత్తుకుపోయాడని తెలుసుకున్న పోలీసులు ఆలోచనలో పడ్డారు. ఒక ప్రక్కనుంచి తలనొప్పితో ఉన్న వైజాగ్ పోలీసులకు నెత్తిమీద రాయి పడ్డట్లుగా వారి డివిస్పీ విజయ్‌కుమార్ నుంచి కేసు తొందరగా సాల్వ్ చెయ్యమని వత్తిడులు ఎక్కువయ్యాయి. లేదా ప్రస్తుతం ఇన్వెస్టిగేట్ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ స్థానంలో వేరొకరిని వేస్తామని ఆయన తెలిపారు. వారం రోజులు గడిచినా ఫలితం లభించలేదు. విసుగుచెంది డిఎస్పీ పాత ఇన్‌స్పెక్టర్‌ని, ఆ టీంని మార్చివేసి క్రొత్త టీంని ఆ స్థానంలో అపాయింట్ చేశారు. దానివల్ల క్రొత్త పోలీసులు కేసుని రిపోర్ట్‌ల ఆధారంగా తెలుసుకొన్నప్పటికీ వారికి పరిసరాలు క్రొత్త కావడంతో ప్రాక్టికల్‌గా ఇన్వెస్టిగేషన్ కొనసాగించడానికి మరింత ఎక్కువ సమయం పట్టింది. ఇంతలో హైదరాబాద్ నుంచి ఇన్‌స్పెక్టర్ రంజిత్ వైజాగ్ వచ్చారు. వైజాగ్‌లోని కేసు వివరాలు ఏమైనా హైదరాబాద్‌లోని కేసుని పరిష్కరించడానికి ఉపయోగపడవచ్చని భావించి ఆయన వైజాగ్ వచ్చి విజయ్‌కుమార్‌ని కలిశారు. ఆ తరువాత వైజాగ్ ఇన్‌స్పెక్టర్‌ని

కలిసి వివరాలు సేకరించారు. ఇన్వెస్టిగేషన్‌లో రంజిత్‌కు ఒక కీ పాయింట్ దొరికింది. వైజాగ్‌లో ఆఫీసర్‌కి, హైదరాబాద్‌లో ఆఫీసర్‌కి కిడ్నాప్‌లు జరిగినరోజు క్రొత్త అటెండర్లు రావడం, వారు హత్యకి గురికావడం గమనించిన రంజిత్‌కి ఏదోపరిష్కారం లభించినట్లయ్యింది. లోకల్ పోలీసుల సహాయంతో హత్యకు గురయ్యిన అటెండర్ల కుటుంబ వివరాలు సేకరించగా వారికి సంబంధించిన వారెవరూ అక్కడలేరని తెలిసింది. ఆయా ఆఫీస్‌లలోని పాత అటెండర్లను ఆ సంఘటనలు జరిగిన రోజుల్లో ఆఫీస్‌కి సెలవుపెట్టడానికి గల కారణం ప్రశ్నించగా ఆ ఆఫీసర్లే ఆ రోజుల్లో తమని రావద్దన్నారనీ తామే పర్సనల్ అటెండర్స్‌ని తెచ్చుకుంటామని అన్నారనీ తెలిసింది. దీనితోకేసులోని మలుపులలో రంజిత్‌కు సైతం పిచ్చెక్కి పోయింది. అంతలో అతనికి వైజాగ్ నుండి తాను వెంటనే హైదరాబాద్ రావల్సిందిగా తన పై అధికారి అయిన డిఎస్పీ ఉమేష్‌చంద్ర నుంచి ఆదేశం వచ్చింది. దానితో కేసుని మధ్యలోనే విడిచిపెట్టి రంజిత్ హైదరాబాద్ వెళ్లాల్సివచ్చింది. అక్కడికి వెళ్లిన రంజిత్‌కు అతన్ని అత్యవసర కేసుపై విజయవాడ పంపిస్తున్నట్లు తెలిసింది. రంజిత్ ప్రస్తుత కేసుని పరిష్కరించిన తరువాత ఆ కేసుకి వెళ్తానని చెప్పినా డిఎస్పీ వినలేదు. దానితో రంజిత్ విజయవాడ వెళ్లాల్సి వచ్చింది. కానీ రంజిత్ మాత్రం ఎప్పటికప్పుడు వైజాగ్ మరియు హైదరాబాద్ పోలీసులతో కమ్యూనికేషన్ జరుపుతూ వివరాలు తెలుసుకుంటూనే ఉన్నాడు.

ఇన్వెస్టిగేషన్‌లో భాగంగా కిడ్నాప్‌కు గురయ్యిన ఆయా ఆఫీసర్‌లను ఆయా రోజుల్లో క్రొత్త అటెండర్లను నియమించుకోవలసిన అవసరమేమిటని ప్రశ్నించగా ఒక ఆసక్తికరమైన విషయాన్ని తెలిపారు. ఆ అటెండర్లు ఇద్దరూ కూడా అపరిచితులనీ వారు తమంతట తాముగా ఆ ఆఫీసర్ల వద్దకు వచ్చి ఏవైనా ఎక్కువ సొమ్ము వచ్చే రోజుల్లో వారిని పిలిస్తే తెలివిగా డబ్బురాబడతామని, అత్యంత తక్కువ వాటా తీసు కుంటామని చెప్పారని తెలిసింది. అందుకే ఆ రోజుల్లో వారు ఆ ప్రయివేట్ అటెండర్లని నియమించుకున్నట్లు తెలిపారు. ఇదంతా పోలీసుల ద్వారా తెలుసుకున్న రంజిత్‌కు హైదరాబాద్‌లోనూ, వైజాగ్‌లోనూ కూడ ఒకే రకంగా జరిగిన సంఘటనల పట్ల అనుమానం కలిగింది. దానితో అతడు తన అనుమానాన్ని డిఎస్పీ ఉమేష్‌చంద్రకి వ్యక్తపరిచాడు. దానితో ఆయన తానే ఆ కేసుని స్వయంగా డీల్ చేస్తానని చెప్పి వైజాగ్ వచ్చి డిఎస్పీ విజయ్‌కుమార్‌ని కలిశాడు. వారిద్దరూ కేసు విషయమై

చర్చించుకొని ఒక నిర్ణయానికి వచ్చి ఆ కేసుకి సంబంధిత తుది నిర్ధారణని మీడియాకి వెల్లడించారు.

డిఎస్పీలు విజయ్‌కుమార్, ఉమేష్‌చంద్రలు వివరించిన దాని ప్రకారం కిడ్నాప్‌కు గురయ్యిన ఆ ఆఫీసర్లు ఇద్దరూ తీవ్రమైన లంచగొండి అధికారులు. వారు తాము తీసుకొనే ఆ లంచాన్ని సైతం మరొకరికి ఇవ్వడం ఇష్టంలేక తక్కువ వాటా ఇస్తే సరిపోతుందనే ఉద్దేశ్యంతోనూ, వారి లంచగొండితనాన్ని ఆఫీసులో సహోద్యోగులకు తెలియనివ్వకూడదనే ఉద్దేశ్యంతోనూ ఆయా రోజుల్లో ప్రయివేట్ అంటెండర్లను నియమించుకున్నారనీ, మరియు కావాలనే వారు ఆ వ్యవహారమంతా ఆఫీసులోని ఉద్యోగులు అందరూ భోజనానికి వెళ్లిన సమయంలో పెట్టుకుని తెలివిగా డబ్బంతా అపహరించారని తెలిపారు.కానీ వారి దురదృష్టంకొలదీ అదే సమయాన్ని అవకాశంగా తీసుకున్న హంతకుడు అటెండర్లని చంపి ఆటో డ్రైవర్స్ సాయంతో ఆఫీసర్‌లని కిడ్నాప్ చేశాడని చెప్పారు. పైగా ఆ ఆటో డ్రైవర్‌లు కూడా అత్యాశపరులు కావడంతో ఆ హంతకుడు వారిని కూడా చంపాడని తెలిపారు. మన దేశంలో అవినీతి అట్టడుగు స్థాయిలో నుంచి అత్యంత చివరిస్థాయి వరకూ పేరుకుపోయిందని చెప్పడానికి ఇదొక మంచి ఉదాహరణ అని చెప్పారు. ఆ హంతకుడు తెలివైన వాడు కావడంచేత చట్టాన్ని మోసగిస్తున్నాడనీ, అతన్ని పట్టుకొనేలోపు అతడు మరెందరో అవినీతిపరుల్ని చంపే అవకాశముందని కావున ప్రాణంపై ఆశ ఉన్న వారెవ్వరూ అవినీతికి పాల్పడ వద్దని మీడియా ద్వారా ప్రజలందరికీ, అధికారులందరికీ తెలియజేశారు. ఆరోజు నుంచి ప్రాణభయంతో ప్రతి అధికారీ లంచంతీసుకోవడానికి సంకోచించారు. ఒకవేళ ఏఅధికారైనా లంచం తీసుకోడానికి ప్రయత్నించినా అటెండర్లు తమ ప్రాణాలకు భయపడి ఆ ప్రయత్నంలో సహకరించడం మానేశారు. ఆ హంతకుడు తెలివిగా అందరినీ లంచం ఇవ్వడం కూడా నేరమేనని హెచ్చరించడంతో అందరూ లంచం ఇచ్చి లంచగొండులను ప్రోత్సహించడానికి కూడా వెనుకాడ సాగారు. వైజాగ్‌లో, హైదరాబాద్‌లో జరిగిన సంఘటనలు అప్పుడప్పుడూ సంభవించడంతో అధికారుల్లో భయంపెరిగిపోయి వారు న్యాయ మార్గంలో నడవడానికి అవకాశం ఏర్పడింది.


ఎంతోమంది పోలీసులు కూడా ఆ హంతకుడు చేస్తున్న పనిని మనసులో అభినందించారు. రంజిత్ సైతం ఒక వ్యక్తిగా మెచ్చుకున్నా ఒక పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా

చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడాన్ని సహించలేకపోయాడు. దానితో అతడుమాత్రం కేసుని తిరగతోడడానికి మొదట్లో ప్రయత్నాలు చేశాడు. కానీ అతనికి పై అధికారుల నుండి సహాయం లభించకపోవడంతో ఆఫీసర్‌గా మౌనం వహించాల్సి వచ్చింది. కానీ అతడు మాత్రం కొన్నాళ్ళు సెలవు తీసుకొని ఆ హంతకుడి గురించి వివరాల లోకి వెళ్లాడు. అతని ప్రయివేట్ ఇన్వెస్టిగేషన్‌లో భాగంగా ఆ అటెండర్ల పోస్టుమార్టం రిపోర్టుల నుంచి వారి శవాలు పూడ్చిన ప్రదేశాల వరకూ విడిచిపెట్టకుండా వెదికాడు. చివరికి అతను ఒక నమ్మలేని నిజాన్ని తెలుసుకున్నాడు. ఆ వివరాల ఫైళ్ళన్నీ ఆ మరుసటిరోజు ఐజీ ఆఫ్ పోలీసుకు సమర్పించాలని నిర్ణయించుకున్నాడు. ఆ రాత్రి సమయం పన్నెండయ్యింది. రంజిత్ తన భార్యతో ఇంట్లో ఉన్నాడు. అతని ఇంటి తలుపు చప్పుడయ్యింది. తలుపుతీస్తే ఎదురుగా హంతకుడు. రంజిత్ భయపడ లేదు. ఆ హంతకుడి వెనుక మరో ముగ్గురు సహాయకులు. రంజిత్‌కి తన భార్యను చూడగానే ఆమెకి హాని జరుగుతుందేమోనని ప్రేమతో కూడిన భయంతో వెన్నులో వణుకు పుట్టింది. కానీ ఎలాగైతే ధైర్యం తెచ్చుకొని "మిస్టర్ విజయ్‌కుమార్! మీరు చట్టాన్ని మోసం చెయ్యలేరు. మీరు డీఎస్పీ అయినంత మాత్రాన హత్యలు చేసి తప్పించుకోలేరు." అని అన్నాడు. హంతకుడు డిఎస్పీ విజయ్‌కుమార్ అనీ, అతని సహాయకులు డిఎస్పీ ఉమేష్‌చంద్ర మరియు పోస్ట్‌మార్టమ్స్ చేసిన డాక్టర్లని తెలుసు కున్న రంజిత్ భార్య చాలా భయపడింది. కానీ రంజిత్ మరియు అతని భార్య ఊహించినట్లు విజయ్‌కుమార్, అతని సహాయకులు రంజిత్ కుటుంబానికి ఏ హానీ చెయ్యలేదు సరికదా వారిద్దరూ ఆశ్చర్యపడే విధంగా చనిపోయారనుకుంటున్న ఆ అంటెడర్లను రంజిత్ ఎదుట నిలబెట్టారు. రంజిత్‌కి ఒక్కక్షణం ఏమీ అర్థంకాలేదు. వారు ఆ హత్యలు చెయ్యనప్పుడు చట్టాన్ని తప్పుదారి పట్టించవలసిన అవసరమేంటని ఆలోచించసాగాడు. విజయ్‌కుమార్ అతనికి అంత అవకాశం ఇవ్వలేదు. జరిగిన వాస్తవమంతా అతనికి వివరించాడు.

విజయ్‌కుమార్, ఉమేష్‌చంద్ర, ప్రవీణ్, సాగర్‌లు తమ ఇంటర్ చదువుతున్న రోజుల్లో ప్రాణస్నేహితులు. వారు తమ చదువు పూర్తిచేసుకుని విజయ్ మరియు ఉమేష్‌లు పోలీస్ ఆఫీసర్స్‌గానూ, ప్రవీణ్ మరియు సాగర్‌లు డాక్టర్లుగానూ స్థిరపడ్డారు. వారు తమ ఉద్యోగ సాధనలో ఎన్నో కష్టాలుపడ్డారు. వారి లక్ష్యసాధనలో

అడుగడుగునా లంచగొండితనం వారికి అడ్డుగోడగా నిలిచింది. అయినప్పటికీ వారు ఎన్నో కష్టాలను అనుభవించి తమ లక్ష్యాలు సాధించారు. వారు సక్రమంగా తమ కర్తవ్యాలను నిర్వహించి అందరికీ న్యాయం చేకూరేలా చేద్దామని ప్రయత్నించిన ప్రతీసారి లంచగొండి అధికారుల అరాచకాలు చూసి విసుగెత్తిపోయారు. ఈ సమాజాన్ని మార్చకుండా తాము ఏమీ చెయ్యలేమని గ్రహించినవారు ప్రజల్లో లంచం ఇవ్వాలనే ఆలోచన, అధికారుల్లో లంచం తీసుకోవాలనే కోరిక రెండింటినీ సమూలంగా నాశనం చెయ్యాలనుకున్నారు. దానికి వారికి దొరికిన ఏకైక ఆయుధం ప్రాణభయం. వారిని భయపెట్టి ప్రాణాలపై తీపి పెంచి అక్రమాలను నివారించాలనే ఉద్దేశ్యంతో లంచగొండి అధికారులను పథకం ప్రకారం భయపెట్టి వారి అక్రమ ఆస్తులను అర్హత గలవారికి పంచేలా చేసి వారిని చట్టానికి దోషులుగా పట్టించాలనే ఆశయంతో ఆ పథకం ఆలోచించి దాన్ని ఆచరించి అందరికీ న్యాయం చేకూరేలా చేయడంలో సఫలీకృతమయ్యారు. ప్రయివేట్ అటెండర్లగా నటించిన వ్యక్తుల్ని కావాలనే సుదూర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి వారిని చంపినట్లు ఆయా ఆఫీసర్లకు భ్రాంతి కల్గించి డాక్టర్ల సహాయంతో పోస్టుమార్టం రిపోర్టుల్ని సృష్టించి ప్రజలందరిలోనూ, అధికారుల గుండెల్లోనూ ఒక భయాందోళనను కల్గించారు. ఈ విధంగా చట్టాన్ని పూర్తిగా తమ చేతిలోకి తీసుకోకుండా, ఎవరికీ హాని కలగకుండా అవినీతి పరుల అరాచకాలకు అడ్డుకట్ట వెయ్యగలిగారు. విజయ్‌కుమార్ ద్వారా విషయం మొత్తం తెలుసుకున్న రంజిత్ అతను సేకరించిన రిపోర్ట్స్ అన్నీ కాల్చివేసి వారిని ప్రశంసించి వారి లక్ష్యసాధనలో తానూ ఒక సాధనంగా నిలిచాడు.

- THE END -


ఇదేదో
బాగుందే చెలీ

ఇదేదో బాగుందే చెలీ...

- Nonstop comedy entertainer...

❁ "వైషూ...బెజవాడ నుంచి మీ నాన్న ఫోన్‌రా..." అంటూ వైష్ణవికి ఫోన్ ఇచ్చింది ఆమె పిన్ని.

* వైష్ణవి ఫోన్ తీసుకొని నిద్రమంచం మీద నుంచి లేచింది. 'గుడ్‌మార్నింగ్ నాన్న' అంది వైష్ణవి బద్ధకంగా.
* తన తండ్రితో ఎంతో రిలాక్స్‌గా ఫోన్ మాట్లాడుతున్న వైష్ణవి ఆయన మాటలకి ఒక్కసారిగా షాక్ అయ్యింది. ఆమె మొహం డల్ అయ్యింది.
* వైష్ణవి తండ్రి ఆమెకి పెళ్ళి చేయాలని నిశ్చయించుకున్నట్లు, వైష్ణవికి మంచి సంబంధం చూసినట్లు, ఆ అబ్బాయి ఫోటోని తన బాబాయితో పంపించినట్లు చెప్పాడు.
* వైష్ణవి తండ్రి ఆమెకి అన్ని విధాలుగా తగిన వరున్నిసెలక్ట్‌చేశానని, అతడు తన కుటుంబ సభ్యులందరికీ నచ్చాడని అన్నాడు.

❁ వైష్ణవి బాబాయ్ విజయవాడ నుంచి ఎర్లీ మార్నింగ్ బస్‌కి హైదరాబాద్ వచ్చేశాడు. ఆయన అబ్బాయి ఫోటోని తెచ్చి తన భార్యకు ఇచ్చాడు.

* వారు వైష్ణవి ఎదురుగా ఫోటోని కవర్‌లోనుంచి తీసి (ఫోటో మనకి కన్పిస్తుంది. అతడు అభి.) అబ్బాయి చాలా బాగున్నాడని చెప్పి వైష్ణవిని ఊరించి ఫోటో ఆమెని చూడమని టేబుల్‌పై పెట్టి లోపలికి వెళ్లారు.
* వైష్ణవి వెంటనే అభికి ఫోన్ చేసింది. విషయం చెప్పి అతన్ని వెంటనే గాంధీ పార్కుకి రమ్మని పిలిచింది. ఆమె కనీసం ఆ ఫోటోని కూడా చూడకుండా తన బ్యాగ్‌లో పెట్టుకుంది.

❁ అభి, వైష్ణవిలు కలుసుకున్నారు. అభి వైష్ణవిని సింపుల్‌గా ఆ పెళ్ళి ఇష్టంలేదని చెప్పెయ్యమన్నాడు. కానీ వైష్ణవి తన తండ్రి అంటే ఆమెకి ఎంతో గౌరవమనీ, ఆయనకు ఆమె అంటే ప్రాణమనీ కావున తాను ఆయన మాటని తిరస్కరించలేనని చెప్పింది.

* తన తండ్రి సెలక్ట్ చేసిన వ్యక్తి, తాను ప్రేమించిన వ్యక్తి ఒక్కడేనని తెలియక వైష్ణవి అనవసరంగా బాధపడింది.

* అభి వైష్ణవి ఆమె తండ్రి పంపించిన ఫోటో చూపించమని అడిగాడు. అతడు ఎలా ఉన్నాడని ప్రశ్నించాడు. వైష్ణవి తాను చూడలేదని చెప్పి ఆ ఫోటోని అభికి ఇచ్చింది. అభి కవర్‌లో నుంచి ఫోటో తియ్యబోయాడు. అంతలో అతని సెల్‌ఫోన్ మ్రోగింది.
* అభి ఆ ఫోటోని ప్రక్కనపెట్టి ఫోన్ ఎత్తాడు. పెద్దగా గాలి వీయడంతో అది దూరంగా ఎగిరిపోయింది. ఆ సంగతి వారు గమనించలేదు.

❋ అభికి ఫోన్ తన తల్లి నుంచి వచ్చింది. ఆమె అతనికి చక్కని అమ్మాయిని సెలక్ట్ చేసానని అంది.

* అభి చెప్పినట్లే అతనికి సరైన జోడి అయిన అమ్మాయిని సెలక్ట్ చెయ్యడం ఆమెకే తెలుసని అంది.
* ఆ అమ్మాయి అతనికి ఎంతగానో నచ్చుతుందని చెప్పింది. ఆమె ఫోటోను మ్యారేజ్ బ్రోకర్ ఆంజనేయులు అభికి పంపిస్తాడనీ ఫోటో చూసి అతని నిర్ణయం చెప్పమంది.
* అభి తల్లి ఆ అమ్మాయి పేరు 'లక్ష్మి' అనీ ఆమె నిజంగానే పేరుకి తగినట్లు లక్ష్మీదేవిలా ఉంటుందని అంది.
* అభి తల్లి తాను ఫోన్ మాట్లాడుతూ లక్ష్మీవైష్ణవి ఫోటో చూస్తూ ఆమెగురించి చెప్తుంది.
* స్పీకర్ ఆన్ చెయ్యడంతో అదంతా విని అభితో పాటు వైష్ణవి కూడా షాక్‌కి గురైంది.
* నిజం తెలియని వైష్ణవి అభితల్లి చెప్తున్న విషయాలన్నీ తన గురించేనని తెలియక బాధపడింది.

❋ వైష్ణవి అభితో ఆ పెళ్లి తనకు ఇష్టంలేదని అతని తల్లికి చెప్పమని అంది. దానికి అభి తాను అలా చెప్పలేనని దానికొక కారణం ఉందనీ అన్నాడు.

❋ అభిని అతని తల్లి ఎన్నోసార్లు పెళ్లి చేసుకోమని అడిగింది. ఆమె అతనెవరినైనా ప్రేమించాడేమోనని కూడా అడిగేది. కానీ అభి మాత్రం తనకు కాబోయే భార్య ఎలా ఉండాలో తన తల్లికి బాగా తెలుసనీ, కావున ఆమెచూసి సెలక్ట్ చేస్తే చాలు అన్నాడు. కానీ ఆతర్వాత వైష్ణవి కలవడంతో ఆమె అతని మనసుకి నచ్చి ఆమెని ప్రేమించాడు.

* అభి తన తల్లికి నచ్చిన అమ్మాయిని అతను నచ్చలేదంటే ఆమె ఖచ్చితంగా బాధపడుతుందని అన్నాడు.

❋ వైష్ణవి 'ఇప్పుడేం చెయ్యాలి?' అంది.

* అభి ముందుగా ఆ అమ్మాయిని, అబ్బాయినీ కలిసి తమ ప్రేమ విషయం చెప్దామని అన్నాడు. కానీ వారికి ఆ అబ్బాయి (అభి) ఫోటో అక్కడ కన్పించక పోవడంతో ముందుగా ఆ అమ్మాయిని కలిసి మాట్లాడదామని నిర్ణయించు కున్నారు.

❋ ఆంజనేయులు లక్ష్మీవైష్ణవి (వైషు), లక్ష్మి (లక్కీ)ల ఫోటోలనుతీసి వాటి వెనుక వారి సొంతఇంటి అడ్రస్‌లు వ్రాసి వాటిని కవర్లలో పెట్టి అతికించమని అతని కొడుకు బబ్లూకి ఇచ్చాడు.

* బబ్లూ వాటిని కవర్స్‌లోపెట్టి అతికించి అతని తండ్రికి ఇచ్చాడు. ఆంజనేయులు ఏది ఎవరి కవరో చెప్పమన్నాడు. మర్చిపోయిన బబ్లూ రివర్స్‌లో చెప్పాడు. దానితోఆంజనేయులు లక్ష్మి(లక్కీ) ఫోటో, ఆమె అడ్రస్‌లను అభికి పంపించాడు. మరియు వైష్ణవి ఫోటో, అడ్రస్‌లను పండు అనే ముప్పై అయిదేళ్ళ పెళ్లికాని ధనికుడికి పంపాడు.

❋ ఆంజనేయులు పండుకి ఫోన్ చేసి అతనికి అమ్మాయి ఫోటోని పంపించిన విషయం చెప్పాడు.

* పండు వివరాలన్నీ తాను అమ్మాయి తరుపువారితో మాట్లాడాననీ, వారు సరేనన్నారనీ కావున ఈసారి మాత్రం అతని పెళ్ళి వాయిదాపడదని ఆంజనేయులు పండుకి భరోసా ఇచ్చాడు.

❋ పండు అదివిని సంబరపడిపోయాడు. అతని తండ్రితో అమ్మాయి ఫోటో చూడడానికి వెంటనే ఇంటికి వెళ్లిపోదామన్నాడు. కానీ అతని తల్లిదండ్రులు అతనికి పెళ్ళి జరగాలని అతనిచే చేయిస్తున్న పది పుణ్యక్షేత్రాల సందర్శనం పూర్తికాకపోతే అతనిపెళ్ళి వెనక్కిపోతుందని అన్నారు.

* వారంతా ఆ అమ్మాయి ఫోటోని ఇంటికి వెళ్లిన తర్వాత చూద్దామని పండుతో చెప్పారు.

* కానీ పండు దానికి అంగీకరించలేదు. వెంటనే ఆ ఫోటోని చూడాలని పట్టు పట్టాడు.

* అతను ముందు ఫోటో చూసి ఆ తర్వాత తిరుపతి వెళ్దామని అనడంతో తప్పక వారంతా వెనక్కి బయలుదేరి ఇంటికి వెళ్ళి వైష్ణూ ఫోటోని చూశారు. ఆమె ఫోటోచూసి వారంతా చాలా సంతోషించారు.

❋ లక్కీ తన తల్లితో తనకు అప్పుడే పెళ్ళివద్దనీ ఇంకొన్నాళ్ళు సరదాగా ఎంజాయ్ చేయాలనుకుంటున్నట్లు చెప్పింది.

* లక్కీ తల్లి పండుని పెళ్ళిచేసుకోవడం వల్ల తన ఎంజాయ్‌మెంట్‌కు సమస్య లేదనీ అతడు కాస్త అమాయకుడు కావడంతో తనకు నచ్చినట్లు ఉండొచ్చని అంది.
* లక్కీకి లగ్జరీస్ అంటే ఎంతో ఇష్టం కాబట్టి పండుని పెళ్ళిచేసుకుంటే అతనికి కోట్ల ఆస్తి ఉన్నందువల్ల ఆమెకి నచ్చినట్లు ఎంజాయ్ చెయ్యవచ్చని చెప్పింది ఆమె తల్లి.
* తల్లి మాటలు విన్న లక్కీ తన లగ్జరియస్ లైఫ్ కోసం కనీసం పండు ఎలా ఉంటాడో తెలుసుకోకుండా, చూడకుండా పెళ్ళికి సరేనంది.

❋ అభి, వైష్ణవిలు ఆంజనేయులు పంపిన లక్కీ ఫోటో చూశారు. అభి వైష్ణవిని తీసుకొని లక్కీ అడ్రస్‌కు వెళ్లారు.

* అభి లక్కీని కలిసి వారు ప్రేమించుకుంటున్నట్లు చెప్పాడు. కావున లక్కీని ఆపెళ్లి ఆమెకి ఇష్టంలేదని చెప్పమన్నాడు.
* లక్కీ అభిని పండు అనుకుని తాను అలాచేస్తే అతని ఆస్తంతా మిస్ అవుతుందని ఆలోచించి తాను అలా చెయ్యలేనని అతనివద్ద ఎంతగానో నటించింది. ఆమె అతనిపై ఎన్నో ఆశలు పెట్టుకున్నానంది. ప్రతిరోజూ లేవగానే అతని ఫోటోనే చూస్తున్నానంది.
* అభి, వైష్ణవిలు ఎంత బ్రతిమాలినాసరే ఆమె ఒప్పుకోలేదు.

❋ అభి, ఆమెని ఎలాగైనా ఒప్పించాలని ఒక ప్లాన్ ఆలోచించాడు. అతని తల్లికి హార్ట్‌ఎటాక్ అనీ తాను లక్కీని పెళ్లిచేసుకోనంటే ఆమె చనిపోతుందనీ, తాను ఆమెకి వైద్యం కూడా చెయ్యించలేని పేదవాడనీ ఒక కహానీ చెప్పి దయచేసి అతనికి సహాయం చెయ్యమన్నాడు.

* అది విన్న లక్కీ షాక్ అయ్యింది. అతను కోట్ల ఆస్తి పెట్టుకొని పేదవాడినంటున్నాడేంటని ఆమె ఆశ్చర్యపోయింది. అభి అబద్ధంచెప్తున్నాడని అంది.

అభి ఆమెకెలా తెలిసిపోయిందా అని ఆలోచించేలోపే అతడు కోటీశ్వరుడైనా పేదవాడినని అబద్ధం చెప్పాడంది.

* అది విని అభి, వైష్ణవి ఆశ్చర్యపోయారు. అభి తాను ఒక ప్రయివేట్ ఉద్యోగి అనీ తనకు ఆస్తి ఏమీ లేదన్నాడు. ఆమెకి అతని ఎంప్లాయ్ ఐడిని చూపించాడు. అది చూసిన లక్కీ షాక్ అయ్యి తన నిజస్వరూపం బయటపెట్టింది.

❋ లక్కీ తాను అతడు ధనవంతుడనే ఆ పెళ్లికి ఒప్పుకున్నాననీ, కాబట్టి తనకు ఆ పెళ్ళి నచ్చలేదని వాళ్ళమ్మకి చెప్పడానికి వెంటనే ఫోన్ చేస్తానని అంది.

* అభి లక్కీ బిహేవియర్ చూసి ఆశ్చర్యపోయాడు. ఆమె తన తల్లితో అదే రకంగా మాట్లాడితే ఆమె చాలా బాధపడుతుందనీ, తన కొడుక్కి సరైన సంబంధం చూడలేకపోయానని కృంగిపోతుందనీ కావున ప్రస్తుతం ఏమీ చెప్పొద్దని అన్నాడు.
* ఆమె సరేనంది.

❋ అభి, వైష్ణవిలు లక్కీ మంచిది కాదని తెలిసి ఎంతో ఆనందపడ్డాడు. కానీ అభి ఆ విషయం ఒక్కసారిగా తన తల్లికి తెలిస్తే బాధపడుతుందనీ కావున ఆ విషయాన్ని తన తల్లికి నెమ్మది నెమ్మదిగా తెలియజేయాలనుకున్నాడు.

* అభి తన తల్లికి ఫోన్‌చేసి లక్ష్మిని కలిసానని చెప్పాడు. అభి ఆమె గురించి ఇంకేదో చెప్పేలోపే అభి తల్లి తాను ఆ మర్నాడు హైదరాబాద్ వస్తున్నాననీ కావున ఇద్దరూ వచ్చి ఆమెని రిసీవ్ చేసుకోవాలనీ కోరింది.

❋ అభి తన తల్లి కోరిక విని ముందు షాక్ తిన్నా ఆ తర్వాత ఒక ఉపాయం ఆలోచించి సరేనన్నాడు.

* అభి తాను లక్కీతో కలసి అమ్మను రిసీవ్ చేసుకోబోతున్నట్లు వైష్ణవికి చెప్పాడు. కానీ వారిద్దరితో పాటుగా వైష్ణవిని కూడా రమ్మనీ అమ్మ వద్ద లక్కీ కంటే తనే బెస్ట్ అని అనిపించేలా బిహేవ్ చేసి ఆమెని పడగొట్టమని అన్నాడు. దానితో తన తల్లి తనకు తానే లక్కీ తనకు కోడలిగా వద్దని, వైషునే కోడలిగా కావాలని అంటుందన్నాడు.
* వైష్ణవి సరేనంది. కానీ 'లక్కీ రాదుకదా' అంది. అభి అది డబ్బిస్తే గ్యారంటీగా వస్తుందన్నాడు. అభి అనుకున్నట్లే లక్కీ డబ్బుకోసం సరేనంది.

❋ అభి, వైష్ణవి, లక్కీలు ముగ్గురూ రైల్వేస్టేషన్‌కు వెళ్లారు. ట్రైన్ వచ్చి ఆగింది. అభితల్లి ట్రైన్‌లోనుంచి దిగింది.

* ఆమె దిగగానే అభి వెళ్ళి బ్యాగ్ తీసుకున్నాడు. ప్రయాణం ఎలా జరిగిందని అడిగాడు.
* లక్కీ, వైష్ణవిలు అభి ప్రక్కన నిలబడ్డారు. అభితల్లి 'కోడలిని తీసుకొచ్చి నందుకు నాకు చాలా ఆనందంగా ఉందిరా' అంది.
* ఆమె లక్కీని ఉద్దేశించి ఆ అమ్మాయి ఎవరని అడిగింది. అభి ఆమె వైష్ణవిని ఎవరని అడుగుతుందనుకుని ఆమె తన ఫ్రెండ్అని అన్నాడు. ఆమె అతని ఫ్రెండ్స్ అందరూ తనకు తెలుసని అంది. అభి ఆమె ముందు ప్రకాష్ ఫ్రెండ్ అనీ, ఆవిధంగా తనకి కూడా ఫ్రెండ్ అయ్యిందనీ అన్నాడు.అభి తల్లి లక్కీని అతనిఫ్రెండ్ అని అనుకుంది.

❋ వైష్ణవి వెంటనే అభితల్లి కాళ్లమీద పడి 'నన్ను ఆశీర్వదించండి ఆంటీ' అంది. అభి తల్లి తన కోడలి వినయవిధేయతలు చూసి సంతోషించింది.

* లక్కీ బబుల్‌గమ్ నములుతూ నిలబడింది. ఆమె డ్రస్ కూడా మరీ మోడ్ర న్‌గా వుంది. ఆమెని చూడగానే అభి తల్లికి మంచి అభిప్రాయం కలగలేదు.
* ఆమె బబుల్‌గమ్ నమలడం, ఆమెమాట్లాడే విధానంచూసి అభితల్లికి లక్కీపై ఏవగింపు కలిగింది.
* లక్కీ బిహేవియర్‌ను అభితల్లి అసహ్యించుకోవడం ఆమె ముఖంలో స్పష్టంగా కన్పిస్తుంది. అది చూసి అభి, వైష్ణవిలు ఆనందించారు.
* అభి,అతని తల్లి, వైషు, లక్కీలు అభి రూమ్‌కి వెళ్లడానికి రైల్వేస్టేషన్ నుంచి బయలుదేరుతున్నారు.
* అంతలో తిరుపతి పోతున్న పండు కుటుంబం ట్రైన్‌లో నుంచి వైషుని చూశారు.
* వెంటనే వారు ఆమెను పలకరించడానికి వచ్చారు. వారు వైషుని తమ కోడలిగా భావించి మాట్లాడడం వల్ల వారందరిలో గందరగోళం ఏర్పడింది.

❋ లక్కీ రూంకి వెళ్లగానే అభితల్లితో 'నేను వెళ్తా ఆంటీ' అంది. అభితల్లి సరేనంది. ఆమె లక్కీ వెళ్ళిపోతున్నందుకు కాస్త ఆనందించింది.

* లక్కీ అభిని పిలిచి తనకు ఇస్తానన్న డబ్బు ఇమ్మంది. అభితల్లి డబ్బేంటని అడిగింది. కంగారుగా అభి ఆమె అనాధపిల్లలకు డొనేషన్స్ కలెక్ట్‌చేస్తుందనీ తన వంతుగా కాస్త డబ్బు ఇస్తానన్నానని అన్నాడు. లక్కీని ప్రక్కకు తీసుకెళ్ళి ఆమెకు డబ్బు ఇచ్చి పంపేశాడు.
* అభి వెంటనే లక్కీగురించి కంగారులో మంచిగా చెప్పినందుకు నాలుక కరుచుకున్నాడు. అతని తల్లి ఆమె గురించి మంచిగా అనుకుంటుందేమోనని భయపడ్డాడు.

❁ లక్కీ వెళ్లిపోయాక కూడా తాను అక్కడే ఉంటే బాగుండదని భావించి వైష్ణవి కూడా వెళ్తానంది.

* అభి తల్లి ఆమెను ఇంకాస్తసేపు ఉండొచ్చుకదమ్మా అంది. వైష్ణవి బాబాయ్ ఊళ్లోలేరనీ పిన్ని ఒంటరిగా ఉందని అంది. అభితల్లి వారిని అడిగానని చెప్పమంది.
* ఆమె వైష్ణవిని మళ్ళీ ఎప్పుడు వస్తావని అంది. వైష్ణవి రేపు మార్నింగ్ వస్తానంది.
* అభి తన తల్లి లక్కీ మీదకంటే వైష్ణవి మీద ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తున్నందుకు చాలా ఆనందించాడు. తన ప్లాన్ వర్క్అవుట్ అవుతున్నందుకు ఎగిరి గంతేశాడు.
* అభితల్లి అభితో 'నా కోడలు బంగారమని చెప్పానుకదరా' అంది. అది విని అభి మొహం మాడిపోయింది.
* అభి తన తల్లి ప్రవర్తనను చూసి షాక్ తిన్నాడు. ఆమె ఒక ప్రక్క లక్కీని అసహ్యించుకుంటూనే మరోప్రక్క పొగుడుతూ ఇలా తేడాగా మాట్లాడుతుందేంటని మనసులో అనుకున్నాడు.

❁ మర్నాడు ఉదయం. అభితల్లి రెడీ అవుతూ అతనితో 'కోడలు బయలుదేరిందో లేదో ఫోన్ చేసి కనుక్కోరా' అంది. అది విన్న అభి తన తల్లి లక్కీని కూడా రమ్మందని అనుకున్నాడు.

* వెంటనే లక్కీకి ఫోన్‌చేసి 'అమ్మ రమ్మందంట కదా ఈ రోజు కూడా డబ్బు ఇచ్చేస్తాను తొందరగా రా'అన్నాడు. వచ్చే డబ్బును పోగొట్టుకోవడం ఎందుకని అనుకుని లక్కీ అభి తల్లి ఆమెను పిలవలేదని అభితో చెప్పలేదు.

❋ వైష్ణవి, లక్ష్మీలు ఒకేసారి వచ్చారు. అభితల్లి వైష్ణవిని చూసి ఆనందించింది. కానీ అదే సమయంలో లక్ష్మీ వచ్చినందుకు మనసులో తిట్టుకుంది.

* అభితల్లి, తాను తన కోడలిని శివాలయానికి తీసుకెళ్ళి ఆమె పేరుమీద అర్చన చేయించాలని రమ్మన్నానని చెప్పింది.
* ఆమె మాటలు వినగానే అభి అదే జరిగితే తనతల్లి, లక్ష్మీల మధ్య ఎఫెక్షన్ పెరిగిపోయే ప్రమాదం ఉందని అనుకున్నాడు.

❋ అభి ఎలాగైనాసరే వారిని గుడికి వెళ్ళనివ్వకుండా ఆపెయ్యాలని ఆలోచించి తన తల్లితో గుడికి పెయింటింగ్ వర్క్ జరుగుతుందనీ కావున గుడికి ఎవరినీ రానివ్వడం లేదని అబద్ధం చెప్పాడు.

* లక్ష్మీ తనకు అలాంటి అర్చనలూ, పూజలూ నచ్చవని అంది.
* అభి తల్లి మనసులో 'దీనికి నచ్చడం ఎందుకు?' అనుకుంది.

❋ అంతలో అభి స్నేహితుడు ప్రకాష్ అభిని కలవడానికి వచ్చాడు. అతడు అభి తల్లిని చూసి పలకరించాడు. అక్కడే వైష్ణవి ఉండటంచూసి, అభి తన ప్రేమ విషయం అతని తల్లికి చెప్పేశాడేమో అనుకున్నాడు.

* అభితల్లి, ప్రకాష్‌కు కాఫీ తెస్తానని లేవబోయింది. వైష్ణవి తాను అప్పటికే కాఫీ పెట్టేశానని చెప్పి ఆమెను కూర్చోమంది. తన కోడలి ముందుచూపు, అతిథి మర్యాద చూసి అభితల్లి ఆనందపడుతూ చిరునవ్వు నవ్వింది.

❋ అభి వైష్ణవితో ప్రకాష్ ఎక్కువసేపు ఉంటే తమ ప్రేమ విషయం బయటపెట్టే అవకాశం ఉందనీ కావున అతనిని తొందరగా పంపించెయ్యాలనీ అన్నాడు.

❋ ప్రకాష్ అభితల్లితో ఆమెకి అభి తన ప్రేమవిషయం చెప్పాడోలేదో అని కన్ ఫామ్ చేసుకోవడానికి ఆమెకి వైష్ణవిని చూపించి ఆమె ఎవరని అడిగాడు.

* అభితల్లి వైష్ణవి తనకు కాబోయే కోడలు అంది. ఆమె చాలా బుద్ధిమంతు రాలు అని అంది. ఆమె మాటలు విన్న ప్రకాష్ అభి తన ప్రేమ విషయం చెప్పేసి ఆమెని ఒప్పించాడని అనుకున్నాడు. ప్రకాష్ లక్ష్మీని చూపించి ఆమె ఎవరని అడిగాడు.
* అభితల్లి ప్రకాష్ లక్ష్మీని చూపించి ఎవరని అడగడంతో ఆశ్చర్యపోయింది. 'ఆమె నీ ఫ్రెండేకదా' అంది. 'ఆమె నా ఫ్రెండ్ ఏంటీ' అంటూ ఏదో చెప్ప

బోతుండగా అభివచ్చి అతన్నిలేపి, అతన్ని తొందరగా రమ్మని అతని భార్య ఫోన్‌చేసిందనీ లేదంటే ఆమె ఇక్కడికి వస్తానందని అన్నాడు.

❋ అసలు పెళ్లికాని ప్రకాష్ అభి ఏమంటున్నాడో తెలియక 'నా భార్య?' అంటూ అడుగుతుండగా అభి ప్రకాష్‌ని బయటికి తీసుకెళ్ళిపోయాడు.

* అభితల్లి అతన్ని టీ త్రాగి వెళ్ళమంటుండగా వాడు టీ త్రాగకపోతే వచ్చే నష్టంలేదని అంటూ అభి ప్రకాష్‌ని బయటికి పంపించేశాడు.

❋ అభితల్లి అభితో ప్రకాష్ ఏమంటున్నాడని అంది. ప్రకాష్‌కి పెళ్ళి ఎప్పుడయ్యిందని కూడా అడిగింది.

* అభి ప్రకాష్ ఈ మధ్యేపెళ్ళిచేసుకున్నాడనీ, అతని భార్యకి కాస్త పిచ్చని దానివల్లనే అతడు కూడా అప్పుడప్పుడూ పిచ్చిగా మాట్లాడుతుంటాడని చెప్పాడు.

* అది విని ఏదో అడగబోతున్న అతని తల్లితో టాపిక్ మార్చాలని భావించిన అభి ఎగ్జిబిషన్‌కి వెళ్దాం అన్నాడు. ఆమె సరే అంది.

❋ అభి ప్రకాష్‌కి ఫోన్‌చేసి జరిగిందంతా చెప్పాడు. అంతలో అభి తల్లి వచ్చి ఫోన్‌లో ఎవరని అడిగింది. అభి 'ప్రకాష్' అన్నాడు.

* ఆమె ప్రకాష్‌తో మాట్లాడతానంది. ఆమె ప్రకాష్‌తో అతని భార్యని తీసుకొని ఎగ్జిబిషన్‌కు రమ్మంది. ఏం చెప్పాలో తెలియక ప్రకాష్ సరే అన్నాడు.

* ఆ తర్వాత ప్రకాష్‌ను అభి విపరీతంగా తిట్టి రావడం కుదర్లేదని చెప్పమన్నాడు. ప్రకాష్ కాసేపటి తర్వాత ఫోన్ చేసి తాను అర్జంటుగా తన భార్యను హాస్పిటల్‌కి తీసుకొని వెళ్తున్నాననీ కావున ఎగ్జిబిషన్‌కి రావడం కుదరదన్నాడు.

❋ అభి, వైష్ణవి, లక్ష్మిలు కలిసి ఎగ్జిబిషన్‌కి వెళ్లారు. అక్కడ అభితల్లి, అభిని తన కోడలితో కలిసి సరదాగా జెయింట్‌వీల్ ఎక్కమని అంది.

* అభి సరేనంటూ తలఊపబోగా వైష్ణవి అతని వైపు కోపంగా చూసింది. దానితో అభి తనకు కడుపులో త్రిప్పుతున్నట్లుఉందనీ, తర్వాత ఎక్కుతానని అన్నాడు.

❋ అంతలో ప్రకాష్ తన గర్ల్‌ఫ్రెండ్ రీటాని తీసుకొని అదే ఎగ్జిబిషన్‌కి వచ్చాడు. అభితల్లి అక్కడ నిలబడి ఐస్‌క్రీమ్ తింటున్న వారిని చూసి పిలిచింది. ఆమె

ప్రకాష్‌తో ఉన్న రీటాని అతని భార్య అనుకుంది.

❋ ప్రకాష్ భయపడుతూ ఆమె వద్దకు వచ్చాడు. అభితల్లి రీటాను పిలిచి తన ఆరోగ్యం ఎలా ఉందని అడిగింది. ఆమె 'నాకేమైంది?' అంది.

* అభితల్లికి ఏమీ అర్థంకాక ప్రకాష్‌వైపు చూసింది. అతడు ఆమెకి పిచ్చి అని సైగ చేసాడు.
* అభి ప్రకాష్‌ని ప్రక్కకు పిలిచి వాళ్లు అక్కడికి ఎందుకొచ్చారని కోప్పడ్డాడు.
* రీటా అతన్ని ఎగ్జిబిషన్‌కి తీసుకెళ్ళమనడంతో తప్పలేదని ప్రకాష్ అన్నాడు.

❋ అభితల్లి రీటాకు వైష్ణవిని చూపించి తనకు కాబోయే కోడలని పరిచయం చేసింది.

* అది విన్న వైష్ణవి, లక్కీలు ఆశ్చర్యపోయారు. అంతలోనే 'ఆమెకి పిచ్చికదా' అనుకున్నారు.'కానీ పిచ్చి రీటాకి కానీ ఆంటీకి కాదు కదా' అనుకున్నారు. వారు అభివద్దకు వెళ్లి విషయం చెప్పారు. ప్రకాష్ వారు కూడా తాను పొరపడినట్లే పొరపడిఉంటారని అన్నాడు. ఉదయం అభిఇంట్లో తానుకూడా అలాగే కన్‌ఫ్యూజ్ అయ్యానని అన్నాడు.కానీ వారు 'నిజంగానే ఆమె అలాగే అంది' అన్నారు.
* అభిరీటాతో మాట్లాడిన కన్‌ఫ్యూజన్‌లో తనతల్లి అలా అనిఉంటుందన్నాడు.

❋ అభిని లక్కీ తనకు రావలసిన డబ్బు ఇమ్మని అడిగింది. అభి ఇకపై దానిని భరించలేక తన తల్లిని ఎలాగైనాసరే హైదరాబాద్ పంపించెయ్యాలని అను కున్నాడు.

* అభి రీటాతో మాట్లాడుతున్న తన తల్లి వద్దకు వెళ్లాడు. రీటా ఆమె మాట లకు బుర్ర గోక్కుంటూ ఉంది.

❋ అభి తన తల్లితో అతన్ని అర్జెంటుగా కేంప్‌కి వెళ్ళమని ఆఫీసు నుంచి ఫోన్ చేశారనీ కావున ఆమెను ఇంటికి వెళ్లిపొమ్మని చెప్పి బస్ ఎక్కిస్తానని వెంటనే బయలుదేరమన్నాడు.

* అభి తల్లి తాను తన కోడలితో నాలుగు రోజులు ఉందామనుకున్నాననీ, కానీ అలా వెళ్ళిపోతున్నందుకు బాధగా ఉందని అంది.

❋ అభితల్లి వైష్ణవికి, లక్కీకి బయలుదేరతానని చెప్పింది. అభి ఆమెను తీసుకొని బస్‌స్టాండ్‌కి వెళ్లాడు.

* రీటా తనని ఎగ్జిబిషన్‌కి తీసుకొచ్చి పిచ్చి ఎక్కించినందుకు ప్రకాష్‌పై అలిగి వెళ్లిపోయింది.

❋ అభి తన తల్లిని పంపించి రిలాక్స్ అయ్యాడు.

❋ అభితల్లి హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్లింది. అక్కడ ఆమె వైష్ణవి తల్లిదండ్రులను కలిసి, తాను వైష్ణవిని కలిసినట్లు, ఆమె తనకు చాలా బాగా నచ్చిందనీ, త్వరలోనే ముహూర్తాలు పెట్టుకుందాం అని చెప్పి బయలుదేరింది. వారు అబ్బాయితో అతన్ని ఒకసారి తమ ఇంటికి రమ్మని చెప్పమన్నారు. ఆమె సరేనంది.

❋ పుణ్యక్షేత్రాలు సందర్శించి పండు కుటుంబం తిరిగి వారి ఇంటికి వచ్చారు.

* పండు ఎల్లప్పుడూ వైష్ణవి ఫోటోనే చూస్తూ మనసు పారేసుకున్నాడు. అంత అందమైన అమ్మాయిని తాను పెళ్ళి చేసుకోబోతున్నందుకు తెగసంబరపడ్డాడు.

❋ పండు వైష్ణవి తండ్రికి ఫోన్ చేసాడు. ఆంజనేయులు పంపించిన వైష్ణవి ఫోటో చూశానని అమ్మాయి చాలాబాగా నచ్చిందనీ తాను రెండు రోజుల్లో విజయవాడ వస్తాననీ అన్నాడు. వారు ఆ ఫోన్‌చేసిన వ్యక్తి అభి అనుకున్నారు. వైష్ణవితండ్రి పండు నెంబర్‌ని 'అభి' పేరుతో తన సెల్‌ఫోన్‌లో ఫీడ్ చేసుకున్నాడు. పండు ఆంజనేయులకి కూడా ఫోన్‌చేసి తాను అమ్మాయిని చూడడానికి వెళ్తున్నట్లు చెప్పాడు.

❋ వైష్ణవి తండ్రి ఆమెకి ఫోన్‌చేసి అబ్బాయి తమ ఇంటికి వస్తున్నాడనీ కావున ఆమెని వెంటనే బయలుదేరి విజయవాడ రమ్మని చెప్పాడు.

❋ వైష్ణవి విషయం అభికి చెప్పింది. అభి ఒక ఉపాయం ఆలోచించాడు. దాని ప్రకారం వాళ్లిద్దరూ కలిసి విజయవాడ వెళ్ళారు.

❋ వైష్ణవి ఇంటికి వచ్చింది. తన తల్లిదండ్రులు ఆమెను చూసి సంతోషించారు.

❋ పండు వైష్ణవి తండ్రికి ఫోన్ చేశాడు. తాను విజయవాడ వచ్చేశానన్నాడు. వైష్ణవి తానే స్వయంగా వెళ్ళి అతన్ని తీసుకొస్తానంది. ఆమెతండ్రి వైష్ణవికి అల్లుడుగారి నెంబర్ అని చెప్పి పండు నెంబర్ ఇచ్చాడు. వైష్ణవి వెంటనే ఆ నెంబర్‌ని అభికి ఇచ్చింది.

❋ అభి పండుకి ఫోన్ చేసాడు. అతన్ని కలిశాడు. అతడు పండుకి తన చిన్ననాటి స్నేహితుడినని చెప్పి పరిచయం చేసుకున్నాడు. పండు అభిని తన స్నేహితుడని నమ్మేశాడు. అభి, వైష్ణవిలకి పండు వైష్ణవి కుటుంబ సభ్యులకి ఎలా నచ్చాడో అర్థంకాలేదు.

❋ అభి, వైష్ణవిలు అతడు ఎట్టిపరిస్థితుల్లోనూ వైష్ణవి కుటుంబసభ్యులకు ఇకపై నచ్చకూడదని భావించారు.

- ⋆ అభి పండుతో తాను కూడా వైష్ణవి ఇంటికి వచ్చి అక్కడ అందరికీ పండు నచ్చేలా చేస్తానని అన్నాడు. పండు సరే అన్నాడు.
- ⋆ అభి వైష్ణవితో తన ఇంట్లో వాళ్ళందరితోనూ అభియే వైష్ణవికి సరైన భర్త అనిపించుకుంటానని అన్నాడు. ఆమె ఆనందించింది. అభి పండుని తాను తన ఇంట్లో ఎంత ఫ్రీగా ఉంటాడో అక్కడకూడా అంతే ఫ్రీగా ఉండమన్నాడు.

❋ అభి, వైష్ణవి, పండులు వైష్ణవి ఇంటికి వచ్చారు. వైష్ణవి తండ్రి 'రండి బాబూ' అంటూ పలకరించి బ్యాగ్ లోపలికి తీసుకెళ్లాడు.

- ⋆ వైష్ణవి తండ్రి ముందు అభివైపు ఆ తరువాత పండువైపు చూసి 'ఈయన?' అన్నాడు. పండు 'అభి, నేను ఫ్రెండ్స్' అన్నాడు.
- ⋆ వారికి పండు, అభిలు స్నేహితులని అర్థమయ్యింది. వారు వారిద్దరికీ నీళ్ళు ఇచ్చి కాళ్ళు కడుక్కోమన్నారు.
- ⋆ పండు షూ తీసేస్తే అతని రిచ్‌నెస్, స్టైల్‌లకు నష్టం అని భావించి కాళ్ళు కడుక్కోకుండా షూతోనే ఇంటిలోకి వెళ్ళిపోయాడు.
- ⋆ అభి మాత్రం శుభ్రంగా కాళ్ళు కడుక్కొని లోపలికి వెళ్లాడు. వారంతా పండు ప్రవర్తనని చూసి మనసులో తిట్టుకున్నారు.

❋ వైష్ణవితల్లి అభి, పండులు ఉన్న రూమ్ వద్దకు వచ్చి భోజనానికి రమ్మంది.

- ⋆ అభి పండుతో తన ఇష్టప్రకారం నాన్‌వెజ్ మాత్రమే తినమని, వెజ్‌ని అసహ్యించుకోమని చెప్పాడు.
- ⋆ పండు నాన్‌వెజ్‌ని చూడడానికి అసహ్యంగా కనిపించేటట్లు తిన్నాడు.
- ⋆ వైష్ణవి ఇంట్లోవారందరూ వెజ్‌ని బాగా ఇష్టపడతారు. అభి వెజ్‌ను ఇష్టంగా తిన్నాడు. వారందరికీ పండుతిండి చూసి వికారం కలిగింది. అభి భోజనం చేసే పద్ధతి వారికి చాలా బాగా నచ్చింది.
- ⋆ వారు తమ అల్లుడ్ని పండుతో పోల్చుకొని ఆనందపడ్డారు.

❀ ఉదయం ఆరింటికల్లా అభిలేచి చక్కగా బ్రష్ చేసి కాఫీ త్రాగాడు.

* పండుమాత్రం తన అలవాటు ప్రకారం లేవగానే బెడ్‌కాఫీ త్రాగాడు. అతడు పుక్కిలించి ఎంజాయ్ చేస్తూ త్రాగాడు. అది చూసిన వారందరికీ కడుపులో త్రిప్పింది.

❀ అభి పండుని తాను స్నానం ఎప్పుడూ స్విమ్మింగ్ పూల్‌లోనే చేస్తాడు కాబట్టి అప్పుడు కూడా అలా చేస్తేనే తనకు రిచ్‌గా ఉంటుందన్నాడు.

* పండు బట్టలన్నీ విప్పేసి అండర్‌వేర్‌తో వైష్ణవి ఇంట్లో పశువులకి నీళ్ళు పెట్టే పెద్ద కుండీలో దిగి స్నానం చేశాడు.
* అది చూసి పశువులన్నీ ఆ నీరు త్రాగడం మానేశాయి. వారంతా అతని పద్ధతిని చూసి తిట్టుకున్నారు. ఆడవాళ్ళంతా అతన్ని ఆ గెటప్‌లో చూసి కళ్ళు మూసుకున్నారు.

❀ అతని పద్ధతితో విసిగిపోయిన వైష్ణవి తండ్రి అభి, పండులు ప్రక్కప్రక్కన కూర్చుని ఉండగా వారితో 'ఈ పద్ధతి చూడడానికి బాగోలేదండీ' అన్నాడు. 'అల్లుడుగారూ...ఇలాంటివి పల్లెలూర్లలో బాగోదండీ. మీరు ఒక్కసారి ఆలోచించండి' అన్నాడు.

* ఇంటిళ్ళపాది పండు చేసింది కరెక్ట్ కాదన్నారు.
* పండు వారంతా కంట్రీబ్రూట్స్ అనీ వారికి సిటీకల్చర్ తెలియదని అన్నాడు.
* అభి పల్లెవాతావరణాన్ని సిటీతో పోల్చి 'పల్లె పచ్చని పైరులతో ఎంతో ప్రశాంతంగా ఉండడంతో చాలా బాగుంటుంది' అన్నాడు.
* వైష్ణవి తల్లిదండ్రులు అతని మాటలు విని సంతోషించారు. అభితో 'మీ పద్ధతుల్లో ఏ ఒక్కటీ మీ స్నేహితుడిలో లేవండీ. వ్యక్తి అంటే మీలాగఉండాలి' అన్నాడు వైష్ణవి తండ్రి. అభి, వైష్ణవిలు చాలా ఆనందపడ్డారు.

❀ అభి లక్కీకి ఫోన్‌చేసి అతని తల్లి నంబర్ ఇచ్చి ఆవిడకి ఫోన్‌చేసి ఆ సంబంధం తమకి నచ్చలేదని తన తల్లిదండ్రులతో చెప్పించమన్నాడు.

❀ లక్కీ జరిగిన విషయాన్ని తన తల్లిదండ్రులకి చెప్పింది. వారు చేతిలోకి వచ్చిన అవకాశం మిస్ అయ్యిందని బాధపడ్డారు. తమకు పండు ధనవంతుడని అబద్ధం చెప్పినందుకు ఆంజనేయులపై కోపం వచ్చింది. వారు వెంటనే అతనికి ఫోన్‌చేసి అతన్ని, ఆ సంబంధాన్ని నానాతిట్లు తిట్టారు. కానీ అసలు విషయం

చెప్పలేదు. అత్తవారింటికి (లక్కీఇంటికి) వెళ్లిన పండు అక్కడ బహుశా ఏదైనా గొడవ చేశాడేమోనని వెంటనే పండుకి ఫోన్ చేశాడు ఆంజనేయులు.

❋ పండు తాను విజయవాడలో వాళ్ళ అత్తవారింట్లో ఉన్నానన్నాడు. అదివిన్న ఆంజనేయులు షాక్ అయ్యాడు. అతడు కాసేపు ఆలోచించగా విషయం అర్థ మయ్యింది. ఆంజనేయులు తన కొడుకుని నిలదీయగా అతడు బహుశా ఫోటోలు మారిపోయాయేమోనన్నాడు. ఆంజనేయులు ఆ అపార్థంవల్ల తనకు చాలా చెడ్డపేరు వస్తుందని భావించి వెంటనే విజయవాడ బయలుదేరాడు.

❋ లక్కీ తల్లి అభితల్లికి ఫోన్‌చేసి లక్ష్మీకి తనకొడుకు అస్సలు నచ్చలేదని, తమకు ఆ సంబంధం అక్కర్లేదని అంది. అదివిన్న అభితల్లి ఆ ఫోన్‌చేసిన వ్యక్తి వైష్ణవి తల్లి అనుకుని అంతవరకూ వచ్చిన తర్వాత వారు తమధోరణి అలామార్చుడానికి కారణం ఏమైఉంటుందోనని తెలుసుకోవడానికి, వారిని నిలదీయడానికి విజయవాడ బయలుదేరింది.

❋ అభి వైష్ణవితో ఆ రోజు పండు తనకు సరైన భర్తకాడని ఆమె తల్లిదండ్రులతోనే చెప్పిస్తానని అన్నాడు. ఆమెని వారు ఆ పెళ్లి తనకి ఇష్టమేనా అని అడిగినప్పుడు తన తల్లిదండ్రుల నిర్ణయమే తన నిర్ణయం అని చెప్పమన్నాడు.

* అభి వైష్ణవి కుటుంబం అందరినీ సమావేశపరిచి త్వరలోనే ముహూర్తాలు పెట్టుకుందాం అన్నాడు. వైష్ణవి తండ్రి వైష్ణవిని పిలిచి ఆమెకి అబ్బాయి నచ్చినట్లే కదా అని నవ్వుతూ అడిగాడు. ఆమె అభి చెప్పినట్లే తన తండ్రి నిర్ణయమే తన నిర్ణయమని చెప్పి సంతోషంగా సరేనంది. అది విన్న ఆమె తండ్రి అభిలాంటి మంచి కుర్రాడు తనకు అల్లుడు అవడం, వైష్ణవికిభర్తగా రావడం వాళ్ళ అదృష్టం అని మనసులో అనుకున్నాడు. కాబట్టి అతను కూడా తనకు ఆ పెళ్లి సంబంధం చాలా బాగా నచ్చిందన్నాడు.
* కుటుంబ సభ్యులంతా సంతోషంగా వైష్ణవికి అంతమంచి సంబంధం వేరొకటి రాదన్నారు. ఆ మాటలు వింటున్న అభి, వైష్ణవిలు షాక్‌తిన్నారు. పండు చాలా ఆనందపడ్డాడు.

❋ అంతలో అక్కడికి ఆంజనేయులు పరుగుపరుగున వచ్చాడు. 'క్షమించాలి, క్షమించాలి' అంటూ వచ్చిన ఆంజనేయుల్ని చూసి వైష్ణవి తండ్రి ఏం జరిగిందని అడిగాడు.

* ఆంజనేయులు ఫోటోలు మారాయనీ, వాళ్ళు అనుకుంటున్న అల్లుడు వారి అల్లుడుకాదనీ, వారు తమ అల్లుడి ఫ్రెండ్‌గా అనుకుంటున్న వ్యక్తే వారి అల్లుడు అని అన్నాడు.
* దానితో పండును తన అల్లుడని అనడంలో వైషూ తండ్రి కోపంతో ఆంజనేయులికి కోటింగ్ ఇచ్చాడు. ఆంజనేయులు తన రెండు చెంపలూపట్టుకొని భయంతో ఏం జరగబోతుందోనని నిర్ఘాంతపోయాడు.

❁ అంతలో అభితల్లి అక్కడికి వచ్చింది. ఆమె వైషూ తల్లివైపు చూస్తూ ఆ సంబంధం అక్కడిదాకా వచ్చిన తర్వాత కాదనడం ఏమిటని వైషూ తల్లిని నిలదీసింది. వైషూతల్లి ఏమీఅర్థంకాక అయోమయంగా మొహం పెట్టింది. అంతలో ఆమె చూపు ప్రక్కనే ఉన్న ఆంజనేయులిపై పడింది.

* వైషూసంబంధం తీసుకొచ్చి, తనను అలా అవమానించినందుకు అభితల్లి ఆంజనేయులి చెంప చెల్లుమనిపించింది.
* అప్పుడే వైషూతండ్రి కొట్టిన దెబ్బనుంచి తేరుకుంటున్న ఆంజనేయులుకి రెండో కోటింగ్ కూడా పూర్తిఅయ్యింది.
* అదంతా చూస్తున్న అభికి మొదట్లో ఏమీ అర్థంకాలేదు. తన తల్లి వైషూ ఇంటికిరావడం ఏంటని ఆశ్చర్యపోయాడు. కానీ చివరికి చాలాసేపటి తర్వాత జరిగిన విషయాన్ని అర్థంచేసుకోగలిగాడు.

❁ అంతలో వైష్ణవి తండ్రి ఆ సంబంధం తమకు ఎంతో నచ్చిందని అభితల్లితో అన్నాడు. కానీ ఆమె ఏం మాట్లాడుతుందో వాళ్ళకి అస్సలు అర్థంకావడంలేదని అన్నాడు. అదివిన్న అభితల్లికి ఒక్క నిమిషం ఏమీ అర్థంకాలేదు.

* అలాగైతే అతని భార్య తనకు ఫోన్‌చేసి సంబంధం నచ్చలేదని ఎందుకు చెప్పిందని అభితల్లి వైష్ణవి తండ్రిని అడిగింది.
* ఆ మాటకి వైష్ణవి తండ్రి అయోమయంగా అతని భార్యవైపు చూసాడు.ఆమె భయపడుతూ తాను ఫోన్ చేయలేదని కంగారుపడుతూ అతనితో చెప్పింది.
* అంతలో అభితల్లి ఆ ప్రక్కనే ఉన్న తనకొడుకు అభిని చూసింది. అభి తను అక్కడికి ఎప్పుడు వచ్చాడని అతన్ని అడిగింది. నాలుగు రోజులక్రితమని అతను సమాధానమిచ్చాడు. మరి ఆ సంగతి తనకు ఎందుకు చెప్పలేదని ఆమె అడిగింది.
* అదంతా చూస్తున్న వైష్ణవికి ఏం జరుగుతుందో ఏమాత్రం అర్థంకాలేదు.

❋ పండు మధ్యలో కలగజేసుకొని 'ఈ చెత్త డిస్‌కషన్ ఏమిటి? నేను మీ అందరికీ నచ్చాను కదా ! ఇంకెందుకు ఆలస్యం? మా పెళ్ళికి ముహూర్తాలు పెట్టించండి' అని వైష్ణవి తండ్రితో అన్నాడు.

* వైష్ణవి తండ్రి పండు చెంప చెల్లుమనిపించాడు. పండు ఆ దెబ్బకి ఖంగు తిన్నాడు.
* ఆంజనేయులు ధైర్యంచేసి వైష్ణవి తండ్రితో అభిని చూపించి అతను ఎవరని అడిగాడు. వైష్ణవి తండ్రి 'నీకేమైనా పిచ్చా! అల్లుడు గారిని పట్టుకొని ఎవ రంటావేంటి?' అని అన్నాడు.
* ఆంజనేయులు ప్రాణం కుదుటపడ్డట్లు అయ్యింది. కానీ పండు మొహం మాడిపోయింది.
* ఆంజనేయులు పండుని చూపించి అతను ఎవరని వైష్ణవి తండ్రిని అడి గాడు. ఆయన పండు అల్లుడుగారి ఫ్రెండ్ అని చెప్పాడు. దానితో పండుకి తల తిరిగిపోయినట్లయ్యింది. అతడు కోపంతో ఆంజనేయులి చెంప పగల కొట్టాడు.
* 'దెబ్బలు తింటే తిన్నాను కానీ ఫోటోలు మారలేదన్నమాట' అని ఆంజనే యులు అన్నాడు, అతను ఏమంటున్నాడో తెలియక వారంతా అయో మయంగా చూశారు.

❋ అభి కలగజేసుకొని వారందరికీ విషయం మొత్తం వివరించాడు. ఫోటోలు మారిపోయాయని అందుకే ఇంత గందరగోళం ఏర్పడిందని అన్నాడు.

* అభి, వైష్ణవిలు ఒకరి మొహం ఒకరు చూసుకొని నవ్వుతూ "అంటే మన పెళ్ళి మనమే చెడగొట్టుకోవడానికి ఇన్ని పాట్లు పడ్డామన్నమాట" అని ఒక్కసారిగా అన్నారు.
* అదంతా తెలుసుకున్న అభితల్లి, వైష్ణవి కుటుంబ సభ్యులు అందరూ చాలా సంతోషించారు.
* పండు 'అంటే ఇక్కడ నేనే వెధవనన్నమాట' అన్నాడు. అభి పండుతో లక్కీ అతని కోసమే ఎదురుచూస్తుందని, అతనికి లక్ష్మి (డబ్బు) ఉంది కాబట్టి లక్ష్మి (లక్కీ) కూడా అతని కోసం రెడీగానే ఉంటుందన్నాడు. అది విని వారంతా నవ్వుకున్నారు.

'ప్రేమ' విషాదపు ముల్లా ? ఆనందాల హరివిల్లా?

ఆమెను మర్చిపోవడానికి తను నా జ్ఞాపకం కాదు, నా జీవితం. ఎన్నో సలహాలు, మరెన్నో భయపెట్టే ఆలోచనలు. డిగ్రీ సగంలోనే పెళ్ళంటే చదువు పాడయిపోతుందనీ, జీవితం సర్వనాశనం అయిపోతుందనీ నా నిర్ణయం సరైంది కాదనీ వారించిన వారెందరో, మాది అసలు ప్రేమే కాదనీ, 20 సంవత్సరాల వయస్సులోని నా ఆలోచనలు కేవలం ఆకర్షణ మాత్రమే అనీ, అది శాశ్వతం కాదనీ, నా నిర్ణయం పూర్తిగా తప్పని నిందించినవారు కొందరు. ప్రేమించి పెళ్లి చేసుకోవడమనేదే సరైన నిర్ణయం కాదనీ దానివల్ల ఇరువైపుల తల్లిదండ్రుల యొక్క ప్రోత్సాహం లేకపోగా వారి నుంచి ప్రమాదం తప్పక ఎదురౌతుందని, కష్టాలు తప్పవనీ వారించిన వారు ఇంకొందరు. ఎన్నో సలహాలు, భయాన్ని రేకెత్తించే ఆలోచనలు మనసులో వేగంగా తిరుగుతున్నాయి.

మరొక వైపు మేము పెళ్లి చేసుకుంటే ఆమె తప్పకుండా తన కుటుంబాన్ని వదులుకోవాలి. మాది కులాంతర వివాహం కావడంచేత ఎవ్వరూ అంగీకరించరు. అందువల్ల ఆమె కూడా నా నిర్ణయంతో పూర్తిగా ఏకీభవించడం లేదు. ఏం చెయ్యాలో తెలియని పరిస్థితి. ఏమౌతుందో ఊహించ వీలులేని స్థితి. నిర్ణయాన్ని కాలానికే వదిలేశాను. భారాన్ని దైవం మీదనే పెట్టేశాను. ఎప్పటిలాగే కాలేజికి వెళ్లాను. కానీ మా మధ్య మౌనమే మిగిలింది. గంటలకొద్దీ మాట్లాడుకున్నా తనివి తీరని విషయాలు ఈ సారి పెదవులు దాటి బయటికి రాలేదు. కొన్నిరోజులు మౌనంగానే గడిచిపోయాయి. కానీ ఒకరిపట్ల ఒకరు వహించే శ్రద్ధ, ఒకరి మీద ఒకరికున్న ప్రేమ, మాటలు కరువయినా చూపుల్లో ప్రస్ఫుటంగా కన్పిస్తున్నాయి. ఒకరిని విడిచి ఒకరం జీవించలేని పరిస్థితి మరియు తెగించి పెళ్ళిచేసుకోలేని దుస్థితి. చివరికి ఆ మౌనాన్ని నేనే బ్రేక్ చేశాను. ఒకరు కావాలంటే మరొకర్ని వదులుకోక తప్పదని చెప్పాను. మేమిద్దరం జీవితాంతం కలసి ప్రేమతో జీవించాలంటే ఎన్నో సమస్యలు ఎదుర్కోక తప్పదని నిర్ధారించాను. కాబట్టి నేను కావాలంటే ఆ మరుసటిరోజు రాజమండ్రి బస్టాండ్‌కి రమ్మన్నాను. అక్కడి నుంచి ఇద్దరం దూరంగా వెళ్లిపోయి పెళ్లి చేసుకుందామని చెప్పాను. దానికి కూడా ఆమె నుంచి మౌనమే సమాధానంగా వచ్చింది. ఆమె ఎంతకాలం లేట్ చేస్తే అంత ప్రమాదమనీ నిజంగా తనకు నేనే

ముఖ్యమైతే ఆ మరునాడు నేను చెప్పిన చోటికి రమ్మని, లేదంటే నన్ను శాశ్వతంగా మర్చిపొమ్మని తెగించి చెప్పేశాను. ఆమె ఆ మరుసటి రోజు నాకోసం, నన్ను పెళ్లి చేసుకోవడం కోసం వస్తుందో రాదోననే భయంతో రాత్రంతా నాకు నిద్రపట్టలేదు. ఒకవేళ ఆమె రాకపోతే తానులేని జీవితం ఎలా ఉంటుందోననే ఆలోచనలు నన్ను మరింత క్షోభపెట్టాయి. ఒకవేళ ఆమెవస్తే ఎదుర్కొబోయే సమస్యలు ఎలా ఉండ బోతున్నాయోననే ఆలోచనలూ నన్ను భయపెట్టాయి. ఈ భయంకరమైన ఆలోచనల నుంచి కొంచెంసేపు ప్రశాంతత కోసం మా ప్రేమకథను ఒకసారి గుర్తు చేసుకున్నాను. ఆ తీపి జ్ఞాపకాలతో కాసేపు ఏ బాధా గుర్తురాలేదు. మనసు చాలా ప్రశాంతంగా హాయిగా అనిపించింది. ఆ సంతోషంలో మా పరిచయం నుంచి ప్రతీ జ్ఞాపకం నా కళ్ళముందు కనిపిస్తున్నాయి.

తనపేరు నవ్య నా జీవితంలోకి ఆమె మొదటిసారిగా నేను డిగ్రీ ఫస్టియర్ చదువుతూ విజయవాడ ఎబియన్ కాలేజ్ క్లాస్‌రూంలో ఉన్నప్పుడు వచ్చింది. ఆ సమయంలో తనే నా జీవితాన్ని మలుపు తిప్పుతుందని నాకు తెలియదు. మాది లవ్ ఎట్ ఫస్ట్ సైట్ కాదు. క్రొత్త కాలేజ్... క్రొత్త ఫ్రెండ్స్... నేను ఇంటర్ వరకూ వెస్ట్‌గోదావరిలో అమ్మమ్మవద్ద ఉంటూ చదవడంతో ఈ కాలేజ్‌లో ఏ ఒక్కరూ నా పాత ఫ్రెండ్స్ లేరు. నవ్య మాత్రం వీళ్ళందరికీ ఇంటర్‌మీడియట్ క్లాస్‌మేట్. మరియు యం.పి.సి. టాపర్. తనను గురించి అప్పటిదాకా తన ఫ్రెండ్స్ ద్వారా చాలా విన్నాను. అందంగా ఉంటుందనీ, బాగా చదువుతుందనీ, హాండ్ రైటింగ్ అద్భుతమనీ, చక్కగా మాట్లాడు తుందనీ. ఆ మాటలు నాకు నచ్చలేదు. ఎందుకంటే నేను కూడా బాగా చదువుతాను, నా హాండ్ రైటింగ్ కూడా బాగుంటుంది. కావున తను ఎప్పుడు వస్తుందా ?! ఎలా ఉంటుందా? అనే ఆలోచనలతో మనసు తన రాకకోసం ఎదురుచూస్తూ ఉంది.

కొంతసేపటికి నా నిరీక్షణకి తెరపడింది. ఆమె వచ్చింది. అందమైతే ఉంది కానీ మిగిలిన అర్హతల్లో ఆమె నాతో పోటీ చేస్తుందా! అనే ఆలోచనలు నన్ను వెంటాడాయి. క్లాస్‌లో నేను స్పీడ్‌గా ఉండేవాడిని. నాకు కెమిస్ట్రీ పై మంచి పట్టు ఉండడంతో కెమిస్ట్రీ క్లాస్‌లో నాకు ఒక ప్రత్యేకత వుండేది. నాకు ఆత్మవిశ్వాసం ఎక్కువ. అది నామాటల్లో, పనుల్లో స్పష్టంగా కన్పించేది. అది నవ్యకు, తన ఫ్రెండ్స్‌కూ

అతివిశ్వాసంగా కనిపించేది. తన మనసులో నా పట్ల మొదటి ఫీలింగ్, నా మనసులో తన పట్ల మొదటి ఫీలింగ్ రెండూ నెగెటివ్‌గానే మొదలయ్యాయి. తన ఫ్రెండ్లీనేచర్ కూడా నాకు ఓవర్ ఏక్టింగ్‌లా అనిపించేది. కొంత కాలానికి తను కావాలని అలా బిహేవ్ చెయ్యట్లేదనీ, అది తన సహజ ప్రవర్తనే అని తెలిసింది. అదే తనపట్ల నా మొదటి పాజిటివ్ ఫీలింగ్.

తరువాత కొంతకాలానికి మేము ఫ్రెండ్స్‌గా మారాము. మాకు ఒకరి గురించి ఒకరికి పూర్తిగా తెలిసింది. నాలో ఉంది ఓవర్ కాన్ఫిడెన్స్ కాదనీ 'డేరింగ్ అండ్ డేషింగ్' అనీ తనకు అర్థమయ్యింది. తరువాత ఆమెకి నాలోని 'స్ట్రయిట్ బిహేవియర్' మరియు 'డేరింగ్ అండ్ డేషింగ్' లే బాగా నచ్చాయి. మొదట్లో తనలో నాకు నచ్చని తన 'ఫ్రెండ్లీనేచర్'యే నన్ను ఆమెకి బెస్ట్ ఫ్రెండ్‌గా మార్చింది. కొంతకాలానికి మేము చాలా బాగా క్లోజ్ అయ్యాము. ఎంత ఎక్కువంటే తను క్లాస్‌కి రాకపోతే నాకు, నేను రాకపోతే ఆమెకి రోజంతా వెలితిగా ఉండేది. అందరూఉన్నా ఒంటరిగా అన్పించేది. కాలేజ్ లేని రోజు చాలా డల్‌గా అనిపించేది. తనతో ఉంటే నాకు టైం తెలిసేదికాదు.

కొన్నాళ్ళు గడిచాయి. మా ఫ్రెండ్‌షిప్ మరింత బలపడింది. ఒకరికోసం ఒకరం ప్రాణాలిచ్చేంతగా పెరిగింది. తనుపెన్సిల్ చెక్కుతుంటే తనకు బ్లేడ్ ఎక్కడ తెగుతుందో నని భయపడి నేను చెక్కేవాడిని. తను రోడ్‌పై నడుస్తుంటే వెహికల్స్ వస్తున్నాయని భయపడి తననే జాగ్రత్తగా అబ్జర్వ్‌చేస్తూ నడిచేవాడిని. తను లంచ్‌బాక్స్ తెచ్చుకోకపోతే నేను కూడా తినడం మానేసేవాడిని. కొన్నిరోజుల తర్వాత నా లంచ్‌బాక్స్ తనకిచ్చి నేను టిఫిన్ చేసేవాడిని. కొన్నిసార్లు మొత్తానికి తినడం మానేసేవాడిని కూడా. ప్రతి చిన్న విషయంలోనూ తనకు సంతోషం కలిగే పనిలో నాకు బాధకలిగినా ఆనందంగా అనుభవించేవాడిని. తనకోసం ఏదైనాసరే చెయ్యాలనిపించేది. తనకోసం ఏదైనా సాధించగలననే నమ్మకం ఉండేది.

మా ఫ్రెండ్‌షిప్‌ను చూసి మిగిలిన ఫ్రెండ్స్ అందరూ మాది లవ్ అని నిర్ధారించారు. మేము కాదని వాదించాము. నవ్యఫ్రెండ్స్ కొందరు నాతో తనని మాట్లాడవద్దని చెప్పేవారు. కానీ మేముమాత్రం మాది ఫ్రెండ్‌షిప్ మాత్రమేనని, మాది ప్రేమ కాదని వాదించేవారము. మా ప్రవర్తన చూసిన వారంతా మాది ప్రేమేనని అనుకో

వడం సహజమే. కానీ మాది నిజంగానే ప్రేమకాదు. ఎందుకంటే దానికొక బలమైన కారణాన్ని చెప్పగలను.

ప్రవీణ్ అని ఒక వ్యక్తి నవ్యను లవ్‌చేస్తున్నానని తనచుట్టూ తిరిగేవాడు. అతను ఆమె ఎంతకీ స్పందికపోవడంతో నా సహాయంతో ఆమెను ఒప్పించవచ్చని భావించి నాకు ఫ్రెండ్‌గా మారాడు. అతడు తన మనసులోని ఫీలింగ్స్‌ని నవ్యకు చెప్పమని నాకు చెప్పేవాడు. నేను ఒకరోజు ఆ విషయం ఆమెకి చెప్పి అతనిది నిజంగానే ట్రూలవ్ కావచ్చేమోనని ఆలోచించమన్నాను. దానికి ఆమె అతనొక రోమియో అని అతని ప్రస్తావన తనవద్ద తీసుకురావద్దని నాకు వార్నింగ్ ఇచ్చింది. నిజంగా నాకు ఆమెపై ఉన్నది ప్రేమే అయితే ప్రవీణ్ మాటలు నాకు కోపాన్ని కల్గించాలి. పైగా అతన్ని నేను ద్వేషించాలి. కానీ ఏ రోజూ నాకు అలాంటి ఫీలింగ్ కలుగలేదు.

కొన్నిరోజులు గడిచాయి. నవ్యకు, నాకు మధ్య అనుబంధం మరింత బలపడింది. మాకు అనేక విషయాల్లో చిన్న చిన్న స్పర్థలు వచ్చేవి, మరల మేము కలసిపోయేవారము. వాటివల్ల మా మధ్య అండర్‌స్టాడింగ్ మరింత పెరిగింది. ఈ విధంగా మా మధ్య ఉన్న ఆ ఫీలింగ్స్ పేరేమిటో తెలియని స్థితిలో మేమిద్దరం ఉన్నాము. ఒకరోజు నవ్య తనకు ఇంట్లో మేచస్ చూస్తున్నారంది. నాకు మనసులో భయం మొదలైంది. అది కేవలం తాను నా నుంచి దూరమవుతుందనే ఆలోచన మాత్రమే. తన పేరెంట్స్ నిరక్షరాస్యులు. వారు ఆమె తనకు పెళ్లి అప్పుడే వద్దని చెప్పినా వినలేదు. వారు ఆమెకి సంబంధాలు చూడడం కొనసాగిస్తూనే ఉన్నారు. మాలో ఆందోళన మరింత ఎక్కువవసాగింది. నేను నవ్యని డిగ్రీ పూర్తయ్యే వరకూ తన మేచస్ ఆపేలా చెయ్యమని అడిగాను. ఆమె ఆ తర్వాత పరిస్థితి ఏంటని అడిగింది. అయినా దానికి కూడా తన పేరంట్స్ ఒప్పుకోరనీ, తనకు ఆరోజు సంబంధం కుదిరితే ఆ మరుసటిరోజు నుంచే ఆమె కాలేజ్ మానివెయ్యాల్సి వస్తుందని చెప్పింది. అప్పటినుంచి ఆమె ఒక్కరోజు కాలేజ్‌కి రాకపోతే నాకు ప్రాణం పోయినట్లనిపించేది. ఆమె మరలా కాలేజ్‌కి వచ్చేవరకూ టెన్షన్‌గా ఉండేది. ఆమె కాలేజ్‌కి రాకపోవడానికి కారణంచెప్పి నా టెన్షన్‌ని చూసి నవ్వేది. అదే నవ్య కాలేజ్ మానివెయ్యడానికి కారణం తన పెళ్లి సంబంధమే అయితే ఆమె మరింత టెన్షన్‌కి గురయ్యేది. ఈ ఫీలింగ్స్ అన్నింటికి కారణం ఒకరిపై ఒకరికున్న ప్రేమేనని

తెలియడానికి ఎంతో కాలం పట్టలేదు. అది తెలిసిన మరుక్షణం మా మధ్య మౌనమే మిగిలింది. కానీ మామధ్య ప్రేమ మరింత ఎక్కువవసాగింది. అది తనకు సంబంధాలు చూస్తున్న సందర్భాలలో మరింత స్పష్టంగా కన్పించేది.

నా సమస్యకి పరిష్కారం కోసం ఫ్రెండ్స్‌ని సంప్రదించాను. వారిలో కొందరు పెళ్లి చేసుకోవడమే దీనికి పరిష్కారమని చెప్పారు. కానీ వారే పెళ్లి అనేది ఆ వయస్సులో సరైన నిర్ణయం కాదని అన్నారు. కానీ డిగ్రీ పూర్తయ్యేవరకూ నవ్య ఇంట్లో వారు ఆగుతారని నమ్మకం లేదు. ఆమెకి సంబంధం కుదిరిపోయి, పెళ్లి జరిగిపోయి నేను ఆమెని విడిచిపెట్టాల్సిన పరిస్థితి ఎదురైతే ఏంచెయ్యాలో అనే ఆలోచనలు మనసులో తిరిగేవి. కానీ ఆమెకి కూడా స్పష్టమైన నిర్ణయం లేదు. తాను నన్ను విడిచి బ్రతకలేదు. అలాగని తన తల్లిదండ్రులను ఎదిరించి లేదా వారిని కాదని నన్ను పెళ్లిచేసుకోనూ లేదు. రోజులు గడిచేకొద్దీ మా మనసుల్లో భయం మరింత ఎక్కువౌతుందే కానీ నిర్ణయం మాత్రం రాలేదు.

చివరికి మా మధ్య మౌనమే మిగిలింది. ఇంతకు ముందు ఎన్ని గంటలు మాట్లాడుకున్నా మాకు టైం సరిపోయేది కాదు. కానీ ఇప్పుడు దాదాపు మా మధ్య ప్రతిక్షణం మౌనంగానే గడుస్తుంది. కానీ పెదవులు మాట్లాడలేని ఎన్నో మాటల్ని మనసులు, కళ్ళు మాట్లాడుకోసాగాయి. చివరికి మా మధ్య మౌనాన్ని నేనే బ్రేక్ చేసి ఆమెని నా కోసం, నన్ను పెళ్లి చేసుకోవడం కోసం రాజమండ్రి బస్టాండ్‌కి ఆ మర్నాడు '8' కి రావల్సిందిగా చెప్పాను. నవ్య ఆ మరుసటిరోజు రాదేమోననే భయం నన్ను వెంటాడుతూనే ఉంది.

(28-10-2007) తెల్లవారింది. నేను నవ్యకు చెప్పిన సమయానికంటే గంట ముందే బస్టాండ్‌కి వెళ్లి తనకోసం ఎదురుచూస్తున్నాను. గంటసేపూ కూడా చాలా భారంగా గడిచింది. నేను చెప్పిన టైం అయ్యింది. నవ్యరాలేదు. ఇక్కడి నుంచి ప్రతి నిమిషమూ చాలా వేగంగా గడుస్తుంది. టైం గడిచిపోతుంది. కాని నవ్యరాలేదు. మనసులో భయం, బాధ మరింత ఎక్కువయ్యాయి. సమయం 8.15 అయ్యింది. కేవలం పదిహేను నిమిషాల్లోనే జీవితంలో ఎప్పుడూ అనుభవించని, జీవితాంతం సరిపోయే టెన్షన్‌ని ఫీలయ్యాను. కనుచూపుమేరలో రోడ్‌పై వెళ్తున్న ప్రతీ బస్ మరియు ఆటోల్ని నా కళ్ళు శరవేగంతో వెదుకుతున్నాయి. 8.15కి నవ్య ఆటోలోంచి

దిగింది. మనసు కుదుటపడింది. ప్రపంచాన్ని జయించినంత ఆనందం కలిగింది. ఇద్దరం కలిసి ముందు మా అమ్మమ్మ వద్దకి వెళ్లి ఆమె ఆశీర్వాదంపొంది, ఏలూరులో హైదరాబాద్ ట్రైన్ ఎక్కేశాము. నా స్నేహితుడు రాజు మమ్మల్ని ట్రైన్ ఎక్కించాడు. ముందుగా తెలియజేయడంతో మా అంకుల్ హైదరాబాద్ రైల్వే స్టేషన్‌లో సిద్ధంగా ఉన్నారు. ఆయన మమ్మల్ని రిసీవ్ చేసుకొని ఇంటికి తీసుకెళ్లారు.

మా అంకుల్, ఆంటీ మరియు చుట్టు ప్రక్కలవారంతా మమ్మల్ని తప్పుబట్టారు. మా అంకుల్ తాను కాదంటే నేను ఫ్రెండ్స్ సహాయంతో ఎక్కడికైనా వెళ్లిపోతే మరిన్నికష్టాలు అనుభవించాల్సివస్తుందనే ఆలోచనతో మేము రావడానికి సరేఅనడం జరిగింది కానీ ఆయనకు నేను తీసుకున్న నిర్ణయం నచ్చలేదన్నాడు. వారంతా నవ్యను ఇంటికి తీసుకెళ్లి క్షేమంగా తన తల్లిదండ్రులకి అప్పగిస్తామన్నారు. తాను ఏలూరులో ట్రైన్ ఎక్కినప్పటినుంచీ హైదరాబాద్‌లో ఇంటికి చేరుకొనేవరకూ నవ్య తన తల్లిదండ్రులకూ, కుటుంబ సభ్యులకూ దూరమవుతున్నాననే బాధతో ఏడుస్తూనే ఉంది. అంకుల్ తనని ఇంటికి పంపించేస్తాననీ తన నిర్ణయాన్ని చెప్పమని అడిగినప్పుడు కూడా తను బాధపడుతూనే ఉంది. ఆమె బాధపడడంచూసి వారి ప్రశ్నకు ఆమె సమాధానంగా సరేనంటుందేమోనని నేనెంతో భయపడ్డాను. కానీ ఆమె అలా అనలేదు. కానీ చాలా రోజులవరకూ ఆమె కళ్ళనుంచి వచ్చే కన్నీళ్ళకు నేను అడ్డుకట్ట వెయ్యలేకపోయాను.

